02-07Pg1exHMNWJQE.qxd:02-07Pg1exHMNWJQE.qxd 1/1/02 7:02 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
2-7-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 152 పేజీలు: 16 వెల: 6.50

ట్రైలర్‌ను ఢీకొన్న బస్సు.. 8 మంది సజీవ దహనం

మగవాళ్లను చంపడం ఎలా? పుస్తకంపై హాట్‌హాట్ చర్చలు

5లో

# యువతే సమాజానికి దిక్సూచి

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో కదలాలి

పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలుగా ఎదగాలి

అణగారిన వర్గాలకు చేయూతనివ్వండి

సెంట్రల్ వర్సిటీ స్నాతకోత్సవ సభలో రాష్ట్రపతి ముర్ము




బుధవారం సెంట్రల్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రులు లోకేష్, పయ్యావుల కేశవ్

**అనంతపురం, జూలై 1, ప్రభాతవార్త బ్యూరో:** మన యువత సవాళ్లను అవకాశాలుగా మార్చుకొని మరింత సమ్మిలిత సుసంపన్నమైన భారత దేశ నిర్మాణానికి తోడ్పడాలి. పట్టభద్రులు సమాజానికి తిరిగి సేవ చేసేందుకు సిద్ధం కావాలని, ఏ రంగంలో ఉన్న అణగారిన వర్గాలకు బలంగా మారాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం లోని సెంట్రల్ యూనివర్సిటీలో బుధవారం జరిగిన మొదటి స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పట్టభద్రులు, వారి తల్లిదండ్రుల ఆనందోత్సవాల మధ్య కన్నుల పండుగగా జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతితోపాటు గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్, రాష్ట్ర మానవ వనరుల >>2

## ఉద్యోగాల సృష్టికర్తలుగా యువతరం ఎదగాలి

స్వర్ణాంధ్ర 2047 దిశగా చంద్రబాబు అడుగులు..

సెంట్రల్ వర్సిటీ సభలో మంత్రి లోకేష్

**బుక్కరాయ సముద్రం/అనంతపురం, జూలై 1, ప్రభాత వార్త బ్యూరో:** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ దూరదృష్టి గల నాయకత్వంలో భారతదేశ జాతీయ విద్యా విధానం డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, వికసిత్ భారత్ 2047 దార్శనికత ద్వారా విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మిస్తున్నారు. ఈ స్ఫూర్తితో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'స్వర్ణాంధ్ర 2047' దిశగా అడుగులు వేస్తున్నారు. తద్వారా విద్య, ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలను సృష్టించగల, భవిష్యత్తుకు సంసిద్ధమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దుతున్నారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బుధవారం అట్టహాసంగా జరిగిన అనంతపురం లోని ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ ప్రసంగిస్తూ ఈరోజు యువ పట్టభద్రులతోనిండిన ఈసభను చూస్తున్న >>2




బుధవారం'జాతీయ వైద్యుల దినోత్సవ' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సత్యకుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## 3వేల డాక్టర్ పోస్టుల భర్తీ

జీరో వేకెన్సీ ప్రాధాన్యంతో నియామకాలు: మంత్రి సత్యకుమార్

**ప్రొద్దుటూరు అర్బన్,జూలై 1, ప్రభాత వార్త :** సమాజంలో వైద్యులపట్ల గౌరవ భావం పెరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఆరోగ్య పరిస్థితి ఆధారంగా చికిత్స అందించే వైద్యులకు ఆసుపత్రుల్లో తగిన వాతావరణం, భద్రత కల్పిస్తేనే రోగులు సత్వరం కోలుకుంటారని పేర్కొన్నారు. వైద్యులు అందించే ఉత్తమ వైద్య సేవలవల్ల రోగుల కుటుంబాలకు భరోసా లభిస్తోందని తెలిపారు. అటువంటి పవిత్ర వృత్తిలో ఉన్న వైద్యులకు గౌరవంఇవ్వాల్సిన అవసరం ఉందని, అన్ని స్థాయి >>2

## పలు జిల్లాల్లో భారీ వర్షాలు

**విజయవాడ,జూలై 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అల్పపీడన ప్రభావంతో పలు జిల్లాల్లో చెదురుమదురు నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది.కొన్ని జిల్లాల్లో వర్షం జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తోంది. విజయవాడ నగర పరిస రాల్లో. గుంటూరు. విజయనగరం,విశాఖ, గోదావరి జిల్లాల్లో అక్కడ వర్షాలు భారీగానే కూరుస్తున్నాయి.తీవ్ర ఉక్కపోత అనంతరం కురుస్తున్న ఈ వర్షాలతో పాటుగా ఉరుములు, మెరుపులు., ఈదురుగాలులు ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.పలు చోట్ల చెట్లుకూలడం, విద్యుత్తు స్థంభాలు ఒరగడంతో సమస్యలు ఏర్పడుతున్నాయి. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, ఉత్తర కోస్తా తీర జిల్లాలు కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, మధ్య కోస్తా ప్రాంతాలు కృష్ణాతో పాటు ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందనిపేర్కొంది.మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు పడొచ్చు. రాయలసీమలోని తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాల్లో తేలికపాటి జల్లులు కురుస్తాయని విపత్తు నిర్వహణ సంస్థ అంచనా వేసింది.అక్కడక్కడ పిడుగులుపడేఅవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది.

# పెన్షన్ల పంపిణిలో ఎపి టాప్

ప్రతినెల 28 కేటగిరీల లబ్దిదారులకు అందిస్తున్నాం

పొదుపులో డ్వాక్రా మహిళలు ఆదర్శం

నెల్లూరు జిల్లా పున్నపువారిపల్లె పేదల సేవలో సిఎం చంద్రబాబు



**చిల్లకూరు, (నెల్లూరు) జూలై 1, ప్రభాతవార్త:** రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని ముఖ్య మంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజాభీష్టం మేరకే సుపరిపాలన అందిస్తున్నామని వివరించారు. ప్రజల జీవితాల్లో శాశ్వతంగా వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. గూడూరు నియోజకవర్గం ఓడూరు పంచాయతీలోని పున్నపువారిపాలెంలో బుధవారం పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజా వేదికసభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజలు చూపిస్తూన్న అభిమానంతో పడుతున్న కష్టాన్ని మర్చిపోతున్నామని గత పాలకులు నెల్లూరు జిల్లాను అశాస్త్రీయంగా విభజించారు. గూడూరును తిరిగి నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చి నెరవేర్చాం. సైదాపురం, కలవాయి రాపూరు మండలాలను కూడా నెల్లూరు జిల్లాలో కలిపాం. ప్రజల అభీష్టం ప్రకారమే పరిపాలన జరగాలి. పెత్తందారీ వ్యవస్థకు చోటు లేదు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఆశాస్త్రీయంగా జరిగినల్లాల విభజనను సవరించాం. ప్రజల జీవితాల్లో శాశ్వతంగా వెలుగునింపాలనే లక్ష్యంతోనేపనిచేస్తున్నాం. సామాజిక బాధ్యతగానే ప్రతీ నెలా 1వ తేదీన కనీస అవసరాలు తీర్చుకోలేని ఆపన్నులకు పెన్షన్ అందిస్తున్నాం. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు సహా 28 కేటగిరీల లబ్దిదారులకు పెన్షన్లు అందిస్తూ వారిని ఆదుకుంటున్నాం. పేదల జీవన ప్రమాణాలను పెంచాలనే లక్ష్యంతో పీ4 కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నాం. ఇప్పటి వరకూ రూ.68,598 కోట్ల మేర పెన్షన్ల కింద కూటమి ప్రభుత్వం పంపిణీ చేసింది. ప్రతీ నెలా 62.20 లక్షల మందికి రూ.2,712 కోట్లు పెన్షన్లకు చెల్లిస్తున్నామని సిఎం అన్నారు.

**పొదుపు ఉద్యమానికి డ్వాక్రా మహిళలే దిక్సూచి**

గడిచిన రెండేళ్ల ప్రయాణంలో రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయటంతో పాటు వ్యవస్థలను గాడిలో పెట్టామని, సంక్షోభాలు, సమస్యలను దాటుకుని ప్రజలకు మేలు చేసేలా అనునిత్యం పనిచేస్తున్నామని అన్నారు. గత అవినీతి పాలనను మార్చి రాష్ట్రంలో మళ్లీ సుపరిపాలన తీసుకువచ్చాం. మనమిత్ర వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఆన్‌లైన్‌లో సేవలను అందిస్తూ ప్రజల చేతిలోకి పౌర సేవలను తీసుకు >>2

## 10న 'తల్లికి వందనం' జమ

**విజయవాడ,జూలై 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం విద్యార్థులకు శుభవార్తతెలిపింది. సిఎం చంద్రబాబు నేతృత్వంలో. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న "తల్లికి వందనం" పథకం నిధుల విడుదలకు ముహూర్తం ఖరారు చేసింది. జులై 10 న తల్లికి వందనం డబ్బులు ఖాతాల్లో జమ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. గత ప్రభుత్వంలో ఒకే బిడ్డకు పరిమితమైన ఈ పథకాన్ని, ఇప్పుడు ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నా వారందరికీ వర్తింపజేయనున్నారు. ఇది చదువుకునే పిల్లలున్న ప్రతి కుటుంబానికి పెద్ద ఊరటనిచ్చే విషయమనే ప్రభుత్వం భావిస్తోంది. తల్లికి వందన పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.13,000 ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం నేరుగా తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది. రూ.2 వేలు పాఠశాలల అభివృద్ధికి అందిస్తుంది.ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలనుకునే వారు కొన్ని నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుంది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు కనీసం 75 శాతం హాజరు కలిగి ఉండాలి. లబ్ధిదారులైన తల్లుల బ్యాంక్ అకౌంట్లకు ఇకేవైసీ ప్రక్రియ పూర్తి అయ్యి ఉండాలి. ఎన్‌పిసిఐ లింక్ కూడా ఉండాలి. తల్లికి వందన పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.13,000 ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం నేరుగా తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది. రూ.2 వేలు పాఠశాలల అభివృద్ధికి అందిస్తుంది.

## ఎపి ఇఎపిసెట్ ఫలితాల్లో బాలికల ఆధిక్యం


ఇంజినీరింగ్‌లో మొత్తం 1,82,317 మంది విద్యార్థులు ఉత్తీర్ణత

అగ్రికల్చర్, ఫార్మసీలో 63,546 మంది అభ్యర్థులు అర్హత

**విజయవాడ, జూలై1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఇఎపిసెట్ 2026 ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ ర్యాంకులను అధికారికంగా వెల్లడించారు. ఇఎపిసెట్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇంజినీరింగ్‌లో 71.65 శాతం ఉత్తీర్ణతతో బాలికలు ముందంజలో నిలవడం గర్వకారణం అని ఆయన కొనియాడారు. విద్యార్థులు సాధించిన ఈ విజయం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు సరికొత్త ఉత్తేజాన్ని ఇస్తుందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇక ఈ యేడాది ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించగా, ఉత్తరాంధ్రకు చెందిన విద్యార్థులు టాపర్లుగా నిలిచారు. విజయనగరం జిల్లా రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించి సత్తా చాటింది.ఇంజినీరింగ్ విభాగంలో మొత్తం 1,82,317 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇది 70.52 శాతంగా నమోదైంది. అలాగే అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాల్లో 63,546 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఈ విభాగంలో ఏకంగా 89.59 శాతం అత్యుత్తమ ఉత్తీర్ణత నమోదైంది. ఇంజినీరింగ్ విభాగంలో అమ్మాయిలు ప్రతిభ కనబరిచారు. బాలుర కంటే బాలికలే ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించి ముందంజలో నిలిచారు. ఈ విభాగంలో బాలురు 1,00,844 (69.63 శాతం) మంది పాస్ అయ్యారు. కానీ బాలికలు 71.65 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇఎపిసెట్ ఫలితాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థుల వివరాలను మంత్రి వెల్లడించారు. అగ్రికల్చర్, ఫార్మసీలో జస్వంత్ నాయుడు (విజయనగరం) ప్రథమ ర్యాంకు, వెంకటమహంత్ (కూకట్‌పల్లి) ద్వితీయర్యాంకు, హారికా దేవి >>2

## తమిళనాట విజయ్ సర్కార్‌ను కూల్చే కుట్ర!

ముగ్గురు అరెస్టు.. దర్యాప్తు



**చెన్నై, జూలై 1:** తమిళనాడులో ముఖ్య మంత్రి విజయ్ నేతృత్వంలోని టివికె ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర జరిగినట్లు రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం వెల్లడించింది. ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కూడా పూర్తికాకముందే ఈ కుట్రను భగ్నం చేసినట్లు అధికా రులు తెలిపారు.సమాచారం ప్రకారం టివికెకు చెందిన 15 మంది ఎమ్మెల్యేలతో ఒకేసారి రాజీనామాలు చేయించి ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ప్రయత్నం జరిగినట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది.ఈ వ్యవహారంపై టివికె ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో ఒక కన్సల్టెన్సీ సంస్థ ఉద్యోగిని చెన్నైలో అరెస్టు చేశారు. అతని విచారణలో డిఎంకె ఎమ్మెల్యే సెంథిల్ బాలాజీతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించిన అధికారులు, కరూర్‌లో మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ కుట్ర వెనుక మరెవరైనా ఉన్నారా అనే >>2

# రాష్ట్రంలో 18 నగర వనాలు

రూ. 36 కోట్ల వ్యయంతో అభివృద్ధి: డి.సిఎం పవన్

అటవీ సంపద, సంప్రదాయాల కలబోతగా నిర్మాణం

వినోదం, ఆరోగ్యం ఒకేచోట ఉండేలా ప్రత్యేక సౌకర్యాలు



బుధవారం రాష్ట్రంలో 8 నగరవనాలను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న డి.సిఎం పవన్

**విజయవాడ,జూలై1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏ దేశమైతే ప్రకృతితో కలిసి ఎదుగుతుందో, ఆ దేశం ఎప్పటికీ నిలిచి ఉంటుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రకృతితో పాటు సాధించే అభివృద్ధే శాశ్వతంగా ఉంటుందని పేర్కొన్నారు. మన వారసత్వం అనేది కేవలం మనం నిర్మించిన కట్టడాలు కాకూడదన్నారు. మనం కాపాడిన ప్రకృతి అయి ఉండాలని ఆకాంక్షించారు. అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖల పరిధి రాష్ట్రంలో కొత్తగా అభివృద్ధి చేసిన 18 నగరవనాలు, ఎకో పార్కులు, కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం ప్రాజెక్టులను బుధవారం తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా డి.సిఎం ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రాంనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ 'నగరాలు, పట్టణాలు శరవేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ నగర వనాలు పట్టణాలకు గ్రీన్ లంగ్స్ లాగా పని చేస్తూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడతాయి. కేంద్ర ప్రభుత్వ నగర వన యోజన నిధులతో పాటు స్థానిక నిధులను సమకూర్చుకుంటూ రూ. 36 కోట్ల భారీ వ్యయంతో ఈ ప్రాజెక్టును సిద్ధం చేశాం. ఒక్కో నగర వనాన్ని సుమారు 50 హెక్టార్ల విస్తీర్ణంలో, రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించాం. కొడూరు, కైలాసగిరి, మదనపల్లెలలో ప్రత్యేకంగా ఎర్రచందనం పరిరక్షణ పార్కులను ఏర్పాటు చేశాం. మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయ జ్ఞానాన్ని చాటి చెప్పేలా, జీవవైవిధ్య పరిరక్షణే ధ్యేయంగా నక్షత్ర వనాలు, రాశి వనాలను అభివృద్ధి చేశాం. ఈ పార్కులు కేవలం >>2

## మరో ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు అరెస్టు

సాయికృష్ణ లాకప్‌డెత్ కేసు

**విజయవాడ,జూలై1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విజయవాడ కృష్ణలంక గాదె సాయి కృష్ణ (25) కస్టడీ మృతి కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో తాజాగా మరో ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్లను అరెస్ట్ చేసింది. దీంతో ఇప్పటివరకు అరెస్టయిన వారి సంఖ్య ఐదుకుచేరింది. కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుళ్లు బాబూరావు, సాంబయ్యలను సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కేసులో ఐదో నిందితుడిగా బాబూరావు, ఆరో నిందితుడిగా సాంబయ్య ఉన్నారు. వారిని రెండో ఎసిఎం కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి వారికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. బాబూరావును అవనిగడ్డ జైలుకు, సాంబయ్యను గన్నవరం జైలుకు తరలించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (ఎస్‌హెచ్‌ఓ) ఎస్ఎస్‌వివి నాగరాజుకు వీరిద్దరూ సహకరించారని ఆరోపణలు ఉన్నాయి.మే 6వ తేదీన పోలీసులు అదుపులోకి తీసుకున్న సాయి కృష్ణ అదృశ్యమయ్యాడు. లాకప్‌లో చిత్రహింసలకు గురిచేసి, కొట్టి చంపేశారని, ఆ తర్వాత మృతదేహాన్ని ఎలక్ట్రిక్ శ్మశానవాటికలో దహనం చేసి ఆధారాలు మాయం చేశారని అతని కుటుంబం ఆరోపిస్తోంది. సాయి కృష్ణ తల్లి విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు జూన్ 19న భారతీయ న్యాయ సంహిత కింద పోలీసులు కేసు నమోదు చేశారు. కస్టడీలో తీవ్ర గాయాల వల్లే సాయి కృష్ణ మరణించాడని సిట్ ఇప్పటికే కోర్టుకు నివేదించింది. అంతేకాకుండా పోలీస్ స్టేషన్‌లోని సిసిటివి ఫుటేజీని ఉద్దేశపూర్వకంగా తొలగించారని కూడా >>2



ప్రమాదంలో రెండు లారీలు దగ్ధమవుతున్న దృశ్యం

## గుంటూరు జిల్లాలో ఘోర ప్రమాదం భగ్గుమన్న రెండు లారీలు

ఇద్దరు డ్రైవర్లు, క్లీనర్ సజీవ దహనం

**యడ్లపాడు(పల్నాడు జిల్లా), జూలై 1, ప్రభాతవార్త :** ఉమ్మడి గుంటూరు మరియు పల్నాడు జిల్లా సరిహద్దు ప్రాంతము గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం తుమ్మలపాలెం పంచాయితీ పార్వతీ పురం గ్రామ సమీపంలోని 16వ నెంబరు జాతీయ రహదారిపై రెండు లారీలు ఢీకొని మంటలు చెలరేగి ఇరువురు డ్రైవర్లు, ఒక >>2

02-07pg2exHMNWJQE.qxd:02-07pg2exHMNWJQE.qxd 1/1/02 6:52 AM Page 1






బుధవారం ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో భారీ వర్షాలకు జలమయమైన రహదారులు

# యువతరం ఎదగాలి

>> ప్పుడు... నాకు కేవలం పట్టాలు స్వీకరిస్తున్న విద్యార్థులు మాత్రమే కనిపించడం లేదు. భవిష్యత్తును తీర్చిదిద్దడానికి సిద్ధంగా ఉన్న ఒక తరం కనిపిస్తోంది. ప్రతి తరానికీ ఒక ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. భవిష్యత్తును నిర్మించే అవకాశం ఈ తరానికి లభించింది. ఇది మీ సమయం, ఇది మీకు లభించిన గొప్ప అవకాశం. మీ నేపథ్యం మీ భవిష్యత్తును నిర్ణయించేలా ఎప్పుడూ అనుమతించకండి. మీ కలలు, మీ కఠోర శ్రమ, మీ వ్యక్తిత్వం... ఇవే మీరు ఎవరన్నదానిని నిర్ణయించేలా చూసుకోండి అన్నారు.

**ముర్ము జీవితం... స్ఫూర్తిదాయకం..**

ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఇక్కడ కూర్చునే భాగ్యం మనకు దక్కింది. ఆమె జీవితం కేవలం తరగతి గదిలో నేర్చలేని ఒక పాఠం. ఆమె ఒక చిన్న గిరిజన గ్రామంలో జన్మించారు. చాలా మందిలాగే కుంగదీసే వ్యక్తిగత విషాదాలను ఆమె ఎదుర్కొన్నారు. అయినా ఆమె ఎన్నడూ విశ్వాసం కోల్పోలేదు. సేవ చేయడం ఆపలేదు.ఒక ఉపాధ్యాయురాలిగా, ఒక శాసనసభ్యురాలిగా.. ఒక గవర్నర్‌గా, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాష్ట్రపతిగా మన ముందున్నారు. ఆమె ప్రయాణం ప్రతి యువ విద్యార్థికి ఒక సత్యాన్ని చెబుతుంది. మీ ప్రారంభం మీ గమ్యాన్ని నిర్ణయించదు. మీ ధైర్యమే నిర్ణయిస్తుంది. మేడమ్ జీవితం లక్షలాది మంది భారతీయ యువతకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. సెంట్రల్ యూనివర్సిటీ మొదటి బ్యాచ్ స్నాతకోత్సవం కోసం ఎప్పుడూ గుర్తుండిపోయే ఉంటుందన్నారు.

**అవకాశాలు సృష్టించే వారు కావాలి..**

నేటి ప్రపంచానికి అవకాశాల కోసం ఎదురుచూసే వారు అవసరం లేదు. అవకాశాలను సృష్టించే వారు కావాలి. కేవలం ఉద్యోగార్థులుగా ఉండాలని ఆశించవద్దు. ఉద్యోగ సృష్టికర్తలుగా మారండి. సంస్థలను నిర్మించండి. ఆవిష్కరణలను నిర్మించండి. పరిష్కారాలను రూపొందించండి. ఇతరులలో ఆశను నింపండి. ఎప్పుడూ సౌకర్యవంతమైన మార్గాన్ని ఎంచుకునే వారికి విజయం దక్కదు. కఠినమైన మార్గాన్ని ఎంచుకునే ధైర్యం ఉన్నవారికే విజయం లభిస్తుంది. తక్కువ మంది ప్రయాణించే మార్గమే తరచుగా అద్భుతమైన విజయానికి దారితీస్తుంది. కొత్త విషయాలను అన్వేషించే ఆసక్తి పెంపొందించుకోండి. విఫలమైనా తట్టుకునే ధైర్యం, మళ్లీ పుంజుకునేంత దృఢ సంకల్పం కలిగి ఉండండి. గుర్తుంచుకోండి... పట్టభద్రుల వేడుకతో విద్య ముగిసిపోదు. అది జీవితకాల అభ్యాసానికి నాంది పలుకుతుందని లోకేష్ అన్నారు.

**యూనివర్సిటీ గర్వపడే స్థాయికి ఎదగండి..**

ఈ రోజు మీరు ఈ ప్రాంగణం నుండి వెళుతున్నప్పుడు మీ విజ్ఞానాన్ని ఆత్మవిశ్వాసంతో, మీ విలువలను వినయంతో, మీ కలలను ధైర్యంతో ముందుకు తీసుకెళ్లండి. జీవితంలో ఎక్కువ మంది ప్రయాణించని మార్గాన్ని ఎంచుకోవడానికి ఎప్పుడూ భయపడకండి. ఎందుకంటే గొప్ప విజయాలు సమూహాలను అనుసరించడం వల్ల రావు. దానికి నాయకత్వం వహించే ధైర్యంతోనే వస్తాయి. మీ కుటుంబం గర్వపడేలా చేసే వ్యక్తిగా ఎదగండి. మీ విశ్వవిద్యాలయానికి గర్వకారణమయ్యే వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోండి. భారతదేశం గర్వపడేలా ఒక గొప్ప వారసత్వాన్ని సృష్టించండి. ఎందుకంటే, పట్టభద్రులైన మొదటి బ్యాచ్ కేవలం డిగ్రీలను మాత్రమే పొందదు. అది మీ తర్వాత వచ్చే ప్రతి తరానికీ స్ఫూర్తినిస్తుంది. కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టండని మంత్రి లోకేష్ సూచించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ శంకర్ ఆచార్య, వైస్ ఛాన్సర్ కోరి , ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎపి ఇఎపిసెట్ ఫలితాల్లో బాలికల ఆధిక్యం

>> (కృష్ణా జిల్లా), తృతీయ ర్యాంకు హారికాదేవి (కృష్ణా జిల్లా) సాధించారు. కొండ్రెడ్డి హారికాదేవి శ్రీ అనూహ్య నాలుగవ ర్యాంకు,కర్రి సత్యనారాయణ అయిదువ ర్యాంకు బంటు ధాత్రిక ఆరవ ర్యాంకు పల్లికొండ దర్శ్‌తేజ ఏడవ ర్యాంకు వల్లెపు ధీరజ్ కృష్ణ 8వ ర్యాంకు దండమూడి జాగృతి తొమ్మిదివ ర్యాంకు ఆళ్ల శ్రీలక్ష్మి సత్యసాయి నిఖితారెడ్డి రేలంగి జయ షణ్ముణ 10వ ర్యాంకు సాధించారు.ఇంజినీరింగ్‌లో రోషన్ మణిదీప్ (తాడేపల్లి) ప్రథమ ర్యాంకు, శ్రావ్య (శ్రీకాకుళం జిల్లా) ద్వితీయ ర్యాంకు, ప్రవీణ్ కుమార్ (పల్నాడు జిల్లా) తృతీయ ర్యాంకు సాధించారు.తెల్లూరి శ్రేయస్ రెడ్డి నాలుగవ ర్యాంకు ముక్కార సాకేత్ అయిదవ ర్యాంకు బండి వెంకట సాత్విక్ ఆరవ ర్యాంకు నూర్ బాషా హాఫీజ్ ఏడవ ర్యాంకు,పసల మోహిత్ 8వ ర్యాంకు,మరక వంశీధర్ రెడ్డి తొమ్మిదవ ర్యాంకు సాధించారు.వాస్తవానికి ఈ ఫలితాలు గురువారం విడుదల కావాల్సి ఉంది. సిబిఎస్‌ఇ 12వ తరగతి విద్యార్థులకు సంబంధించి ఇంకా కొంతమంది మార్కులు రావాల్సి ఉండటం, అలాగే ఇంటర్మీడియట్‌లో ఒక సబ్జెక్టు ఫెయిలై అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఇఎపిసెట్‌లో 25 శాతం వెయిటేజీ ఇవ్వాల్సి ఉండటంతో ఫలితాలను వాయిదా వేశారు. అయితే తాజాగా ఈ ప్రక్రియ పూర్తై లైన్ క్లియర్ అవ్వడంతో బుధవారం మధ్యాహ్నమే ర్యాంకులను వెల్లడించారు. విద్యార్థులు తమ ర్యాంకు కార్డులను అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు. సంబంధిత వెబ్‌సైట్‌లోకి వెళ్లి వివరాలు నమోదు చేసి ర్యాంకు కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థుల సౌకర్యార్థం ఫలితాల కోసం ప్రత్యేకంగా వాట్సప్ నంబర్‌ను కూడా అధికారులు అందుబాటులోకి తెచ్చారు. 95523 00009 నంబర్‌కు మెసేజ్ చేయడం ద్వారా కూడా విద్యార్థులు తమ ఫలితాలను పొందవచ్చు

# సమాజానికి దిక్సూచి

>> అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్రీయ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ డా.శంకరఆచార్య, ఉపకులపతి ఆచార్య ఎస్.ఎ.కోరి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవం కేవలం ఒక వేడుక దినం మాత్రమే కాదని, ఈ యువ సంస్థ ప్రస్థానంలో ఇది ఒక కీలకమైన మైలురాయి అని అన్నారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే సంస్థగా మారడానికి ఈ విశ్వవిద్యాలయం ఒక దీర్ఘకాలిక దార్శనికతను అభివృద్ధి చేసుకుందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పట్ల, ముఖ్యంగా నాణ్యమైన విద్యకు సంబంధించిన లక్ష్యాల పట్ల దీనికున్న నిబద్ధత, సమ్మిళిత, సమానత్వ అభివృద్ధి పట్ల బాధ్యతా స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం ఒక శ్రేష్ఠతా కేంద్రంగా ఆవిర్భవించి, 2047 నాటికి వికసిత్ భారత్ దార్శనికత సాకారానికి గణనీయంగా దోహదపడుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. పట్టభద్రులైన విద్యార్థులను ఉద్దేశించి రాష్ట్రపతి మాట్లాడుతూ, ఈ స్నాతకోత్సవం వారి సంవత్సరాల అంకితభావం, పట్టుదల, కఠోర శ్రమకు పరాకాష్ట అని అన్నారు. విద్యార్థులు కలలతో విశ్వవిద్యాలయంలో ప్రవేశించారు. ఈ రోజు వారు జ్ఞానం, ఆత్మవిశ్వాసంతో పాటు వారికి కొత్త అవకాశాల తలుపులు తెరిచే డిగ్రీతో బయటకు వెళ్తున్నారు అని ఆమె అభిప్రాయపడ్డారు.విద్యార్థుల విజయం వారి సొంత కఠోర శ్రమ ఫలితమే అయినప్పటికీ, అది వారి తల్లిదండ్రుల త్యాగాలు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, సమాజ మద్దతుతో కూడా రూపుదిద్దుకుందని రాష్ట్రపతి అన్నారు. అందువల్ల, సమాజానికి తిరిగి సేవ చేయాల్సిన బాధ్యత వారిపై ఉంది అని చెప్పారు. పట్టభద్రులు ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా, ఆవిష్కరణలను నడిపించే శాస్త్రవేత్తలుగా, ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులుగా, లేదా సమాజ సేవ చేసే దాతలుగా మారినా, వారి విద్య అణగారిన వర్గాలకు బలంగా మారాలి అని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. సాంకేతిక పురోగతులు ప్రతి రంగాన్ని మారుస్తున్నాయని రాష్ట్రపతి అన్నారు. ఇంత వేగంగా మారుతున్న ప్రపంచంలో, డిగ్రీ సంపాదించడంతో చదువు ముగిసిపోకూడదు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు నిరంతరం అనుగుణంగా మారే తపన విద్యార్థులకు గొప్ప బలాలలో ఒకటిగా ఉంటుంది. కొత్త ఆలోచనలను అన్వేషించడానికి, కొత్త జ్ఞానాన్ని సంపాదించడానికి ధైర్యాన్ని పెంపొందించుకోవాలని ఆమె వారికి సూచించారు. నేర్చుకోవాలనే తపన, పట్టుదల, నూతన ఆవిష్కరణలు చేసే మన యువత మన అమూల్యమైన జాతీయ సంపద అని రాష్ట్రపతి అన్నారు. తమ జ్ఞానాన్ని సృజనాత్మకత, పట్టుదల, బాధ్యతా భావంతో మేళవించడం ద్వారా, మనయువత సవాళ్లను అవకాశాలుగా మార్చుకుని, మరింత సమ్మిళిత, సుసంపన్నమైన భారతదేశ నిర్మాణానికి దోహదపడగలరు. నైతిక విలువలను అలవర్చుకోవడం విద్యార్థులకు ఎంతో సహాయపడుతుందని రాష్ట్రపతి చెప్పారు. నిజాయితీ, కరుణ, సానుభూతి, ప్రకృతి పట్ల గౌరవం అనేవి కేవలం ఉన్నతమైన నైతిక ఆదర్శాలు మాత్రమే కాదని, అవి సంపూర్ణ అభివృద్ధికి పునాదులని ఆమె అన్నారు. ఈ గుణాలు వారి జీవితాన్ని సుసంపన్నం చేసుకోవడానికి, సమాజానికి, దేశానికి అర్థవంతంగా తోడ్పడటానికి వీలు కల్పిస్తాయి. మన యువత యొక్క శక్తి, ప్రతిభ, నిబద్ధత ద్వారా మాత్రమే వికసిత భారత్ దార్శనికతను సాకారం చేసుకోగలమని రాష్ట్రపతి అన్నారు. వారు ఏ మార్గాన్ని ఎంచుకున్నా, అంకితభావంతో, నిజాయితీతో శ్రేష్ఠతను సాధించాలి అని అన్నారు.

**పట్టబదులకు గోల్డ్ మెడల్స్ ను బహుకరించిన రాష్ట్రపతి**

ఈ కార్యక్రమంలో భాగంగా గోల్డ్ మెడల్ సాధించిన కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థులకు గోల్డ్ మెడల్‌లను రాష్ట్రపతి బహుకరించారు. అంతకుముందు రాష్ట్రపతిని రాష్ట్ర గవర్నర్‌ను, రాష్ట్ర మంత్రులు మంత్రి నారా లోకేష్, పయ్యావుల కేశవ్‌ను ఉపకులపతి ఆచార్య ఎస్.ఎ.కోరి శాలువా కప్పి జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ హేమచంద్ర రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్, ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, ఆయా శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# యూట్యూబర్ 'ప్రశ్న రావణ్' అరెస్టు

## పిఠాపురం పోలీస్టేషన్ వద్ద హైరానా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,జులై 1 (ప్రభాతవార్త):** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాధా మనోహర్ దాస్‌పై ఇటీవల ఏలూరు బహిరంగ సభలో యూట్యూబర్ ప్రశ్న రావణ్ అనుచిత వ్యాఖ్యలు చేసారంటూ పిఠాపురం జనసేన నాయకుడు బొజ్జా కుమార్ ఇచ్చిన ఫిర్యాదుపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.కాకినాడ జిల్లా పిఠాపురం పోలీసులు ప్రశ్న రావణ్‌ను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ వద్ద జరిగిన నాటకీయ పరిణామాలతో ఉత్కంఠ నెలకొంది.అదుపులోకి తీసుకున్న ప్రశ్న రావణ్‌ను పిఠాపురం టౌన్ పోలీస్టేషన్‌లో విచారించారు. విచారణ అనంతరం రావణ్‌ను జిల్లా కోర్టులో హాజరుపరచాలని పోలీసులు ప్రయత్నించారు. పిఠాపురం పోలీస్ స్టేషన్ నుంచి వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించబోతుండగా జనసేన నాయకులు భారీ సంఖ్యలో చేరుకుని ఆందోళనకు దిగారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు క్షమాపణలు చెప్పిన తరువాతే తరలించాలని డిమాండ్ చేసారు. అయితే రావణ్‌కు మద్దతుగా మరో వర్గం ఆందోళనకు రావడంతో ఉత్కంఠగా మారింది. దీంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. 24 గంటల లోపు న్యాయమూర్తి ఎదుట హాజరు పరచాలని పోలీసులు ప్రయత్నాలు చేసారు. పోలీసు స్టేషన్ వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొనడంతో అదనపు బలగాలను మోహరించారు. దీంతో ఏంజరుగుతుందోనని ఆందోళన వ్యక్తంఅవుతుంది.ఎట్టకేలకు పిఠాపురం పోలీసులు న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు.

### వారం - వర్జ్యం

02-07-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, ఆరుద్ర కార్తె
విదియ ఉ.9.37
ఉత్తరాషాఢ ఉ.9.26
వర్జ్యం : మ.1.49-మ.3.34
దు.ఉ.10.00-ఉ.10.52, 2) మ.3.14-సా.4.00
శుభసమయం : ఉ.7.00-8.00
రాహుకాలం - మ.1.30-3.00

### వార్తాఫలం

**మేషం:** పాతమిత్రులనుండి కీలక సమాచారం అందుకుంటారు. సంతాన పరంగా బాధ్యతగా వ్యవహరిస్తారు.

**వృషభం:** అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. పెట్టుబడులకు తగిన సమయం.

**మిథునం:** కలలప్రపంచంలో విహరించకకుండా వాస్తవికతను దృష్టిలో ఉంచుకొని ముందడుగువేసి లాభపడతారు.

**కర్కాటకం:** కార్యాలయంలో అర్థంలేని రాజకీయాలు మిమ్మల్ని విసుగుకలిగిస్తాయి. యాంకరింగ్ రంగంలోవారికి అనుకూలం.

**సింహం:** దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊరట చెందుతారు. సంఘంలో కీర్తిప్రతిష్ఠలు నామమాత్రంగా పెరుగుతాయి.

**కన్య :** సంతానపరంగా విశేషశ్రద్ధను కనబరుస్తారు. ఈరోజు అనేక అనుకూల ఫలితాలను సాధిస్తారు.

**తుల :** రాజకీయరంగాలవారు గౌరవ సత్కారాలు పొందుతారు. మోకాళ్ళనొప్పులు బాధించవచ్చు. వాహన సౌలభ్యం.

**వృశ్చికం:** నూతనకార్యక్రమములను గురించి ఆలోచనలు, చర్చలు మాటల రూపములోనికి వస్తాయి.

**ధనుస్సు:** ఆరోగ్య, వాహనాల విషయంలో జాగ్రత్తలు అవసరం. దూరప్రాంతాలనుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**మకరం:** మీరు చేస్తున్న పనులను గోప్యంగా ఉంచండి. హోటల్ వ్యాపారస్థులకు అనుకూలమైన కాలం.

**కుంభం:** మీ మాటలకు, మంచి తనమునకు గాను సమాజములో మీకు గౌరవప్రతిష్ఠలు పెంపొందుతాయి.

**మీనం:** దీర్ఘకాలిక సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



వెనెజులా భూకంప దుర్ఘటనలో భవన శిధిలాలవద్ద విచారకరంగా కూర్చున్న బాధితులు

# విజయ్ సర్కార్‌ను కూల్చే కుట్ర!

>> కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.

**ఎమ్మెల్యేకు రూ.35 కోట్ల ఆఫర్!**

తంగరై టివికె ఎమ్మెల్యే ఎన్. ఎళయ్యరాజా చెన్నై పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో సంచలన ఆరోపణలు చేశారు. ఐపీడీఎస్ అనే కన్సల్టెన్సీ సంస్థకు చెందిన వ్యక్తి తనకు రూ.35 కోట్ల ప్రలోభం చూపించి, తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ జెసిడి ప్రభాకర్‌పై అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ విషయాన్ని బయటకు చెబితే పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని బెదిరించినట్లు కూడా ఆయన ఆరోపించారు.అరెస్టయిన వారిలో ఒకరు డిఎంకె ఎమ్మెల్యే సెంథిల్ బాలాజీ, ఆయన సోదరుడు అశోక్‌కు అత్యంత సన్నిహితుడని సమాచారం. డిఎంకెపై టివికె మంత్రి తీవ్ర ఆరోపణలుఈ ఘటనపై తమిళనాడు మంత్రి సీటీ నిర్మల్ కుమార్ డిఎంకేపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.సెంథిల్ బాలాజీకి సన్నిహితులు, అలాగే కరూర్ గ్యాంగ్‌కు చెందిన వ్యక్తులు ఈ కుట్రలో నేరుగా పాల్గొన్నారని ఆరోపించారు. కుట్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ పోలీసులు అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీఎంకే ఏఐఏడీఎంకే నేత ఎడప్పాడి పళనిస్వామితో కుమ్మక్కై విజయ్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తమ పార్టీ ఎమ్మెల్యేలకు రూ.10 కోట్ల నుంచి రూ.50 కోట్ల వరకు ఆఫర్లు ఇస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.డిఎంకే అగ్రనేతలు ఎంకే స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్ ఆదేశాల మేరకు సెంథిల్ బాలాజీ పలువురు టివికె ఎమ్మెల్యేలను సంప్రదించారని కూడా మంత్రి ఆరోపించారు. డిఎంకే కౌంటర్ టివికె ఆరోపణలను డీఎంకే ఖండించింది. విచారణ పూర్తికాకముందే దర్యాప్తు వివరాలను లీక్ చేసి ప్రజల్లో తప్పుడు అభిప్రాయం కల్పించేందుకు టీవీకే ప్రయత్నిస్తోందని డీఎంకే అధికార ప్రతినిధి ఏ. శరవణన్ విమర్శించారు.సెంథిల్ బాలాజీపై స్పష్టమైన ఆధారాలు ఉంటే వెంటనే అరెస్టు చేయాలని టీవీకే ప్రభుత్వానికి ఆయన సవాల్ విసిరారు.

# భగ్గుమన్న రెండు లారీలు

>> క్లీనరు సజీవ దహనం జరిగిన సంఘటన బుధవారం తెల్లవారుజామున చోటు చేసు కుంది. సంఘటనకు సంబంధించి స్థానికుల సమాచారం మేర జాతీయ రహదారి ఫ్లైఓవర్‌పై ఒక లారీ డీజిల్ అయిపోయి బ్రేక్ డవున్ అవ్వటం లారీ ముందుకు కదలక సుమారు అర్థ రాత్రి నుండి అక్కడే నిల్చిపోవటం జరిగింది. అయితే గ్రానైట్‌లోడు కలిగిన తాడిపత్రికి చెందిన ఎపి 02 టిఇ 2679 నంబరు లారీ చిలకలూరిపేట వైపు నుండి గుంటూరు వైపు వెళుతున్న క్రమంలో అగి ఉన్న లారీని గుర్తించలేకపోవటంతో లారీ సమీపంలోకి వచ్చేసరికి లారీని తప్పించే క్రమంలో కుడివైపు డివైడర్‌ను బలంగా ఢీకొనటంతో డివైడర్‌పై ఉన్న ఇనుప గడ్డర్‌లు ఎగిరి పడిపోవటం కారణంగా గుంటూరు వైపు నుండి చిలకలూరిపేట వైపు వెళుతున్న పేపర్ లోడు లారీ కర్ణాటక లోని కోలార్ జిల్లా శెట్టి లింగం పల్లి గ్రామంకు చెందిన ఎపి 39 వియఫ్ 1959 నంబరు లారీని బలంగా ఢీకొనటం ఢీకున్న సమయంలో గ్రానైట్ లారీ సుమారు మూడు నుండి నాలుగు మీటర్లు ఎత్తు ఎగిరి పడిపోవటం జరిగిందన్నారు. ఈ క్రమంలో లారీలోని గ్రానైట్ మరియు ఎదురు లారీలోని పేపర్ ఎగిరి రెండు లారీల క్యాబిన్‌లను కప్పి వేయటం జరిగింది. బలంగా ఢీకొనటంతో రెండు లారీల క్యాబిన్‌లు పూర్తిగా అతుక్కు పోయాయి. ఈ విషయం స్థానిక ప్రజలు గమనించి వెంటనే సంఘటన ప్రాంతానికి చేరుకొని లారీ క్యాబిన్‌లలో నుండి వస్తున్న డ్రైవర్ల ఆర్తనాధాల అధారంగా కప్పివేసిన రాళ్లను, పేపర్ కట్టలను తొలగించుకుంటూ ముందుకు పోయి వారిని కాపాడే ప్రయత్నం చేయటం ప్రారంభిస్తున్న తరుణంలో మంటలు ఒక్కసారిగా ఎగిసి పడేసరికి ఎక్కడి వారు అక్కడ నుండి పక్కకు రాక తప్పలేదు. విషయాన్ని వెంటనే అగ్నిమాపక, పోలీసులకు చేరవేయటం జరిగిందన్నారు. లారీల డ్రైవర్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నాపరాయి లారీ డ్రైవర్ మేకల రవికుమార్‌గా గుర్తింపు, నంద్యాల జిల్లా నేరేడుచర్ల గ్రామవాసి అయిన రవికుమార్‌కు భార్య అపర్ణ, ఇద్దరు పిల్లలు ఉన్నారని, అదేవిధంగా రెండో మృతుడు నాపరాయి లారీకి చెందిన క్లీనర్ రమేష్‌గా గుర్తించారు. రెండవ పేపర్ లారీ లోడు డ్రైవర్ ధర్మపతిగా పోలీసులు గుర్తించారు. సంఘటనా స్థలంకు అగ్నిమాపక సిబ్బంది రెండు వాహనాల ద్వారా మంటలను అదుపులోకి తీసుకు వచ్చినా అప్పటికే జరగవల్సిన నష్టం జరిగిపోయింది. సంఘటనా స్థలాన్ని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు అందజేసారు.

# రాష్ట్రంలో 18 నగర వనాలు

>> పచ్చదనాన్ని ఇవ్వడమే కాకుండా, ప్రజల శారీరక, మానసిక ఉల్లాసానికి కేంద్రాలుగా నిలవనున్నాయి. ఇందులో పక్షుల ఆవాసాలు, బోటింగ్, కయాకింగ్ (చిన్న పడవలు నడపడం), ట్రెకింగ్ పాయింట్లు, యోగా కేంద్రాలు, ఓపెన్ జిమ్‌లు వంటి ఎన్నో ప్రత్యేక ఆకర్షణలను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.

**పచ్చదనాన్ని కాపాడుకుందాం**

కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న ఆధునిక నగరాలలో, అలసిన మనుషులకు ఈ నగర వనాలు ప్రకృతిలోని ప్రశాంతతను పరిచయం చేస్తాయి. ఇవి కేవలం నేటి అవసరాల కోసమే కాదు, రాబోయే తరాల కోసం మనం అందిస్తున్న పచ్చని వారసత్వం. ప్రతి ఒక్కరూ వీటిని కాపాడుకుంటూ, మరింత పచ్చని, పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములు కావాల్సి అని పిలుపు నిచ్చారు.

**స్వయంగా పరిశీలించాను... నిజంగా అద్భుతం**

ఈ సమావేశంలో తన కార్యాలయం నుంచి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఉన్న నగర వనాన్ని స్వయంగా వెళ్లి పరిశీలించాను. పచ్చదనం, ప్రశాంతతో పాటు ఏర్పాటు చేసిన అత్యాధునిక వసతులు కుటుంబంతో కలిసి సమయం గడపడానికి ఎంతో అద్భుతంగా ఉన్నాయి. నగర వనానికి సమీపంలోనే ఉన్న గుట్టను, దానిపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని ఈ పార్కుతో అనుసంధానం చేస్తే బాగుంటుంది అన్నారు.పార్కును, గుట్టను కలిపి ట్రెకింగ్ పాయింట్‌గా అభివృద్ధి చేస్తే, అది నగరవాసులకు ఒక సరికొత్త ఆధ్యాత్మిక, సాహస పర్యాటక అనుభూతిని అందిస్తుంద"న్నారు.

# 3వేల డాక్టర్ పోస్టుల భర్తీ

>> ల్లోని వారందరూ ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నానని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో చోటు చేసుక్నుటుకున్న పలు సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. వైద్యులతో వాగ్వాదాలు , దూషణలు లకు దిగకుడా గౌరవాన్ని ప్రదర్శించాలని తెలిపారు. భగవంతుడు ప్రాణాలు ఇస్తుంటే.. వాటిని నిలుపుతున్న వైద్యులకు అభినందనలు తెలుపుతున్నానని చెప్పారు. వైద్యులు కూడా వృత్తిపట్ల నిబద్ధత పాటిస్తూ రోగులు, వారికుటుంబాల్లో ఉండే ఆందోళనను అర్థంచేసుకుంటూ సేవా భావం, మానవతా వాదంతో వ్యవహరించాలని కోరారు. గడిచిన 2 సంవత్సరాల్లో కొత్తగా విధుల్లోనికి వచ్చిన 3000 మంది యువ వైద్యులు రోగులకు వైద్య సేవలు అందిస్తూనే పరిశోధనలపై దృష్టి పెట్టాలన్నారు.కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు బాలరాజు, కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, స్థానిక పట్టణ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, వరుణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం జరిగిన 'జాతీయ వైద్యుల దినోత్సవ' వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాల్లో కూటమిప్రభుత్వం ప్రభుత్వాసుపత్రుల బలోపేతానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకున్నందువల్ల ఓపీలో 18!!, ఐపీలో 6.5!! చొప్పన వృద్ధి నమోదైందన్నారు. జీరో వెకెన్సీ విధానంలో ప్రభుత్వాసుపత్రుల్లో పారా మెడికల్ కేటగిరిలో అన్ని స్థాయుల్లో కలిపి 12వేల ఖాళీలను అత్యంత పారదర్శకంగా భర్తీ చేసామన్నారు.వైద్యుల ఖాళీల్లో 3వేల వరకు భర్తీచేసినట్లు తెలిపారు.

# హెడ్ కానిస్టేబుళ్లు అరెస్టు

>> దర్యాప్తులో తేలింది. కొన్ని కేసులు, నాన్‌బెయిలబుల్ వారెంట్లు ఉన్న సాయి కృష్ణను మార్కాపురంలో అదుపులోకి తీసుకుని, కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో అక్రమంగా నిర్బంధించినట్లు సిట్ పేర్కొంది.

ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఇన్‌స్పెక్టర్ నాగరాజును సిట్ జూన్ 23న అరెస్ట్ చేయగా, కోర్టు అతనికి జులై 8 వరకు రిమాండ్ విధించింది. మరో ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు అశోక్, నాని ఇప్పటికే పోలీసులకు లొంగిపోగా, వారిని కూడా ప్రభుత్వం సస్పెండ్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. ఐజీ ఎం. రవిప్రకాశ్ నేతృత్వంలోని సిట్ బృందం కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తోంది.

# పెన్షన్ల పంపిణీలో ఎపి టాప్

>> వచ్చామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించగలుగుతున్నామన్నారు. తల్లికి వందనం, స్త్రీశక్తి, దివ్యాంగ శక్తి, మత్స్యకారుల సేవలో, ఆటో డ్రైవర్ల సేవలో లాంటి వివిధ పథకాలను అమలు చేశాం. మహిళలను పారిశ్రామిక, వ్యాపార వేత్తలుగా తయారు చేసేందుకు వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం చేపట్టాం. పొదుపు ఉద్యమంలో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారు. అందుకే బ్యాంకులు కూడా డ్వాక్రా మహిళలకు పెద్ద ఎత్తున రుణాలు అందించేందుకు ముందుకు వస్తున్నాయ్ని అని ముఖ్యమంత్రి అన్నారు.

**రాష్ట్రంలోనే అగ్రగామిగా నెల్లూరు జిల్లా**

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మా ఆకాంక్ష. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు రీజియన్లుగా చేసి అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తున్నాం. అభివృద్ధిలో సంపద సృష్టిలో నెల్లూరు జిల్లా దేశంలోనే అగ్రగామి జిల్లాగా మారుతుంది. రామాయపట్నం పోర్టు, కృష్ణపట్నం పోర్టు, దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ సెంటర్ వస్తున్నాయి. రామాయపట్నం వద్ద బిపిసిఎల్ లక్ష కోట్లతో రిఫైనరీ పెడుతోంది. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో కూడా పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి. ఇప్పటికే గూడూరు ప్రాంతంలో 27 మెగా పరిశ్రమలు వచ్చాయి. మెగా ఫర్నిచర్ పార్కు కూడా ఏర్పాటు కాబోతోంది. మన రాష్ట్రంలోనే ఉన్న శ్రీసిటీ దేశ పారిశ్రామిక ప్రాంతాలకు ఆదర్శం. జాతీయ రహదారి కారిడార్లు, 4 లేన్ రైల్వే ట్రాక్ కూడా మన ప్రాంతం నుంచి వెళ్లేలా ప్రాజెక్టులు వస్తున్నాయి. అన్ని పోర్టులకూ రైల్వే లైన్లను అనుసంధానించి ఈ ప్రాంతాన్ని లాజిస్టిక్స్ కేంద్రంగా తయారు చేస్తాం అని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ అవసరమైన రాజధాని అమరావతి గొడ్డలి పార్టీకి అవసరం లేదు. అందుకే ఇంకా రాజధానిపై కుట్రలను కొనసాగిస్తూనే ఉన్నారు. ఇప్పుడు వేగంగా పనులు జరుగుతుంటే సహించలేకపోతున్నారు. గత పాలకుడు తీసుకున్న అస్తవ్యస్త నిర్ణయాలతో రాష్ట్రానికి రాజధానే లేకుండా పోయింది. మూడు రాజధానుల పేరిట గందరగోళ పరిచారు. ఎవరైనా పొరుగు రాష్ట్రాలకు వెళ్తే ఎపికి మూడు రాజధానులా అని హేళనకు గురయ్యారు. పార్లమెంటులో శాశ్వత రాజధాని చట్టం చేస్తుంటే మావిగన్ అంటూ కొత్త ఆటలు మొదలు పెట్టారు. అమరావతి పరిరక్షణ కోసం అంటూ రౌడీలతో ఇప్పుడు దండయాత్ర చేస్తున్నారు. నిలకడలేని వ్యక్తులు రాజకీయ పార్టీ పెట్టి ప్రజల్ని ఇబ్బందులు పెడుతున్నారు.

**హోంమంత్రిపై అవమానకర వ్యాఖ్యలు**

విజయవాడలో యువకుడి అదృశ్యం ఘటన నా దృష్టికి వస్తూనే సిఐను సస్పెండ్ చేశాం, చర్యలకు ఆదేశించాం. కానీ వైసీపీ నాయకులు కులాల మధ్య వివాదాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులతో విష ప్రచారం చేస్తున్నారు. గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లతో ఆ పార్టీ నేతలు రెచ్చిపోతున్నారు. హోం మంత్రి అనిత మేకప్‌పై ఆ పార్టీ నేతలు అసహ్యంగా, అవమానకరంగా మాట్లాడారు. మహిళా కమిషన్ ఈ అంశంపై గట్టిగా ప్రశ్నించినా ఆ పార్టీ నేతలు తమ వ్యాఖ్యల్ని సమర్థించుకుంటున్నారు. జగన్ సహకారం లేకపోతే ఆయన వెంట ఉన్న నేతలు విచ్చలవిడిగా మాట్లాడే పరిస్థితి ఉండదు. మా పార్టీలో ఈ తరహా మాట్లాడిన వారిని పార్టీ నుంచి బయటకు పంపించాం. మేం యజ్ఞంలా అభివృద్ధి చేస్తుంటే వైసీపీ నేతలు రాక్షసుల్లా దానికి ఆటంకం కలిగిస్తున్నారు అన్ని చంద్రబాబు అన్నారు.

**డ్వాక్రా మహిళలకు అభినందన**

అనంతరం ప్రజా వేదిక సమీపంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శించారు. సెర్ప్ ఆధ్వర్యంలో స్వయం సహాయ సంఘాల మహిళలు ప్రదర్శించిన అధునాతన కుట్టు మిషన్లను సిఎం తిలకించారు. ఆధునిక కుట్టు మిషన్‌తో సీఎం చంద్రబాబు చిత్ర పటాన్ని అప్పటికప్పుడే తయారు చేసిన మహిళలు దానిని ముఖ్యమంత్రికి అందించారు. అరటి నారతో తయారు చేసిన వివిధ ఉత్పత్తులను చూసిన సిఎం డ్వాక్రా సంఘాల మహిళలను అభినందించారు. ప్రకృతి సేద్యం ద్వారా పండిస్తున్న ఉద్యాన పంటల ఉత్పత్తులు, మత్స్యకార బోట్లకు బిగించే ట్రాన్స్ పాండర్లను సిఎం పరిశీలించారు. అదే విధంగా పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గతంలో అభివృద్ధి సంక్షేమ విషయంలో రెండవ స్థానంలో ఉండేదని ఇప్పుడు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని జిల్లా కలెక్టర్ హిమాన్ శుక్లాను అభినందించడం జరిగింది. గూడూరు నియోజకవర్గ అభివృద్ధి బాగుందని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌ని అభినందించారు జిల్లాలో పెన్షన్ పంపిణీ విషయంలో 91 శాతం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అనంతరం శాఖల వారీగా వారి వారి పనితీరును బట్టి ఎంతవరకు పని చేస్తున్నారో రికార్డు పూర్వకంగా తెలుపుతూ ఇంకా చురుగ్గా పనిచేయాలన్నారు.

**ఓడూరు గ్రామానికి వరాల జల్లు..**

గూడూరు గ్రామపంచాయతీలో సిసి రోడ్డు డ్రైనేజీ వాటర్ పైప్లైన్ పూర్తిస్థాయిలో గ్రామానికి కావాల్సిన అన్ని పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్‌కి ఎమ్మెల్యేకి ఆదేశాలు జారీ చేయడం జరిగింది జిల్లాలో అక్రమ గంజాయి డ్రగ్స్ పూర్తిస్థాయిలో అరికట్టినందుకు జిల్లాఎస్పీ అజిత వేజెండ్ల ఏఎస్పి సౌమ్య, డి.ఎస్.పి దీక్షిత్లను ప్రత్యేకంగా అభినందించారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు రౌడీయిజాలో రాజీ పడకూడదని వారికి ఆదేశాలు ఇచ్చారు.

# ఇటు సంక్షేమం, అటు అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**● మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టీకరణ ● శ్రీకొలనులో రూ.1.31 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం**



**అనుమసముద్రంపేట, (నెల్లూరు), జులై 1 ప్రభాతవార్త:** ఆనం రామనారాయణరెడ్డి ఏఎస్‌పేట మండలంలోని శ్రీకొలను గ్రామ పర్యటన సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణాన్ని తలపించింది. గ్రామ ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి మంత్రికి ఘనస్వాగతం పలికారు. జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రాంగణానికి బాలికలు పూలబాటతో మంత్రిని ఆహ్వానించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలు హారతలు పట్టి స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శ్రీకొలను గ్రామంలో మొత్తం రూ.1.31 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు. రూ.31.50 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ ఆరోగ్య కేంద్రం భవనాన్ని ప్రారంభించగా రూ.31 లక్షలతో నిర్మించిన 5సిసిరోడ్లను ప్రజలకు అంకితం చేశారు. రూ.28 లక్షలతో చేపట్టనున్న సాగునీటి చెరువు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. టిటిడి శ్రీవాణి ట్రస్ట్ నిధులతో రూ.40లక్షల వ్యయంతో నిర్మించనున్న శ్రీ గంగమ్మ అమ్మవారి ఆలయానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, రాష్ట్ర పాఠశాలల, సంక్షేమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్, టిడిపి మండల అధ్యక్షుడు అబ్బూరి రమేష్‌నాయుడు, రాజవోలు సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి నర్సింహారెడ్డి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు పులిమి సుధాకర్‌రెడ్డి, టిడిపి మండల మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ జిలానీబాషా, జిల్లా తెలుగుయువత మాజీ అధ్యక్షుడు ఏలూరి మాల్యాద్రి నాయుడు, పేట మాజీ ఎంపిటిసి సభ్యులు షేక్ షబ్బీర్‌బాషా, జనసేన పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సయ్యద్ అక్బర్‌బాషా, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్‌బాషా, షేక్ యస్దానిబాషా, ఇతర పార్టీ ముఖ్య నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**శ్రీకొలను గిరిజన కాలనీలో పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి 'ఆనం':** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్‌పథకం కింద లబ్ధిదారులకు మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి బుధవారం ఏఎస్‌పేట మండలంలోని శ్రీకొలను గ్రామ గిరిజన కాలనీలో స్వయంగా ఇంటింటికి వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేశారు.

ఈసందర్భంగా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి వృద్ధులు. వికలాంగులు, వితంతువులు, బ్రాహ్మణులతోపాటు ఇతర పెన్షన్ లబ్ధిదారులను ఆప్యాయంగా పలుకరించి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ అవసరమైన సూచనలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేస్తున్న మూడు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి రామనారాయణరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# హీరో మోటోకార్ప్ గ్లోబల్ పార్ట్స్ సెంటర్-2.0కు సిఎం చంద్రబాబు శంకుస్థాపన

**రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ప్రాజెక్టు దోహదమన్న ముఖ్యమంత్రి**

**సత్యవేడు, జులై 1 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం సత్యవేడు మండలం మదనపాళెం గ్రామంలోని హీరో మోటోకార్ప్ గ్లోబల్ పార్ట్స్ సెంటర్ 2.0 కేంద్రానికి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ప్రపంచంలోనే అతి పెద్ద ద్విచక్రవాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ తన రెండో గ్లోబల్ పార్ట్స్ సెంటర్ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా వరదయ్యపాళెం మండలంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాళెం మండలం మదనపాళెంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుని అక్కడి నుంచి శంకుస్థాపన ప్రాంగణానికి ముఖ్యమంత్రి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హీరో మోటోకార్ప్ సంస్థ చేపట్టనున్న గ్లోబల్‌పార్ట్స్ సెంటర్ 2.0 ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి, ఉపాధి అవకాశాల విస్తరణకు దోహదం అవుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హీరో మోటోకార్ప్ గ్లోబల్ విడి భాగాల సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లకు వేగవంతమైన సేవలు అందించడం లక్ష్యంగా ఈ గ్లోబల్ పార్ట్స్ సెంటర్‌ని ఏర్పాటు చేస్తున్నట్లు హీరో సంస్థ తెలిపింది. అనంతరం




హీరో మోటోకార్ప్ సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డా. పవన్ ముంజాల్, అనీషా ముంజాల్, సీఈవో హార్షవర్ధన్ చిట్లే, సంస్థ ప్రతినిధులు, రాష్ట్ర మంత్రులు, అధికారులతో కలసి హీరో మోటోకార్ప్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్న ప్రదేశాన్ని ముఖ్యమంత్రి పరిశీలించారు. భవిష్యత్‌లో ప్లాంట్ ద్వారా చేయనున్న ఉత్పత్తి, నిల్వ పంపిణీ విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రిని, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను హీరో మోటోకార్ప్ సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ పవన్ ముంజాల్ ఘనంగా సన్మానించారు. హీరోమోటో కార్ప్ వ్యవస్థాపకుడు, మాజీ చైర్మన్ బ్రిజ్‌మోహన్ లాల్ ముంజాల్, 103వ జయంతిని పురస్కరించుకుని ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అనంతరం హీరోమోటో కార్ప్ సంస్థ సిఇఒ హార్షవర్ధన్ చిట్లే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధికి మరో మైలురాయిగా రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి మరింత ఊతమిస్తూ తిరుపతి జిల్లాలో హీరో మోటోకార్ప్ సంస్థ రెండవ గ్లోబల్ పార్ట్స్ సెంటర్‌కి శంకుస్థాపన నిర్వహించామన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి, సుపరిపాలన, సమ్మిళిత అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలకు అందిస్తున్న ప్రోత్సాహం, అనుకూల విధానాలు పెట్టుబడులను ఆకర్షించబడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు, జేసీ ఆర్.గోవిందరావు, ఎమ్మెల్యే ఆదిమూలం, సూళ్లూరుపేట ఆర్డీఒ దేవేందర్‌రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు కంభంపాటి రామ్మోహనరావు, ప్రజాప్రతినిధులు, హీరో మోటోకార్ప్ సంస్థ శ్రీసిటీ అధికారులు, సిబ్బంది, వివిధశాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో పెన్షనర్ల కళ్ళల్లో ఆనందం

**● విజయనగరం జిల్లా పాచలవలసలో పెన్షన్లు పంపిణి చేసిన మంత్రి శ్రీనివాస్**



**విజయనగరం, జులై 1 ప్రభాతవార్త:** ప్రభుత్వం నుంచి ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో పెన్షనర్ల కళ్ళల్లో ఆనందం చూడగలుగుతున్నామని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం దత్తిరాజేరు మండలం పాచలవలస గ్రామంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రతి నెలా ఒకటినే పింఛన్ల పంపిణీ చేయటం జరుగుతుందనీ, పింఛన్ల పంపిణీ విధానంలో దేశానికే ఏపీ ఆదర్శం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పెన్షన్ల కోసం రూ.68,598.44 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సంక్షేమానికి పునాదిగా అన్న ఎన్టీఆర్ నిలిచారు. 1983లో ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2014 -19లో పెన్షన్ రూ.2 వేలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు గారిదేనని, నేడు రాష్ట్రంలో సామాజిక పెన్షన్ ద్వారా లబ్ధిదారులకు రూ.4 వేల పెన్షన్‌ను అందిస్తున్న ఘనత కూడా కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో రూ.66 వేల కోట్లు పింఛన్ పంపిణీ కోసం ఖర్చు చేయటం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని పెన్షన్లు పంపిణీ చేసి పేదలు మరింత గౌరవంగా జీవించేలా చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఉద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ పివివి గోపాల రాజు, దత్తిరాజేరు పార్టీ మండల అధ్యక్షులు చప్పా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు

**● సద్విమర్శలను స్వాగతిస్తాం.. వ్యక్తిగత దూషణలు చేస్తే సహించం ● సోషల్ మీడియా ఫిర్యాదులపై ప్రత్యేక విభాగం అవసరమైతే కొత్త చట్టాలు తీసుకొస్తాం ● ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**



**విజయవాడ, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును మన స్ఫూర్తిగా స్వాగతిస్తామని, అయితే సరైన ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే మాత్రం ఎంత మాత్రం ఉపేక్షించబోమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. వాక్ స్వాతంత్రం అనేది అపరిమితమైన హక్కు కాదని, దానికీ కొన్ని పరిమితులు ఉన్నాయన్నారు. ఇతరుల హక్కులను కాలరాసే హక్కు దానికి లేదన్నారు. సోషల్ మీడియాలో మత విశ్వాసాలను గాయపరచడం, వ్యక్తిగత దూషణలకు దిగడం, హత్యా బెదిరింపులకు పాల్పడడం, దేవుళ్లు, దేవతలపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేయడం సమంజసం కాదని స్పష్టం చేశారు. ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇందుకోసం అవసరమైతే కొత్త చట్టాలు, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. వాక్ స్వాతంత్రం.. సోషల్ మీడియా దుర్వినియోగంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బుధవారం సాయంత్రం సోషల్ మీడియాలో సందేశం ఇచ్చారు. 'సోషల్ మీడియా మన అభిప్రాయాలను చెప్పడానికి, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి, ఒకరితో ఒకరు అనుసంధానమవ్వడానికి, ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి ఇది ఒక శక్తివంతమైన వేదిక. భావ ప్రకటన స్వేచ్ఛ అనేది మన రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు. ఆ హక్కును గౌరవిస్తాను.. ప్రభుత్వం గౌరవిస్తుంది. కానీ వాక్ స్వాతంత్రం ముసుగులో ఇతరుల హక్కులకు భంగం వాటిల్లితే చట్టపరమైన పరిణామాలు తప్పవు అని హెచ్చరించారు. 'ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ అంటే ఫ్రీడమ్ టూ అబ్యూజ్ కాదు. ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు మీకుంది. మమ్మల్ని ప్రశ్నించే హక్కు మీకుంది. మా నిర్ణయాలతో విభేదించే హక్కు మీకుంది. అదే ప్రజాస్వామ్యం... దాన్ని మేము స్వాగతిస్తామ్ము అని పేర్కొన్నారు.

**ఫేక్ అకౌంట్ల వెనుక దాక్కుని అరాచకాలా?:** 'గత కొన్ని ఏళ్లుగా సోషల్ మీడియాను కొందరు తప్పుడు పనులకు వాడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఫేక్ అకౌంట్ల వెనుక దాక్కుని అసభ్యంగా మాట్లాడడం, వ్యక్తిగతంగా తిట్టడం, పరువు తీయడం, ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం ఎక్కువైపోయింది. అబద్ధపు ప్రచారాలు చేయడం, ఫోటోలను అసభ్యంగా మార్చడం, భయపెట్టడం వంటి పనులకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా మహిళలను టార్గెట్ చేస్తూ చండాలమైన పోస్టులు పెడుతున్నారు. ఇలాంటి పనులను భావ ప్రకటన స్వేచ్ఛ అనరు. ఇది మంచి విమర్శ కాదు, ప్రజాస్వామ్యం అసలే కాదు. తప్పులను ఎత్తిచూపడం, సరదాగా సెటైర్లు వేయడం, సొంత అభిప్రాయాలను చెప్పే హక్కును మేము పూర్తిగా గౌరవిస్తాము. కానీ కావాలనే అబద్ధాలు ప్రచారం చేయడం, విద్వేషాలు రెచ్చగొట్టడం, ప్రాణాలతో చెలగాటం ఆడుతామని బెదిరించడం, ఆన్‌లైన్ వేధింపులకు పాల్పడడం, ఒకరి పరువు తీయాలని చూడడం... ఇవన్నీ భావ ప్రకటన స్వేచ్ఛ కిందకు రావు. వీటిని ఏమాత్రం సమర్థించలేమ్ము అని డి.సిఎం పవన్ హెచ్చరించారు. 'నేరానికి కులం, మతం, లేదా రాజకీయ పార్టీ అనే తేడాలు ఉండవు.

VMRDA **విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ**

**పత్రికా ప్రకటన**

**Eoffice No.11021/96/2026/L3 (c-3314853),Dt.30-06-2026.**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది M/s S.D.Groups Rep. by its Managing Partner శ్రీ కాండ్రేగుల శ్రీరాములు & M/s Ananda Profiles Pvt. Ltd rep. by its Managing Director శ్రీ జాగర్లమూడి సురేష్ బాబు గారు, విశాఖపట్నం జిల్లా, సబ్బవరం మండలం, బాటజంగాలపాలెం గ్రామం నందలి సర్వే సంఖ్యలు 189-2-B, 189-2-C, 189-3A-1, 189-3A-3, 189-3A-4-B-2-B, 189-4A 2, 190-2A-2 Part, 190-2C-2 లో ఎకరములు 11.7637 సెంట్లు గల భూమిని లేఅవుట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆర్.సి.నెం.1167/0116/LP/VMRDA/2025 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.

కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 7 రోజులలోపు వీఎంఆర్‌డిఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియచేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి, సదరు దరఖాస్తు పై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటిన్ కమీషనర్, VMRDA

# జగన్‌కు దమ్ముంటే పులివెందుల వదిలి ఎక్కడి నుంచైనా పోటీ చేయాలి

**● రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్ ● నర్సీపట్నంలో ఎంపికి ఘన సన్మానం ● జనసంద్రంగా మారిన భారీ ర్యాలీ**



**నర్సీపట్నం, జులై 1 ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన చింతకాయల విజయ్ అభినందన సభ నర్సీపట్నంలో అత్యంత ఘనంగా జరిగింది. రాజ్యసభ ఎంపీగా ప్రమాణస్వీకారం చేసి తొలిసారిగా నర్సీపట్నం వచ్చిన సందర్భంగా ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆయన నర్సీపట్నం దుర్గా మల్లేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేలాది మంది ప్రజలు, అభిమానులు, కార్యకర్తల నడుమ భారీ ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. దారిపొడవునా ఇసుకవేస్తే రాలనంత జనసందోహంతో ఈ ర్యాలీ నర్సీపట్నంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జరిగిన ఈ వేడుకలో పలువురు రాజకీయ ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొని విజయ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగించారు. భవిష్యత్తులో జిల్లాను విజయ్ ముందుకు నడిపించాలని గండి బాబ్జీ ఆకాంక్షించారు. సీనియర్ నాయకులు దాడి వీరభద్రరావు మాట్లాడుతూ వైసిపి హయాంలో అయ్యన్న కుటుంబాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, చెరువులను ఆక్రమించింది వైసిపి నాయకులేనని విమర్శించారు. పెద్ద చెరువులో శివ పార్వతులు ఏర్పాటును అడ్డుకోవడం సిగ్గుచేటని, విజయ్ పడిన కష్టానికి దక్కిన ఫలితమే ఈ రాజ్యసభ పదవి అని కొనియాడారు. అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ మాట్లాడుతూ.. రాజ్యసభలో పలువురు సభ్యులు తెలుగులో ప్రమాణస్వీకారం చేస్తే, విజయ్ హిందీలో అనర్గళంగా చేశారని, ఆయన సామాన్యమైన వ్యక్తి కాదని ప్రశంసించారు. దేశంలోనే అతి చిన్న వయసులో రాజ్యసభ సభ్యుడు కావడం చిన్న విషయం కాదని, అనకాపల్లి పార్లమెంటు అభివృద్ధికి తామిద్దరం కలిసి సమష్టిగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. హోం మంత్రి అనిత ప్రసంగిస్తూ సైకోలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయాలు చేయడం ఎంతో కష్టమని, అయినా వారి కుట్రలను, కేసులను ధైర్యంగా ఎదుర్కొని నిలబడ్డ వ్యక్తులు అయ్యన్న, విజయ్ లే అని ప్రశంసించారు. అయ్యన్న ఒకే పార్టీకి కట్టుబడి ఉన్న నాయకుడని, ఆయనపై కేసులు పెట్టిన రోజు కూడా ఏమాత్రం వెనుకడుగు వేయలేదని గుర్తుచేశారు.

మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కేంద్రం తీసుకునే నిర్ణయాల్లో విజయ్ భాగస్వామ్యం కావడం శుభపరిణామం అన్నారు. వైసిపి ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టడంలో విజయ్ కీలక పాత్ర పోషించారని, అప్పట్లో జగన్మోహన్ రెడ్డికి చెమటలు పట్టించింది అయ్యన్న, విజయ్ లేనని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ స్పీకర్ పదవి ఇచ్చి తన నోటికి తాళం వేశారని సరదాగా వ్యాఖ్యానించారు. ఇది సన్మాన సభ కాదని, ఆశీర్వాద సభ అని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో చేపట్టే పనులను పార్టీ నాయకులు బాధ్యతగా పర్యవేక్షించాలని సూచించిన ఆయన, తప్పుడు పనులను తాను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించనని స్పష్టం చేశారు. సభలో చివరగా రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, నియోజకవర్గ ప్రజల సహకారంతోనే తాను ఈ స్థాయికి చేరుకున్నానని వినమ్రంగా తెలిపారు. ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా తాను ముందుండి పోరాడతానని భరోసా ఇచ్చారు. తాను ఎప్పటికీ పార్టీ జెండాకు కూలీగా పనిచేస్తానని చంద్రబాబుకు మాటిచ్చానని, దానికి తగ్గట్టుగానే గతంలో ఇచ్చిన మాటను తాను నిలబెట్టుకున్నానని చంద్రబాబు చెప్పారని గుర్తుచేసుకున్నారు. తనను సొంత కుటుంబ సభ్యుడిలా భావించిన నారా లోకేష్ ఈ అవకాశం కల్పించారని కృతజ్ఞతలు తెలిపారు. జగన్‌కు దమ్ముంటే పులివెందుల వదిలి బయటకు వచ్చి పోటీ చేయాలని సవాల్ విసిరారు.

# విషపురుగు కాటు

**● 16మంది విద్యార్థులకు అస్వస్థత... ఆస్పత్రిలో చేరిక ● చిత్తూరు జిల్లా డిఎంపురం ఉన్నతపాఠశాలలో ఘటన**

**చిత్తూరు(కార్వేటినగరం), జులై 1 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా జిడినెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరం మండలంలోని డియంపురం ఉన్నతపాఠశాల విద్యార్థులకు విషపురుగుకాటు వేయడంతో శరీరమంతా దద్దుర్లు, దురదలతో విలవిల్లాడారు. ఈ ఉదంతం మంగళవారం జరిగింది. ఉన్నతపాఠశాలలో 8, 9, 10 తరగతులు చదువుతున్న వారిలో దాదాపు 19మంది వరకు విద్యార్థినీవిద్యార్థులు వింత పురుగు పాకడంతో ఏం జరిగిందో తెలియక భయంతో వణికిపోయారు. కార్వేటినగరం మండలంలోని డి.యం. పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విషపురుగుల దాడి కలకలం రేపింది. తరగతి గదుల్లో ఉన్న విద్యార్థుల శరీరంపై ఒక్కసారిగా దురదలు రావడంతో అవస్థలు పడ్డారు. ఇలా సుమారు 16 మంది విద్యార్థుల శరీరంపై దద్దుర్లు ఏర్పడడంతో అసలు ఏం జరిగిందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. అస్వస్థతకు గురైన విద్యార్థుల విషయం తెలుసుకున్న పాఠశాల హెచ్‌ఎం తో పాటు ఉపాధ్యాయులకు ఏదో విష పురుగు కాటుకు గురైనట్లు గుర్తించారు. అప్రమత్తమైన ఉపాధ్యాయులు వెంటనే పుత్తూరు ఆసుపత్రికి తరలించారు. విద్యార్థుల పరిస్థితిని గమనించిన ఉపాధ్యాయులు వెంటనే అసలు కారణాన్ని వెతికే ప్రయత్నం చేశారు. పాఠశాల పరిసరాల్లో తిరుగుతున్న ఒక రకమైన విషపురుగు కాటు వల్లే పిల్లలకు ఈ పరిస్థితి వచ్చిందని వారు గుర్తించారు. ఆలస్యం చేయకుండా, దురదలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులందరినీ వెంటనే పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాదముని రెడ్డి ఈ విషయాన్ని వెంటనే కార్వేటినగరం ఎంఇఒ విజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఉన్నతాధికారులకు సమాచారమిచ్చారు. పుత్తూరు ఆసుపత్రి వైద్యులు విద్యార్థులకు తక్షణమే అత్యవసర చికిత్స, యాంటీ అలర్జీ మందులను అందించారు. ఈ విషపురుగుల కాటు వల్ల ప్రాణాపాయం ఏమీ లేదని, పిల్లలందరూ క్షేమంగానే ఉన్నారని వైద్యులు స్పష్టం చేయడంతో అటు తల్లిదండ్రులు, ఇటు విద్యాశాఖ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## రేపటిలోగా గురుకుల పాఠశాలల్లో చేరాలి

**విజయవాడ, జులై 1 ప్రభాతవార్త:** ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థినీ విద్యార్థులు ఈనెల 3వ తేదీలోపు తమకు కేటాయించిన పాఠశాలల్లో చేరాలని కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల సమన్వయ అధికారి ఏ.మురళీ తెలిపారు. రేపు సాయంత్రంలోగా పాఠశాలల్లో చేరని విద్యార్థుల సీట్లు రద్దుచేసి వారి స్థానంలో తదుపరి మెరిట్ జాబితాలో ఉన్న అర్హులైన విద్యార్థులకు సీట్లు కేటాయిస్తామన్నారు. ఎంపికయిన విద్యార్థులు ఆలస్యం చేయకుండా తక్షణమే తమకు కేటాయించిన పాఠశాలలకు వెళ్ళి ప్రవేశ ప్రక్రియను పూర్తిచేయాలని, గడువు దాటిన వారిసీట్లు రద్దు చేస్తామని హెచ్చరించారు.



రేఖా నెం.1261/2026/ఊ1 తే.02.06.2026 ది  శ్రీ జిల్లా కలెక్టర్, శ్రీకాకుళం వారి కార్యాలయం

ఫారమ్ నెం. VI (ఎ)

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ నుదహరించిన షెడ్యూల్ భూములు ప్రజా ప్రయోజనము నిమిత్తం **శ్రీకాకుళం జిల్లా, పలాస డివిజన్** పరిధిలో ప్రభుత్వం వారిచే ఇటీవల మంజూరు చేయబడిన విద్యుత్ రహిత మురుగునీటి శుద్ధి కర్మాగారం (Natural Sewage Treatment Plant -NSTP) నిర్మాణం నిమిత్తం పలాస మండలములో గల **చిన్నబడం** గ్రామములో గుర్తించబడిన ప్రైవేటు భూములను భూ సేకరణ నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున **శ్రీ జిల్లా కలెక్టర్, శ్రీకాకుళం వారు** భూ సేకరణ చట్టం 2013 (సెంట్రల్ ఆర్ట్ నెం.30 ఆఫ్ 2013 వలన ప్రకారం భూ సేకరణ, పునరావాసం, పునః స్థాపనలలో న్యాయపరమైన నష్ట పరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టములో సెక్షన్ 11(1) నిబంధనలు అనుసరించి, ఇందుకు సంబందించిన యావన్మందికి ఇందుములముగా ఈ ప్రాదమిక ప్రకటన ప్రకారం తెలియజేయబడుచున్నది. ఈ భూ సేకరణ వల్ల నిర్వాసిత కుటుంబాలు లేవు.

పైన పేర్కున్న చట్టములో సెక్షన్- 12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి **శ్రీ రెవిన్యూ డివిజనల్ అధికారి, పలాస** వారిని, వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూముల సేకరణకై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు శ్రీయుత జిల్లా కలెక్టర్ వారిచే **రేఖా నెం. 2050/2022 ఊ1 తేది 07.10.2024** ద్వారా అధికారము ఇవ్వబడినది.

పై చట్టములోని సెక్షన్ 11 (4) ననుసరించి ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుంచి రెవిన్యూ డివిజనల్ అధికారి/ భూ సేకరణ అధికారి, పలస వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం / కొనుగోలు (క్రయ విక్రయములు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

పై చట్టములో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధిత వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా రెవిన్యూ డివిజనల్ అధికారి/భూసేకరణ అధికారి, పలస వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలా చేసుకొనవచ్చును. (ఇందుతో భూ సేకరణ కు ప్రతిపాదించబడిన భూముల వివరములు జతపర్చడమైనది).

షెడ్యూల్

జిల్లా : శ్రీకాకుళం  మండలం : పలాస  గ్రామం : చిన్నబదాం

| వరుస సంఖ్య | సర్వే నెంబర్ | భూ వివరణ | పూరా విస్తీర్ణం (ఎ. సెంట్లు) | సేకరించే విస్తీర్ణం (ఎ. సెంట్లు) | పట్టాదారు పేరు మరియు చిరునామా | సరిహద్దులు ఉత్తర | దక్షిణ | తూర్పు | పడమర | చెట్లు, నిర్మాణం మొదలగునవి వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 106-16E | నంజ | 0.09 | 0.09 | మాదిన వెంకటేశం తండ్రి చంద్రయ్య | 106-16D | 105 | 106-10C | 83 | 0 |
| 2 | 106-16D | నంజ | 0.09 | 0.09 | మాదిన బాలకృష్ణ తండ్రి చంద్రయ్య | 106-16C1 | 106-16E | 106-21B | 106-8 | 0 |
| 3 | 106-16C1 | నంజ | 0.05 | 0.05 | మాదిన బాలకృష్ణ తండ్రి చంద్రయ్య | 106-16C2 | 106-16D | 106-21A | 106-8 | 0 |
| | మొత్తం | | | ఎ.0.23 సెంట్లు | | | | | | |

సం/- స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఐ.ఏ.ఎస్.,
జిల్లా కలెక్టర్, శ్రీకాకుళం

వార్త

మనం ఎంత నిజాయితీ పరులం అయి ఉంటే, ప్రభుత్వం పరిపాలన అంత చక్కగా సాగుతుంది.

- జఫర్సన్

# 'పెళ్లి' పుస్తకానికి చెదలు!

భారతీయ వైవాహిక వ్యవస్థ కట్టుబాట్లకు ప్రపంచవ్యాప్తంగా జనం నీరాజనాలర్పిస్తున్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలంటే పాశ్చాత్య దేశాలూ మెచ్చుకోలుగా ప్రస్తావిస్తాయి. ఇదే తరుణంలో వైవాహిక భాగస్వాముల మధ్య వికారాలు కూడా నవ్వులపాలవుతున్నాయి. ఎన్నో వేల సంవత్సరాలుగా ఈ కట్టుబాట్లకు అగ్రస్థానమిస్తున్నాం. రెండు వేర్వేరు కుటుంబాల నుంచి వచ్చిన ఒక ఆడ మగా పాణిగ్రహణం పూర్తయ్యాక ఒకరినొకరు అర్థం చేసుకుని తరించడమే అందులోని అంతరార్థం. పవిత్ర ధర్మంలా ఆచరించి నూరేళ్లు పండించుకోవడమే కీలకం. వరకట్నాలు, కన్యాశుల్కాల వంటి ఆచారాలకు కాలదోషం పట్టి ఇప్పుడు భార్యాభర్తల అనురాగ మైత్రి మాత్రమే జీవితానుబంధంగా పెనవేసుకుపోతుందని చాటి చెప్పగల రోజుల్లో జీవిస్తున్నాము. ప్రాశ్చాత్య దేశాలలో కలిసికట్టుగా ఉండలేని కాంట్రాక్టు ఉన్నా లేకున్నావద్దనుకుంటే తప్పుకాదు. వారి మధ్య ఏవిధమైన ఆత్మీయ బంధాలు ఉండవు. అక్కడేమీ ఎలాంటి అభ్యంతరాలుండవు. అనుమానాలుండవు. విపరీత వికృత వికారాలు తక్కువే. అలా సాగిపోయే వ్యవస్థనూ తప్పుపట్టలేం. కానీ భారతీయ సంస్కృతికి పట్టుకొమ్మగా ఎంతో బలిష్టమైన నియమ నిబంధనలు ఉన్నాయంటూ ఎన్నో వందల ఏళ్లుగా చెప్పుకునే వైవాహిక వ్యవస్థ కొన్ని వెర్రితలలు వేస్తోంది. సాఫ్ట్‌వేర్ చదువులొచ్చాక యువతలో కొన్ని నిర్దిష్టమైన అభిప్రాయాలు ఏర్పడడం కొందరు వివాహం ఆలస్యం చేసుకోవడం, కొందరు వయసు మళ్లుతున్నా వివాహం వైపు దృష్టి మరల్చుకోకపోవడం వంటి ఆలోచనల్లో పడ్డారు. ఇదే సమయంలో ప్రపంచం యావత్తూ ఇదేదో కొత్తగా ఉందనుకుంటున్న డేటింగ్ సంస్కృతి, సహజీవనం వంటి కొత్త పోకడలతో పోటీపడుతున్న పరిస్థితినీ గమనిస్తున్నాము. వివాహం, ప్రేమ, అప్యాయతలు, అనురాగాలకు, అనుబంధాలకు ఆటపట్టుగా ఉంటుంది. ఇప్పుడు జరుగుతున్న కొన్ని ఘటనలు చూస్తే కట్టుబాట్లకు విలువల్లేకుండా మారిపోయాయి. యువత ప్రవర్తనలో వికృత ప్రవర్తన బయటపడుతుంది. సమాజం చెడిపోయిందనేంత పెద్ద మాట వాడనక్కర్లేదు కానీ అదే దిశగా పయనిస్తుందేమోనన్న భయం వేయకమానదు. ఏది ఏమైనా వ్యవస్థ కుళ్లిపోవడం మొదలౌతోందని అనుకున్నప్పుడే మందు ఎలావేయాలో ఆలోచించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. యువత వికృత చేష్టలకు పాత తరాల వారయితే కంగారు పడుతున్నారు. వివాహ వ్యవస్థలో భాగస్వాములకు ఒకరి మీద ఒకరికి నమ్మకం ముఖ్యం. అదే సన్నగిల్లి ఒకరి చావును మరొకరు కళ్లారా చూడాలనుకున్న కొన్ని ఉదంతాలను గూర్చి చర్చించుకోవాలి. ఉత్తరాఖండ్‌లోని ముస్సోరిలో జరిగిన విశాఖ పట్నంకు చెందిన రాధా గాయత్రి హత్యకేసు, పూణెలో కేతన్ అగర్వాల్ హత్య కేసులను విశ్లేషించుకుంటే అనవసర కారణాలు, అనుమానాలతో తనను నమ్మి వచ్చిన భాగస్వాములను పరలోకానికి పంపి తమ జీవితాలను ఎలా జైళ్లపాలు చేసుకున్నారో అర్థమవుతుంది. ఇవే ఇప్పుడు వివాహ వ్యవస్థను కుదిపేసాయి. వ్యవస్థకు చెదలు పడుతున్నట్లు చెప్పుకోవచ్చు. పెళ్లంటే ఇష్టం లేకపోతే తల్లి దండ్రులకు, చెబితే వాళ్లే సాహసించరు కానీ వాళ్లకు చెప్పి ఒప్పించడం కన్నా కాబోయే వరుడిని చంపడమే తేలికగా భావించి కటకటాలపాలైన పూణె యువతి సియాగోయెల్ వ్యవహారం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పూణెలోని లోహగఢ్ కోటలో ఔత్సాహిక పారిశ్రామికవేత్త కేతన్ అగర్వాల్‌తో సియో వివాహం కుదుర్చుకుంది. తనకు అంత క్రితమే పరిచయమున్న ప్రియుడు చేతన్ చౌదరి సాయంతో నమ్మించి లోయలోకి తోసేసింది. కేతన్‌తో పెళ్లి వద్దనుకున్నప్పుడు అప్పటికే కోటి రూపాయలు ఎందుకు తీసుకున్నట్లు? డబ్బు ఇవ్వక్కర్లేకుండా ప్రియుడితో కాలక్షేపం చేసేందుకు ఈ దురాగతానికిపాల్పడి ఉండొచ్చునన్న అనుమానం రాకపోదు. పెళ్లి వద్దని చెప్పేస్తే కేతన్ మరో మంచి సంబంధం చేసుకుంటాడుగా. ఆమె ఆలోచన దుష్కృత్యం వైపు ఎందుకు మళ్లింది. వివాహ బంధాన్ని తేలిక తీసుకున్నట్లు అనుకోవాలి. అంటే తాంబూలాలు మార్చుకుని కూడా తప్పుడు త్రోవతొక్కింది. అతని ప్రాణాల్ని తీసే హక్కు ఆమెకెవరు ఇచ్చారు? ఆ మధ్య మేఘాలయాలో హనీమూన్ హత్యకేసు ఇదే స్థాయిలో సంచలనం సృష్టించింది. మధ్యప్రదేశ్‌కు చెందిన ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారి రాజా రఘువంశీని సాక్షాత్తు అతని భార్య సోనమ్ తన ప్రియుడి రాజ్‌కుశ్వాహాతో కలిసి అత్యంత కిరాతకంగా హత్యచేసింది. మే 23న హనీమూన్ ట్రిప్ 'ఫొటోషూట్' కని తీసుకెళ్లి అక్కడ హత్యకు ప్లాన్ చేసింది. ఇక్కడ కిరాయి హంతకులకు రూ.20 లక్షల సుపారీ ఖర్చు. భర్తతో సంసారం చేయలేనని నిర్ణయించుకున్నప్పుడు హుందాగా చెప్పి విడాకులు తీసుకోవచ్చు. ఈకాలంలో అదేదీ తప్పేకాదు. మరి ఇప్పుడే మయ్యింది. ఒకళ్ల ప్రాణం తీయడం అంత సులువా, తీరా జైలు గతిని తప్పించుకోవడం సాధ్యమేనా? ఎందుకు ఆలోచించరు? ముస్సోరిలో విశాఖపట్నంకు చెందిన రాధా గాయత్రి దుర్మరణం మరీ ఘోరం. అనుమానపు భర్తతో హనీమూన్ కెళ్లడమే ఆమె చేసిన తప్పు. అంతిమ నిర్ణయం తీసుకునే లోపు ఓ శాడిస్టు భర్త చేతన్‌కుమార్ మారతాడని చివరి అవకాశం ఇవ్వడమే ఆమె అపరాధమని ఇప్పుడు అందరూ అనుకుంటున్న మాట. పైగా తప్పుకోడానికి ఎన్నో డ్రామాలు ఆడుతున్నాడు. చదువు నేర్పిన సంస్కారమిదా? అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. ఇవన్నీ వివాహ బంధాన్ని వికృత క్రీడగా భావించి దురాగతానికి అంకురార్పణ చేసిన వారు శిక్షార్హులు. దేశ కాలమాన పరిస్థితులు యువతలో వైపరీత్య ఆలోచనలు పెచ్చు పెరుగుతున్నాయని ముందే గ్రహించి సంబంధాల కూర్పులో తల్లిదండ్రులు మరింత జాగ్రత్త వహించాల్సిందే.

> ఎంత గొప్ప చదువు అయినా, ప్రావీణ్యత అలవాటు అవ్వాలంటే అది చెప్పే వారిపై ఆధారపడి ఉంటుంది.
>
> మహాత్మా గాంధీ

> చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందుచూపు ఎంతో అవసరం.
>
> వి.జాన్సన్

# ప్రజావాక్కు

### అగ్నిప్రమాదాల నుంచి గుణపాఠం నేర్చుకోవాలి

లక్నోలో వాణిజ్యభవనంలో నిర్వహిస్తున్నకోచింగ్ సెంటర్‌లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదం దేశాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. విద్యార్థుల ప్రాణాలను బలిగొన్న ఈ ఘటన భవన భద్రత, అగ్నిమాపక ఏర్పాట్లు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యంలో ఉన్న లోపాలను బహిర్గతం చేసింది. గతఏడాదిలో ఢిల్లీలోని మాలవీయనగర్ అతిథి గృహం, తుగ్లకాబాద్ నివాస భవనం, బెంగళూరులోని కుంబారపేట గిడ్డంగి వంటి చోట్ల జరిగిన అగ్నిప్రమాదాలు కూడా భద్రతా నిబంధనల నిర్లక్ష్యానికి ఉదాహరణలుగా నిలిచాయి. అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేయడం మాత్రమే సరిపోదు. వాటిని ఎలా ఉపయోగించాలి? అత్యవసర పరిస్థితుల్లో భవనం నుంచి ఎలాబయటపడాలి? అనే విషయాలపైవిద్యార్థులు, ఉద్యోగులు, సిబ్బందికి అవగాహన ఉండాలి. ప్రతి కోచింగ్ సెంటర్, పాఠశాల, కళాశాల, వాణిజ్య భవనంలో నిరంతరం ఫైర్ డ్రిల్స్, ఎవాక్యుయేషన్ శిక్షణ, భద్రతా సూచనలను తప్పనిసరి చేయాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### మద్యం దుకాణాలను ఎత్తివేయాలి

తమిళనాడుప్రభుత్వం ప్రార్థనాలయాలు, విద్యాసంస్థలు, బస్టాండ్ల సమీపంలో ఉన్న మద్యం దుకాణాలను తొలగించేందుకు తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయమైనది. ఇటువంటి చర్యలు విద్యార్థులకు, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడంలో దోహదపడతాయి. ఆధ్యాత్మిక కేంద్రాల పవిత్రతను, విద్యాలయాల గౌరవాన్ని కాపాడే ఈ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా పరిశీలించి అమలు చేస్తే సమాజ శ్రేయస్సుకు మరింత తోడ్పాటు అందుతుంది. సమాజంలో సానుకూల ఆలోచనలు, మంచి విలువలు, ఆరోగ్యకరమైన జీవనవిధానాన్ని ప్రోత్సహించేందుకు కూడా ఇది దోహదపడుతుంది.

- ఎన్. కృష్ణ, హైదరాబాద్

### పాఠశాలలో తనిఖీలు చేపట్టాలి

ప్రభుత్వ పాఠశాలలో బడి పిల్లలకు నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, సరైన పౌష్టికాహారం అందినప్పుడే వారు నిరంతరం అభివృద్ధి చెందగలరు. కావున అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రత్యేక తనిఖీలు చేపట్టి పిల్లలకు సరైన నాణ్యమైన విద్య, అందేలా చర్యలు తీసుకోవాలి. దీనిపై అధికారులు దృష్టి పెట్టాలి.

-మోతె శివకుమార్, నల్గొండ జిల్లా

### భక్తుల మనోభావాలతో చెలగాటం!

అయోధ్య రామమందిరంలో భక్తులు సమర్పించిన కోట్లాది రూపాయల విలువైన కానుకలు మాయమైన వార్తలు ఆందోళనకరంగా ఉన్నాయి. ఈ మందిరంలో ఉండాల్సిన అయిదు నుంచి ఏడున్నర కోట్ల మేర భక్తులు సమర్పించిన డబ్బు మాయమైనట్లు వివిధ పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. భారీ దోపిడీకారణంగా పూజ్యమైన 'అయోధ్య' ఇప్పుడు 'అయోజ్ఞల' నగరంగా మారింది. ఉత్తరప్రదేశ్‌లో మత అల్లర్లు, ప్రభుత్వ ఆస్తుల విధ్వంసం వంటి ఘటనల్లో నిందితుల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేస్తున్నారు. చాలా మంది దీనిని 'త్వరిత న్యాయం' అని ప్రశంసించినారు. ఇదే న్యాయం రామమందిర విరాళాల కానుకలు మాయమైన కేసులో నిందితులకు వర్తించదా?. కోట్లాదిమంది భక్తుల మత విశ్వాసాలను దెబ్బ తీసిన ఈ కేసును దేశద్రోహ నేరంగా పరిగణించి, 'త్వరిత న్యాయం' అందించాలి. అలాచేయకపోతే, స్వయంగా శ్రీరాముడినే న్యాయ నిర్ణేతగా ఉండనివ్వండి.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### డబుల్ బెడ్‌రూమ్స్ ఇవ్వాలి

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా డబుల్ బెడ్ రూమ్లను వెంటనే ఇవ్వవలెను. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లు ఇప్పుడు ఉన్న ప్రభుత్వం లబ్ధిదారులకు కేటాయించాల్సినవి కేటాయిస్తే తమకేమీ నష్టంవాటిల్తుందో అర్థం కావటం లేదు. ప్రజలను ఒక రకమైన ఆందోళనకు గురి చేస్తున్నారు. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్రూంలో నిర్మించి ఇంత వరకు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారు. గ్యారెంటీ వారంటీ అనుకుంటూ ఓట్లు దండుకోవటం తప్ప ప్రజలకు మేలు చేకూర్చే, బాగోగులు చూసే పథకాలను ప్రణాళిక తీసువచ్చి ప్రజలకు లబ్ధిదారులకు న్యాయం చేయాలి.

- ఎస్. లక్ష్మీనారాయణ, కరీంనగర్

### గ్రామాలలో జంతుబలిని నిషేధించాలి

గ్రామాలలో ఇండ్ల వీధులలో జంతు బలిని నిషేధించాలి. వర్షాకాలంలో జంతువులను వధించడం వలన జంతువు కళేబరాలు, వ్యర్థపదార్థాలను, రక్తం, మాంసం, ఎముకలు, కసరు, వంటి పదార్థాలు మురుగు వాసనతో అంటూ రోగాలు వస్తున్నాయి. జంతువులు బలిచేసే వారు ఆర్థికంగా లాభం పడుతున్నారు. కానీ చుట్టూ ప్రక్కల ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారు. కనుక తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య, హెల్త్ డిపార్ట్మెంట్, స్థానిక గ్రామ పంచాయతీ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో జంతు బలిని నిషేధం చేయాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# 'నాణ్యమైన విద్య' అందరికీ అందాలి

**ప్రభుత్వ పాఠశాలలను కేవలం పేదల పాఠశాలలుగా కాకుండా ప్రతి వర్గం పిల్లలు చదవాలనుకునే స్థాయికి తీసుకురావాలి. ఆధునికభవనాలు, స్మార్ట్ క్లాస్‌రూమ్స్, నాణ్యమైన ఉపాధ్యాయులు, ఇంగ్లీష్‌తో పాటుమాతృభాషలో బోధన, క్రీడలు, కళలు, సాంకేతిక విద్య అన్నీ అందుబాటులో ఉండాలి. కామన్ స్కూలింగ్ విధానం, సమాన విద్యా అవకాశాలు, పారదర్శక పెట్టుబడులు, ప్రభుత్వ బాధ్యతాయుత మైన అమలు ద్వారా మాత్రమే ఈ అసమానతలను తగ్గించగలం. విద్య అనేది ధనికులకు మాత్రమే లభించే ప్రత్యేక హక్కు కాదు. ప్రతి చిన్నారి హక్కు. పుట్టుక కాదు, ప్రతిభ భవిష్యత్తును నిర్ణయించే దేశాన్ని నిర్మించాలంటే విద్యలో సమానత్వం అత్యవసరం. నాణ్యమైన విద్య కొందరికే కాదు, అందరికీ అందాలి. 'క్వాలిటీ ఎడ్యుకేషన్ ఫర్ ఆల్ - నాట్ ఫర్ ది ప్రివిలేజ్డ్' అనే సూత్రం నినాదంగా కాకుండా ప్రభుత్వ విధానంగా మారిన రోజే భారతదేశం నిజమైన అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది.**

వనకల్ల వీరప్ప

ఒకే వయసు, ఒకే తెలివితేటలు, ఒకే తరహా కలలు, అయినా ఇద్దరు పిల్లల జీవితాలు పూర్తిగా భిన్నంగా మారుతున్నాయి. కారణం వారి ప్రతిభ కాదు, వారు చదివే పాఠశాల. నేటి భారతదేశంలో పిల్లల భవిష్యత్తును వారి కృషి కంటే ముందే వారి కుటుంబ ఆర్థిక స్థితి, వారు చేరే స్కూల్ నిర్ణయిస్తున్న పరిస్థితి ఏర్పడింది. ఇది కేవలం విద్యా రంగంలోని సమస్య మాత్రమే కాదు, సమాజంలో కొత్త తరహా అసమానతలకు బలమైన పునాది. ఒకప్పుడు పదో తరగతి లేదా ఇంటర్ తర్వాత పోటీ మొదలయ్యేది. ఇప్పుడు ఎల్‌కేజీ అడ్మిషన్‌తోనే పోటీ ప్రారంభమవుతోంది. ఇంటర్నేషనల్ స్కూల్స్, ఐబీ, కేంబ్రిడ్జ్, డిజిటల్ క్లాస్ రూమ్స్, రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, విదేశీ భాషలు వంటి అవకాశాలు సంపన్న కుటుంబాల పిల్లలకు అందుబాటులో ఉంటున్నాయి. మరోవైపు ప్రభుత్వ పాంశాలల్లో చదివే పిల్లలు ఇప్పటికీ ప్రాథమిక మౌలిక వసతుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉంది. అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే మధ్యతరగతి కుటుంబాలు కూడా ఈ పోటీలో వెనుకబడకూడదనే ఆందోళనతో భారీ ఫీజులు చెల్లిస్తూ అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నాయి. విద్య అనేది ఒకప్పుడు కుటుంబ భవిష్యత్తుపై పెట్టుబడిగా భావించేవారు. ఇప్పుడు అది రుణాల భారంగా మారుతోంది. చిన్నారి అడ్మిషన్ నుంచి ఇంటర్మీడియట్ వరకు లక్షల రూపాయల ఖర్చు సాధారణమైపోయింది. విద్య కోసం బ్యాంకు రుణాలు, వ్యక్తిగత అప్పులు తీసుకోవడం అనేక కుటుంబాలకు తప్పనిసరి అవుతోంది. ఈ పరిస్థితి ఒక్క రోజులో ఏర్పడలేదు. 1990ల తర్వాత జనాభా పెరిగింది. విద్యపై ప్రజల్లో అవగాహన పెరిగింది. అయితే ప్రభుత్వ పాఠశాలలు అదే స్థాయిలో అభివృద్ధి చెందలేదు. అవసరమైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన బోధన, ఇంగ్లీష్ మీడియం, ఆధునిక సాంకేతికత వంటి అంశాల్లో ఆలస్యం జరిగింది. ఈ ఖాళీని ప్రైవేటు విద్యా సంస్థలు భర్తీచేశాయి. కానీ విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చడంతో అసమానతలు మరింత పెరిగాయి. ఈ మార్పుకు సంబంధించిన గణాంకాలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. ముఖ్యంగా ప్రాథమిక తరగతుల్లో ఈ తగ్గుదల మరింత స్పష్టంగా కనిపిస్తోంది. విద్యావంతులైన తల్లిదండ్రులు, మంచి ఆర్థికస్థితి కలిగిన కుటుంబాలు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానంగా పేద కుటుంబాలు, తొలితరం విద్యార్థులు, సామాజికంగా వెనుకబడిన వర్గాల పిల్లలే చేరుతున్నారు. ఇక్కడే అసలు అసమానత మొదలవుతుంది. ప్రైవేటు పాఠశాలల్లో చదివే పిల్లలకు ఇంట్లో చదువు చెప్పే తల్లిదండ్రులు, ట్యూషన్లు, డిజిటల్ వనరులు, ప్రశాంత వాతావరణం లభిస్తాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల్లో చాలా మంది పేదరికం, పోషకాహార లోపం, కుటుంబ సమస్య



లు, మొదటి తరం విద్యార్థులుగా ఉండటం వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటారు. ఈ రెండు వర్గాల ఫలితాలను ఒకే కొలమానంతో పోల్చడం అన్యాయం. 'నీళ్లు ఉన్న చోట ఎవరైనా పంట పండించగలరు. ఎడారిలో పంట పండించడం నిజమైన సవాలు' అనే సామెత ఇక్కడ పూర్తిగా వర్తిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను మాత్రమే విమర్శించడం సరైన పరిష్కారం కాదు. వ్యవస్థ మొత్తం ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక సమస్యలను గుర్తించాలి. మౌలిక వసతులు, తగిన ఉపాధ్యాయ నియామకాలు, నిరంతర శిక్షణ, డిజిటల్ సదుపాయాలు, బాధ్యతాయుతమైన పరిపాలన వంటి అంశాల్లో పెట్టుబడులు పెరగాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం విద్యా సమస్య మాత్రమే కాదు, సామాజిక న్యాయం, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన అంశం కూడా. ఒకప్పుడు రైతు కొడుకు డాక్టర్ అయ్యేవాడు. కూలీ బిడ్డ ఐఏఎస్ అధికారి అయ్యేవాడు. పేద కుటుంబానికి చెందిన విద్యార్థి ప్రతిభతో జీవితాన్ని మార్చుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు పుట్టిన కుటుంబం, చదివే స్కూల్, తల్లిదండ్రుల ఆర్థిక స్థితి భవిష్యత్తును ముందుగానే నిర్ణయిస్తున్నాయి. ప్రతిభ కంటే అవకాశాలు ఎక్కువ ప్రాధాన్యం పొందుతున్నాయి. ఈ ధోరణి కొనసాగితే సామాజికచలనం తగ్గిపోతుంది. పేద కుటుంబానికి చెందిన పిల్లలు అదే వర్గంలో ఉండిపోతారు. ధనిక కుటుంబాల పిల్లలు మరింత ముందుకు వెళ్తారు. ఇలా సమాజం రెండు వర్గాలుగా విడిపోయే ప్రమాదం ఉంది. ఇది ప్రజాస్వామ్యానికికూడా మంచిది కాదు. సమాన అవకాశాలు లేని సమాజంలో అసంతృప్తి పెరుగుతుంది. సామాజిక ఐక్యత బలహీనపడుతుంది. అంతర్జాతీయంగా చూస్తే విద్యలో సమాన అవకాశాలకు ప్రాధాన్యం ఇచ్చినదేశాలు వేగంగా అభివృద్ధిచెందాయి. ముఖ్యంగా చైనా విద్యారంగంలో భారీప్రభుత్వ పెట్టుబడులు పెట్టి గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న అంతరాలను గణనీయంగా తగ్గించింది. నాణ్యమైన ప్రభుత్వ విద్య ద్వారా అన్ని వర్గాల విద్యార్థులను ఆర్థికవ్యవస్థలో భాగస్వాములను చేసింది. ఫలితంగా మానవ వనరులు పెరిగాయి. ఉత్పాదకత పెరిగింది. ఆర్థిక వృద్ధికి బలమైనపునాది ఏర్పడింది. భారతదేశం కూడా ప్రపంచంలో అతిపెద్ద యువ జనాభా కలిగిన దేశం. కానీ ఈ యువశక్తిని నాణ్యమైన విద్యతో తీర్చిదిద్దలేకపోతే అది డెమోగ్రాఫిక్ డివిడెండ్ గా కాకుండా డెమోగ్రాఫిక్ భారంగా మారే ప్రమాదం ఉంది. ప్రతిభ ఉన్న లక్షలాది మంది విద్యార్థులు అవకాశాల కొరత వల్ల వెనుకబడితే దేశ ఆర్థికాభివృద్ధి కూడా మందగిస్తుంది. అందుకే ఇప్పుడు అవసరమైనది తాత్కాలిక సంస్కరణలు కాదు. నిర్మాణాత్మక మార్పులు. ప్రభుత్వ పాఠశాలలను కేవలం పేదల పాఠశాలలుగా కాకుండా ప్రతి వర్గం పిల్లలు చదవాలనుకునే స్థాయికి తీసుకురావాలి. ఆధునికభవనాలు, స్మార్ట్ క్లాస్‌రూమ్స్, నాణ్యమైన ఉపాధ్యాయులు, ఇంగ్లీష్‌తో పాటుమాతృభాషలో బోధన, క్రీడలు, కళలు, సాంకేతిక విద్య అన్నీ అందుబాటులో ఉండాలి. కామన్ స్కూలింగ్ విధానం, సమాన విద్యా అవకాశాలు, పారదర్శక పెట్టుబడులు, ప్రభుత్వ బాధ్యతాయుతమైన అమలు ద్వారా మాత్రమే ఈ అసమానతలను తగ్గించగలం. విద్య అనేది ధనికులకు మాత్రమే లభించే ప్రత్యేక హక్కు కాదు. ప్రతి చిన్నారి హక్కు. పుట్టుక కాదు, ప్రతిభ భవిష్యత్తును నిర్ణయించే దేశాన్ని నిర్మించాలంటే విద్యలో సమానత్వం అత్యవసరం. నాణ్యమైన విద్య కొందరికే కాదు, అందరికీ అందాలి. 'క్వాలిటీ ఎడ్యుకేషన్ ఫర్ ఆల్ - నాట్ ఫర్ ది ప్రివిలేజ్డ్' అనే సూత్రం నినాదంగా కాకుండా ప్రభుత్వ విధానంగా మారిన రోజే భారతదేశం నిజమైన అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది. ●

# నకిలీ నోట్లకు పూర్తిస్థాయిలో కళ్లెం వేసేదెప్పుడు!

బుగ్గన మధుసూదనరెడ్డి

కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా వుంది కేంద్ర ప్రభుత్వ వ్యవహారం! కేంద్ర ప్రభుత్వం పెద్ద నోట్లను రద్దు చేసి దాదాపు ఆరేళ్లు అవుతున్నా ఇంకను నకిలీ నోట్లకు పూర్తి స్థాయిలో కళ్లెం వేయాలనుకున్న వారిలక్ష్యం నెరవేరిన దాఖలాలేవు అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ముఖ్యంగా సమాంతర ఆర్థిక వ్యవస్థను అరికట్టి, నగదు రహిత లావాదేవీలను పెంచడానికి దేశంలో నకిలీ నోట్లను కనిపించకుండా చేయడానికి నోట్ల రద్దు నిర్ణయం తీసుకున్నామని అప్పట్లో గొప్పగా, ఆర్భాటంగా కేంద్రప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఎందుకనో ఆచరణలో కేంద్రం తీసుకున్న నిర్ణయాలు సమర్థవంతంగా అమలు చేయలేకపోయారు అనే చేదునిజాన్ని మన కళ్లముందు కనపడుతునేవుంది. ఒక వైపు స్వాత్రంత్ర్య రిజర్వుబ్యాంకు వారే గత ఏడాది 102 శాతం మేర నకిలీ నోట్లు పెరిగాయి అని ప్రకటించడంతో నకిలీ నోట్లను అరికట్టడంలో కేంద్రం అనుసరించినఎత్తుగడ అంతగా సఫలీకృతం కాలేదు అనే వాస్తవం నిజం మనందరికి బోధపడుతూనే వుంది. దీన్ని బట్టి చూస్తే ఎన్ని చట్టాలు తెచ్చిన కట్టలు కట్టలుగా, గుట్టలు, గుట్టలుగా నకిలీ నోట్లు పుట్టుకొస్తూ మన ఆర్థిక వ్యవస్థను సవాలు విసురుతూండటం ఎంతైనా ఆందోళనకరమైన విషయం. పైగా మనమంతా ఏమాత్రం జీర్ణించుకోలేని అంశం కూడా. ఇదివరకే పాత వెయ్యి, ఐదువందల నోట్లను రద్దు చేసి వాటికి బదులుగా కొత్త రెండువేలు, ఐదు వందల రూపాయల నోట్లను ప్రవేశపెట్టి ఇక ఈనోట్లకు నకిలీలు సృష్టించడం దాదాపు అసాధ్యం అని ప్రకటించిన కేంద్రప్రభుత్వానికి ఇప్పుడు దేశవ్యాప్తంగా విచ్చలవిడిగా చలామణి అవుతున్న నకిలీ నోట్ల బెడదను అరికట్టడం ఒక శక్తికి మించినపనిగా, తల బొప్పి కడుతున్న వైనంగా పరిణమించడం ఎంతైనా ఆలోచించదగిన పరిణామం. దీన్నిబట్టి చూస్తే కేంద్రప్రభుత్వం నకిలీ నోట్లకు చెక్ పెట్టడానికి అనుసరించిన వ్యూహాలు, ప్రతి వ్యూహాలు బెడిసికొట్టి కొండను తవ్వి ఎలుకను పట్టిన చందాన అవలంభించిన కేంద్రప్రభుత్వ పరిపాలన లోపాలను ఎత్తి చూపుతున్నది. ఒక విధంగా చెప్పాలంటే ఈ నకిలీ నోట్ల కరెన్సీ సమస్య అంతా తేలికగా వదిలించుకునే వ్యవహారం కాదు అని మనకు ఇదివరకే తెలిసిన సత్యం. ఎందుకంటే నకిలీ కరెన్సీ తయారీలో కొద్దిమంది స్థానికుల పాత్ర ఉండటంతో పాటు చాలా వరకు విదేశీ గూఢచార సంస్థలు, మాఫియా ముఠాలు, ఉగ్రవాద మూకల పాత్ర సైతం ఇందులో ఉండటంతో పాటు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను శాసిస్తున్న అగ్రరాజ్యాలకు సైతం ఈనకిలీ కరెన్సీ బెడద తప్పడం లేదు. అంటే నకిలీ కరెన్సీ వ్యవహారం ప్రపంచ దేశాలను ఎంతగా బెంబేలు ఎత్తిస్తుందో మనమంతా ఇట్టే ఊహించవచ్చు. ఏది ఏమైనా నకిలీ కరెన్సీ ప్రపంచవ్యాప్త సమస్యగా పరిణమించిన నేపథ్యంలో నకిలీ కరెన్సీ బెడదను అరికట్టడానికి, దాని పీడ విరగడ అవ్వడానికి ప్రతి దేశం తమ వంతు ప్రయత్నంగా తాము అధికారికంగా ముద్రించే కరెన్సీలో ఎప్పటికప్పుడు సెక్యూరిటీ ఫీచర్స్ ఏర్పాటు చేసుకుంటున్నప్పటికీ నకిలీ నిపుణులు వాటికి దీటుగా నకిలీకరెన్సీని చాప కింద నీరులా విస్తరింపచేస్తుండటం, చలామణీలో తెస్తూనే ఉండటం అత్యంత బాధాకరమైన, తీవ్రంగా పరిగణించవలసిన విషయం. ఏమైనా ప్రపంచ వ్యాప్తంగా కరెన్సీ బెడద ఎక్కువగా వున్న అన్ని దేశాలు ముక్కుమ్మడిగా తమ ఆలోచనలను, వివేకాన్ని పదును పెట్టి ఈ నకిలీ కరెన్సీ ఆటకట్టించడానికి ఒక వ్యూహం ప్రతి పదికన ఒక మాస్టర్ ప్లాన్‌ను అనుసరించి ఈనకిలీ కరెన్సీని చలామణీలోకి తెస్తున్న అక్రమార్కుల ఆగడాలకు చరమగీతం పాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. ఈ సందర్భంగా 'చట్టాలు అంటే వారి చుట్టం కాదు, వారి పాలిట యమపాశం అని చట్టాలను ఉల్లంఘించేవారు తెలుసుకోవాలి. వారు ఏదో ఒక రోజు చట్టం చేతికి చిక్కి జైలు ఊచలు లెక్కబెట్టాల్సిందే, యావజ్జీవ కారాగారశిక్ష అనుభవించాల్సిందే' అనే నగ్న సత్యాన్ని, ఎవరు కాదనలేని వాస్తవాన్ని నకిలీ కరెన్సీ చలామణీదారులు త్వరగా ఆకళింపు చేసుకొని, గుర్తుపెట్టుకొని, ఇలాంటి దుస్సాహసాలకు పూనుకోకుండా ఉండటం వారి ఇంటికి, వంటికి మంచిది. లేకపోతే చట్టం చేతిలో వారు ఏదో ఒక దశలో చావు దెబ్బ తినడం తథ్యం! ఒక విధంగా 'దొరికితే దొంగ, దొరక్కపోతే దొర' అనే సామెత ఈ నకిలీ కరెన్సీ చలామణీదారులకు నూటికి నూరు పాళ్లు వర్తిస్తుంది! ●

# దేశభక్తితో జాతీయవాదాన్ని పోల్చడమా?

డా. ఎ. భాగ్యరాజ్

దేశాన్ని ప్రేమించడం అనే భావన ప్రతి పౌరుడిలో ఉండాలి. కానీ దేశభక్తి గొప్ప విలువ, అయితే దేశభక్తి (పేట్రియాటిజం) జాతీయవాదం (నేషనలిజం) ఒకటి కావు. ఈ రెండింటిని ఉద్దేశపూర్వకంగా కలిపివేయడం వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ప్రజాస్వామ్య సంక్షోభాలను ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా భారతదేశంలో కూడా గత కొన్నేళ్లుగా 'ప్రభుత్వాన్ని విమర్శిస్తే దేశద్రోహి', ప్రశ్నిస్తే 'దేశ వ్యతిరేకి' అనే రాజకీయ సంస్కృతి పెరిగిందనే విమర్శలు పెరిగాయి. ఇక్కడ దేశభక్తి ఎక్కడ ప్రారంభమౌతుంది, ఎక్కడ ముగుస్తుంది? జాతీయవాదం ఎక్కడ ప్రారంభమౌతుంది, ఎక్కడ ముగుస్తుంది? అనే ప్రశ్నలు చాలా ముఖ్యమైనవి. దేశభక్తి అంటే దేశాన్ని ప్రేమించడం, ప్రజల సంక్షేమాన్ని కోరుకోవడం, రాజ్యాంగ విలువలను గౌరవించడం. దేశభక్తి కలిగిన వ్యక్తి ఎల్లప్పుడూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాడు, తప్పులను విమర్శిస్తాడు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతాడు, సక్రమంగా పన్నులు చెల్లిస్తాడు, పర్యావరణాన్ని పరిరక్షిస్తాడు, పౌర హక్కులను గౌరవిస్తాడు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జవహర్లాల్ నెహ్రూ వంటివారు దేశాన్ని ప్రేమించారు. కానీ ప్రభుత్వాలను, విధానాలను ప్రశ్నించారు, విమర్శలను స్వీకరించారు. జాతీయవాదం అనేది దేశం లేదా జాతి అత్యున్నతమని భావించేది రాజకీయ సిద్ధాంతం. ప్రభుత్వమే దేశమని, పార్టీనే దేశమని, నాయకుడే దేశమని చెప్పి విమర్శను దేశద్రోహంగా చిత్రీకరిస్తారు. జార్జ్ ఆర్వెల్ మాటల్లో దేశభక్తి ప్రేమ ఆధారంగా ఉంటుంది, జాతీయవాదం అధికారం ఆధారంగా ఉంటుంది. పాశ్చాత్య దేశాల అనుభవాలు మనకు సుపరిచితమే. ఉదాహరణకు హిట్లర్ జర్మనీని ప్రపంచంలో అత్యున్నత జాతిగా ప్రకటించాడు. ఫలితంగా ప్రజాస్వామ్యం పతనం, మీడియా నియంత్రణకు లోనైంది. మైనారిటీలపై దాడులు పెరిగాయి, రెండవ ప్రపంచ యుద్ధంలో లక్షలాది ప్రాణనష్టమును మిగిల్చింది. అత్యుత్సాహ జాతీయవాదం ఎంత ప్రమాదకరమో తెలియజేసింది. అలాగే ఇటలీలో ముస్సోలిని దేశభక్తిని జాతీయవాదంగా మార్చి ఫాసిస్టు పాలన నిర్మించాడు. ప్రజాస్వామ్యం బలహీనపడింది. ఇక ప్రస్తుతం అమెరికాలో ట్రంప్ 'అమెరికా ఫస్ట్' నినాదం కొంతమందికి దేశభక్తిగా కనిపించినా, విమర్శకుల దృష్టిలో అది అధిక జాతీయవాద రాజకీయాలకు దారి తీసింది. ఇక మన దేశంలో స్వాతంత్ర్య పోరాటంలో జాతీయవాదం బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా ఒక విముక్తి ఉద్యమం జరిగింది. కానీ నేడు జాతీయవాదం రూపం మారింది. ఇక్కడ ప్రస్తుతం నిరుద్యోగంపై ప్రశ్నిస్తే దేశద్రోహులౌతాము, పేపర్లు లీకులతే, పర్యావరణ నాశనంపై మాట్లాడితే దేశ వ్యతిరేకులవుతారు, ఎన్నికల వ్యవస్థపై సందేహాలు వ్యక్తం చేస్తే దేనికి శత్రువులవుతారు. ప్రజాస్వామ్యంలో ఇవన్నీ సహజమైన ప్రశ్నలు. ప్రస్తుత జాతీయవాద రాజకీయాలు విమర్శలను అభివృద్ధి ప్రచారం రాజకీయాల్లో జాతీయవాదం ప్రధాన ఎన్నికల వ్యూహంగా మారింది. ఉదాహరణకు సైన్య విజయాల రాజకీయకరణ ఆర్వణలు, మతపరమైన గుర్తింపుతో దేశభక్తిని అనుసంధానం



చేయడం, విభేదించే స్వరాలను 'అర్బన్ నక్సల్', 'దేశద్రోహి'గా ముద్రించడం అనే విమర్శలు పెరిగాయి. మీడియాద్వారా భావోద్వేగ జాతీయవాద ప్రచారాన్ని ఉధృతం చేయడం పెరిగింది. అందువల్ల ఈ అంశాన్ని వివిధ కోణాల నుండి పరిశీలించడం అవసరం. డాక్టర్ అంబేద్కర్ అభిప్రాయం ప్రకారం దేశానికంటే రాజ్యాంగ విలువలు (సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, న్యాయం) ముఖ్యమైనవని, దేశాన్ని ప్రేమించడం అంటే ఈవిలువలను కాపాడటమని, జెండాకు సెల్యూట్ చేయడం మాత్రమే దేశభక్తి కాదని, ఆకలితో ఉన్న పౌరుడికి ఆహారం అందించడం, విద్యను అందించడం, అడవులను రక్షించడం, అవినీతిని ప్రశ్నించడం కూడా దేశభక్తే అవుతుందని చెప్పారు. దేశభక్తి అంటే జరిగే అన్యాయాలను, తప్పులను చూసిగుండెల్లో మంటలు రేగాలి, ప్రశ్నించాలి, పోరాడాలి. కానీ దేశం నిజంగా ఎంత అభివృద్ధి చెందిందో, ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారో, ఎంత స్వేచ్ఛగా జీవిస్తున్నారో కొలవడానికి ప్రపంచవ్యాప్తంగా అనేక సూచీలు ఉన్నాయి. ఉదాహరణకువివిధ రకాల సూచీలను చుస్తే ఆకలి సూచీలో (గ్లోబల్ హంగర్ ఇండెక్స్) నివేదికలో 123 దేశాలకుగాను భారత్ 102వ స్థానంలో (పిల్లల పోషకాహార లోపం, రక్తహీనత, శిశుమరణాలు వంటి సమస్యలు కొనసాగుతున్నాయి). 'రిపోర్టర్స్ విదౌట్ బోర్డర్స్' విడుదల చేసిన 2026 సంవత్సరానికిగాను ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో 180 దేశాలలో భారత్ 157వ స్థానంలోను, 2026గాను ప్రపంచ సంతోష సూచికలో 147దేశాలలో భారత్ 116వ స్థానంలోను, అవినీతి అవగాహన సూచికలో 182 దేశాలలో భారత్ 91వ స్థానంలోను, వాతావరణ మార్పుల పనితీరు సూచిక 2026లో పరిశీలించిన 67 దేశాలలో భారత్ మొత్తంమీద 23వ స్థానంలోనిలిచింది, ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం వారి మానవ అభివృద్ధి సూచికలో 193దేశాలలో భారత్ 130వస్థానంలోను, తాజాగామహిళలు, శాంతి, భద్రత సూచికలో ప్రపంచవ్యాప్తంగా 181 దేశాలలో భారత్ 131వ స్థానంలో, రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వశాఖ ఇటీవల గణాంకాల ప్రకారం గత మూడేళ్ల కాలంలో జాతీయ రహదారులపై మొత్తం 21వంతెనలు (15 పూర్త యినవి 6 నిర్మాణంలో ఉన్నవి) కూలిపోయాయి. విస్తృత కోణంలో చూస్తే గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా వందలాది వంతెనలు రహదారి మౌలిక సదుపాయాలు కూలిపోయి నట్లు సోషల్ మీడియా విశ్లేషణలు, నిర్మాణ సంబంధిత సమాచారం అంచనా వేస్తున్నాయి. వీడెమ్ ఇన్స్టిట్యూట్ లిబరల్ డెమోక్రసీ ఇండెక్స్ ప్రకారం సూచీ ప్రకారం భారతదేశం 'ఎలక్టోరల్ ఆటోక్రసీ' (ఎన్నికల నిరం కుశత్వం) దేశంగా వర్గీకరించబడింది. ఎకనామిస్ట్ ఇంటెలి జెన్స్ యూనిట్ (ఈ.ఐ.యూ) డెమోక్రసీ ఇండెక్స్ప్రకారం భారతదేశాన్ని 'పాక్షిక లోపాలు గల ప్రజాస్వామ్య' దేశంగా వర్గీకరించారు. నిజమైన దేశభక్తి ఈ సూచీలను చూసి దేశాన్ని మెరుగుపరచుకోవాలని కోరుతుంది. అతి జాతీయవాదం మాత్రం ఈసూచీలను పట్టించుకోకుండా 'విశ్వగురువు' అనే ప్రచారానికే పరిమితం అయ్యే ప్రమాదం ఉంది. డోనాల్డ్ ట్రంప్ మన దేశ ప్రతిష్టను, అంతర్గత వ్యవహారాలను, ఎగుమతులపై పన్ను పెంపు, పెట్రోల్ రష్యాదగ్గర కొనగూడదు అని ఇలా చాలారకాలుగా వ్యవహరించినా మనవిశ్వగురువు ఏమి జరగనట్టు వ్యవహరిస్తున్నారు. దేశభక్తి ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తుంది, అతి జాతీయవాదం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే ప్రమాదం కలిగి ఉంటుంది. ప్రభుత్వాన్ని ప్రేమించడం దేశభక్తి కాదు, దేశాన్ని ప్రేమించడం దేశభక్తి. నాయకుడిని ప్రశ్నించడం దేశద్రోహంకాదు, ప్రజాస్వామ్య బాధ్యత. దేశభక్తి 'నా దేశం గొప్పది' అని చెప్పడం మాత్రమే కాదు. 'నా దేశం మరింత న్యాయంగా, సమానంగా, ప్రజాస్వామ్యంగా మారాలి' అని కోరుకోవడమే నిజమైన దేశభక్తి. ●

2-7Pg5.qxd:2-7Pg5.qxd 1/1/02 6:55 AM Page 1



# శత్రుత్వాన్ని సాగనంపండి




**న్యూఢిల్లీ/ ఇస్లామాబాద్, జులై 1:** భారత్ - పాకిస్థాన్‌ల మధ్య పహల్గాం ఉగ్రదాడితో మొదలైన అగ్ని జ్వాలలు ఇంకా రగులుతూనే ఉన్నాయి. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టడంతోపాటు సింధు జలాల ఒప్పందాన్ని సైతం భారత్ నిలిపివేసింది. ఆపరేషన్ సిందూర్ జరిగి సంవత్సరం పూర్తయింది. అగ్ని జ్వాలలు ఇంకా రగులుతూనే ఉన్నాయి. అయితే ఇప్పటికైనా ఇరు దేశాల మధ్య శాంతి నెలకొల్పే ప్రయత్నం చేయాలని ప్రముఖులు కోరుకుంటున్నారు.

ఈ మేరకు భారత్ - పాకిస్థాన్‌కు చెందిన 117 మంది ప్రముఖులు ప్రధాని మోడీ, షెహబాజ్ షరీఫ్‌లకు బహిరంగ లేఖ రాశారు. ఇరు దేశాల మధ్య పూర్తి స్థాయిలో దౌత్య సంబంధాలు పునరుద్ధరించాలని కోరారు. ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలతో కోట్లాది మంది యువత అవకాశాలు, అభివృద్ధి, భవిష్యత్ దెబ్బతింటోందని వారు లేఖలో పేర్కొన్నారు. ఇప్పటికైనా శత్రుత్వానికి ముగింపు పలికి ఇరు దేశాల మధ్య శాంతి నెలకొల్పే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ లేఖను సెంటర్ ఫర్ పీస్ అండ్ ప్రోగ్రెస్ విడుదల చేసింది. దీనిపై భారత్‌కు చెందిన 61 మంది, పాకిస్థాన్‌కు చెందిన 56 మంది ప్రముఖులు సంతకాలుచేశారు. ఏ రాజకీయ పార్టీకి తాము మద్దతు తెలపడం లేదని, దాదాపు 200 కోట్లమంది ప్రజల సంక్షేమం, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని కోరుతున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. భారత్ తరఫున సంతకాలు చేసిన ప్రముఖుల్లో నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ, కశ్మీర్ మత, రాజకీయ నాయకుడు మిర్వైజ్ ఉమర్ ఫరూఖ్, ఆర్జేడీ రాజ్యసభ సభ్యుడు మనోజ్ ఝా, ఎజెయుపి నాయకుడు, టిఎంసి మాజీ మంత్రి హుమాయున్ కబీర్ ఉన్నారు. పాకిస్థాన్ తరఫున పాక్ మాజీ విదేశాంగ మంత్రి ఖుర్షీద్ మహ్మూద్ కసూరి, మాజీ దౌత్యవేత్త అష్రఫ్ జహంగీర్ ఖాజీ, పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ సభ్యుడు ఇస్ఫన్యార్ భండారా, అణు భౌతిక శాస్త్రవేత్త, రచయిత పర్వేజ్ హుడ్‌భాయ్ తదితరులు ఉన్నారు. అంతేగాక ఆ లేఖలో పలు సూచనలు కూడా చేశారు. ఇరు దేశాల మధ్య పూర్తి స్థాయి దౌత్య సంబంధాలు పునరుద్ధరించాలి. న్యూఢిల్లీ, ఇస్లామాబాద్‌లో హైకమిషనర్లను తిరిగి నియమించాలి. సాధారణ వీసా సేవలు పునఃప్రారంభించాలి. వాణిజ్య విమానాల కోసం గగనతలాన్ని తిరిగి తెరవాలి. అట్టారి -వాఘా సరిహద్దును వాణిజ్యం, ప్రయాణాల కోసం మళ్లీ ప్రారంభించాలి. శ్రీనగర్- ముజఫరాబాద్ బస్సు సర్వీసును తిరిగి ప్రారంభించాలని ఇరు దేశాల ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.



## సప్తపదిలేకుండా హిందూ వివాహమే కాదు

### గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు

**అహ్మదాబాద్,జూలై 1:** హిందూ వివాహ వ్యవస్థ విశిష్టతను చాటిచెబుతూ గుజరాత్ హైకోర్టు ఒక చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. హిందూ సంప్రదాయాల ప్రకారం సప్తపది (ఏడడుగులు) వంటి శాస్త్రోక్తమైన క్రతువులు నిర్వహించకుండా, కేవలం మ్యారేజ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పొందినంత మాత్రాన ఆ పెళ్లి చట్టబద్ధంగా చెల్లుబాటు కాదని హైకోర్టు స్పష్టం చేసింది. హిందూ వివాహం అనేది కేవలం పాటలు, డ్యాన్స్‌లు, విందు వినోదాల కోసం జరుపుకునే వేడుక కాదని, వధూవరులు పవిత్రమైన అగ్ని సాక్షిగా ఏడు అడుగులు వేయడమే వివాహానికి ఆధ్యాత్మిక, సామాజిక, చట్టపరమైన హోదాను కల్పిస్తుందని జస్టిస్ ఇలేష్ వోరా, జస్టిస్ ఆర్.టి. వాచ్ఛానిలబెంచ్ తేల్చిచెప్పింది. యూకేలో నివసిస్తున్న కౌశల్ సోనార్ అనే వ్యక్తి అప్పీల్‌పై విచారణ జరుపుతూ కోర్టు ఈ తీర్పునిచ్చింది. అహ్మదాబాద్‌కు చెందిన ఒక మహిళ తన సంతకాలను మోసపూరితంగా సేకరించి మ్యారేజ్ సర్టిఫికేట్ పొందిందని, తమ మధ్య ఎలాంటి సంప్రదాయ వివాహ క్రతువులు జరగలేదని కౌశల్ కోర్టును ఆశ్రయించాడు. గతంలో ఫ్యామిలీ కోర్టు ఈ పిటిషన్‌ను తిరస్కరించగా, ఆయన హైకోర్టును ఆశ్రయించారు. విచారణలో సదరు మహిళ కూడా తమ మధ్య ఎలాంటి పెళ్లి ఆచారాలు జరగలేదని అంగీకరించింది. దీంతో, హిందూ వివాహ చట్టం ప్రకారం సప్తపది లేని వివాహం అసలు పెళ్లే కాదని స్పష్టం చేస్తూ, గతంలో ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేస్తూ ఆ పెళ్లి చెల్లదంటూ హైకోర్టు తీర్పునిచ్చింది.




## ట్రైలర్‌ను ఢీకొన్న బస్సు

### 8 మంది సజీవదహనం, 22మందికి తీవ్రగాయాలు

### రాజస్థాన్‌లో విషాదం

**జైపూర్, జులై 1:** రాజస్థాన్‌లోని దౌసా జిల్లాలో బుధవారం తెల్లవారుజామున ఢిల్లీ- ముంబై ఎక్స్‌ప్రెస్‌వేపై ఒక ప్రయాణికుల బస్సు ట్రైలర్‌ను ఢీకొట్టి మంటలు చెలరేగడంతో కనీసం ఎనిమిది మంది మృతి చెందగా, 20 మందికి పైగా గాయపడ్డారు. ఉత్తరాఖండ్‌లోని రిషికేశ్ నుండి మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు దాదాపు 37 మంది ప్రయాణికులతో ప్రయాణిస్తున్నబస్సులో తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ట్రైలర్‌ను ఢీకొట్టడానికి ముందే బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోయినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తెలిసింది. ఈ ధాటికి భారీ మంటలు చెలరేగి, కొద్ది నిమిషాలకే వాహనాన్ని చుట్టుముట్టాయి, దీంతో పలువురు ప్రయాణికులు బస్సు లోపల చిక్కుకుపోయారు. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం, ఆ సమయంలో చాలా మంది ప్రయాణికులు నిద్రపోతున్నారు, బస్సు వెనుక భాగంలో మొదట మంటలు చెలరేగడంతో భయాందోళనలు, గందరగోళం నెలకొన్నాయి. ప్రమాద తీవ్రతకు పై బెర్తులలోని ప్రయాణికులు కిందపడిపోవడంతో వారికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అత్యవసర బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని జిల్లా ఆసుపత్రికి తరలించగా, అక్కడ ఎనిమిదిమంది ప్రయాణికులు మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. మరో 20మంది చికిత్స పొందుతుండగా, తీవ్రంగా గాయపడిన ఒక ప్రయాణికుడిని మెరుగైన చికిత్స కోసం జైపూర్‌కు తరలించారు.




## మగవాళ్లను చంపడం ఎలా..?

### మెట్రోరైల్‌లో మహిళ చదివిన పుస్తకంపై హాట్ చర్చలు

**న్యూఢిల్లీ,జూలై 1:** మెట్రో రైళ్లలో ప్రయాణించేటప్పుడు కొందరు ఫోన్లు చూస్తుంటే, మరి కొందరు పుస్తకాలు చదువుతూ కనిపిస్తుంటారు. అలాగే ఓ యువతి మెట్రోలో ఓ పుస్తకం చదువుతోంది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక రేంజ్‌లో హల్‌చల్ చేస్తోంది. ఆమె చేతిలో ఉన్న పుస్తకం పేరు మగాళ్లను చంపడం ఎలాఅని ఉండటమే ఇందుకు కారణం. ఆ టైటిల్ చూడగానే తోటి ప్రయాణికులతోపాటు నెటిజన్లు సైతం ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఎవరో తీసిన ఈ వీడియో కాస్తా ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ కావడంతో, ఇప్పటివరకు దీనికి ఏకంగా 19 మిలియన్లవ్యూస్, 4లక్షలకు పైగా లైకులు వచ్చాయి. ఈ వీడియో చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. కొందరు దీన్ని కేవలం ఒక కామెడీగా తీసుకుంటే, మరి కొందరు మాత్రం ఇటీవలి కాలంలో సంచలనంసృష్టించిన సియాకేసుతో ముడిపెడుతూ తీవ్రమైన చర్చకు తెరలేపారు. ఆ మహిళ నిజంగానే ఆపుస్తకం లోపలఉన్న కంటెంట్‌ను చదువుతుందా లేక కేవలం కవర్ పేజీ మాత్రమే అలా ఉందా అనేది వీడియోలో స్పష్టంగా లేదు. కేవలం పుస్తకం టైటిల్‌ను బట్టే ఆమె ఆలోచనలను తప్పుపట్టలేమని, పాఠకుల దృష్టిని ఆకర్షించడానికి ఇలాంటి వివాదాస్పద టైటిళ్లు పెట్టడం సహజమేనని కొందరు అభిప్రాయపడుతున్నారు.

## మంత్రివర్గప్రక్షాళనపై సిఎం విజయ్ ఫోకస్

### వివాదాలలో చిక్కిన ఇద్దరు మంత్రులకు ఉద్వాసనే



**చెన్నై,జూలై 1:** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ప్రభుత్వంలో భారీ ప్రక్షాళన జరగబోతోంది. ప్రభుత్వ ప్రతిష్టను కాపాడుకోవడంతో పాటు పాలనా వేగాన్ని పెంచేందుకు వీలుగా మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు సీఎం విజయ్ ముహూర్తం ఖరారు చేసినట్లు తెలుస్తోంది. తమిళనాడు నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రితో కలిపి గరిష్టంగా 35 మందికి మాత్రమే మంత్రివర్గంలో చోటు ఉంటుంది. ప్రస్తుతం కేబినెట్‌లో అన్ని స్థానాలూ భర్తీ అయి ఉండటంతో కొత్తవారికి అవకాశం ఇవ్వాలంటే కొందరిపై వేటు వేయడం తప్పనిసరిగా మారింది. ముఖ్యంగా అన్నాడిఎంకే నుంచి టివికెలో చేరిన సీనియర్ నేతలకు సముచిత స్థానం కల్పించడం కోసమే సిఎం విజయ్ ఈ కసరత్తు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే ఇద్దరు వివాదాస్పద మంత్రులను కేబినెట్ నుంచి తప్పించడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రస్తుత సమాచారం ప్రకారం తాంబరం ఎమ్మెల్యేగా గెలిచిన మంత్రి శరత్ కుమార్, సామాజిక సంక్షేమశాఖ మంత్రి జగదీశ్వరిలకు మంత్రిపదవులు ఊడటం దాదాపు ఖాయమైంది. ఐపిఎల్ మ్యాచ్ సందర్భంగా మంత్రి శరత్ కుమార్ వివాదాస్పద రీతిలో కనిపించిన ఒక వీడియో సోషల్ మీడియాలో హల్చల్ చేసింది. ఇది ప్రతిపక్షాలకు పెద్ద ఆయుధంగా మారడంతో పాటు ప్రభుత్వంపై విమర్శలకు దారితీసింది. ప్రముఖ రౌడీషీటర్ రాకెట్ రాజాతో మంత్రి జగదీశ్వరి దిగిన కొన్ని పాత ఫోటోలు ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యాయి. దీనికి తోడు తోటి మంత్రి కీర్తనతో ఆమెకు ఉన్న తీవ్ర విభేదాలు పార్టీకి, ప్రభుత్వానికి తీవ్ర అప్రతిష్ట తెచ్చిపెట్టాయి. ఈ నేపథ్యంలో వీరిద్దరినీ సాగనంపడమే శ్రేయస్కరమని సిఎం విజయ్ భావిస్తున్నట్లు సమాచారం. తప్పించబోయే ఇద్దరి స్థానాల్లో అన్నాడిఎంకే నుంచి వచ్చిన సి.విజయభాస్కర్ వంటి సీనియర్లను రాబోయే ఉప ఎన్నికల్లోగెలిపించి మంత్రివర్గంలోకి తీసుకునే యోచనలో ముఖ్యమంత్రి ఉన్నారు. మిత్రపక్షాల నుంచి కూడా ఒత్తిడి పెరుగుతోంది. టివికె మిత్రపక్షమైన విసికె నేత వన్నియరసు శాఖను మార్చాలని, తమకు మరింత ప్రాధాన్యత ఉన్న కీలక శాఖను కేటాయించాలని ఆ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఐయూఎంఎల్ మంత్రి షాజహాన్ పోర్ట్‌ఫోలియోపై కూడా ఒక ఖచ్చితమైన నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ మంత్రివర్గ ప్రక్షాళన తక్షణమే జరిగే అవకాశం లేదు. రాష్ట్రంలో మరికొన్ని నెలల్లో వివిధ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఉప ఎన్నికల ఫలితాలు పూర్తిగా వెల్లడైన తర్వాతే, సమీకరణాలను బట్టి సీఎం విజయ్ తన కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై అధికారిక నిర్ణయాన్ని ప్రకటిస్తారని టీవీకే సీనియర్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

## చోరీ సొమ్మును బాత్‌రూమ్‌లో దాచేవాళ్లం

### అయోధ్య విరాళాల చోరీ కేసులో నిందితుల వెల్లడి

**అయోధ్య,జూలై 1:** అయోధ్య రామ మందిరంలో విరాళాల చోరీ కేసు దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అరెస్టైన ఎనిమిది మంది నిందితుల్లో ఒకరైన అవినాశ్ శుక్లాను పోలీసులు విచారించారు. చోరీ చేసిన నగదును ముందుగా మరుగుదొడ్లలో దాచేవాళ్లమని, తర్వాత అవకాశం చూసుకుని బయటకు తరలించేవాళ్లమని చెప్పినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. విరాళాల లెక్కింపు ప్రక్రియలో ఆలయ ట్రస్టీ అనిల్ మిశ్రా కీలక పాత్ర పోషించేవారని కూడా అవినాశ్ చెప్పినట్లు తెలుస్తోంది. ఈ ఆరోపణలపై అధికారిక నిర్ధారణ ఇంకా వెలువడలేదు. దర్యాప్తు ప్రకారం విరాళాల లెక్కింపు గది తాళాల్లో ఒకటి రామశంకర్ అలియాస్ టిన్నూ యాదవ్ వద్ద ఉండేది. మరో తాళం బ్యాంకు సిబ్బంది వద్ద ఉండేదని నిందితుడు తెలిపాడు. పలువురు కలిసి పక్కా ప్రణాళికతో చోరీకి పాల్పడేవారని, ఒకరు నగదు తీస్తుండగా మిగిలినవారు అతడికి అడ్డుగా నిలిచేవారని వెల్లడించాడు. ఆలయ ప్రాంగణంలో ఎక్కడెక్కడ సిసి కెమెరాలు ఉన్నాయో తమకు ముందే తెలుసని, వాటికి కనిపించకుండా కదిలేవాళ్లమని కూడా నిందితుడు చెప్పినట్లు సమాచారం. సిసిటివి పర్యవేక్షణ ఉన్నప్పటికీ తమ కదలికలను ఎవరూ నిశితంగా గమనించలేదని పేర్కొన్నట్లు తెలుస్తోంది. చోరీ చేసిన సొమ్ముతో భూములు, ఇల్లు కొనుగోలు చేసినట్లు కూడా నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు చెబుతున్నారు. దీంతో నిందితుల ఆస్తులు, బ్యాంకు లావాదేవీలపై దర్యాప్తు అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ కేసులో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జూన్ 13న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. అంతకుముందే జూన్ 5న అవినాశ్ శుక్లా ఇంటి నుంచి రూ.58 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు బయటపడింది. మిగిలిన మొత్తాన్ని జూన్ 5 నుంచి 8 మధ్య బ్యాంకు ఖాతాల ద్వారా తిరిగి చెల్లించినట్లు సమాచారం. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు కాకముందే నిధుల రికవరీ ప్రక్రియ ప్రారంభమైనట్లు దర్యాప్తులో తేలింది.

**కుంభమేళానుంచే అయోధ్య విరాళాలచోరీ**

2025 మహా కుంభమేళా సమయంలో భక్తుల రద్దీ, విరాళాలు ప్రవాహాన్ని ఆసరాగా చేసుకుని భారీగా నిధులు పక్కదారి పట్టించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ కుంభకోణంలో బావ, బావమరిది అయిన అనుకల్ప్ మిశ్రా, లవకుశ్ మిశ్రా కీలక సూత్రధారులుగా ఉన్నారని, నిధులను దారి మళ్లించడంలో వీరే ప్రధాన పాత్ర పోషించారని పోలీసులు ధృవీకరించారు. ఈ కేసుకు సంబంధించి మొత్తం ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి సుమారు రూ.79.85 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో జరిగే నగదు లెక్కింపు ప్రక్రియలోని లొసుగులని ఆసరాగా చేసుకుని నిందితులు చేతివాటం ప్రదర్శించారు. సిసిటివి కెమెరాల కంటపడకుండా దుప్పట్లలో నగదును దాచి తరలించినట్లు విచారణలో వెల్లడైంది. నిందితులపై నేరపూరిత కుట్ర, నమ్మకద్రోహం వంటి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ప్రధాన నిందితులైన అనుకల్ప్, లవకుశ్ దొంగిలించిన సొమ్ముతో ఫామ్‌హౌస్, రూ.65 లక్షల విలువైన ఇల్లు మరియు పలు ప్లాట్లను కొనుగోలు చేసినట్లు నిర్ధారణ అయింది. స్కార్పియో వంటి విలాసవంతమైన కారును కొనుగోలు చేసేందుకు కూడా సిద్ధమయ్యారు. వారి జీవనశైలిలో అకస్మాత్తుగా వచ్చిన మార్పులే పోలీసుల అనుమానాలకు కారణమయ్యాయి.

## పదవీవిరమణకు ఒక్కరోజు ముందు టీచర్ నియామక ఉత్తర్వు

### జార్ఖండ్‌లో ప్రభుత్వ జాప్యానికి కొలువును కోల్పోయిన టీచర్

**రాంచి,జూలై 1:** ప్రభుత్వ నియామక ప్రక్రియలో దొర్లే జాప్యానికి ఝార్ఖండ్‌లో ఉదంతమే నిదర్శనం. దశాబ్దాలుగా పారా టీచర్‌గా సేవలందించిన ఒక వ్యక్తికి, తన పదవీ విరమణకు కేవలం ఒక్కరోజు ముందు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా శాశ్వత నియామక పత్రంఅందింది. ఆ హోదాలో విధుల్లో చేరకుండానే ఆయన ఉద్యోగ విరమణ చేయాల్సిరావడం గమనార్హం. మ్రారా జిల్లాకు చెందిన నంద్ లాల్ రవాణీ (60) 2006 నుంచి పారా టీచర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 2016లో ఆయన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)లో ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్ర ప్రభుత్వం 2023లో పారా టీచర్ల క్రమబద్ధీకరణ కోసం చేపట్టిన నియామక ప్రక్రియకు ఆయన దరఖాస్తు చేసుకోగా, అప్పటికి ఆయన వయసు 57 యేళ్లు. మూడేళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం, 2026 జూన్ 29న ఆయనకు శాశ్వత అసిస్టెంట్ టీచర్‌గా నియామక ఉత్తర్వులు అందాయి. సరిగ్గా మరుసటి రోజే (జూన్ 30న) ఆయన 60 యేళ్ల పూర్తి కావడంతో పదవీ విరమణ పొందారు. జూన్ 29న రాంచీలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ మొత్తం 1,042 మంది నూతన ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందజేశారు. రవాణీ సైతం ఇదే వేదికపై ముఖ్యమంత్రి నుంచి పత్రం అందుకున్నారు. ఇదే తరహాలో పాలము జిల్లాకు చెందిన నియుమ్ అన్సారీ అనే మరో ఉపాధ్యాయుడికి, ఆయన మే 31న పదవీ విరమణ చేసిన తర్వాత నియామక పత్రం అందడం గమనార్హం. ఈ ఉదంతంపై నంద్‌లాల్ రవాణీ స్పందిస్తూ, 2006 నుంచి విద్యాబోధన చేస్తున్నాను. శాశ్వత ఉద్యోగం కోసం ఎన్నో యేళ్లుగా ఎదురుచూశాను. సోమవారం నాడు నియామక పత్రం అందినా, మరుసటి రోజే పదవీ విరమణ చేయాల్సి రావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పారా టీచర్ల విషయంలో ప్రభుత్వం వయోపరిమితి సడలించినప్పటికీ, నియామక ప్రక్రియలో చోటుచేసుకున్న విపరీతమైన జాప్యం వల్లే ఈ అసాధారణ పరిస్థితి తలెత్తిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## సంగీత దర్శకుడు ఇళయరాజాకు కోర్టు షాక్



**న్యూఢిల్లీ,జూలై 1:** సంగీత దర్శకుడు ఇళయరాజాకు న్యాయస్థానంలో భారీ షాక్ తగిలింది. ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సరిగమ ఇండియా లిమిటెడ్ సంస్థతో నడుస్తున్న కాపీరైట్ వివాదంలో ఢిల్లీ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ఇళయరాజాకు వ్యతిరేకంగా ఇచ్చిన మధ్యంతర స్టే (ఇంజంక్షన్ ఆర్డర్)ను ఎత్తివేయడానికి కోర్టు నిరాకరించింది. ఫలితంగా, ఆ 134 సినిమాల్లోని పాటలపై ఇళయరాజాకు ప్రస్తుతానికి ఎలాంటి హక్కులు ఉండవని స్పష్టమైంది. ఈ వివాదం మొత్తం 134 సినిమాలలోని సౌండ్ రికార్డింగ్‌లు, లిరిక్స్, మ్యూజికల్ వర్క్స్‌కు సంబంధించింది. ఇందులో ఇళయరాజా క్లాసిక్స్ అయిన అన్నకిలి, 16 వయతినిలే, కవిక్కుయిల్, భారతి, పల్లవి అను పల్లవి, ముల్లుమ్ మలరుమ్, రాజా పార్వై, నెత్రికన్, కల్యాణరామన్ వంటి ఎన్నో సూపర్ హిట్ చిత్రాలు ఉన్నాయి. ఈ సినిమాల మ్యూజిక్ రైట్స్, ఓనర్‌షిప్ తమదేనంటూ సరిగమ సంస్థ కోర్టును ఆశ్రయించింది. తమకు తెలియకుండా ఇళయరాజా ఈ పాటలను వేరే ప్లాట్‌ఫారమ్‌లకు లైసెన్స్ ఇస్తున్నారని, యాజమాన్య హక్కులు క్లెయిమ్ చేస్తున్నారని ఆరోపించింది.

దీనిపై విచారణ జరిపిన జస్టిస్ తుషార్ రావు నేతృత్వంలోని సింగిల్ బెంచ్ గత ఫిబ్రవరి 13న ఇళయరాజాపై ఎక్స్‌పార్టీ మధ్యంతర స్టే విధించింది. ఈ ఆర్డర్ ప్రకారం సరిగమ కాపీరైట్ కలిగి ఉన్న పాటలను వాడటం, వేరొకరికి లైసెన్స్ ఇవ్వడం లేదా ఓనర్‌షిప్ క్లెయిమ్ చేయడం వంటివి ఇళయరాజా చేయకూడదు. ఈ స్టేను రద్దు చేయాలంటూ ఇళయరాజా దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తాజాగా తిరస్కరించింది.

## మరో 2 కొత్త హైవేలు

### రూ.14,115 కోట్లతో నిర్మాణం

### కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, జులై 1:** దేశంలో రవాణా వ్యవస్థను మరింత బలోపేతం దిశగా కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా బుధవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన నిర్వహించిన కేంద్ర ఆర్థిక వ్యవహారం మంత్రిత్వ కమిటీ జరిగిన కేబినెట్ భేటీలో రహదారులకు విస్తరణకు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ మేరకు దేశ వ్యాప్తంగా పలు జాతీయ రహదారుల ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.6,970 కోట్లతో ఢిల్లీలో 6 లేన్‌లతో 'ద్వారకా సొరంగం నిర్మించాలని ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే (ఎన్‌హెచ్248బిబి)ను వసంత్ కుంజ్‌లోని నెల్సన్ మండేలా మార్గ్‌తో అనుసంధానించే 8.1 కిలో మీటర్ల మేర ఆరు లేన్ల రోడ్డు సొరంగ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టును జాతీయ రహదారుల (ఒరిజినల్) ఎన్‌హెచ్(ఓ) పథకంలో భాగంగా హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హెచ్ఏఎం) కింద అభివృద్ధి చేయనున్నారు.

అలాగే ఉత్తర్‌ప్రదేశ్‌లో కాన్పూర్ నుంచి కబ్రాయ్ వరకు 4 లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ హైవే నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. దీనిని గ్రీన్‌ఫీల్డ్ హైవేగా నిర్మించనున్నారు. ఇందుకూ గానూ రూ.7,145 కోట్లతో కేటాయింపునకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే దేశంలో రవాణా వ్యవస్థ మరింత బోలోపేతం అవుతుందని, ఇది దేశ ప్రగతికి కూడా దోహదపడుతుందని మంత్రి వర్గం పేర్కొంది.

## సంక్షిప్త వార్తలు

### పాక్-అఫ్ఘాన్ సరిహద్దుల్లో తాలిబన్ల డ్రోన్ దాడులు



**కాబూల్,జూలై 1:** పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చాయి. పాకిస్థాన్ భూభాగంపై ఆఫ్ఘనిస్థాన్ తాలిబన్ దళాలు డ్రోన్లతో దాడులు చేశాయి. పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులలోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. ఇవి ఇస్లామిక్ స్టేట్ ఖొరాసన్ (ఐసిస్‌కే) ఉగ్రవాద సంస్థ స్థావరాలని, వాటిని ధ్వంసం చేసేందుకే దాడులు చేశామని తాలిబన్ ప్రభుత్వం ప్రకటించింది. పాకిస్థాన్‌పై దాడులను తాలిబన్లు సమర్థించుకు న్నారు. ఆఫ్ఘనిస్థాన్‌లో పౌరులపై దాడులు, విద్రోహ చర్యలకు ఈ స్థావరాల నుంచి ప్రణాళికలు రచిస్తున్నారని ఆరోపించారు.

### ఎంపి మహువా మొయిత్రాపై కోడిగుడ్లతో దాడి

**కోల్‌కత్తా,జూలై 1:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుంచి ఆ రాష్ట్రంలో రాజకీయ దాడులు జరుగుతూనే ఉన్నాయి. ప్రతిపక్ష టిఎంసి ముఖ్య నాయకులే లక్ష్యంగా ఈ దాడులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ ముఖ్య నాయకుడు అభిషేక్ బెనర్జీ పైనా, కొందరు మాజీ మంత్రులపైన భౌతిక దాడులు జరిగాయి. తాజాగా మహిళా ఎంపీపై మహువాపై దాడికి పాల్పడ్డారు. టిఎంపి ఎంపీ మహువా మొయిత్రా పశ్చిమ బెంగాల్‌లో పార్టీ కార్యకర్తలతో సమావేశంలో ఉండగా ఈ ఘటన చోటు చేసుకుంది.

### గ్యాంగ్‌రేప్ నిందితుల హోటళ్లు కూల్చివేత


**జైపూర్,జూలై 1:** రాజస్థాన్‌లో 13 యేళ్లబాలికపై సామూహిక అత్యాచారంచేసిన నిందితులకు సంబంధించిన నాలుగు హోటళ్లను అధికారులు కూల్చేశారు. రాజస్థాన్‌లోని, శ్రీగంగానగర్‌కు చెందిన పదమూడేళ్ల బాలిక జూన్ 18న కిడ్నాప్‌నకు గురైంది. బాలికను స్థానిక రిక్షా కార్మికుడు ఎత్తుకెళ్లి ఒక హోటల్ నిర్వాహకుడికి ఇచ్చేశాడు. ఆ హోటల్ ఓనర్ బాలికపై హోటల్‌లో అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఇతర హోటళ్లకు కూడా బాలికను తీసుకెళ్లాడు. నాలుగు హోటళ్లలో చిన్నారిపై అత్యాచారం, లైంగికదాడి జరిగింది. దాదాపు ఐదు రోజులపాటు బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. వివిధ హోటళ్లలో మొత్తం 30 మంది వరకు ఈ దారుణానికి ఒడిగట్టారు.

### బోరుబావిలో పడిన చిన్నారి మృతి



**అంబాలా, జూలై 1:** హర్యానాలోని అంబాలా జిల్లాలో విషాదం చోటుచేసుకున్నది. బోరుబావిలో పడిన నాలుగేళ్ల బాలుడు మృతి చెందాడు. సుమారు 21 గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్ జరిగింది. ఆ చిన్నారిని బయటకు తీసినా ఆ బాలుడు మృతిచెందినట్లు గుర్తిం చారు. సుమారు 220 అడుగుల లోతులో ఆ పిల్లోడు బోరుబావిలో చిక్కుకున్నాడు. బుధవారం తెల్లవారుజామున 3.40 నిమిషాలకు నిర్వాయిర్ సింగ్‌ను బోర్‌వెల్ నుంచి బయటకు తీశారు. మంగళ వారం ఉదయం నుంచి రెస్క్యూ ఆపరేషన్ జరిగింది.

### 'సింధుజలాలపై ఏకపక్ష నిర్ణయాలు భవిష్యత్తుకు ముప్పు'



**ఇస్లామాబాద్,జూలై 1:** సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని పాకిస్థాన్ భారత్‌ను హెచ్చరించింది. ప్రాంతీయ శాంతి, స్థిరత్వానికి ఈ ఒప్పందం అత్యంత కీలకమని, దీనిని ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఇస్లామాబాద్‌లో నిర్వహించిన ఒక సదస్సులో పాక్ ఉప ప్రధాని ఇషాక్ దార్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) అధ్యక్షుడు బిలావల్ భుట్టో జర్దారీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. సింధు జలాల ఒప్పందం సక్రమంగా అమలు కాకపోతే, అంతర్జాతీయ వ్యవస్థల మనుగడే ప్రశ్నార్థకమవుతుందని వారు అభిప్రాయపడ్డారు.

2-7Pg6exHMNWJQE.qxd:2-7Pg6exHMNWJQE.qxd 1/1/02 6:56 AM Page 1



# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం

- శ్రీకాళహస్తి నియోజకవర్గస్థాయి టిడిపి కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేష్



**రేణిగుంట, జులై 1 ప్రభాతవార్త:** కార్యకర్తలే పార్టీకి బలమని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. తిరుపతి జిల్లా రేణిగుంట మండలం ఎల్లమండ్యం పంచాయితీ కొత్తపాలెం వద్ద జరిగిన శ్రీకాళహస్తి నియోజకవర్గ స్థాయి టిడిపి కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన బుధవారం వేడుకగా జరిగింది. సభా ప్రాంగణ పరిసరాలు పసుపు జెండాలతో పసుపు మయంగా మారిపోయాయి. పార్టీకి కష్టకాలంలో సేవలు చేసిన దాదాపు 200 మంది కార్యకర్తలకు ఉత్తమ కార్యకర్తలుగా నారా లోకేష్ చేతుల మీదగా మెమొంటోలు అందుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేష్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలే పార్టీకి బలమని అన్నారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు అన్యాయం జరగదన్నారు. ప్రతి కార్యకర్తకు సొంతింటి కల సహకారం చేస్తామన్నారు. పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు పేద ప్రజలకు చేసిన సేవలు అన్నిర్వచనీయమన్నారు. చిత్తూరు జిల్లా మహిళలు చదువుకోవడానికి తిరుపతిలో మహిళా యూనివర్సిటీ స్థాపించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతిరోజు వేలాదిమంది భక్తులు దర్శించుకునే శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధి తిరుమల నందు నిత్యాన్నదాన పథకాన్ని ప్రారంభించారన్నారు. ఎన్టీఆర్ ఎలాగైతే ప్రజాసేవకు అంకితమయ్యారో అదేబాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు పయనిస్తున్నారని, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న శ్రమజీవిగా అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీ నియమ నిబద్ధత క్రమశిక్షణలకు నిజమైన చిరునామా అన్నారు. పార్టీ కార్యకర్తలంతా ఏకతాటిపై ఉండి ప్రతిపక్ష పార్టీలకు గుండెల్లో దడ పుట్టించాలన్నారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ కోఆర్డినేటర్ దామచర్ల సత్య, తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు పనబాక లక్ష్మి ్మ, ఉభయ చిత్తూరు జిల్లాల గ్రంధాలయ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి, మార్కెటింగ్ చైర్మన్ చెంచయ్య నాయుడు, శ్రీకాళహస్తి సీనియర్ టిడిపి నాయకులు మునిరాజా నాయుడు, కాసారం రమేష్, తిరుపతి పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్య రెడ్డి, రేణిగుంట మండల టిడిపి అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి, రేణిగుంట మండల టిడిపి సీనియర్ నాయకులు దేవళ్ళ రమణ, కన్నన్ రెడ్డి, ముచ్చెలి భాస్కర్ రెడ్డి, మునిస్వామి నాయుడు, జి.పాళెం టిడిపి సీనియర్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, మహిళా నాయకురాలు లూవీనా మేరీ, ఏర్పేడు టిడిపి సీనియర్ నాయకులు ధనుంజయులు నాయుడు, అడిషనల్ ఎస్పీ శ్రీలత, రూరల్ సీఐ మంజునాథరెడ్డి, ఏర్పేడు సీఐ శ్రీకాంత్, గాజులమండ్యం ఎస్ఐ హరీష తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్తు

- పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులతో విడియో కాన్ఫరెన్స్‌లో సిఎండి శివశంకర్ లోతేటి



**తిరుపతి, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్‌పిడిసిఎల్ పరిధిలో పరిశ్రమలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేస్తున్నామని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. పారిశ్రామిక విద్యుత్ సమస్యల పరిష్కారానికి సిఎండి శివశంకర్ బుధవారం వినియోగదారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా 5 మంది పారిశ్రామిక వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలపై చర్చిస్తూ, పరిశ్రమలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయాలని కోరారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలతో నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో సబ్‌స్టేషన్ల నిర్మాణానికి చర్యలు చేపట్టామని వివరించారు. అదేవిధంగా పారిశ్రామిక విద్యుత్ సర్వీసులకు అంతరాయం లేని విద్యుత్తును సరఫరా చేసేందుకు వీలుగా ప్రత్యేక ఫీడర్లను ఏర్పాటు చేశామన్నారు. పారిశ్రామిక విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని సంస్థ అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా నుంచి లార్విన్ గ్లాస్ ఇండస్ట్రీ ప్రతినిధి కె.హరిబాబు మాట్లాడుతూ తమకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని తెలియజేశారు. ఈ అంశంపై అధికారులు స్పందిస్తూ సరఫరాలో అంతరాయాలను నిరోధించేందుకు వీలుగా లైన్ పెట్రోలింగ్ నిర్వహించి, లోటుపాట్లను సరిచేయిస్తామని తెలియజేశారు.

**స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వేగవంతం:** ఎస్‌పిడిసిఎల్ పరిధిలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని ఆ సంస్థ సిఎండి శివశంకర్ అధికారులు, సిబ్బందికి సూచించారు. ఆ సంస్థ అధికారులతో బుధవారం సాయంత్రం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ సంస్థ పరిధిలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు ప్రాధాన్యత నిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ విద్యుత్ సర్వీసులతోపాటు కొన్ని ఇతర కేటగిరీల సర్వీసులకు కూడా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేశామని వివరించారు. స్మార్ట్ మీటర్ల పనులను మరింత వేగవంతం చేయాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) విభాగం ద్వారా వినియోగదారులకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని సిఎండి శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. విద్యుత్ బిల్లింగ్ ప్రక్రియలో పారదర్శకతను పెంపొందించడంతో పాటు ఆన్లైన్ చెల్లింపులను సరళతరం చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడే సందర్భంలో సమాచారాన్ని వినియోగదారులకు ముందుగానే తెలియజేసేందుకు వీలుగా విద్యుత్ మిత్ర యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చి నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కె.గురవయ్య, కె.రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణా దేవి, ఆర్.పద్మ, ఎం.మురళి కుమార్, కె.ఆదిశేషయ్య, ఎన్.శోభా వాలెంటీనా, సిహెచ్ రామచంద్రరావు, కె.సంపత్ కుమార్, ఎస్.రమణ, పిఆర్ఓ తోట మధుసూదన తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో లోకేష్



శ్రీకాళహస్తీశ్వరునికి దండం పెడుతున్న మంత్రి లోకేష్

**శ్రీకాళహస్తి, జులై 1 ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం శ్రీకాళహస్తీశ్వరునికి భక్తి శ్రద్ధలతో పూజలు జరుపుకున్నారు. ఆలయం వద్ద శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. నారా లోకేష్ రాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఇఓ బికె వెంకటేశు పర్యవేక్షణలో వేదపండితులతో మేళతాళాలతో స్వాగతం పలికారు. నారా లోకేష్ ఎంతో సంతోషంగా భక్తితో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్నారు. ఆలయమర్యాదలతో దక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఏర్పాట్లును చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ఇఓ వెంకటేశు, ఎఇఓలు లోకేష్‌బాబు, విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు హరియాదవ్, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు. మంత్రి లోకేష్‌కు స్వాగతం పలికిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, పట్టణ టిడిపి అధ్యక్షుడు విజయకుమార్ తదితరులున్నారు.

## కైలాసగిరి ఎకో పార్కు ప్రారంభం

**తొట్టంబేడు, జులై 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని కైలాసగిరుల్లోని 50హెక్టార్లలో రూ.2 కోట్లతో రూపొందించిన 'ఎకో పార్కు'ను బుధవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ ఎకో పార్కులో ప్రకృతి సౌందర్య, అరుదైన సంపద, కుటుంబ వినోదంలతో మేళవించి రూపొందించారు. పిల్లలకు ఆటస్థలాలు, లోటస్ పాండ్, రైఫిల్ షూటింగ్, బోటింగ్ అర్చరి, వర్చువల్ రియాల్టి, కుటీర వనాలు, రాసి నక్షత్ర, నవగ్రహవనాలు, తులసి వనాలు, మీచ్ గార్డెన్ కెపిరియాలను ఏర్పాటు చేసారు.



టూరిజం ఎకో పార్కును ప్రారంభించిన ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్

ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టెసాయి ప్రసాద్, సత్యవేడు శాసనసభ్యుడు కోనేటి ఆదిమూలం అటవీశాఖ చీఫ్ కన్‌సర్వేటర్ వై.శ్రీనివాసులు రెడ్డి, తిరుపతి సర్కిల్ జిల్లా అటవీశాఖ అధికారి వి.సాయిబాబా, జిల్లా అధికారులు కుమారి బబిత, హారిక, కెవి.శ్రీకాంత్, రేంజ్ అధికారి, లోకేష్, బుజ్జిబాబు, సుబ్బరాయుడు, డెప్యూటీ రేంజ్ అధికారులు దేవరాజులు, ప్రవీణ్‌కుమార్, సుహాసిని, ఇతర అటవీ తదితరులు పాల్గొన్నారు.

## మావిగన్, అమరావతిల్లో ప్రజల మద్దతు ఎవరికి ఉందో

# ఎన్నికల్లో తేల్చుకుందాం

- అమరావతి ప్రాంతానికి వ్యతిరేకం కాదు, అక్కడి రైతులపై పూర్తి సానుభూతి ఉంది
- రాష్ట్రమంతా అభివృద్ధి జరగాలంటే విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ రాజధానిగా రావాల్సిందే
- వైసిపి అధ్యక్షుడు, మాజీ సిఎం వైఎస్ జగన్



**విజయవాడ, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఎన్నికలు మావిగన్ వర్సెస్ అమరావతి మధ్య జరుగుతాయని వైసిపి అధినేత మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసారు. మావిగన్ ప్రతిపాదనకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. మావిగన్‌కు మద్దతు ఇచ్చేవారంతా వైసిపికి ఓటు వేస్తారని చెప్పారు. ఈ రెండు రాజధానుల్లో ప్రజల మద్దతు దేనికి ఎక్కువగా ఉందో వచ్చే ఎన్నికల్లో తేలిపోతుందని అన్నారు. తాడేపల్లిలో జగన్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తాను అమరావతి ప్రాంతానికి వ్యతిరేకం కాదని, అక్కడి రైతులపై తనకు పూర్తి సానుభూతి ఉందని జగన్ స్పష్టం చేశారు. అవినీతికి ఆస్కారం లేకుండా రాష్ట్రమంతా అభివృద్ధి జరగాలంటే విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ రాజధానిగా రావాల్సిందేనని పునరుద్ఘాటించారు. తాము ప్రతిపాదించిన రాజధాని అంశానికే కట్టుబడి ఉన్నామని చెప్పారు. రాబోయే ఎన్నికలు మావిగన్ వర్సెస్ అమరావతిల మధ్యే జరుగుతాయని, ప్రజల మద్దతు ఎవరికి ఉందో అప్పుడే తేలిపోతుందని సవాల్ విసిరారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమం గురించి చర్చ జరిగితే, నేడు చంద్రబాబు పాలనలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు, కస్టోడియల్ మరణాలపై చర్చ జరగడం బాధాకరమని అన్నారు. ఈ ఘటనలో రాష్ట్ర పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన అధికారులు ప్రమేయం ఉందన్న ఆరోపణలు ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయని జగన్ అన్నారు. ఇలాంటి ఘటనలపై ప్రశ్నిస్తే, క్రిమినల్స్‌కు మద్దతు ఇస్తున్నారని ఎదురుదాడి చేయడం సరికాదన్నారు. సాయికృష్ణను మొదట రౌడీషీటర్‌గా పేర్కొన్న ప్రభుత్వం, ప్రజల ఆగ్రహం వ్యక్తమవడంతో యూటర్న్ తీసుకుని కుటుంబ సభ్యులను సచివాలయానికి పిలిపించుకుందని జగన్ విమర్శించారు. కుటుంబాలు, చిన్నారులతో కలిసి ప్రశాంతంగా గడిపే బీచ్‌లను కూడా ప్రభుత్వం వదలడం లేదు. బీచ్ షాక్స్ పేరుతో కొత్త మద్యం సంస్కృతికి తెరలేపుతోంది అంటూ వైసిపి అధినేత జగన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాడేపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, కూటమి ప్రభుత్వ నిర్ణయాలు రాష్ట్ర సామాజిక వాతావరణాన్ని పూర్తిగా చెడగొట్టేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు, విదేశీ పెట్టుబడులు తీసుకురావడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పెట్టుబడులను ఆకర్షించే చేతగాని ఈ ప్రభుత్వం, కేవలం అవినీతి, దోపిడీ రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తోందని దుయ్యబట్టారు. 'రాష్ట్రానికి కొత్తగా విదేశీ పెట్టుబడులు రావడం లేదు కానీ, ఇక్కడ దోచుకున్న సొమ్ము మాత్రం విదేశాలకు వెళ్తోంది' అంటూ జగన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**సర్ పేరుతో పెద్ద కుట్ర:** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరుతో రాష్ట్రంలో పెద్ద కుట్ర జరుగుతోంది. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పేదవాడి ఓటు హక్కునే కాలరాస్తున్నారు అంటూ వైసిపి అధినేత జగన్ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. టిడిపి శ్రేణులు ఒక ప్రత్యేక యాప్‌ను ఉపయోగించి ఓటర్ల జాబితాలో అక్రమంగా జోక్యం చేసుకుంటున్నాయని జగన్ ధ్వజమెత్తారు. తమకు అనుకూలమైన వారి ఓట్లను చేర్చుతూ, వ్యతిరేకంగా ఉన్న పేదల ఓట్లను తొలగిస్తున్నారని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థను, ఎన్నికల విశ్వసనీయతను పూర్తిగా దెబ్బతీసే చర్యని జగన్ మండిపడ్డారు.

# తిరుమల సమాచారం



## జూన్‌లో గణనీయంగా పెరిగిన భక్తులు

- గత రెండేళ్ళకంటే ఈ ఏడాది అధికం
- 24.40 లక్షల మంది భక్తులు దర్శనం, రూ.125 కోట్లు హుండీ ఆదాయం

**తిరుమల, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని జూన్ నెలలో అత్యధికంగా 24.40లక్షల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. భక్తుల సంఖ్యకు తగ్గట్లు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి రూ.125 కోట్లు ఆదాయం లభించింది. గత ఏడాది జూన్ నెల కంటే భక్తుల సంఖ్య 40వేల మంది అదనంగా దేవదేవుడిని దర్శనం చేసుకోవడం విశేషం. ముఖ్యంగా జూన్ నెలలో గురు, శుక్ర, శనివారాల్లో అదనంగా మరో పదివేల మందికి పైగా భక్తులకు ఆయా రోజుల్లో శ్రీవారి దర్శనం చేసుకునేలా చూడటం ఈ రికార్డుస్థాయి దర్శనాలకు కారణమైంది. 2025 జూన్ నెలలో ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 24,08,781లక్షల మంది కాగా 2024 జూన్‌లో 22.18లక్షల మందిగా నమోదైంది. గత రెండేళ్ళతో పోల్చితే అదనంగా 2లక్షల మంది వరకు భక్తులు ఈ ఏడాది తిరుమలకు వచ్చి శ్రీవారిని దర్శించుకోవడం విశేషం. 2025 జూన్ నెలలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీకి రూ.116.86 కోట్ల ఆదాయం మార్కును అధిగమించింది. 2024 జూన్‌లో రూ.113.65 కోట్ల వరకు భక్తులు కానుకల ద్వారా ఆదాయం నమోదైంది. 2026 జూన్‌లో రూ.125 కోట్లు రికార్డుస్థాయిలో ఆదాయం లభించింది.


# దర్శన టోకెన్లు రద్దు

- టిటిడి ప్రకటించినా భారీగా వచ్చిన భక్తులు

**తిరుమల, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి గురువారం ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం, దివ్యదర్శనం టోకెన్లు రద్దుచేయడంతో భక్తులు సమాచారం తెలియక భారీగా తరలివచ్చారు. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం భూదేవి కాంప్లెక్స్ ప్రాంతాల్లో ప్రతిరోజూ నిర్ణయించిన మేరకు ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ దర్శనం టోకెన్లు, కాలినడక భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు జారీచేస్తారు. అయితే వేసవిసెలవులు ముగిసినా భక్తుల రద్దీ విపరీతంగా ఉండటంతో గురువారం స్వామివారికి నేత్ర దర్శనం, తిరుప్పావడ సేవ, సాయంత్రం పూలంగి సేవలతో సామాన్యభక్తులకు ఇబ్బందులు లేకుండా ముందుగానే గురువారం దర్శనాలకు బుధవారం టోకెన్లు ఇవ్వడం లేదని మంగళవారం టిటిడి ప్రకటించింది. దీంతో శుక్రవారం దర్శనానికి సంబంధించి గురువారం(నేటి) సాయంత్రం యధావిధిగా ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో టైమ్ స్లాట్ టోకెన్లు, దివ్యదర్శనం టోకెన్లు జారీచేసేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు. భక్తులు నేరుగా తిరుమలకు చేరుకుంటే సాధారణ సర్వదర్శనమ్‌లో భక్తులను అనుమతిస్తామని టిటిడి తెలిపింది. ప్రతిరోజూ టైమ్‌స్లాట్ సర్వదర్శన టోకెన్లతో 12వేల మంది వరకు, దివ్యదర్శనం 2వేల వరకు భక్తులు తిరుమలకు వస్తున్న విషయం విదితమే.

## రేపటి అక్షర గోవిందానికి సర్వం సిద్ధం

### - టిటిడి జెఇఓ డాక్టర్ శరత్



**తిరుమల, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** హిందూ ధర్మపరిరక్షణలో భాగంగా టిటిడి ఆధ్వర్యంలో వకుళమాత సన్నిధిలో రేపు 'శుక్రవారం' నిర్వహించనున్న 'అక్షర గోవిందం – అన్నప్రాశన్ణ కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేపడుతున్నట్లు టిటిడి జెఇఓ డాక్టర్ ఎ. శరత్ తెలిపారు. బుధవారం ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన వేదిక, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జెఇఓ మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో, వకుళమాత కరుణా కటాక్షాల మధ్య వేదోక్తంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన నిర్వహించనున్నట్లు తెలిపారు. వేద మంత్రోచ్చారణల నడుమ సంప్రదాయబద్ధంగా జరిగే ఈ పవిత్ర కార్యక్రమంలో తొలి రోజు నమోదు చేసుకున్న 25 మంది చిన్నారులు తమ తల్లిదండ్రులతో నిర్ణీత సమయానికి హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. అక్షర గోవిందంలో పాల్గొనే ప్రతి చిన్నారికి ఉచితంగా 'అక్షర గోవిందమ్ణ కిట్ అందజేయనున్నట్లు తెలిపారు. అంతకుముందు వకుళామాత ఆలయ సమీపంలోని యాగశాలలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, అగ్ని ప్రతిష్ఠ, కుంభారాధన, శ్రీదేవిభూదేవి సమేత వేంకటేశ్వరస్వామి, వకుళమాతకు చతుర్‌కలశ స్నపనం, పంచగవ్య, క్షీ ర, జలాభిషేకాలు, వివిధ హోమాలు వేదపండి తుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మప్రచార పరిషత్ ఇన్‌చార్జి కార్యదర్శి డాక్టర్ మేడసాని మోహన్, డిప్యూటీ ఇఓలు వరలక్ష్మి ్మ, శివప్రసాద్, ఎస్ఓ మనోహరం, విఎస్ఓలు గిరిధర్, వేంకటేశ్వర్లు, ఇఇ మల్లికార్జున ప్రసాద్, డిఇ సరస్వతి, అదనపు ఆరోగ్య అధికారి డాక్టర్ సునీల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

**9న మేల్‌చాట్ వస్త్రాల ఇ వేలం:** తిరుమల శ్రీవారి ఆలయంతోపాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన మేల్‌చాట్ వస్త్రాలు జులై 9న ఆన్‌లైన్‌లో ఇ వేలం వేయనున్నారు. ఉపయోగించిన పాక్షికంగా దెబ్బతిన్న 47లాట్లు ఉన్నాయి. ఆసక్తిగల బిడ్డర్లు ఇతర వివరాలకు తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877–2264429 నంబరులో గానీ, టిటిడి వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల. ఒఆర్‌జి, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. కొనుగోలు. ఎపి.జివొవి. ఇన్ సంప్రదించగలరు.

## వెంకయ్యనాయుడుకు బర్త్‌డే విషెస్ చెప్పిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత మాజీ ఉపరాష్ట్రపతి, పద్మ విభూషణ్ ముప్పవరపు వెంకయ్య నాయుడుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వెంకయ్య నాయుడు పుట్టినరోజు సందర్భంగా చంద్రబాబు 'ఎక్స్ణ సామాజిక మాధ్యమం వేదికగా ఓ ప్రత్యేక సందేశాన్ని పోస్ట్ చేశారు. వెంకయ్య నాయుడు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని చంద్రబాబు ఆకాంక్షి ంచారు. భారతీయ విలువలతో పాటు తెలుగు భాషాభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. "భారత మాజీ ఉపరాష్ట్రపతి, పద్మవిభూషణ్ వెంకయ్య నాయుడుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. భారతీయ విలువలను, తెలుగుదనాన్ని సమున్నతంగా చాటుతూ, తెలుగు భాషాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మీ సేవలు అందరికీ స్ఫూర్తిదాయకం. మీరు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆనందంగా, మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని చంద్రబాబు తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# 16న ఆణివార ఆస్థానం

- 14న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం
- 13న విఐపి బ్రేక్ సిఫార్సు తీసుకోరు



**తిరుమల, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** వడ్డీకాసులవాడికి ఈనెల 16వ తేదీ ఆణివార ఆస్థానం జరగనుండటంతో 14వ తేదీ మంగళవారం ఆలయ శుద్ధి నిర్వహించనున్నారు. ఆనందనిలయం నుంచి బంగారువాకిలి, వెండివాకిలి, మహాద్వారం వరకు ఆలయంలోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం పూజాసామాగ్రి తదితర వస్తువులను సుగంధ ద్రవ్యాలు నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గంధంపొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర వాటితో కలగలిపిన నీటితో శుద్ధిచేస్తారు. ఆ సమయంలో స్వామివారి మూలవిరాట్టును శ్వేత వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచుతారు. 16న ఆణివార ఆస్థానం వేడుకలు ఆలయంలో బంగారువాకిలిలో నిర్వహిస్తారు. 14వ తేదీ అష్టదళపాదపద్మారాధన సేవ రద్దుచేశారు. కాగా 14వ తేదీ విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. అలాగే 16వ తేదీ విఐపి బ్రేక్ రద్దుచేశారు. 15న ఎలాంటి సిఫార్సులు స్వీకరించరు. ఈ రెండు ప్రత్యేక రోజుల్లో ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. సోమవారం 13వ తేదీ విఐపి బ్రేక్ దర్శనాల సిఫార్సులేఖలు తీసుకురావద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది. అలాగే 15వ తేదీ బుధవారం కూడా 16వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి సిఫార్సులేఖలు స్వీకరించబోమని టిటిడి వెల్లడించింది. భక్తులు ఈ విషయాలను గమనించి టిటిడికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

# విద్యుత్ పొదుపుపై టిటిడి ప్రత్యేక దృష్టి

### విద్యుత్ వినియోగ నియంత్రణకు ఇఓ ఆదేశాలు



**తిరుమల, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ పరిరక్షణ, వనరుల సద్వినియోగం, స్వయం సమృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా టిటిడి పరిపాలనా భవనంతో పాటు అన్ని టిటిడి కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రుల్లో విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా నియంత్రించేందుకు టిటిడి ఇఓ ముద్దాడ రవిచంద్ర బుధవారం పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వనరుల పరిరక్షణ మార్గదర్శకాలు, టిటిడి ముఖ్య ఇంజినీర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు అన్ని విభాగాధిపతులు, కార్యాలయాల అధిపతులు ఈ ఆదేశాలను తక్షణమే అమలుచేయాలని సూచించారు. అవసరం లేని సమయంలో లైట్లు, ఫ్యాన్లు, ఎయిర్ కండిషనర్లు, కంప్యూటర్లు, ప్రింటర్లు తదితర విద్యుత్ పరికరాలను తప్పనిసరిగా నిలిపివేయాలని స్పష్టం చేశారు. 'విద్యుత్ పొదుపే వనరుల పరిరక్షణకు తొలి అడుగ్ణ అనే లక్ష ్యంతో విద్యుత్ వ్యయాన్ని గణనీయంగా ఆదా చేసేందుకు అధికారులు, ఉద్యోగులందరూ పూర్తి సహకారం అందించాలని కోరారు. తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘన గుర్తిస్తే తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకుంటామని ఇఓ హెచ్చరించారు.

## మండలి వెంకట కృష్ణారావు జయంతిని

# రాష్ట్ర పండుగగా ప్రకటించాలి

- సిఎం చంద్రబాబుకు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు వినతి

**విజయవాడ, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన మహానేత, దివిసీమ గాంధీ, గాంధేయవాది, మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే మండలి వెంకటకృష్ణారావు జయంతిని ప్రతి సంవత్సరం ఆగస్టు 4వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారిక పండుగ (స్టేట్ ఫెస్టివల్)గా ప్రకటించాలని అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. మండలి వెంకట కృష్ణారావు తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, విద్య, గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమం, మానవతా సేవలకు జీవితాంతం అంకితమయ్యారని పేర్కొన్నారు. 1975లో నిర్వహించిన తొలి ప్రపంచ తెలుగు మహాసభలకు ప్రధాన శిల్పిగా నిలిచి ప్రపంచవ్యాప్తంగా తెలుగు జాతిని ఒకే వేదికపైకి తీసుకువచ్చిన మహోన్నత దార్శనికుడని కొనియాడారు. 1977 దివిసీమ ఉప్పెన సమయంలో మంత్రి పదవికంటే ప్రజాసేవకే ప్రాధాన్యతనిస్తూ సహాయక చర్యల్లో ప్రత్యక్షంగా పాల్గొని వేలాది బాధితులకు అండగా నిలిచారని, అందుకే ప్రజలు ఆయనను ప్రేమతో 'దివిసీమ గాంధ్ణీగా అభివర్ణించారని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. మండలి వెంకటకృష్ణారావు నిజాయితీ, నిరాడంబరత, గాంధేయ విలువలు, ప్రజల పట్ల అంకితభావానికి ప్రతీకగా నిలిచారని, భావితరాలకు ఆయన జీవితం ఆదర్శప్రాయమని వీరాంజనేయులు పేర్కొన్నారు. తెలుగు భాష, సంస్కృతి, సేవా భావం, సామాజిక బాధ్యత వంటి విలువలను భావితరాలకు చేరవేయడానికి ఇది గొప్ప ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. కాబట్టి, 2026 ఆగస్టు 4 నుంచి ప్రతి సంవత్సరం మండలి వెంకటకృష్ణారావు జయంతిని రాష్ట్ర అధికారిక పండుగగా ప్రకటించి ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని జాస్తి వీరాంజనేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
గురువారం 2, జూలై 2026






## నర్సీపట్నంలో చింతకాయల విజయ్‌కు

# అపూర్వ స్వాగతం

### రాజ్యసభ సభ్యుడి రాకతో సంబరాలు.. -పూలమాలలతో ముంచెత్తిన అభిమానులు, జేజేలతో మార్మోగిన పట్టణం



విశాఖపట్నం-ప్రభాతవార్త 3

రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా బుధవారం నర్సీపట్నం విచ్చేసిన చింతకాయల విజయ్‌కు అభిమానులు, పార్టీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు. ఆయన రాకతో నర్సీపట్నం పట్టణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. భారీ సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు, నాయకులు, కార్యకర్తలు చింతకాయల విజయ్‌కు భారీ పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అడుగడుగునా స్వాగత కార్యక్రమాలు నిర్వహిస్తూ జేజేలు పలికారు. నినాదాలతో పట్టణం మార్మోగిపోయింది. పూలవర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాజ్యసభ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా స్వస్థల ప్రాంతానికి వచ్చిన సందర్భంగా ఆయనకు లభించిన ఆదరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సమస్యలను పార్లమెంట్ వేదికగా సమర్థవంతంగా ప్రస్తావిస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. నర్సీపట్నంలో చోటుచేసుకున్న ఈ ఘన స్వాగతం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అభిమానులు, కార్యకర్తల ఉత్సాహం చింతకాయల విజయ్‌కు ఉన్న ప్రజాదరణకు నిదర్శనంగా నిలిచింది.



## విజయ్‌కు ఘనంగా అభినందన సభ

విశాఖపట్నం-ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన చింతకాయల విజయ్‌కు అభినందన సభ నర్సీపట్నంలో అత్యంత ఘనంగా జరిగింది. రాజ్యసభ ఎంపీగా ప్రమాణస్వీకారం చేసి తొలిసారిగా నర్సీపట్నం వచ్చిన సందర్భంగా ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆయన నర్సీపట్నం దుర్గా మల్లేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేలాది మంది ప్రజలు, అభిమానులు, కార్యకర్తల నడుమ భారీ ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. దారిపొడవునా ఇసుకవేస్తే రాలనంత జనసందోహంతో ఈ ర్యాలీ నర్సీపట్నంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జరిగిన ఈ వేడుకలో పలువురు రాజకీయ ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొని విజయ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగించారు. భవిష్యత్తులో జిల్లాను విజయ్ ముందుకు నడిపించాలని గండి బాబ్జీ ఆకాంక్షించారు. సీనియర్ నాయకులు దాడి వీరభద్రరావు మాట్లాడుతూ.. 8వ పేజీలో

## పెన్షన్లు పంపిణీ చేసిన గంటా


8లో



## డబల్ ఇంజన్ సర్కార్‌తో ఏజెన్సీలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి

### రెండేళ్లలో 2వేల కోట్లతో ఏజెన్సీలో అభివృద్ధి పనులు -బాక్సైట్‌పై స్పందిస్తూ..గిరిజనులకు నష్టం కలిగించే ఎటువంటి నిర్ణయాలకైనా పవన్ కళ్యాణ్ వ్యతిరేకమే జనసేన పార్టీ ముఖ్యనేత, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు స్పష్టీకరణ

పాడేరు,జూలై2,ప్రభాతవార్త

డబల్ ఇంజన్ సర్కార్‌తో ఏజెన్సీలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని కేవలం రెండేళ్లలో ఏజెన్సీ ప్రాంతంలో 2000 వేలకోట్ల పంచాయతీరాజ్ శాఖ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే.. గత ప్రభుత్వ ఏజెన్సీ ప్రాంతంలో 200 కోట్లు ఖర్చు చేసిందని దీని బట్టీ కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో అర్థం చేసుకోవాలని జనసేన పార్టీ ప్రముఖ నేత,ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు పేర్కొన్నారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు వీఆర్ ఫంక్షన్ హాల్ లో పాడేరు నియోజకవర్గ జనసేన నాయకులతో జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ దరఖాస్తులు సేకరణ కార్యక్రమం బుదవారం రాష్ట్ర జానపద కలలు అకాడమీ చైర్మన్,అరకు పార్లమెంట్ జనసేన ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య అధ్యక్షతన జరిగింగి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నాగబాబు స్తానిక మీడియాతో మాట్లాడారు. డబల్ ఇంజన్ సర్కార్‌తో ఏజెన్సీ ప్రాంతంలో2000 వేలకోట్ల పంచాయతీరాజ్ శాఖ ద్వారా అభివృద్ధి రికార్డు స్థాయిలో రెండేళ్లలో చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు కాంగ్రెస్, వైఎస్ఆర్సిపి పార్టీలు మాదిరిగా కూటమి ప్రభుత్వంలో నిర్ణయాలు ఉండవనీ ఈ ప్రాంత అభివృద్ధి సమిష్టిగా నిర్ణయాలు కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్సీ నాగబాబు స్పష్టం చేసారు. గిరిజన ప్రాంతం అంటే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఎంతో ఇష్టం... ఈ ప్రాంత గిరిజనులంటే ఎంతో ప్రేమన్నారు.బాక్సైట్ తవ్వకాలపై ప్రస్తావించగా గిరిజనులకు నష్టం కలిగించే ఎటువంటి నిర్ణయాలకయినా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దూరంగా ఉంటారని పవన్ కళ్యాణ్ గిరిజనులకు వ్యతిరేకంగా ఉన్న ఏ నిర్ణయాలనైనా సమర్థించారని ఎమ్మెల్సీ నాగబాబు స్పష్టం చేసారు. జనసేన 8వ పేజీలో

## సింహాచలం గిరి ప్రదక్షిణకు పకడ్బందీ ఏర్పాట్లు

### జూలై 28, 29 తేదీల్లో లక్షలాది మంది భక్తుల రాక.. ట్రాఫిక్, భద్రత, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త

ఈ నెల 28, 29 తేదీల్లో జరిగే శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి గిరి ప్రదక్షిణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. బుధవారం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్, దేవస్థానం అధికారులు తదితరులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. గిరి ప్రదక్షిణ జరిగే 32 కిలోమీటర్ల మార్గమంతా తాగునీరు, బయో టాయిలెట్లు, వైద్య శిబిరాలు, అంబులెన్సులు, విశ్రాంతి కేంద్రాలు, విద్యుత్ దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, కంట్రోల్ రూమ్‌లు, పబ్లిక్ అడ్రస్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తొలి పావంచ వద్ద భక్తుల కోసం అదనపు క్యూలైన్లు, కొబ్బరి కాయలు కొట్టే స్టాండ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, హనుమంతువాక జాతీయ రహదారి వద్ద అవసరమైతే తాత్కాలిక ఫుట్ ఓవర్ బ్రిడ్జిల ఏర్పాటును 8వ పేజీలో



## అసత్య ప్రచారంపై గీతం చట్టపరమైన పోరు

### రూ.20 కోట్ల పరువు నష్టం దావా.. 69 సోషల్ మీడియా ఖాతాలకు లీగల్ నోటీసులు

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త :

తమకు చెందిన భూమిలో అన్ని ప్రభుత్వ అనుమతులతో చట్టబద్ధంగా చేపడుతున్న నిర్మాణ పనులపై అసత్య ప్రచారం జరుగుతోందని ఆరోపిస్తూ గీతం డీమ్డ్ యూనివర్సిటీ కఠినమైన చట్టపరమైన చర్యలు ప్రారంభించింది. తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసిన సోషల్ మీడియా ఖాతాలతో పాటు సంబంధిత వ్యక్తులపై సివిల్, క్రిమినల్ పరువు నష్టం కేసులు నమోదు చేసినట్లు ప్రకటించింది. ఈ మేరకు 69 సోషల్ మీడియా ఖాతాల నిర్వాహకులకు లీగల్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపింది. అలాగే ఒక రాజకీయ నాయకుడితో పాటు సంబంధిత వ్యక్తులపై రూ.20 కోట్ల పరిహారం కోరుతూ సివిల్ పరువు నష్టం దావా దాఖలు చేయడంతో పాటు క్రిమినల్ చర్యలకు కూడా శ్రీకారం చుట్టినట్లు వెల్లడించింది. తప్పుడు సమాచారాన్ని తొలగించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎక్స్, మెటా, గూగుల్, న్యూస్ బ్రాడ్‌కాస్టర్స్ అండ్ డిజిటల్ అసోసియేషన్ (ఎన్‌బీడీఏ) వంటి సంస్థలకు అధికారిక ఫిర్యాదులు పంపినట్లు పేర్కొంది. నిర్మాణ ప్రాజెక్టుకు సంబంధించి జీవీఎంసీ, టౌన్ ప్లానింగ్, విమానయాన, అగ్నిమాపక, మైనింగ్ తదితర ప్రభుత్వ శాఖల నుంచి అవసరమైన అన్ని అనుమతులు పొందినట్లు, వాటికి సంబంధించిన అధికారిక పత్రాలను చట్టపరమైన వేదికల ముందు సమర్పించినట్లు యూనివర్సిటీ వెల్లడించింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, భాగస్వాములను తప్పుదోవ పట్టించే ఉద్దేశంతో ఈ దుష్ప్రచారం జరుగుతోందని పేర్కొన్న గీతం, తమ ప్రతిష్ఠకు భంగం కలిగించే తప్పుడు ప్రచారాలను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేసింది. చట్టపరమైన ప్రక్రియకు పూర్తిగా సహకరిస్తూ, వాస్తవాలను సంబంధిత అధికారుల ముందు ఉంచి న్యాయపరంగా పోరాటం కొనసాగిస్తామని యూనివర్సిటీ తెలిపింది.

## ఓటర్ల జాబితా సవరణలో వేగం పెంచండి..

### ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు క్షుణ్ణంగా నమోదు చేయాలి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్


8లో

## మాంసం, చేపల దుకాణాలపై లీగల్ మెట్రాలజీ అధికారుల ఆకస్మిక దాడులు

### తూకంలో మోసాలకు పాల్పడిన ఐదుగురిపై కేసులు నమోదు.. వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచన

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త

నగరంలోని మద్దిలపాలెం, ఎంవీపీ కాలనీ, ఆరిలోవ ప్రాంతాల్లో లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు బుధవారం చేపలు, మాంసం దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రత్యేక తనిఖీల్లో ఎక్కువశాతం వ్యాపారులు నిబంధనలకు అనుగుణంగా వ్యాపారం నిర్వహిస్తున్నప్పటికీ, కొందరు ప్రభుత్వ ముద్రలు (సీల్స్) లేని తూనిక యంత్రాలను వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అదేవిధంగా కొంతమంది వ్యాపారులు ఉద్దేశపూర్వకంగా తూకంలో వినియోగదారులను మోసం చేస్తున్నట్లు గుర్తించి మొత్తం ఐదు కేసులు నమోదు చేశారు. తనిఖీల సందర్భంగా వినియోగదారులకు తూకంలో జరిగే మోసాలపై అవగాహన కల్పించి, కొనుగోలు సమయంలో తూనిక యంత్రాలపై ప్రభుత్వ ముద్రలు ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ ఎం. దామోదర నాయుడు మాట్లాడుతూ, వ్యాపారులు తూకాల్లో ఎలాంటి అక్రమాలకు పాల్పడరాదని, ప్యాకేజీ వస్తువులను గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్‌పీ) కంటే అధిక ధరకు విక్రయించరాదని హెచ్చరించారు. తూకం లేదా కొలతల్లో మోసాలు జరిగాయని భావించిన వినియోగదారులు 1967 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.



## మండలంలోగల పలు సామాజిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన జిల్లా మలేరియా అధికారిణి ఎం.తులసి

### మలేరియా కేసులు నమోదు అయితే వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి - జ్వర బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి -అల్లూరి జిల్లా మలేరియా శాఖ అధికారిణి ఎం.తులసి



ముంచంగిపుట్టు జూలై 1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండల పరిధిలోగ పలు సామాజిక ఆరోగ్య కేంద్రాలైన కిలగడ లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా అధికారిణి ఎం.తులసి బుధ వారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ముంచంగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రం కిలగడ లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మలేరియా కేసులు వివరాలు తెలుసుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆమె వైద్య అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోగల ఏ ఒక్క గ్రామాల్లో మలేరియా కేసు వచ్చినా మూడు రోజులు చికిత్స కచ్చితంగా రోగులకు అందించాలన్నారు. మలేరియా నమోదైన కుటుంబలకు సంబంధించిన వాళ్లందరికీ రక్త పరీక్షలు నిర్వహిం చాలని ఆమె సూచించారు.గ్రామాల్లో ఉన్న 14 సంవత్సరం లోపు పిల్లలందరిలో ఏ ఒక్కరికి మలేరియా వచ్చినా తక్షణమే ముంచంగి పుట్టు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తరలించి చికిత్స అందించాలని వైద్యాధికా రులకు సూచించారు. లబ్బూరు కిలగడ కమ్యూనిటీ హెల్త్‌ల వైద్య అధికారులతో మాట్లాడి రోజువారి ఓపి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని రోగుల అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితులలోరోగులకు పాడేరుకు ఏరియా ఆసుపత్రికి తరలించాలనిఆమె అన్నారు. వైద్య అధికారిని ధరణి మలేరియా అధికారి పురుషోత్తం ఆరోగ్య విస్తరణ అధికారి కే.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## సబ్సిడీ వరి విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### పిఎసిఎస్ ఛైర్మన్ సుమర్ల సాంబశివరావు



కొయ్యూరు,జులై 1, ప్రభాతవార్త

రైతాంగానికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వరి విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ ఛైర్మన్ సుమర్ల సాంబశివరావు కోరారు. బుధవారం మండలంలో నడింపాలెం సచివాలయంలో రైతులకు వరి విత్తనాలు మండల వ్యవసాయ అధికారి శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ రైతులు ఆర్థిక అభివృద్ధి చెందాలని సంకల్పంతో ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను అందివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, ఐటిడి పి మండల కో-ఆర్డినేటర్ జంపా వెంకటరమణ. గ్రామ కమిటీ సభ్యులు చిన్నబ్బాయి, ముర్లదేముడు, సుమర్ల లక్ష్మి, శంకరయ్య వ్యవసాయ అధికారి మాధవి, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నాగబాబు సమక్షంలో ఛైర్మన్ డా.గంగులయ్య జన్మదిన వేడుకలు



పాడేరు,జూలై2, ప్రభాతవార్త

రాష్ట్ర జానపద కళల అకాడమీ ఛైర్మన్, జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్చార్జి డా.వంపూరు గంగులయ్య జన్మ దినోత్సవం పాడేరులో పర్యటించిన జనసేన పార్టీ ముఖ్యనేత, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు సమక్షంలో ఛైర్మన్ గంగులయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ నాగబాబు సమక్షంలో గంగులయ్య కేకును కేట్ చేసి నాగబాబుకు తినిపించగా అలాగే ఎమ్మెల్సీ నాగబాబు గంగులయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేకును తినిపించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు,జన సైనికులువీర మహిళలు పాల్గొన్నారు.

## సాంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడం నేటితరం బాధ్యతగా భావించాలి..

పద్మనాభం,జూలై1, ప్రభాతవార్త



భారతదేశ సాంస్కృతి, సాంప్రదాయాలను కాపాడడంలో నేటితరం భాధ్యతగా భావించాలని భువనేశ్వరిదేవి పీఠాధిపతి కమలానంద భారతీ స్వామి అన్నారు. బుదవారం పాండ్రంగి గ్రామంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భరతమాత విగ్రహప్రతిష్ఠ కార్యక్రమంను ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. కోనేరు వద్ద నిర్మించిన భరతమాత ఆలయ వద్ద ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక సభలో స్వామిజీ మాట్లాడుతూ ఉత్తరాదిలో కాశీలోను, దక్షిణాదిలో పాండ్రంగిలో భరతమాత ఆలయం ఉండడం తమకు ఆనందంగా ఉందని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం హయామాలో రాష్ట్రంలో ఆలయాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు.మాధవ్ మాట్లాడుతూ విప్లవ వీరుడు అల్లూరి జన్మస్థలంలో అల్లూరి జయంతి సందర్భంగా 4న పాండ్రంగిలో విప్లవ వీరుల స్మృతి వనం పార్కు ఏర్పాటుకి శంఖుస్థాపన జరుగుతుందని అన్నారు. అలాగే 25 మంది విప్లవ వీరుల కాంస్య విగ్రహాల ను ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గంటా మాట్లాడుతూ నాలుగున భరతమాంబ జాతర జరపడం మాదవ్ ఆలోచనను స్వాగతిస్తున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కె.రామరాజును స్వామి ఘనంగా సత్కరించారు.అర్చకులు శ్రీరామమూర్తి, దంపతులు బి.సంతోష్, ఈశ్వర రావు, సన్యాసిరావు పూజలు చేసారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పరసరామరాజు, నాయకులు రమణ,దాము, నందీష్, సత్యారావు, బి.శ్రీను,గంగరాజు,మహేష్, గోపిబాబు, మహంతి రమణ, పాల్గొన్నారు.

## తెలంగాణ-ఆంధ్ర సబ్ ఏరియా జీఓసీగా మేజర్ జనరల్ జి.శ్రీనివాస్ బాధ్యతల స్వీకారం



విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త

తెలంగాణ-ఆంధ్ర సబ్ ఏరియా (టాసా) జనరల్ ఆఫీసర్ కమాండింగ్ (జీఓసీ)గా మేజర్ జనరల్ జి.శ్రీనివాస్, వీఎస్ఎం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం విశాఖలోని వార్ మెమోరియల్ వద్ద అమర జవాన్లకు నివాళులర్పించి పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. మేజర్ జనరల్ జి.శ్రీనివాస్ జాతీయ రక్షణ అకాడమీ (ఎన్‌డీఏ), ఖడ క్వాస్లా, ఇండియన్ మిలిటరీ అకాడమీ (ఐఎంఏ), డెహ్రాడూన్‌లో శిక్షణ పొందారు. ఆంధ్రప్రదేశ్‌లోని కోరు కొండ సైనిక్ స్కూల్ పూర్వ విద్యార్థి అయిన ఆయన 1990లో ఆర్టిలరీ రెజిమెంట్‌లో కమిషన్ పొందారు. జాతీయ రక్షణ కళాశాల (ఎన్‌డీసీ) పట్టభద్రుడైన ఆయన రక్షణ-భద్రతా అధ్యయనాలు, మేనేజ్‌మెంట్‌లో ఎం.ఫిల్ పట్టాలు పొందారు. 35 ఏళ్ల సుదీర్ఘ సైనిక సేవలో ఐక్యరాజ్యసమితి కాంగో శాంతి బలగాల్లో సేవలందించడంతో పాటు బ్రిగేడ్ కమాండ్, మిలిటరీ సెక్రటరీ బ్రాంచ్, స్కూల్ ఆఫ్ ఆర్టిలరీ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ తదితర కీలక బాధ్యతలు నిర్వహించారు. ఇటీవల సికింద్రాబాద్‌లోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ కమాండెంట్‌గా ఉన్న ఆయన, హయ్యర్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ కోర్సు నిర్వహణను పర్యవేక్షించారు. అలాగే 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పశ్చిమ రంగంలో ఆపరేషనల్ లాజిస్టిక్స్ విభాగంలో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ-ఆంధ్ర సబ్ ఏరియా జీఓసీగా ఆయన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు స్థానిక సైనిక అధికారిగా వ్యవహరించనున్నారు. సైనిక పరిపాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, మాజీ సైనికుల సంక్షేమం, సైన్యం-పౌర పరస్పర సమన్వయం వంటి అంశాలను పర్యవేక్షించనున్నారు.

## స్టీల్‌ప్లాంట్ సీనియర్ ఉద్యోగి అప్పలరెడ్డికి ఘన వీడ్కోలు



గాజువాక,జులై 1,ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో 39 సంవత్సరాల పాటు సుదీర్ఘ సేవలందించి, జనరల్ ఫోర్‌మెన్‌గా పదవీ విరమణ చేసిన గొందేశీ అప్పలరెడ్డి ఆత్మీయ సన్మాన సభ బుధవారం పెదగంట్యాడలోని వైకాపా కార్యాల యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, నాయకుడు తిప్పల దేవన్‌రెడ్డి, కార్మిక సంఘం నేతలు పీవీ సురేష్, అన్నపురెడ్డి అనిల్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బాలరాజు మాట్లాడుతూ 1987లో జూనియర్ ట్రైనీగా చేరి, అంచెలంచెలుగా ఎదిగిన అప్పలరెడ్డి ప్లాంట్ ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అనంతరం అప్పలరెడ్డిని శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. అప్పలరెడ్డి మాట్లాడుతూ ఉక్కునగరం తనకు తల్లి లాంటిదని, తోటి కార్మికుల ప్రేమను ఎప్పటికీ మరువలేనని ఉద్వేగానికి లోనయ్యారు. మాజీ కార్పొరేటర్లు భూపతిరాజు సుజాత, ఎండీ ఇమ్రాన్, నాయకులు మార్దుపూడి పరదేశీ, నక్కా వెంకటరమణ, పల్లా చిన్నతల్లి, గొందేశీ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## పాతగాజువాకలో శాకాహార సద్భావన ర్యాలీ

గాజువాక,జులై 1, ప్రభాతవార్త



పాతగాజువాక 'అమ్మ పిరమిడ్ ధ్యాన కేంద్రం' ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం మహా కరుణ శాకాహార సద్భావన ర్యాలీ ఘనంగా జరిగింది. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ఆశీస్సులతో, జయలక్ష్మి పర్యవేక్షణలో కేంద్ర నిర్వాహకులు వెంకట అప్పారావు, ధనలక్ష్మి నేతృత్వంలో ఈ ప్రదర్శన నిర్వహించారు. డ్రైవర్స్ కాలనీ ఆర్చ్ వద్ద ప్రారంభమైన ర్యాలీ.. టీవీఎన్ కాలనీ, శ్రీనివాస నగర్ మీదుగా సాగింది. ఈ సందర్భంగా పిరమిడ్ మాస్టర్లు నినాదాలు చేస్తూ, అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. మానసిక, శారీరక ఆరోగ్యానికి శాకాహారమే ఎంతో శ్రేయస్కరమని, ప్రతి ఒక్కరూ జీవకారుణ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్లు శివగణేశ్వర రావు, ఉష, బాపు నాయుడు, పీఎస్ఎన్ మూర్తి, అప్పారావు, లిఖిత, శ్రీలత, వరలక్ష్మి, సురేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో చింతకాయల విజయ్‌కు అపూర్వ స్వాగతం



## 71వ వార్డులో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ



గాజువాక, జూలై 1,ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం 71వ వార్డు పరిధిలో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ బుధవారం పండగ వాతావరణంలో జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు లబ్ధిదారులకు సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లను పంపిణీ చేశారు. టీడీపీ రాష్ట్ర పరిశీలకులు, రాష్ట్ర వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు వార్డు పరిధిలోని శ్రీనగర్, శ్రీరామ్‌నగర్, గురునాథరావు కాలనీ, దిబ్బపాలెం, దుర్గానగర్ ప్రాంతాల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదును అందజేశారు. ఈ సందర్భంగా పప్పు రాజారావు మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కొనియాడారు. ప్రతి నెలా ఒకటో తేదీనే లబ్ధిదారుల గడప ముంగిటకే అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజువాక టీడీపీ వాణిజ్య విభాగ కార్యదర్శి కొరికిన చంద్రరావు, వైస్ ప్రెసిడెంట్ నక్కా రాజారావు, దుర్గానగర్ బూత్ కన్వీనర్ కొండా వెంకటేష్, మోహన్, సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పండగలా జరుపుకున్న ఆర్‌వి నారాయణ పదవీ విరమణ

పద్మనాభం, జూలై 1, ప్రభాతవార్త



మండలంలో బి.తాళ్లవలస గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు ఆర్‌వి నారాయణ పదవీ విరమణ కార్యక్రమంను బుధవారం ఉపాధ్యాయులు,విద్యార్థులు పండగలా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ దంపతులను ఎంపీపీ రాంబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ,పలు మండలాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంగాల నాయకులు శాలువలు, బహుమతులుతో ముంచెత్తారు. అలాగే కుటుంబ సభ్యులు బంగారు ఆబరణాలతో సన్మానం చేసారు.అలాగే విద్యార్థులు పలు సాంస్కృతిక నృత్యాలు చేసారు.ఈ కార్యక్రమంలో జగదీష్, బి సూర్యనారాయణ, అరుణకుమార్,కోలా సన్యాసిరావు పాల్గొన్నారు.

## జేసీఐ జోన్-4 చరిత్రలో రీజియన్-సి రికార్డు



గాజువాక,జులై 1,ప్రభాతవార్త

జేసీఐ ఇండియా జోన్-4 చరిత్రలో రీజియన్-సి సరికొత్త మైలురాయి ని అధిగమించింది. జేసీఐ ఇండియా ఫౌండేషన్ ద్వారా నిరుపేద విద్యార్థుల విద్యా సహాయార్థం 'లైఫ్ మెంబర్ కాంట్రిబ్యూషన్' (ఎల్ఎంసీ) రూపంలో రూ.10 లక్షలకు పైగా విరాళాలు సమీకరించి, ఈ ఘనత సాధించిన తొలి రీజియన్‌గా రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా రీజియన్-సి జోన్ ఉపాధ్యక్షుడు బి.దిలీప్‌కుమార్ మాట్లాడుతూ.. ఈ చారిత్రాత్మక విజయం సభ్యులు, దాతల ఉమ్మడి కృషి వల్లనే సాధ్యమైందన్నారు. ఇందుకు మార్గదర్శకత్వం వహించిన జోన్ మెంటర్ కె.వి.రావు, ప్రెసిడెంట్ చైతన్య వసంతవాడ, జాతీయ ఉపాధ్యక్షుడు సురేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. విరాళాల సేకరణలో చురుగ్గా పాల్గొన్న వాల్తేర్, వైజాగ్, గాజువాక, పెందుర్తి, అరకు, రాజాం, నర్సీపట్నం తదితర లోకల్ ఆర్గనైజేషన్ల అధ్యక్షులను ఆయన అభినందించారు. ఫౌండేషన్‌కు అందిన ప్రతి రూపాయి నిరుపేద విద్యార్థుల చదువులకే ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

## ఘనంగా ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ పదవీ విరమణ

### ముఖ్యఅతిథిగా డీఈవో ప్రేమ్ కుమార్



ఆరిలోవ,జూలై 1, ప్రభాతవార్త

స్థానిక పదో వార్డు ఎస్సైజి నగర్ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న రామకృష్ణ పదవి విరమణ కార్యక్రమం తోటగరువు రాధాకృష్ణ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ రవీంద్ర పాల్గొన్నారు. పదవీ విరమణ చేసిన హెచ్ ఎం,రామకృష్ణను దుస్సాలు వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలం లోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని రామకృష్ణ దంపతులను అభినందించారు. ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## స్థానిక ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు గట్టి తీర్పు ఇస్తారు..

### జనసేన సంస్థాగత నిర్మాణానికి విశేష స్పందన.. శ్రీకాకుళంలో పరిశీలకుల సమావేశంలో విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త

జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టిన పదవుల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలో విశేష స్పందన లభిస్తోందని జనసేన పార్టీ పరిశీలకులు, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. శ్రీకాకుళంలోని బృందావన్ గార్డెన్స్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ బాధ్యతలు చేపట్టేందుకు యువత, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున ముందుకు రావడం జనసేనపై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయాలపై స్పందిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. మూడు రాజధానుల పేరుతో ప్రజల వద్దకు వెళ్లిన వైసీపీకి గత ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలు, విద్వేష రాజకీయాలను కొనసాగిస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనే ప్రజలు మరోసారి గట్టి గుణపాఠం చెబుతారని, 2029 ఎన్నికల్లో ఆ పార్టీ పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించి పనిచేస్తుంటే, ప్రతిపక్షం మాత్రం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే రాజకీయాలకు రాష్ట్ర ప్రజలు ఇకపై అవకాశమివ్వరని స్పష్టం చేశారు. గత పాలనలో జరిగిన ఘటనలకు సమాధానం చెప్పకుండా ఇతరులపై విమర్శలు చేయడం సమంజసం కాదని పేర్కొన్న ఆయన, హింస, మాఫియా, గన్ కల్చర్ రాజకీయాలను ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని అన్నారు. సనాతన ధర్మాన్ని అవమానించే వ్యాఖ్యలు కూడా ప్రజల మనోభావాలను దెబ్బతీస్తాయని, అలాంటి ధోరణులను సమాజం సహించదని చెప్పారు. ఈ మీడియా సమావేశంలో జనసేన పార్టీ నాయకులు శ్రీధర్, చైతన్య, కుమారి విష్ణుప్రియతో పాటు పార్టీ కార్యకర్తలు, శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా కళా వెంకటరావు జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ఆధ్వర్యంలో టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు జన్మదిన వేడుకలను బుధవారం వాల్తేర్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేయగా, నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళా వెంకటరావు మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన గంటా

పద్మనాభం, జులై 1, ప్రభాతవార్త

మండలంలోని పాండ్రంగి పంచాయతీలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి నెల 62.34 లక్షల మంది పెన్షనర్ల కోసం రూ. 2,728 కోట్లు, జిల్లాలో సుమారు 1.6 లక్షల మందికి మంది పెన్షనర్లకు రూ.60 కోట్లు అందజేస్తున్నామని తెలిపారు. భీమిలి నియోజకవర్గంలో 14 వేల మందికి రూ.6.34 కోట్ల పెన్షన్లు పంపిణీ చేశామన్నారు. కొత్త పెన్షన్లు ఇవ్వడానికి మార్గదర్శకాలు రూపొందిస్తున్నామని చెప్పారు. పార్టీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, కోరాడ రమణ, కాళ్ల నగేష్ కుమార్, శివాజీ, రామరాజు, గాడు తాతినాయుడు, దండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ్‌కు ఘనంగా అభినందన సభ

7వ పేజీ తరువాయి ..

వైసీపీ హయాంలో అయ్యన్న కుటుంబాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, చెరువులను ఆక్రమించింది వైసీపీ నాయకులేనని విమర్శించారు. పెద్ద చెరువులో శివ పార్వతులు ఏర్పాటును అడ్డుకోవడం సిగ్గుచేటని, విజయ్ పడిన కష్టానికి దక్కిన ఫలితమే ఈ రాజ్యసభ పదవి అని కొనియాడారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ.. రాజ్యసభలో పలువురు సభ్యులు తెలుగులో ప్రమాణస్వీకారం చేస్తే, విజయ్ హిందీలో అనర్గళంగా చేశారని, ఆయన సామాన్యమైన వ్యక్తి కాదని ప్రశంసించారు. దేశంలోనే అతి చిన్న వయసులో రాజ్యసభ సభ్యుడు కావడం చిన్న విషయం కాదని, అనకాపల్లి పార్లమెంటు అభివృద్ధికి తామిద్దరం కలిసి సమష్టిగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. హోం మంత్రి అనిత ప్రసంగిస్తూ.. సైకోలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయాలు చేయడం ఎంతో కష్టమని, అయినా వారి కుట్రలను, కేసులను ధైర్యంగా ఎదుర్కొని నిలబడ్డ వ్యక్తులు అయ్యన్న, విజయ్ లే అని ప్రశంసించారు. అయ్యన్న ఒకే పార్టీకి కట్టుబడి ఉన్న నాయకుడని, ఆయనపై కేసులు పెట్టిన రోజు కూడా ఏమాత్రం వెనుకడుగు వేయలేదని గుర్తుచేశారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. కేంద్రం తీసుకునే నిర్ణయాల్లో విజయ్ భాగస్వామ్యం కావడం శుభపరిణామం అన్నారు. వైసీపీ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టడంలో విజయ్ కీలక పాత్ర పోషించారని, అప్పట్లో జగన్మోహన్ రెడ్డికి చెమటలు పట్టించింది అయ్యన్న, విజయ్ లేనని అన్నారు. అమరావతిపై గత ప్రభుత్వం దోబూచులాడిందని, అక్కడికి వెళితే రైతులు తరిమికొట్టారని ఎద్దేవా చేశారు. మూడు రాజధానుల పేరుతో చివరకు 11 సీట్లకు పరిమితమయ్యారని, జగన్ మళ్లీ "మావిగన్" అనే పేరు ఎత్తితే సున్నానే మిగులుతుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ సారథ్యంలో, చంద్రబాబు విధానాలతో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తూ అభివృద్ధి పరుగులు పెడుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. స్పీకర్ పదవి ఇచ్చి తన నోటికి తాళం వేశారని సరదాగా వ్యాఖ్యానించారు. ఇది సన్మాన సభ కాదని, ఆశీర్వాద సభ అని పేర్కొన్నారు. నర్సీపట్నం ప్రజలు 120 ఏళ్లుగా తమ కుటుంబానికి అండదండలు అందిస్తూ ముందుకు నడిపించారని కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ నిధులతో చేపట్టే పనులను పార్టీ నాయకులు బాధ్యతగా పర్యవేక్షించాలని సూచించిన ఆయన, తప్పుడు పనులను తాను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించనని స్పష్టం చేశారు. సభలో చివరగా రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, నియోజకవర్గ ప్రజల సహకారంతోనే తాను ఈ స్థాయికి చేరుకున్నానని వినమ్రంగా తెలిపారు. ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా తాను ముందుండి పోరాడతానని భరోసా ఇచ్చారు. తాను ఎప్పటికీ పార్టీ జెండాకు కూలీగా పనిచేస్తానని చంద్రబాబుకు మాటిచ్చానని, దానికి తగ్గట్టుగానే గతంలో ఇచ్చిన మాటను తాను నిలబెట్టుకున్నానని చంద్రబాబు చెప్పారని గుర్తుచేసుకున్నారు. తనను సొంత కుటుంబ సభ్యుడిలా భావించిన నారా లోకేష్ ఈ అవకాశం కల్పించారని కృతజ్ఞతలు తెలిపారు. జగన్ కు దమ్ముంటే పులివెందుల వదిలి బయటకు వచ్చి పోటీ చేయాలని సవాల్ విసిరారు. క్లిష్టమైన పరిస్థితులు ఉన్నా లోకేష్ కష్టమైన నియోజకవర్గంలో పోటీ చేసి గెలిచి చూపించారని కొనియాడారు. నర్సీపట్నం గడ్డ మీద పుట్టడం తనకు ఎంతో గర్వకారణమని, గతంలో తన ఇంటిమీదకి వచ్చినప్పుడు, అరెస్టులు చేసినప్పుడు నాయకులు, కార్యకర్తలు అడ్డుకుని అండగా నిలిచిన తీరును ఎన్నటికీ మరువలేనని భావోద్వేగానికి గురయ్యారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ సృష్టి క్షేత్రం నిర్మాణం చేపడుతుంటే, దాన్ని అడ్డుకునేందుకు ప్రతిపక్షం కుట్రలు చేయడం దారుణమని ఆయన మండిపడ్డారు.

## డబల్ ఇంజన్ సర్కార్‌తో ఏజెన్సీలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి

7వ పేజీ తరువాయి ..

పార్టీ బలంగా ఉన్న చోట్ల కూటమి పెద్దలు నిర్ణయం మేరకు పోటీ చేస్తామని ఎమ్మెల్సీ నాగబాబు స్పష్టం చేసారు. అరకు పార్లమెంట్ పరిధిలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత 12 సంవత్సరాలుగా పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు కల్పించడంతో పాటు, ఉత్సాహంగా పనిచేసే వారికి కీలక బాధ్యతలు అప్పగిస్తామని నాగబాబు వెల్లడించారు. గిరిజనుల సంక్షేమానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. గిరిజన హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ స్ఫూర్తి, సంబంధిత చట్టాల సమర్థ అమలుకు జనసేన పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని నాగబాబు స్పష్టం చేశారు.

## సింహాచలం గిరి ప్రదక్షిణకు పకడ్బందీ ఏర్పాట్లు

7వ పేజీ తరువాయి ..

పరిశీలించాలని కలెక్టర్, పోలీస్ కమిషనర్ సూచించారు. భక్తుల భద్రత కోసం మార్గమంతా సీసీ కెమె రాలు, అదనపు లైటింగ్, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సీపీ ఆదేశించారు. గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులకు జూలై 29న ఉచిత దర్శనం కల్పించనున్నట్లు దేవస్థానం ఈవో జె.వెంకటరావు తెలిపారు. చంద నోత్సవం మాదిరిగానే అన్ని శాఖలు సమష్టిగా పనిచేసి గిరి ప్రదక్షిణను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ఓటర్ల జాబితా సవరణలో వేగం పెంచండి..

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసి, ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వోలు) ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి వివరాలు నమోదు చేయాలని సూచించారు. బుధవారం తూర్పు జోన్ పరిధిలోని పలు వార్డుల్లో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఇప్పటి వరకు ఎన్ని ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేశారో, ఎన్ని పూర్తయ్యాయో, ఎన్ని తిరిగి సేకరించారో బీఎల్‌వోలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వలస వెళ్లిన ఓటర్లు, కొత్తగా నమోదైన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్ల వివరాలను సమగ్రంగా సేకరించాలని, గృహ సందర్శన సమయంలో ఓటర్లతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి వివరాలను ధ్రువీకరించాలని కమిషనర్ ఆదేశించారు. ఓటర్ల స్పందన, సహకారం గురించి కూడా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో, ఎన్నికల సంఘం నిబంధనలకు అను గుణంగా సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం సచివాలయాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం అమలు తీరును సమీక్షించిన కమిషనర్, ప్రజలు పీజీఆర్ఎస్‌లో నమోదు చేసిన దర ఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత కార్యదర్శులను ఆదేశించారు.

## డాక్టర్స్ డే సందర్భంగా ప్రముఖ వైద్యులకు ఘన సన్మానం

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త




జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైఎంసీఏ ఆధ్వర్యంలో నగరంలోని పలువురు ప్రముఖ వైద్యులను వారి విశిష్ట సేవలకు గుర్తింపుగా ఎమినెంట్ డాక్టర్స్ గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు బొల్లవరపు జాన్ వెస్లీ పాల్గొని వైద్యులను సత్కరించారు. జాన్ వెస్లీ మాట్లాడుతూ, కరోనా మహమ్మారి సమయంలో వైద్యులు ప్రాణాలను సైతం పణంగా పెట్టి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సన్మాన గ్రహీతలు తమ వైద్య సేవలు, అనుభవాలను పంచుకోగా, డాక్టర్ బొల్లవరపు ప్రజ్ఞ గిరిజన ప్రాంతాల్లో గత ఆరు సంవత్సరాలుగా అందిస్తున్న ఆరోగ్య సేవలను వివరించారు. కార్యక్రమంలో వైఎంసీఏ ప్రతినిధులు, వైద్యులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## మంగళపాలెం జీటిడబ్ల్యూ పాఠశాలలో ఉపాధ్యాయుడి కొరత



**గూడెంకొత్తవీధి, జూలై 1, ప్రభాతవార్త**

గూడెం కొత్తవీధి మండలం దేవరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మంగళపాలెం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలకు వెంటనే ప్రత్యామ్నాయ ఉపాధ్యాయుడిని నియమించాలని పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ గడుతూరి సత్యనారాయణ, గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు ఉన్నత విద్యాభ్యాసం కోసం సెలవుపై వెళ్లడంతో విద్యార్థులకు బోధన పూర్తిగా నిలిచిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ ఉపాధ్యాయుడిని నియమించకపోవడం వల్ల విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని, వారి విద్యా భవిష్యత్తు దెబ్బతింటుందని తల్లిదండ్రులు వాపోతున్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో, మంగళపాలెం పాఠశాలలో తక్షణమే మరో ఉపాధ్యాయుడిని నియమించి విద్యార్థుల చదువులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఎంసీ కమిటీ చైర్మన్, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేశారు.

## గ్రామ అభివృద్ధిపై ఏకగ్రీవ తీర్మానాలు

**గూడెం కొత్తవీధి, జూలై 1, ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ పరిధిలోని స్వర్ణ గ్రామ సచివాలయంలో బుధవారం పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.లక్ష్మి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై విస్తృతంగా చర్చించారు. అలాగే గ్రామంలో అత్యవసరంగా చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులను గుర్తించి, వాటి అమలుకు గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానాలు చేసింది. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులు, ఉపాధి కల్పన, కూలీలకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలను ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్థులకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో గ్రామస్థులు చురుకుగా భాగస్వాములు కావాలని అధికారులు సూచించారు. ఈ గ్రామసభలో పెసా కమిటీ సభ్యులు మాదిరి చంటిబాబు, సాగిన రాధాకృష్ణ, సాగిన గౌరీశంకర్, మాజీ ఎంపీపీ సాగిన బాలరాజు, కూటమి నాయకులు పల్లమనాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్ కళ్యాణి, వీఆర్పీలు సత్తిబాబు, వివేకానంద దొర, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గూడెంకొత్తవీధి వైసీపీ శ్రేణులు



**గూడెం కొత్తవీధి, జూలై 1, ప్రభాతవార్త**

పాడేరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) మత్స్యరాస విశ్వేశ్వర రాజు జన్మదిన వేడుకలు పాడేరులోని ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూడెం కొత్తవీధి మండలానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు ఎమ్మెల్యేను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం, వారు ఎమ్మెల్యేతో కలిసి కేక్ కట్ చేసి, దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన ప్రజలకు మరిన్ని ఉన్నత సేవలందిస్తూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్, కొయ్యూరు మండలం వైఎస్సార్‌సీపీ మాజీ అధ్యక్షుడు జల్లిబాబులు, దామనాపల్లి మాజీ సర్పంచ్, జిల్లా వైఎస్సార్‌సీపీ నాయకుడు కుందేరి రామకృష్ణ, చింతపల్లి మాజీ సర్పంచ్ దురియ పుష్పలత, దేవరపల్లి ఎంపీటీసీ పోతురాజు కృష్ణమూర్తి, పార్టీ నాయకులు అరికట్ల అంజి, నరేష్, ఈశ్వర్, బొబ్బిలి కిరణ్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు అందజేశారు.

## రీ-సర్వే పూర్తయినా రైతులకు అందని భూ హక్కు పత్రాలు

**గూడెం కొత్తవీధి, జూలై 1, ప్రభాతవార్త**



మండల పరిధిలోని రింతాడ గ్రామపంచాయతీ గొడిచింత గ్రామంలో భూ రీ-సర్వే ప్రక్రియ పూర్తయినప్పటికీ, ఇప్పటివరకు భూ హక్కు పత్రాల (పట్టాల) పంపిణీ జరగకపోవడంపై స్థానిక గిరిజన రైతులు మరియు గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చుట్టుపక్కల అన్ని గ్రామాలలో రీ-సర్వే పట్టాల పంపిణీ విజయవంతంగా పూర్తయినప్పటికీ, తమ గ్రామాన్ని మాత్రం అధికారులు విస్మరించడంపై వారు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. రీ-సర్వే పనులు ముగిసి సుదీర్ఘ కాలం గడుస్తున్నా పట్టాలు చేతికి రాకపోవడంతో, సాగు చేసుకుంటున్న భూములకు సంబంధించి ఎలాంటి అధికారిక పత్రాలు లేక తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఈ సమస్యపై గొడిచింత గ్రామస్తులు మండల రెవెన్యూ అధికారులను ఆశ్రయించగా, రెవెన్యూ అధికారులు, ఆలసి సిబ్బందితో పరిశీలించి వెళ్లటం జరిగిందని గ్రామస్తులు వివరించారు. అయినప్పటికీ అధికారుల నుండి ఎటువంటి సమాచారం లేకపోవటంతో గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల తరహాలోనే తమకు కూడా తక్షణమే రీ-సర్వే పట్టాలను మంజూరు చేయాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, గొడిచింత గ్రామ గిరిజన రైతులకు న్యాయం చేయాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## సహజ సిద్ధ అందాలకు నిలయం మన్యం : ఎమ్మెల్సీ నాగేంద్రబాబు

**డుంబ్రిగూడ, జూలై 01 ప్రభాతవార్త**



మన్యం ప్రకృతి అందాలు భారతదేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్సీ నాగేంద్రబాబు అన్నారు. మండలంలోని అంజోడా సిల్క్ ఫామ్ పీసరిలో బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారి యంత్రాంగం, వన సంరక్షణ సమితి సభ్యులు ఆహ్వానంతో పూలమాలలు వేసి ఘనంగా ఆహ్వానించారు. పీసరిలో మొక్కను నాటారు. అనంతరం గిరిజన మహిళల థింసా బృందంతో ముచ్చటించి థింసా నృత్యంలో భాగస్వాములు అయ్యారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు, పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి పని చేస్తుందన్నారు. స్థానికంగా గిరిజనులకు ఉపాధి కల్పించాలని లక్ష్యంగా ఎక్కువ టూరిజం అభివృద్ధితో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికార యంత్రాంగంతో పాటు స్థానిక గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ప్రొఫెసర్ రేడియాలజీ డా.శోభారాణి ఘన సత్కారం

**పాడేరు, జూలై 2, ప్రభాతవార్త**



డాక్టర్స్ డే సందర్భంగా వాసవి క్లబ్ పాడేరు హిల్స్, వాసవి క్లబ్ పాడేరు గవర్నమెంట్ మెడికల్ కాలేజ్‌లో గల డా.శోభారాణి (అసిస్టెంట్ ప్రొఫెసర్ రేడియాలజీ) ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఆఫీసర్ శ్రీపాద శ్రీను, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పుట్టా నాగాజీ, రీజన్ చైర్పర్సన్ డి. వీర్రాజు ప్రెసిడెంట్ పుట్టా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ లోకుల గాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దాం..!

### ఘనంగా గాంధీ జయంతి వేడుకలు -రోగులకు పండ్లు పాలు, విద్యార్థులకు బుక్స్ పంపిణీ

**కొయ్యూరు జూలై 1 ప్రభాతవార్త**



బీజేపీ ప్రధాన కార్యదర్శి స్వర్గీయ లోకుల గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏఎంసీ చైర్మన్ మచ్చిలి మంగతల్లి, బిజెపి నేత మేడి బోయిన చక్రరావు (చిన్న) పిలుపునిచ్చారు. లోకుల గాంధీ జయంతిని పురస్కరించుకొని కొండ గొకిరి పంచాయితీ కొత్తపాడి పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ ను ఏఎంసీ చైర్మన్ మంగతల్లి పంపిణీ చేశారు. అలాగే రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు, పండ్లు ప్యాకెట్లు ను బిజెపి నేత చక్రరావు మండల ప్రధాన కార్యదర్శి పద్మరాజు పంపిణీ చేశారు. అలాగే రత్నంపేట లో విద్యార్థులకు గిరిజన మోర్చా జిల్లా నాయకులు అరిమెల రాజు ఆధ్వర్యంలో 20 మంది చిన్నారులకు నోట్ బుక్స్, అట్టలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకుల గాంధీ గిరిజన ప్రాంత ప్రధాన కోసం అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఓబీసీ మోర్చా నాయకుడు గాలి దుమ్ముడు ఎస్టీ మోర్చా నేత నెల్లి సత్తిబాబు మండల ఉపాధ్యక్షుడు సర్పయ్య సొసైటీ సభ్యులు వెంకటేష్ మహిళా మోర్చానేత ఉష, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మురుకుర్తి అప్పలరాజు గోవింద నారాయణమూర్తి చిన్నిరాజు భీమలమ్మ కొయ్యూరు సొసైటీ డైరెక్టర్ రేమల చంద్ర రావు బిజెపి పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్‌తో పేదల ఇళ్లలో వెలుగులు

### ముంచంగిపుట్టు మండలం టీడీపీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ.



**ముంచంగిపుట్టు జూలై 1, ప్రభాతవార్త**

ముంచంగిపుట్టు మండలం, సుజనకోట పంచాయతీ, కొత్త సుజనకోట గ్రామంలో, సుజనకోట పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మట్టం ప్రసాద్ పడల్, కార్యదర్శి రణ ఒరిబొందు, ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న దేశం పార్టీ అధ్యక్షురాలు కిలో సన్యాసమ్మ చేతులు మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుకిల్లో సన్యాసమ్మ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించే మన ప్రభుత్వంలో, అవ్వాతాతల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనేదే కూటమి ప్రభుత్వం ఆకాంక్ష అన్నారు ఈ లక్ష్యంతోనే ఎన్టీఆర్ భరోసా పింఛను వృద్ధులకు,వితంతులకు రూ.3000 నుండి రూ. 4000. వికలాంగులకు రూ.3000, నుండి 6000లకు పెంచి, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి 10,000, నుండి 15,000,వరకు ప్రతి నెల లబ్ధిదారుల ఇళ్ల వద్దకే నేరుగా అందించడం జరుగుతోందని ఆమె తెలిపారు. కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం పేదలకు నిజమైన ఆర్థిక భరోసానిస్తోందిఅని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం. ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, ఒకటో తేదీనే లబ్ధిదారుల పింఛన్ డబ్బులు అందుతున్నాయి ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యదర్శి గొల్లోరి సతీష్ కుమార్, టీడీపీ సోషల్ మీడియా కన్వినర్ చెట్టి నవీన్ కుమార్, యూనిట్ ఇంచార్జ్ కొండసీమ సింహాచలం, అనిల్ కుమార్, ప్రవీణ్, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను వేగవంతం చేయండి : ఆర్డిఓ బజరంగీ రావు

**డుంబ్రిగూడ, జూలై 1, ప్రభాతవార్త**



గిరిజన గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ఇంటింటి కెళ్ళి సర్ ప్రక్రియను వేగవంతం అయ్యేలా అధికార యంత్రాంగం కృషి చేయాలని అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ ఆర్డిఓ బజరంగీ రావు ఆదేశించారు. మండలంలో పర్యటించిన ఆయన ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయంలో సందర్శించి సమస్యలను సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణానికి రక్షణ కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కి నివేదిస్తామన్నారు. అనంతరం సర్ ప్రక్రియలో భాగంగా అరుకు పంచాయతీ కేంద్రంలో జరుగుతున్న ఓటర్ల నమోదు ప్రక్రియను ఆయన క్షుణంగా సిబ్బందితో పరిశీలించారు. ఓటర్ల నమోదులో అలసత్వం వహించకుండా ఇంటింటి కెళ్ళి ఓటర్లను చైతనం చేస్తూ భాగస్వాములు చేయాలని ఆయన ఆదేశించారు. ఓటరు నమోదు కార్యక్రమంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. తహసిల్దార్ కోటేశ్వరరావు, ఎంపీడీవో సీతయ్య, డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్, పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే భరోసా



**డుంబ్రిగూడ, జూలై 01 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వంతో రాష్ట్రంలోని పేద ప్రజల ఆకాంక్షల నెరవేరిత లక్ష్యంగా పనిచేస్తుందని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు అన్నారు. మండలంలోని రంగేళి సింగి పంచాయితీ కుజ బంగి గ్రామంలో తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇంటింటి కెళ్ళి వృద్ధులు, వయోవృద్ధులు, వికాలాంగులు, వితంతువులకు సచివాలయ సిబ్బందితో పింఛన్లను పంపిణీ చేశారు. గత ప్రభుత్వ హయంలో నాలుగేళ్లలో 250 చొప్పున పెంచి గొప్పలు చెప్పుకున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఓటమి ప్రభుత్వం నాలుగు రెట్లు పింఛలను కల్పించి భరోసనిచ్చిన ఏకైక ప్రభుత్వం కూటమి దేనని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. పిఎసిఎస్ చైర్మన్ సుబ్బారావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి చిన్న గన్ను, మాజీ ఎంపీపీ ధన్నేరావు, ఆ పంచాయతీ అధ్యక్షుడు త్రినాధరావు, నాయకులు భీమరాజు, సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు.

## అరకులోయలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**అరకు రూరల్, జూలై 1, ప్రభాతవార్త**



అరకు పార్లమెంటు, అసెంబ్లీ కేంద్రంలో బుధవారం జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక ఏరియా ఆసుపత్రి సమీపంలో నూతనంగా ప్రారంభమైన శ్రీ సాయి సింహాద్రి క్లినిక్ లో డాక్టర్ లగుడు రాము ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, రాజకీయ నాయకులు, స్థానికులు పాల్గొని జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డా.ఎల్.రాము కేక్ కట్ చేయగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా డా.ఎల్. రాము మాట్లాడుతూ నూతనంగా ప్రారంభమైన శ్రీ సాయి సింహాద్రి క్లినిక్‌లో జాతీయ వైద్యుల దినోత్సవం అందరి మధ్యలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన సంఘం నాయకులు పోద్దు బాల్ దేవ్, ఆదివాసి పరిరక్షణ సమితి అధ్యక్షుడు చట్టు మోహన్, టౌన్ ఎంపీటీసీ దురియా ఆనంద్, వైసిపి నాయకుడు డీజే బాలు మాట్లాడుతూ సమాజానికి వైద్యులు చేస్తున్న త్యాగాలు, ప్రాణాలు కాపాడే వారి గొప్పదనాన్ని జాతీయ వైద్యుల దినోత్సవం రోజున గుర్తు చేసుకుంటారని తెలిపారు. ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా రోగుల ప్రాణాలను కాపాడే వైద్యుల పట్ల కృతజ్ఞతలు చాటుకోవడానికి డాక్టర్స్ డే చక్కని అవకాశం అన్నారు. అరకులోయలో ఇప్పటివరకు ఏరియా ఆసుపత్రి ద్వారా సేవలందించిన డాక్టర్ ఎల్.రాము, భవిష్యత్తులో నూతనంగా ప్రారంభమైన శ్రీ సాయి సింహాద్రి క్లినిక్ ద్వారా మరిన్ని సేవలు అందివ్వాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా లోకుల గాంధీ జయంతి సంస్మరణ

### ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్ల పంపిణీ



**గూడెం కొత్తవీధి జూలై 1, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ (బిజెపి) రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, స్వర్గీయ లోకుల గాంధీ జయంతిని పురస్కరించుకుని గూడెం కొత్తవీధి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, చిన్నారులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. బిజెపి మండల అధ్యక్షుడు కాకూరు శేఖర్ నేతృత్వంలో, లోకుల గాంధీ ముఖ్య అనుచరుడు అరిమల రాజు ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కాకూరు శేఖర్ మాట్లాడుతూ, స్వర్గీయ లోకుల గాంధీ బతికున్నంత కాలం సమాజ సేవకే అంకితమయ్యారని కొనియాడారు. ఆయన జ్ఞాపకార్థం 'లోకుల గాంధీ ట్రస్ట్'ను ఏర్పాటు చేసి వృద్ధులకు, చిన్నపిల్లలకు, పేద విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమాలు అందించిన విషయాన్ని గుర్తుచేశారు. భారతీయ జనతా పార్టీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ, తన నిరంతర ప్రజాసేవతో అందరి హృదయాల్లో నిలిచిన లోకుల గాంధీ నేడు మన మధ్య లేకపోవడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి వైస్ ప్రెసిడెంట్, గూడెం కొత్తవీధి ఎంపీటీసీ రీమాల రాజేశ్వరి, టీడీపీ సీనియర్ నాయకులు ముక్కలి మహేష్, బీజేపీ యువమోర్చా కార్యదర్శి లకె ప్రసాద్, కూటమి నాయకులు, లోకుల గాంధీ అభిమానులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మాపురం గ్రామపంచాయతీలో స్వచ్ఛ పథం

**అరకు రూరల్, జూలై 1, ప్రభాతవార్త**



అరకు లోయ మండలంలోని పద్మాపురం గ్రామపంచాయతీలో బుధవారం స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పద్మాపురం గార్డెన్ నుండి రాజధాని జంక్షన్ వరకు ఉన్న ప్రధాన రహదారిపై ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా రహదారులపై పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు ఇతర అనవసర పదార్థాలను తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు. అలాగే గ్రామ ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్యత, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ మరియు స్వచ్ఛమైన గ్రామాల నిర్మాణంపై అవగాహన కల్పించారు. అరకులోయ మండలంలో పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన గ్రామాల నిర్మాణమే లక్ష్యంగా ఇలాంటి స్వచ్ఛ పదం కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రత సాధ్యమవుతుందని అందుకు ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు బాధ్యతయుతంగా సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాడేరు డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ.జయప్రకాష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీసం ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో కె.వి. సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఏ.వై. పాత్రుడు, స్వర్ణ గ్రామం సిబ్బంది, క్లాప్ మిత్రలు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పారిశుధ్య కార్మికులు, విద్యార్థులు మరియు గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## గిరిజన గ్రామాలలో ఏసిఎంఎస్ స్ప్రేయింగ్

### ప్రాముఖ్యతను వివరించిన ఏఎంసి చైర్మన్ బిబి లక్ష్మి

**అరకు రూరల్, జూలై 1, ప్రభాతవార్త**



అరకులోయ మండలం మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గిరిజన గ్రామాలలో బుధవారం రెండో విడత ఏసిఎంఎస్ స్ప్రేయింగ్ వేగవంతంగా జరిగింది. పీహెచ్సీ వైద్య అధికారిని జ్యోతి స్వరూపిణి ఆధ్వర్యంలో జరిగిన ఏసీ ఎంఎస్ స్ప్రేయింగ్ కార్యక్రమంలో అరకులోయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ బిబి లక్ష్మి ప్రత్యేకంగా పాల్గొని కార్యక్రమం ఉద్దేశాన్ని ప్రాముఖ్యతను గిరిజనులకు తెలియజేశారు. దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, ఇతర వ్యాధులను నివారించడానికి ఈ స్ప్రేయింగ్ ప్రక్రియను చేపడతారని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో ధనుంజయ్, ఎంటి ఎస్ సుజాత, హెచ్ఎ కేశవ్, నూకరాజు పాల్గొన్నారు.

## గూడెం కొత్తవీధిలో ఘనంగా ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు 43వ జన్మదిన వేడుకలు




**గూడెంకొత్తవీధి, జూలై 1 ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పాడేరు శాసన సభ సభ్యులు (ఎమ్మెల్యే) మత్స్యరాస విశ్వేశ్వర రాజు 43వ జన్మదిన వేడుకలను బుధవారం గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అధ్యక్షురాలు (ఎంపీపీ) బోయిన కుమారి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుకు శుభం కలగాలని, ఆయన ప్రజలకు మరిన్ని ఉన్నత సేవలందిస్తూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు వంతల అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కంకిపాటి నారాయణ, ఎంపీటీసీ కొర్ర రాజులమ్మ, కో-ఆప్షన్ సభ్యుడు షేక్ దావీద్, వైఎస్సార్‌సీపీ నాయకులు కొర్ర బాబి, పాతును లక్ష్మణరావు, కొర్ర రాంబాబు పాల్గొని సంబరాలు చేశారు.

## సర్ డిజిటలైజేషన్ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**అరకు రూరల్, జులై 1, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా, అరకులోయ మండలం పరిధిలోని పద్మాపురం గ్రామపంచాయతీ పోలింగ్ స్టేషన్ నెంబర్ 209 వద్ద కొనసాగుతున్న సర్ డిజిటలైజేషన్ పనులను అరకులోయ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీసం ప్రసాద్ బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సర్ డిజిటలైజేషన్ ప్రక్రియ పురోగతిని సమీక్షించి, ఓటరు వివరాల నమోదు ఖచ్చితత్వం, డేటా నాణ్యత, నిర్ణీత గడువు లోపు పనులు పూర్తి చేసేలా సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియ లో పారదర్శకత, ఖచ్చితత్వం కోసం సర్ డిజిటలైజేషన్ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని బిఎల్‌వోలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ.జయప్రకాష్, డిప్యూటీ ఎంపీడీవో కె.వి. సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఎ.వై. పాత్రుడు, సంబంధిత బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌లో ఉచిత భోజనాలు వితరణ



**పాడేరు,జూలై2,ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పట్టణం సాయి లాడ్జి యజమాని పేరూరి రామకృష్ణ దినోత్సవం పురస్కరించుకుని పాడేరు అన్నా క్యాంటీన్‌లో పేదలకు ఉచితంగా భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అన్నదాత రామకృష్ణతో పాటు తెలుగుదేశం పార్యే రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొని అన్న క్యాంటీన్‌లో పేదలకు భోజనాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో పాడేరు పంచాయితీ మాజీ ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, టీడీపీ నాయకులు పుసర్ల గోపి, ప్రశాంత్, రామకృష్ణ,పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే, చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు జన్మదిన వేడుకలు

**పాడేరు,జూలై2,ప్రభాతవార్త:**





పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ వారి ఆలయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు జన్మదిన సందర్భంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ అయన పేరిట ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బర్త్ డే కేకు కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. చైర్మన్ విశ్వేశ్వరరాజు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎన్నో ఉన్నత మైనటువంటి పదవులు పొందాలని ఆలయ కమిటీ అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు దన్నేటి పలాసి రాము కిల్లు రాధాకృష్ణన్ నాయుడు కొణతాల సతీష్, ఇల్లు చంద్రమోహన్ కుమార్, గబలంగి శంకర్రావు బింగనపల్లి హరిబాబు, కరాటే మాస్టర్ బాకూరి పాండురాజు ఆలయ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ క్రాప్, పంటలు బీమాను రైతులు నమోదు చేసుకోవాలి

### నడింపాలెం గ్రామసభలో మండల వ్యవసాయాధికారి శివరాం ప్రసాద్

**కొయ్యూరు జూలై 1 ప్రభాతవార్త**



వ్యవసాయ రైతులు ఈ క్రాఫ్ నమోదుతో పాటు, పంటల బీమా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి శివరాం ప్రసాద్ కోరారు. బుధవారం మండలంలోని నడింపాలెంలో పంచాయతీ కార్యదర్శి శ్యాం కుమారి ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ముందుగా గత గ్రామసభలో చేసిన తీర్మానాలు పై చర్చించారు. ముఖ్యంగా పంచాయతీలో మంచినీటి సమస్య లేకుండా పరిష్కరించడం జరిగిందని తెలిపారు. అనంతరం టిడిపి మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఐ టి డి పి కోఆర్డినేటర్ జంప వెంకటరమణ మాట్లాడుతూ -గత గ్రామసభలో తీర్మానించిన మంచినీటి సమస్యను పరిష్కరించిన కార్యదర్శికి కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించాలని కోరారు. వ్యవసాయ రైతులు కార్యాలయం చుట్టూ అనేకసార్లు తిరగలేరని సబ్సిడీ విత్తనాలు ఎరువులు ఇతర సబ్సిడీ పరికరాలు రైతులుకు చేరువుగా అందించాలని ఆయన కోరారు. పంచాయతీలో వైద్య తీరు మెరుగుపడాలని, ప్రస్తుతం వర్షాలు కురిసే సమయం అయినందున ఆరోగ్యశాఖ పంచాయతీరాజ్ శాఖ సంయుక్తంగా చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యం పై దృష్టి సాధించాలని కోరారు. ముఖ్యంగా విష జ్వరాలు ప్రబలకుండా చూడాల్సిన బాధ్యత ఆరోగ్య శాఖ పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సుమ్మర్ల సాంబశివరావు మండల మహిళా కార్యదర్శి గాం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

vsp10:vsp10.qxd 01-07-2026 19:40 Page 1






## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల్లో వేగం పెంచాలి

### నిర్దేశిత గడువులో లక్ష్యాల సాధనే ధ్యేయం : కలెక్టర్

అనకాపల్లి, జూలై 1 (ప్రభాతవార్త):



జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ ప్రాధాన్యత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేసి నిర్దేశిత గడువులో లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న ప్రజా వినతులను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరు నెలల క్రితం పంపిణీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలు ఇంకా కొందరికి అందలేదని అర్జీలు వస్తున్న నేపథ్యంలో, మిగిలిన లబ్ధిదారులకు వెంటనే పంపిణీ పూర్తి చేయాలని ఎమ్మార్వోలు, వీఆర్వోలకు ఆదేశించారు. గ్రౌండ్ సర్వే సమయంలో భూ సాగు విస్తీర్ణం, కుటుంబ వివరాలు, సంబంధిత పత్రాల పరిశీలనతో పాటు ఈ–కేవైసీ ద్వారా ఆధార్ నంబర్, డాక్యుమెంట్ నంబర్‌లను ధృవీకరించి మాత్రమే పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ మాట్లాడుతూ, ఈ–కేవైసీ, మన మిత్ర, క్రాప్ బుకింగ్, ఓడీఎఫ్ గ్రామాలు, డీఆర్‌డీఏ కార్యక్రమాలు, స్వచ్ఛాంధ్ర తదితర ప్రభుత్వ కార్యక్రమాల పురోగతిని సమీక్షించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో సార్ ఫారాల సేకరణ, ఇంటింటి సర్వే పురోగతిని మండలాల వారీగా సమీక్షించి, గడువులోగా సర్వే పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్, ఇన్‌చార్జి డీఆర్‌ఓ వై. శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## లోకేష్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్ అవార్డు స్వీకరణ

అనకాపల్లి , జూలై 1, (ప్రభాత వార్త) :



అచ్చుతాపురం కేజీబీవీ పదవ తరగతి విద్యార్థిని కాండ్రేగుల పూర్ణ సౌత్రిక కు రాష్ట్ర ప్రభుత్వం నుండి షైనింగ్ స్టార్ అవార్డు లభించింది. పదవ తరగతి పరీక్షల్లో 588 మార్కులు సాధించిన సందర్భంగా ఆమెకు ఈ అవార్డు దక్కింది. ఈనెల 29న అమరావతిలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదిగా ఈ అవార్డును ఆమె స్వీకరించింది. అవార్డుతో పాటు ఆమెకు ప్రశంసా పత్రం 30 వేల రూపాయలు నగదు చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో హరిపాలెం చెందిన ఆమె తల్లిదండ్రులు పాల్గొన్నారు .తండ్రి వెంకట అప్పారావు తమ కుమార్తెకు ఈ అవార్డు లభించడం పట్ల ఆనంద వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో తమ కుమార్తెకు ఉన్నత చదువులు చదివిస్తానని అన్నారు. నూజివీడు ట్రిబుల్ ఐటీ కళాశాలలో సీటు కూడా తమ కుమార్తెకు దక్కిందని ఆయన తెలిపారు. ఆమె పెదనాన్న బ్యాంక్ ఆఫీసర్ మల్ల భవాని వరప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు

### ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి, జూలై 1 ,(ప్రభాత వార్త) :



రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంటాయని ఎటువంటి కొరత లేదని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. అనకాపల్లి మండలం పిసినిగాడ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సబ్సిడీ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు తన చేతుల మీదుగా సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎరువుల కొరత లేదని, రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పంటల వారీగా, సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువుల పంపిణీ పారదర్శకంగా జరుగుతోందని తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ అవసరాలను సకాలంలో అందిస్తూ అన్ని విధాలా అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు, చెత్త సేకరణను వేగవంతం చేసి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించే లక్ష్యంతో పిసినిగాడ గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు చెత్త సేకరణ రిక్షాలను ప్రారంభించి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీచైర్, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా టిడిపి నేత చెక్కల శ్రీను జన్మదిన వేడుకలు

అనకాపల్లి, జూలై 1, (ప్రభాత వార్త) :



తెలుగుదేశం పార్టీ నిజాన్ని సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే పార్టీ విధేయుడు, టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శ్రీను (చెక్కల శ్రీను) జన్మదిన వేడుకలు బుధవారం స్థానిక రింగ్ రోడ్‌లోని పార్లమెంటరీ కార్యాలయంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న రాజకీయ శ్రేణులు, అభిమానులు, గ్రామ ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్, టీడీపీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతబాబు, ఏ పి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, టీడీపీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ కె.వి.ఎ.ఎ. నారాయణరావు తదితర అగ్రనాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని కరణం శ్రీనును శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

## కృష్ణాపురంలో సీసీ కెమెరాల ఏర్పాటు : రూరల్ ఎస్సై ఉపేంద్ర

ఎలమంచిలి, జూలై 1 ప్రభాతవార్త:



నేరాల నివారణ, ప్రజా భద్రతే లక్ష్యంగా కృష్ణాపురం గ్రామంలో పోలీసులు భద్రతా చర్యలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా రూరల్ ఎస్సై ఉపేంద్ర ఆధ్వర్యంలో, గ్రామ పెద్దల సహకారంతో బుధవారం గ్రామంలో నాలుగు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాల నిఘాతో గ్రామంలో దొంగతనాలు, అవాంఛనీయ ఘటనలకు జరగకుండా ఈ సి సి కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. ప్రజలకు మరింత భద్రత కల్పించే ఉద్దేశ్యంతో గ్రామపెద్దల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎస్సై ఉపేంద్ర వివరించారు.

## జిల్లాలో 2,51772 మందికి రూ.106.85 కోట్లు విడుదల

### ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, జూలై 1 (ప్రభాతవార్త):



ప్రతి లబ్ధిదారునికి ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లు సక్రమంగా అందేలా పంపిణీ పూర్తిచేయాలని అధికారులను జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం శంకరం, గ్రామ ఎస్సీ కాలనీ లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛను అందించారు. వితంతువులు, వృద్ధులకు పింఛన్లను కలెక్టర్ స్వయానా పంపిణీ చేశారు. పింఛన్ల పంపిణీ విధానంపై ఆరా తీసి సక్రమంగా సకాలంలో అందుతున్నది, లేనిది లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో జరుగుతున్న పింఛన్ల పంపిణీ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం 2,52, 328 మంది లబ్ధిదారులకు రూ.107,56,39,500 పంపిణీ చేయవలసి ఉండగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధి , 24 గ్రామీణ మండలాల్లో ఉదయం 5 గంటల నుంచే లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ ప్రారంభించినట్లు తెలిపారు. శతశాతం పెన్షన్ల పంపిణీ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో పి. ఆశాజ్యోతి, ఏపీడీ జి.చైన్, పంచాయతీ సెక్రెటరీ సంతోషిని , తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

(నక్కపల్లి, ప్రభాతవార్త ):



నక్కపల్లి పట్టణానికి చెందిన డి. సత్యవతి కుటుంబ సభ్యులు సుబ్బారావు కు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ చేతులమీదుగా పార్టీ కార్యాలయంలో అందజేశారు. నక్కపల్లికి చెందిన డి. సత్యవతి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే.! ఆమె అనారోగ్యానికి ముందుగా చికిత్స పొందిన సందర్భంలో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు పరిశీలించి వైద్య ఖర్చుల వివరాలు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిది కార్యాలయానికి చేరాయి. ఆ మేరకు సత్యవతి కుటుంబ సభ్యులకు నాలుగు లక్షల ఇరవై ఒక్క వేల 880 రూపాయల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు, టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ మీసాల ఉమామహేశ్వరరావు (బాబులు), అడ్డూరి పెద్ద, కొప్పిశెట్టి వీరబాబు, పచ్చి పులుసు నాగేశ్వరరావు (పాము), హనుమంతు, తదితరులు ఉన్నారు.

## నిబంధనలను అతిక్రమించిన వాహనాలపై చర్యలు

( నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త ):



స్థానిక వేంపాడు కాగిత టోల్‌ప్లాజా తప్పించుకొని అధికలోడుతో వేంపాడు నుంచి కాగిత గ్రామం మీదుగా జాతీయ రహదారికి చేరుకునేందుకు అడ్డదారిలో ప్రయాణిస్తున్న భారీ వాహనాలను సీఐ జూరెడ్డి మురళి ఆధ్వర్యంలో నక్కపల్లి పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. నిబంధనలను అతిక్రమించి నడుస్తున్న ఈ భారీ వాహనాలను పట్టుకొని విచారణ అనంతరం ఆర్టీవో కు తగు చర్యల నిమిత్తం పంపించారు. ఆర్టీవో పరిశీలించిన అనంతరం రెండు లారీలకు 1,60,000 అపరాధ రుసుము విధించారు. నిబంధనలను అనుసరించకుండా టోల్ ప్లాజాకు కట్టాల్సిన రుసుము చెల్లించకుండా అడ్డదారిలో పయనించాలని వాహనదారులు భావిస్తే కఠిన చర్యలు తప్పని, నిరంతరం తనిఖీలు ఉంటాయని సిఐ మురళి తెలిపారు.

## గ్రామాల్లో ప్రజలకు ఓటు విలువను తెలియజేసిన వైకాపా

(నక్కపల్లి/ అడ్డురోడ్డు,ప్రభాతవార్త):



నక్కపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఓటు విలువ ప్రాధాన్యతని ప్రజలకు వివరించి చురుగ్గా ఓటు దరఖాస్తు గడువులోగా పూర్తి చేయాలని నూతన ఓటర్లను రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ కోరారు. బి ఎల్ ఓ లతో కలిసి నూతన ఓటర్లను ఇంటింటికి వెళ్లి కలిశారు. అర్హత కలిగిన వారి నుంచి దరఖాస్తుల స్వీకరించారు. ఆయనతో మాజీ ఉపసర్పంచ్ వీసం రాజు ఉన్నారు.

## మాజీ మంత్రి అమర్నాథ్ వెంట బయలుదేరిన 'సీరం'

(నక్కపల్లి రూరల్ /అడ్డురోడ్డు ,ప్రభాతవార్త):



మహిళలు పట్ల అనుచితమైన వ్యాఖ్యానాలు చేశారని ఆరోపిస్తూ రాష్ట్ర మహిళా కమిషన్ నుంచి అందిన ఫిర్యాదు మేరకు విచారణకు హాజరయ్యేందుకు గుంటూరుకు మంగళవారం బయలుదేరిన రాష్ట్ర మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెంట మద్దతుగా పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం నుంచి మాజీ ఎమ్మెల్యే ,నియోజకవర్గ ఇన్చార్జ్ కంబాల జోగులు నాయకత్వంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సీరం నరసింహమూర్తి ల ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో కార్యకర్తలు తరలి వెళ్లారు. విశాఖపట్నం నుంచి బయలుదేరిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ నక్కపల్లి లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను సీరం నరసింహమూర్తి వ్యవసాయ క్షేత్రం వద్ద కలిశారు. తనకు అండగా నిలబడిన కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. గుడివాడ అమర్నాథ్ వెంట ప్రత్యేక వాహనాల్లో కార్యకర్తలు మహిళా కమిషన్ కార్యాలయానికి చేరుకున్నారు. నరసింహమూర్తితో పాటు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి, రాష్ట్ర పార్టీ నాయకులు లొడగల చంద్రరావు, పార్టీ నాయకులు ఎలమంచిలి తాతబాబు, మండల వైకాపా యువత అధ్యక్షులు ఎంపీటీసీ బచ్చల రాజు, ఎరుపల్లి ముసలయ్య నగేష్, మెరుగు కొర్లయ్య, పళ్ళ చిన్నబ్బాయి, మామిడి సత్తిబాబు, గోవిందు, ప్రకాష్‌తో పాటు పలువురు ఉన్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థులు పుస్తక పఠనం

కశింకోట, జూలై 1, ప్రభాత వార్త;



మండలంలో తాళ్లపాలెం శాఖా గ్రంథాలయంలో బుధవారం శ్రీ గాయత్రి పాఠశాల ఆరవ, ఎనిమిదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు గ్రంథాలయాన్ని ఎలా వినియోగించు కోవాలనే కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయుడు కె.మహాలక్ష్మి నాయుడు పిల్లలకు నీతి కథలు, పంచ తంత్ర కథలు బోధించినారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి జగన్నాధం మాట్లాడుతూ ప్రతి ఆదివారం విద్యార్థులకు నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమంనకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం గ్రంథాలయాధికారి ఆధ్వర్యంలో జరిగింది.

## ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా కేటాయింపులో సీనియారిటీ, ప్రభుత్వ మార్గదర్శకాలే ప్రామాణికం

### 2025 ముసాయిదా మార్గదర్శకాలపై అవగాహన కల్పించిన కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, జూలై 1, (ప్రభాత వార్త):



రాష్ట్ర ప్రభుత్వం 2025లో విడుదల చేసిన ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా కేటాయింపు ముసాయిదా మార్గదర్శకాలపై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ నిర్వహించారు. 13 ఉమ్మడి జిల్లాల స్థానంలో 26 కొత్త జిల్లాలు, నాలుగు పాత జోన్ల స్థానంలో ఆరు కొత్త జోన్లు ఏర్పడిన నేపథ్యంలో ఉద్యోగుల జిల్లా, జోనల్, మల్టీ జోనల్ కేటాయింపులు ప్రభుత్వ ఉత్తర్వులు, కేడర్ సీనియారిటీ, ప్రిఫరెన్షియల్ కేటగిరీలు, రిజర్వేషన్ నిబంధనల ఆధారంగానే చేపడతామని తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగి ఏ జిల్లాలో పనిచేస్తున్నారో, ఆ జిల్లా గతంలో ఏ ఉమ్మడి జిల్లాలో భాగంగా ఉండేదో దానినే ప్రాతిపదికగా తీసుకుని సీనియారిటీ జాబితాలు రూపొందిస్తారని కలెక్టర్ వివరించారు. ఉమ్మడి జిల్లా నుంచి విడిపోయిన అన్ని కొత్త జిల్లాల్లోని సంబంధిత కేడర్ ఉద్యోగుల సీనియారిటీని పరిగణనలోకి తీసుకుని ఒకే జాబితా రూపొందించి, దాని ఆధారంగానే జిల్లా కేటాయింపులు చేపడతారని చెప్పారు. ఉమ్మడి జిల్లాలోని పోస్టులను ఆయా కొత్త జిల్లాలకు ప్రభుత్వం కేటాయిస్తుందని, జిల్లాల వారీగా ఖాళీల వివరాలు ఎంపిక ప్రక్రియ ప్రారంభానికి ముందే ప్రకటిస్తారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు, ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న ప్రిఫరెన్షియల్ కేటగిరీలకు పూర్తి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా జిల్లా ఆప్షన్లు నమోదు చేయాలని, ఆప్షన్లు ఇవ్వని ఉద్యోగులను ప్రభుత్వం ఖాళీలు ఉన్న జిల్లాలకు కేటాయించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం పనిచేస్తున్న జిల్లా ఏ ఉమ్మడి జిల్లాలో భాగమో, ఆ ఉమ్మడి జిల్లా నుంచి ఏర్పడిన అన్ని కొత్త జిల్లాలకు ప్రాధాన్యత క్రమంలో ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. స్థానిక జిల్లా ఆధారంగా కాకుండా కేవలం కేడర్ సీనియారిటీ ఆధారంగానే కేటాయింపులు జరుగుతాయని స్పష్టం చేశారు.గతంలో ఒక ఉమ్మడి జిల్లాలోని మండలాలు మరో ఉమ్మడి జిల్లాలో విలీనమైన సందర్భాల్లో, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఆ మండలాలు కలిసిన ప్రస్తుత జిల్లాలకు కూడా అర్హులైన ఉద్యోగులు ఆప్షన్లు ఇచ్చుకునే అవకాశం ఉంటుందని వివరించారు.ప్రస్తుతం స్వస్థల జిల్లాలో కాకుండా ఉమ్మడి జిల్లాలోని మరో జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ సీనియారిటీ ఆధారంగా స్వస్థల జిల్లాకు వెళ్లే అవకాశం ఉండొచ్చని, అయితే అది ఖాళీలు మరియు సీనియారిటీపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం పనిచేస్తున్న జిల్లానే ఎంపిక చేసుకుని అదే జిల్లా కేటాయింపుగా వస్తే కొత్త పోస్టింగ్ అవసరం ఉండదని, అదే స్థానంలో కొనసాగుతారని చెప్పారు. వేరే జిల్లా కేటాయింపైతే తప్పనిసరిగా అక్కడ విధుల్లో చేరాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.భార్యాభర్తలు ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైతే ముందుగానే సమన్వయంతో జిల్లా ఆప్షన్లు ఎంపిక చేసుకోవడం ఉత్తమమని సూచించారు. స్పౌజ్ కేటగిరీ ద్వారా భవిష్యత్తులో అవకాశం కల్పించే అంశం ఖాళీల లభ్యత, ప్రభుత్వ నిర్ణయాలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. జిల్లా కేటాయింపు, జోనల్, మల్టీ జోనల్ కేటాయింపులన్నీ ఇదే విధానంలో అమలవుతాయని పేర్కొంటూ, ప్రతి ఉద్యోగి ప్రభుత్వ మార్గదర్శకాలను పూర్తిగా అధ్యయనం చేసి, తమ సీనియారిటీ, కుటుంబ పరిస్థితులు, భవిష్యత్ అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఆప్షన్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జ డీఆర్‌వో వై. శ్రీనివాసరావుతో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఏపీఈఏపీ ప్రవేశ పరీక్షలో సత్తా చాటిన శ్రీ ప్రకాష్ విద్యార్థి మోనిష్ కుమార్

పాయకరావుపేట రూరల్, జూలై 1, ప్రభాతవార్త :





ఏపీ ఈఏపీ సెట్ ప్రవేశ పరీక్షలో శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల ఎంపీసీ విద్యార్థి జె. మోనిష్ కుమార్ 55 వ ర్యాంక్ , ఫార్మసీ విభాగంలో బైపీసీ విద్యార్థిని ఏ. నవ్య 710 వ ర్యాంక్ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ వివిఎస్ఎస్ భానుమూర్తి తెలిపారు. క్లాస్ రూమ్ ప్రోగ్రాంతో పాటుగా వివిధ జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు ఇస్తున్న శిక్షణ ద్వారా తమ విద్యార్థులు ఈ విజయాలను సాధిస్తున్నారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యా సంస్థల అధినేత సిహెచ్ వి కె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో సీఏ దినోత్సవం, డాక్టర్ల దినోత్సవం

ఎలమంచిలి, జూలై 1, ప్రభాతవార్త:



పట్టణంలోని వాసవీ కళ్యాణ మండపంలో బుధవా రం వాసవి క్లబ్, వాసవీ వనిత క్లబ్ సంయుక్తంగా చార్టెడ్ అకౌంటెంట్స్ దినోత్సవం, డాక్టర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చార్టెడ్ అకౌంట్స్, డాక్టర్స్ ఆవశ్యకతను పలువురు ప్రస్తావించారు. వారి యొక్క సేవలను కొనియాడారు. స్థానిక చార్టెడ్ అకౌంటెంట్ అయిన బండారు సత్య బంగారు శెట్టి, నూతనముగా సిఏ అయిన బండారు సంయుక్త, కట్టమూరు అవినాష్, పట్టణంలో దంత వైద్యులుగా విధులను ప్రారంభించిన ప్రియా, గాయత్రిని వాసవి సంఘ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కట్టమూరు రాజేష్, గ్రంధి సాయి రామకృష్ణ, గుప్తా, కట్టమూరు లోవ చంద్రకుమారి, కట్టా శైలజ, ప్రియాంక, ఆర్య వైశ్య సంఘ సభ్యులు, వాసవీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యా కానుకల పంపిణీ

ఎలమంచిలి, జూలై 1, ప్రభాతవార్త:



పట్టణంలోని కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్నటువంటి ఉచిత పుస్తకాలు, డిక్షనరీలు, బూట్లు, ఏకరూప దుస్తులను మండల విద్యాశాఖ అధికారి అరుణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులైన వైవి రమణ విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వస్తువులు సద్వినాగం చేసుకొని బాగా చదువుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మల్లిక, కుందూరు రాజు, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## జనవానిలో ఎమ్మెల్యేకు వీఆర్వోపై ఫిర్యాదు

ఎలమంచిలి, జూలై 1 ప్రభాతవార్త:



పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జనవాని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శేషకొండ ప్రాంతవాసులు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దృష్టికి స్థానిక విఆర్ఓ పై ఫిర్యాదు చేశారు. వీఆర్వో మా ప్రాంతంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని లేని సమస్యలను సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## నూతన పెన్షన్లు అందజేసిన ఎంపీపీ శేషగిరిరావు

ఎలమంచిలి, జూలై 1, ప్రభాతవార్త:



మండలంలో కొత్తగా ఏడుగురికి పెన్షన్లు మంజూరయ్యాయి. లక్కవరం గ్రామానికి చెందిన జక్కా సత్యవతి, యామాల నూకరత్నం, రుక్మిణిపురం గ్రామానికి చెందిన కాళ్ల వరహాలమ్మలకు మంజూరైన స్పౌజ్ పెన్షన్ల మండల పరిషత్ అధ్యక్షుడు రాజాన సూర్యచంద్ర శేషగిరిరావు (శేషు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శేషు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లతో పాటు ఉపాధి అవకాశాలు అందేలా కృషి చేయడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి. దీపిక, ఏటికొప్పాకకు చెందిన మండల బీజేపీ అధ్యక్షుడు కుమారస్వామి, జనసేన మండల ప్రధాన కార్యదర్శి నాని, టీడీపీ సీనియర్ నాయకుడు వై. సత్యనారాయణ, నాయకులు బాబురావు, వెంకట్రావు, కాళ్ల రాజునాయుడు, పూడి గోవింద్, కనక రాజునాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోస్టుల ఇంటర్వ్యూలను పారదర్శకంగా నిర్వహించాలి

### కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, జూలై 1 (ప్రభాత వార్త):



జిల్లాలో అంగన్‌వాడీ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శక తతో, ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఎంపిక కమిటీ సభ్యులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐసీడీఎస్ సీడీపీవోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ నియామక ప్రక్రియపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 30 అంగన్‌వాడీ వర్కర్ పోస్టులు, 206 అంగన్‌వాడీ హెల్పర్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూలను ఈ నెల 21వ తేదీన అనకాపల్లి డివిజన్‌లో, 23వ తేదీన నర్సీపట్నం, అడ్డురోడ్డు డివిజన్‌లలో నిర్వహించాలని ఎంపిక కమిటీ సభ్యులను ఆదేశించారు. ఇంటర్వ్యూల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పూర్తి పారదర్శకత పాటించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. అర్హత కలిగిన ప్రతి అభ్యర్థికి సమాన అవకాశం కల్పిస్తూ ఎంపిక ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఇంటర్వ్యూల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యలక్ష్మి, సంబంధిత అధికారులు, సీడీపీవోలు, ఎంపిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ప్రగడ నాగేశ్వరరావు

ఎలమంచిలి, జూలై 1 ప్రభాతవార్త:



పట్టణంలోని బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని సూర్యనారాయణమూర్తి గుడి సమీపంలో గల వీధిలో పర్యటించి లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి సామాజిక భద్రతా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నాయకులు మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలోని సంక్షేమం అభివృద్ధి సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులు ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పట్టణంలోనే పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిధులు, పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొట్టారు సాంబ,జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బోద్ధపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు కొటారు శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.


## పి ఎం సూర్య ఘర్ ముఫ్త్ విద్యుత్ యోజన సోలార్ పవర్ వ్యవస్థ

### ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ప్రగడ నాగేశ్వరరావు

ఎలమంచిలి, జూలై 1, ప్రభాతవార్త:



పట్టణంలోని నెహ్రూ నగర్ లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ విద్యుత్ యువజన కింద ఇంటి పైకప్పు పై నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ పవర్ వ్యవస్థను ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలవుతున్నాయని అన్నారు. సోలార్ పవర్ వ్యవస్థ ద్వారా విద్యుత్ ఖర్చు తగ్గించడంతోపాటు స్వచ్ఛమైన పర్యావరణ రహిత ఇంధనం వినియోగం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవా లని సోలార్ విద్యుత్ వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



## గృహ రుణ కేంద్రంలో ఎస్బిఐ వ్యవస్థాపక దినోత్సవం



విశాఖపట్నం, జులై 1 ప్రభాతవార్త

భారతీయ స్టేట్ బ్యాంక్ 71వ వ్యయస్థాపక దినోత్సవాన్ని పురస్కరించు కొని గృహ రుణ కేంద్రం విశాఖపట్నం వారు మరో ముఖ్యమైన జాతీయ వైద్య దినోత్సవాన్ని నిర్వహించారు. కనిపిం చని పరమాత్మ ప్రాణం పోస్తే...కనిపించే దేవుళ్ళైన వైద్యులు ప్రాణాలను నిలబెట్టు వాస్తవాన్ని గుర్తుచేసుకుని..15 మంది వైద్యులను సన్మానించారు. సమాజంలో వైద్యుల పాత్రను గుర్తించి..వారి విశిష్ట సేవలను గుర్తించి చిరు సత్కారాన్ని నిర్వహించారు. 55 కోట్ల వినియోగదారులకు సేవలందిస్తున్న భారతీయ స్టేట్ బ్యాంక్ గొప్పతనాన్ని వైద్యులు ప్రశంసించారు. వారికి అవసరమైన బ్యాంకింగ్ సేవలకోసం ఎల్లవేళలా భారతీయ స్టేట్ బ్యాంక్ ముందుంటుందన్న విషయాన్ని ఉద్యోగులు తెలియజేశారు. వైద్యుల కోసం భారతీయ స్టేట్ బ్యాంక్ అందిస్తున్న ప్రత్యేక సేవలను వివరించారు. ఏ జీ ఏం అనీల్ కుమార్ నాయకత్వంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కార్యక్రమం పలువురి ప్రశంసించారు. టిడిపి మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఐటిడిపి కోఆర్డినేటర్ జంప వెంకటరమణ మాట్లాడుతూ -గత గ్రామసభలో తీర్మానించిన మంచినీటి సమస్యను పరిష్కరించిన కార్యదర్శికి కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించాలని కోరారు. వ్యవసాయ రైతులు కార్యాలయం చుట్టూ అనేకసార్లు తిరగలేరని సబ్సిడీ విత్తనాలు ఎరువులు ఇతర సబ్సిడీ పరికరాలు రైతులుకు చేరువుగా అందించాలని ఆయన కోరారు. పంచాయతీలో వైద్య తీరు మెరుగుపడాలని, ప్రస్తుతం వర్షాలు కురిసే సమయం అయినందున ఆరోగ్యశాఖ పంచాయతీరాజ్ శాఖ సంయుక్తంగా చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యం పై దృష్టి సాధించాలని కోరారు. ముఖ్యంగా విష జ్వరాలు ప్రబలకుండా చూడాల్సిన బాధ్యత ఆరోగ్య శాఖ పై ఉందని అన్నారు. పిఎసిఎస్ చైర్మన్ సుమ్మర్ల సాంబశివరావు మండల మహిళా కార్యదర్శి గాం రమాదేవి పాల్గొన్నారు.

## హెచ్.ఎల్.సి 2లో ఘనంగా ఎస్బిఐ ఆవిర్భావ దినోత్సవం



విశాఖపట్నం, జులై 1 ప్రభాతవార్త

భారతీయ స్టేట్ బ్యాంక్ తన 71వ వ్యవస్థాపక దినోత్సవాన్ని బుధవారం బిర్లా జంక్షన్లో గల హెచ్.ఎల్.సి 2 కార్యాలయంలో అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం జే.శ్రీనివాసరావు మాట్లాడుతూ 1955 సంవత్సరంలో మహోన్నత బ్యాంక్ ఎస్బిఐ ఆవిర్భవించిందని తెలిపారు. అప్పటి నుండి దేశ ఆర్థిక వ్యవస్థతోపాటు వినియోగదారులకు అనేక సేవలు అందిస్తుందని చెప్పారు. నేటి వరకు కూడా హౌసింగ్ లోన్లు, యువతకు ప్రోత్సహించేందుకు ఎస్ఎంఈ లోన్లు నెంబర్ వన్ సంస్థగా అందిస్తున్నట్లు తెలిపారు. తమ హెచ్.ఎల్.సి వినియోగదారులందరికీ సేవలు అందిస్తున్న తోటి అధికారులను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ స్టేట్ బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవం

విశాఖపట్నం, జులై 1 ప్రభాతవార్త




భారతీయ స్టేట్ బ్యాంక్ తన 71వ వ్యవస్తాపక దినోత్సవాన్ని బుధవారం సిరిపురంలో గల ఏవో కార్యాలయంలో అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ జనరల్ మేనేజర్ రాహుల్ సాంకృత్య మాట్లాడుతూ 1955 సంవత్సరంలో ఇదే రోజున ఈ మహోన్నత బ్యాంక్ ఆవిర్భవించి, అప్పటి నుండి దేశ ఆర్థిక వ్యవస్తకు వెన్నెముకగా నిలుస్తూ విశిష్ట సేవలను అందిస్తోంది అని చెప్పారు. వ్యవస్తాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని, 2047 నాటికి వికసిత్ భారత్ స్వప్నాన్ని సాకారం చేయాలనే లక్ష్యంతో 2047 మొక్కల నాటే కార్యక్రమం విశాఖపట్నం విజయనగరం శ్రీకాకుళం జిల్లాలలోని పాఠశాలలు, ఆసుపత్రులు, పార్కులు ఇతర ప్రదేశాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. సిరిపురంలో ఉన్న విశాఖపట్నం పరిపాలనా కార్యాలయం పరిధిలో మొత్తం 261 శాఖలు ఉన్నాయి అనిప్రధాన కార్యక్రమం విశాఖపట్నం పరిపాలనా కార్యాలయంలో నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరు ప్రాంతీయ మేనేజర్లు సౌత్ ప్రాంత ఇన్‌చార్జి అభిషేక్ కుమార్, ఈస్ట్ ప్రాంత ఇన్‌చార్జి రాజశేఖరం బుద్ధిరాజు, విశాఖపట్నం నార్త్ ప్రాంత ఇంచార్జ్ సి.హెచ్. కృపమోహన్ ఆచార్య, విజయనగరం (ప్రాంత ఇన్చార్జి. బిభూతి భూషణ్ సాహూ, శ్రీకాకుళం (ప్రాంత ఇంచార్జ్ ఉదయ్.కుమార్ సింగ్, అలాగే బొబ్బిలి ప్రాంత ఇన్చార్జి.మరాడ రమేష్ నాయుడు పాల్గొన్నారు.

## పాతగాజువాకలో శాఖాహార సద్భావన ర్యాలీ



గాజువాక,జులై 1, ప్రభాతవార్త

పాతగాజువాక 'అమ్మ పిరమిడ్ ధ్యాన కేంద్రం' ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం మహా కరుణ శాకాహార సద్భావన ర్యాలీ ఘనంగా జరిగింది. బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ఆశీస్సులతో, జయలక్ష్మి పర్యవేక్షణలో కేంద్ర నిర్వాహకులు వెంకట అప్పారావు, ధనలక్ష్మి నేతృత్వంలో ఈ ప్రదర్శన నిర్వహించారు. డ్రైవర్స్ కాలనీ ఆర్చ్ వద్ద ప్రారంభమైన ర్యాలీ.. టీవీఎస్ కాలనీ, శ్రీనివాస నగర్ మీదుగా సాగింది. ఈ సందర్భంగా పిరమిడ్ మాస్టర్లు నినాదాలు చేస్తూ, అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. మానసిక, శారీరక ఆరోగ్యానికి శాకాహారమే ఎంతో శ్రేయస్కరమని, ప్రతి ఒక్కరూ జీవకారుణ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్లు శివగణేశ్వర రావు, ఉష, బాబు నాయుడు, పీఎస్ఎన్ మూర్తి, అప్పారావు, లిఖిత, శ్రీలత, వరలక్ష్మి, సురేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్

ఆరిలోవ,జులై 1, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 9వ వార్డ్ కొండవాలు ప్రాంతం హనుమంతువాక నుండి సింహగిరి కాలనీలో ఉన్న లబ్ధిదారులకు 9వ వార్డు ఇంచార్జ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరయ్యారు అనంతరం ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఖచ్చితంగా 1వ తేదీన పేదలసేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమం జరుగుతుందని, గత ప్రభుత్వంలో వృద్ధులకు 3వేలు మాత్రమే ఇచ్చేవారని అలాగే వికలాంగులకు 4వేలు ఇచ్చేవారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులకు, వితంతువులకు వేయి పెంచి 4వేలు ఇస్తున్నామని వికలాంగులకు 6వేలు ఇస్తున్నామని తెలియజేశారు. ఎన్నికల ముందు మాట ఇచ్చిన మాటను 80 శాతం పూర్తి చేశామని మరో 20శాతం చేయవలసిన సంక్షేమ అతి త్వరలో పూర్తి చేస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని కొండవాలు ప్రాంతం ను కాలనీ గా తీర్చిదిద్దిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జోన్-3 జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, జీవీఎంసీ సీతమ్మ నాగమణి, 9వ ప్రధాన కార్యదర్శి బాదూర్ బాలరాజు, 12 వ వార్డ్ ప్రధాన కార్యదర్శి పోతిన భరత్, అనంత్, అప్పాజీ అర్జున్ రాజేష్, అధికారులతో ప్రజలు పాల్గొన్నారు.

## విమ్స్‌లో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు

ఆరిలోవ, జులై 1, ప్రభాతవార్త



విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ వి.మస్థురావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని అన్నారు. రోగుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు పగలు, రాత్రి తేడా లేకుండా అంకితభావంతో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. వైద్య వృత్తి కేవలం ఉద్యోగం కాదని, అది ఒక గొప్ప సేవా ధర్మమని తెలిపారు. ప్రతి వైద్యుడు మానవత్వంతో రోగులకు సేవలు అందించాలని సూచించారు. రోగుల ఆరోగ్యం కోసం వైద్యులు చూపుతున్న ఓర్పు, నిబద్ధత, సేవా దృక్పథాన్ని ఆయన కొనియాడారు. అనంతరం వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుల సేవలను గుర్తిస్తూ వారిని సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డా. మనోజ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ సుగిత స్వర్ణలత, వివిధ విభాగాలకు చెందిన వైద్యులు, ఫార్మ్-డి విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది, పరిపాలనా సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వివిధ విభాగాలకు చెందిన వైద్యులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## లయన్స్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో ఘనంగా 'వైద్యుల దినోత్సవం'



విశాఖపట్నం, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని లయన్స్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ లో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సమాజానికి నిరుపమాన సేవలు అందించిన పలువురు ప్రముఖ వైద్యులను హాస్పిటల్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. విశాఖపట్నంలోనే అత్యంత సీనియర్ సర్జన్ డాక్టర్ పి. వెంకటేశ్వర్లుని, జనరల్ మరియు లాపరోస్కోపిక్ సర్జరీ రంగంలో విశేష పరిశోధనలకు గాను అవార్డు గ్రహీత అయిన డాక్టర్ పట్నాలా మోహన్ పాత్రోలను ఈ వేడుకల్లో ప్రత్యేకంగా సన్మానించారు. వీరితో పాటు సీనియర్ డెర్మటాలజిస్ట్ డాక్టర్ మాలా శరనాథన్, యూరాలజిస్ట్ డాక్టర్ అనురాగ్ జోస్, పల్మనాలజిస్ట్ డాక్టర్ ఎస్.ఎమ్. అహ్మద్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కళ్యాణ్ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ఉమామహేశ్వరి, డాక్టర్ పి.ప్రసాద్‌లను వారి ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఘనంగా గౌరవించారు. ఈ సందర్భంగా లయన్స్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ వెలగపూడి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... రాత్రింబగళ్లు ప్రజల ఆరోగ్య రక్షణకై శ్రమిస్తున్న వైద్యుల సేవలను కొనియాడారు. పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, భారతరత్న లేట్ డాక్టర్ బి.సి. రాయ్ (బిధాన్ చంద్ర రాయ్) వైద్య, విద్యా మరియు ప్రజాసేవ రంగాలకు చేసిన మహోన్నత కృషిని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకుంటూ నివాళులర్పించారు. పూర్వపు లయన్స్ జిల్లా గవర్నర్ ప్రత్యేక అతిథిగా హాజరై వైద్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, రోగులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీ

ఆరిలోవ, జులై 1, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు పరిధిలో గల దుర్గాబజార్ వద్ద తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు బుధవారం ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమం నిర్వహించారు. వార్డులో ఉన్నటువంటి వృద్ధులకు, వికలాంగులకు వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మాజీ కార్పొరేటర్ కెల్ల సునీత సత్య నారాయణ, పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి ప్రోత్రకొండ ధర్మారావు, వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, సీనియర్ నాయకులు యల్లమిల్లి సురేష్, పైడిరాజు, నాగేశ్వరరావు, కర్రి మని, మచ్చ జ్యోతి, సచివాలయ కార్యదర్శులు పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## నేడు కనకమహాలక్ష్మి అమ్మవారి పండుగ మహోత్సవం



మాధవధార, జూలై 01, ప్రభాతవార్త

మాధవధార గ్రామదేవతల పండుగ మహోత్సవంలో భాగంగా నేడు కనకమహాలక్ష్మి అమ్మవారి పండుగ నిర్వహించనున్నట్లు పండుగ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఇప్పటికే అన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సాయంత్రం ఆలయ ఆవరణలో సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## విశ్వేశ్వరస్వామి దేవస్థానంలో ఘనంగా అన్న సమారాధన

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త



విశాఖపట్నం సిటీ సూర్యా బాగ్‌లో వేంచేసియున్న శ్రీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవములను పురస్కరించుకొని బుధవారం మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. దాతల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 1500 మంది పాల్గొని శ్రీ స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. వచ్చిన వారందరికీ ఎటువంటి లోటు లేకుండా నిర్వాహకులు చక్కనైన సాంప్రదాయ వంటలతో ప్రసాదాన్ని అందించడం జరిగినది. సాయంత్రం శ్రీ స్వామివారి సన్నిధిలో లలితా మహిళా మండలి వారిచే లలిత విష్ణు సహస్రనామ పారాయణములు, అనంతరం నాట్యఝరీ సంగీత నృత్యాలయ వారి సాహితీ రవళి శిష్య బృందముచే ఏర్పాటుచేసిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తదుపరి పుష్పాంజలి కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమాలు దేవస్థాన కార్యనిర్వహణాధికారి అడపా దేముళ్ళు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో దేవాలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విజిలెన్స్ కమిటీ సభ్యునిగా కాండ్రేగుల వెంకటరమణ

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



విశాఖపట్నం, జులై 1 ప్రభాత వార్త

రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాలు శాఖ రాష్ట్ర విజిలెన్స్ కమిటీ సభ్యునిగా వినియోగదారుల హక్కుల రక్షణ, సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టాల ఇన్‌ఫ్లుయన్సర్, ఉద్యమకర్త, కాండ్రేగుల వెంకటరమణ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళ వారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వినియోగదారుల వ్యవహారా లు, ఆహార, పౌరసరఫరాలు శాఖ మంత్రి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఈ కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు ఉంటారు. కమిటీ పదవీ కాలం మూడేళ్లు. గడచిన 36 ఏళ్లుగా వినియోగదారుల రక్షణ చట్టం, 21 ఏళ్లుగా సమాచార హక్కు చట్టం అమలు, చట్టాలను ఎక్కువ సంఖ్యలో ప్రజలు వినియోగించుకునేందుకు వీలుగా అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం, ఉచితంగా దరఖాస్తులు పంపిణీ, పుస్తకాలు ప్రచురణల ద్వారా ఉద్యమ వ్యాప్తికి ఆయన తెలుగు రాష్ట్రాల్లో విశేషంగా కృషి చేస్తున్నారు. ప్రస్తుతం వెంకటరమణ కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా, అనకాపల్లి మండల కన్స్యూమర్స్ కౌన్సిల్ కార్యదర్శిగా, పబ్లిక్ ఫోరం రాష్ట్ర సమన్వయకర్తగా, వినియోగదారుల రక్షణ, ఆర్టీఐ చట్టాల రిసోర్స్‌పర్సన్‌గా, ఇన్‌ఫ్లుయన్సర్, కన్సల్టెంట్, విశ్లేషకునిగా సేవలందిస్తున్నారు. అదే విధంగా 36 ఏళ్లుగా జర్నలిస్ట్‌గా వివిధ పత్రికల్లో విధులు నిర్వహించిన కాండ్రేగుల వెంకటరమణ ప్రస్తుతం వినియోగదారుల రక్షణ, ఆర్టీఐ, మానవహక్కులు, జాతీయ ఆహార భద్రత చట్టాలు, వినియోగదారులు, ఆర్టీఐ కమిషన్ల తీర్పులు, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు, సిటిజన్ ఛార్టర్లు, ప్రభుత్వ సేవలు, సామాజిక అంశాలు ఇతివృత్తాలుగా 2006 నుంచి వెలువడుతూ భారత ప్రభుత్వం గుర్తింపు పొందిన 'జనం' జన చైతన్య మాస పత్రికకు అసోసియేట్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇంతవరకు వినియోగదారుల హక్కుల రక్షణ చట్టంపై 29, ఆర్టీఐ చట్టంపై 12, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్‌పై 11, తూనికలు, కొలతల శాఖ సేవలపై రెండు ప్రత్యేక పుస్తకాలను రూపొందించారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల నుంచి ఇంత వరకు 39 పర్యాయాలు అవార్డులు, ప్రశంసాపత్రాలు ఆయన పొందారు. గతంలో రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వెలువడిన 'వినియోగదీపిక' పత్రికకు ఎడిటర్‌గా, కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ (ఎన్‌వైకెఎస్) రాష్ట్ర సలహా కమిటీ సభ్యునిగా, ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ రైల్ యజర్స్ కన్సల్టేటివ్ కమిటీ (డీఆర్‌యుసీసీ) సభ్యునిగా కూడా సేవలందించారు. కాగా కాండ్రేగుల వెంకటరమణ నియామకం పట్ల ఆర్టీఐ, వినియోగదారుల సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హర్షం ప్రకటించారు.

### ఆహార భద్రత చట్టం అమలుకు కృషి

ఈ సందర్భంగా కాండ్రేగుల వెంకటరమణ మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు ఆహార భద్రత మెరుగ్గా కల్పించే ధ్యేయంగా జాతీయ ఆహార భద్రత చట్టం-2013 సంక్షేమ పథకాలు రేషన్ సరుకులు పంపిణీ, ఐసీడీఎస్, మధ్యాహ్న భోజనపథకం, సంక్షేమ వసతి గృహాలు, గురుకులంలో ఇచ్చే పౌష్టికాహారం, ప్రధానమంత్రి మాతృవందన యోజన పథకం (పీఎంఎంవివై మహిళల మొదటి కాన్పుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చు రూ.5 వేలు), ఏపీ లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వు-2018. విజిలెన్స్ కమిటీ లక్ష్యాలు అమలుకు కృషి చేస్తానని తెలిపారు.

## సహకార వారోత్సవాల్లో భాగంగా మెగా ఉచిత వైద్య శిబిరం

### 100 మందికి వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ

ఆనందపురం, జూలై 1, ప్రభాతవార్త:



సహకార వారోత్సవాల్లో భాగంగా ఆనందపురం, వేములవలస, సొంట్యాం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్) సంయుక్త ఆధ్వర్యంలో ఆనందపురం మార్కెట్ యార్డులో బుధవారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు వందమందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. రక్తంలో చక్కెర (షుగర్) పరీక్షలు, రక్తపోటు (బీపీ) పరీక్షలతో పాటు వివిధ ఆరోగ్య సమస్యలపై వైద్యులు సూచనలు, సలహాలు అందించారు. ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మండల వైద్యాధికారి సబీనా భాను, ఆనందపురం, వేములవలస, సొంట్యాం మానిటరింగ్ అధికారులు గీతావాణి, లక్ష్మీప్రసన్న, జీబీఎన్ మూర్తి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం, వేములవలస, సొంట్యాం పీఏసీఎస్ అధ్యక్షులు పాండ్రింకి అప్పలరాజు, రౌతు నాగరాజు, గండ్రెడ్డి స్వామినాయుడు, ఆనందపురం బ్రాంచ్ మేనేజర్ సీతా నాగలక్ష్మి, ఆనందపురం, వేములవలస, సొంట్యాం పీఏసీఎస్ సీఈఓలు నారాయణరావు, దశావతారం, జైరాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ విత్తనాల బంతులు తయారు చేయాలి

### పర్యావరణ హితంగా ప్రతి ఒక్కరూ జీవించాలి -శీతోష్ణస్థితి వేడెక్కకుండా కృషి చేయాలి -దేశీయ విత్తన సంపత్తిని కాపాడుకోవాలి - జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ



విశాఖపట్నం, జులై 1 ప్రభాత వార్త

ప్రతి ఒక్కరూ విత్తనాల బంతులు తయారు చేయాలి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం విశాఖపట్నంలోని పెందుర్తి మండలం పెద్ద గాడి దగ్గర ఉన్న సంకల్ప కళా గ్రామంలో వ్యవస్థాపకులు ఆకుల చలపతిరావు నేతృత్వంలో విత్తనాల బంతులు తయారు చెసారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విత్తనాల బంతులు తయారు చేయాలి అని కోరారు. శీతోష్ణస్థితి వేడెక్కుతున్న నేతృత్వంలో విత్తనాల బంతులు చేయడం ద్వారా సామాజిక వనాలు పెంచుదాం అన్నారు. దేశీయ విత్తనాలు పరిరక్షణకు కృషి చేయాలి అని కోరారు. అడవుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆకుల చలపతిరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అని పేర్కొన్నారు. విత్తనాల బంతులతో సామాజిక వనాలు పెంచుదాం అన్నారు. ప్రకృతి వనరుల పరిరక్షణ మాన బాధ్యత అని వివరించారు. తాము చాలా కాలంగా విత్తనాల బంతులు తయారు చేయడం జరిగుతోంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏక్షన్ ఎయిడ్ సంస్థ ప్రతినిధి ఐ కృష్ణ కుమారి, సంకల్ప కళా గ్రామం ప్రతినిధి జమీలియా, కాగజ్ అవర్ కళా సంస్థ వ్యవస్థాపకులు సృష్టి, ప్రకృతి రైతు కొటాన నరేష్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంకల్ప సంస్థ ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విత్తనాల బంతులు తయారు చేసారు.

## 'వైభవం'తోనే మిడ్‌కాన్ విజయవంతం

### -జేసీఐ జోన్ అడ్వైజర్ జ్యోతి శ్రీధర్‌కు సత్కారం

గాజువాక,జులై 1,ప్రభాతవార్త



జేసీఐ ఇండియా జోన్-4 రీజియన్-'సి' ఆధ్వర్యంలో 'వైభవం' పేరుతో నిర్వహించిన మిడ్‌కాన్ కార్యక్రమం ఘన విజయం సాధించడంపై జేసీఐ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో నిర్వహించిన ఈ సదస్సుకు 'వైభవం' అనే పేరును సూచించడంతో పాటు, కార్యక్రమ విజయానికి విశేష కృషి చేసిన జోన్ అడ్వైజర్, జోన్-4 తొలి మహిళా జోన్ ప్రెసిడెంట్ జేఎఫ్ఎస్ జ్యోతి శ్రీధర్‌ను సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రీజియన్-'సి' జోన్ వైస్ ప్రెసిడెంట్ ఆర్‌పీపీ బొత్స దిలీప్ కుమార్ మాట్లాడుతూ.. రీజియన్-'సి' మిడ్‌కాన్ చరిత్రలోనే తొలిసారిగా 200 మందికి పైగా ప్రతినిధులు హాజరై సరికొత్త రికార్డు సృష్టించారని తెలిపారు. ఈ కార్యక్రమ విజయానికి జ్యోతి శ్రీధర్ సూచించిన నామకరణమే ప్రధాన కారణమన్నారు. ఈ నేపథ్యంలో రీజియన్-'సి' ఆధ్వర్యంలో జ్యోతి శ్రీధర్‌ను దుశ్శాలువతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ ప్రెసిడెంట్ జేఎఫ్ఆర్ చైతన్య వసంతవాడ, లోకల్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ జేఎఫ్ఎఫ్ మోనిక శ్రీనివాస, రీజియన్ సభ్యులు పాల్గొన్నారు.

## విత్తన గుళికలు, ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ రైతులకు వరం

### ఏపీసీఎన్ఎఫ్ కమ్యూనికేషన్ థీమాటిక్ లీడ్ పర్యటన



ఆనందపురం, జూలై 1, ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయంలో కీలకమైన విత్తన గుళికలు (సీడ్ పెలెటైజేషన్) మరియు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతులు రైతులకు అందిస్తున్న ప్రయోజనాలు, వాటి అమలులో రైతుల అనుభవాలు, ఎదురవుతున్న సవాళ్లపై అధ్యయనం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ రైతు సాధికార సంస్థ కమ్యూనికేషన్ థీమాటిక్ లీడ్ సురేష్ బాబు విశాఖపట్నం జిల్లాలో పర్యటించారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బుసల శ్యామల ఆధ్వర్యంలో కొవ్వాడ, గంధవరం, తర్లువాడ గ్రామాల్లో పొదుపు సంఘాల మహిళలు, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సీడ్ పెలెటైజేషన్, ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ ద్వారా పంటల మొలక శాతం పెరగడం, తక్కువ ఖర్చుతో సాగు సాధ్యమవడం, నేలలో తేమ సంరక్షణ, పంటల వైవిధ్యం పెరగడం, వర్షాభావ పరిస్థితుల్లోనూ పంటల నిలకడ మెరుగుపడటం వంటి ప్రయోజనాలను వివరించారు. అనంతరం ఆయా గ్రామాల్లో అమలు చేస్తున్న ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ పొలాలను సందర్శించిన సురేష్ బాబు పంటల మొలకలు, పెరుగుదల, రైతులు అనుసరిస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలను పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు, అనుభవాలను నమోదు చేసుకుని రాష్ట్ర స్థాయిలో డాక్యుమెంటేషన్ కోసం సమాచారాన్ని సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బుసల శ్యామల మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంలో సీడ్ పెలెటైజేషన్, ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతులు తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు సాధించేందుకు రైతులకు దోహదపడుతున్నాయని తెలిపారు. రైతుల అనుభవాలను సేకరించి రాష్ట్ర స్థాయిలో నమోదు చేయడం ద్వారా మరింత మంది రైతులకు ఈ సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఈ పర్యటన ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఎంఎంటీఎల్‌లు, ఎన్ఎఫ్ఏలు, ఎఫ్ఎంటీలు, ఐసీఆర్‌పీలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కమిటీలు కృషి చేయాలి

### నూతన కార్యవర్గానికి చేగొండి శ్రీనివాసరావు అభినందనలు

గాజువాక,జులై 1,ప్రభాతవార్త



గ్రామస్తులంతా రాజకీయాలకతీతంగా ఏకతాటిపైకి వచ్చి రాసాలమ్మ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని వార్డు వైకాపా అధ్యక్షుడు చేగొండి శ్రీనివాసరావు కోరారు. గాజువాక 86వ వార్డు రాసాలమ్మ కాలనీలో నూతనంగా నియమితులైన ఆలయ, గ్రామ కమిటీల ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాసాలమ్మ తల్లి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారని, కాలనీ ప్రగతికి తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పత్తిపాటి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు కోట్ని సత్తిబాబు, కార్యదర్శి బోట్టపాలవెల్లి, జాయింట్ సెక్రెటరీ బొబ్బిలి శ్రీను, కోశాధికారి కర్రాటి అప్పన్న, ఆర్గనైజర్ దాడి కృష్ణంరాజు పాల్గొన్నారు. అలాగే ఆలయ కమిటీ అధ్యక్షుడు మీనుగ మూర్తి మేస్త్రి, ఉపాధ్యక్షుడు కింతలి బాబురావు, కార్యదర్శి టి.వి.నాయుడు, జాయింట్ సెక్రెటరీ కోటపాటి సుబ్బయ్య, కోశాధికారి బండారు రామునాయుడు, ఆర్గనైజర్ కోట్ని గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ముంగిట 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్లు



గాజువాక, జూలై 1,ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం 66వ వార్డులో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ బుధవారం ఘనంగా జరిగింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వార్డు ఇంచార్జ్, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. అజిమాబాద్, కైలాష్ నగర్, సీతారాం నగర్, ఇందిరా కాలనీ, శివాజీ నగర్ ప్రాంతాలలో ఆయన స్వయంగా పర్యటించి, అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతువులకు నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెలా ఒకటో తారీఖునే పింఛన్లు అందిస్తూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని కొనియాడారు. సీఎం చంద్రబాబు తమకు పెద్ద కొడుకులా, అన్నయ్యలా ఆదుకుంటున్నారని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాబు, నాయకులు అన్సర్ వల్లి, నెల్లి సాధు రావు, ముక్తార్, రాజు, కిరణ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలచెరువు మీ సేవ కేంద్రంలోనికి న్యూ పోర్ట్ ట్రాఫిక్ పీఎస్ తాత్కాలిక తరలింపు

గాజువాక,జులై 1,ప్రభాతవార్త



బి.సి. రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో.. ప్రస్తుతం కూడలిలో ఉన్న న్యూపోర్టు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తాత్కాలికంగా 76వ వార్డు పరిధిలోని బాలచెరువు పాత మీసేవ కేంద్రం భవనంలోకి మార్చనున్నారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ తరలింపు ప్రక్రియ చేపడుతున్నట్లు ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు తెలిపారు. దయాళ్ నగర్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న టిడ్కో హౌసింగ్ పరిసరాల్లో ట్రాఫిక్ పీఎస్ శాశ్వత భవన నిర్మాణానికి ఎమ్మెల్యే స్థలాన్ని కేటాయించారని, త్వరలోనే అక్కడ నూతన భవనాన్ని నిర్మిస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు బుధవారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ భవ్య, జీవీఎంసీ జోనల్ కమిషనర్ బి.ఆర్.ఎస్. శేషాద్రి, నాయకులు ప్రసాదుల శ్రీను, దల్లి గోవిందరెడ్డి, పులి లక్ష్మీబాయి, ఎస్ప్లై శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ప్రగడ నాగేశ్వరరావు

ఎలమంచిలి, జూలై 1, ప్రభాతవార్త:



పట్టణంలోని నెహ్రూ నగర్ ఆర్ఈస్ రోడ్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ప్రగడ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించడం, విద్యార్థులకు సురక్షితమైన , నాణ్యమైన విద్య వాతావరణ అందించడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ప్రగడ నాగేశ్వరరావు మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి ఎమ్మెల్యే చిన్నారులకు పోషకాహారంలో భాగంగా పాలు ప్యాకెట్లను పంపిణీ చేశారు. చిన్నారుల ఆరోగ్యం పోషకాహారం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అంగన్వాడి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, మండల విద్యాశాఖ అధికారి అరుణ్ కుమార్, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కొఠారు సాంబ,జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దప శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొఠారు శ్రీనివాసరావు, లాలం సోమునాయుడు, శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రతీ నెలా ఒకటినే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

### పాతపెదిరెడ్డివీధిలో ఇంటింటికి తిరిగి అవ్వలకు పింఛన్లు పంపిణీ చేసిన హోం మంత్రి

పాయకరావుపేట జూలై 1, ప్రభాతవార్త :



ఎన్డిఏ కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతీ నెల క్రమం తప్పకుండా ఒకటవ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రక్రియ చేపడుతున్నట్లు రాష్ట్ర హోం,విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత తెలిపారు.పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబుఆధ్వర్యంలో బుధవారం ఆమె మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు సహా ఎన్డిఏ పార్టీ నేతలతో కలిసి పట్టణంలోనిపాత పెదిరెడ్డి వీధిలో ఇంటింటికి తిరిగి అవ్వలకు పింఛన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగాహోం మంత్రి అనిత జోరున కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వృద్ధులు,వితంతు పింఛన్లను అందజేశారు.ఈ సందర్భంగా హోం మంత్రి అనిత అవ్వలు సహా పట్టణప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ,వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఇందులో భాగంగా ఆమె పట్టణంలోనిపలు వార్డుల్లో పర్యటించిన మీదటపరిసరాల పరిశుభ్రంగా ఉంచాలని పరిశుభ్రత పంచాయితీ రాజ్ విభాగం అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ మధ్యలోమామిడిపళ్ళ అమ్మే వృద్ధమ్మ పైద్యమ్మ వద్ద ఆప్యాయంగా మాట్లాడిన మంత్రి వైద్యమ్మ వద్ద మామిడిపళ్లు కొనుగోలు చేశారు. పట్టణ పర్యటనలో భాగంగా రోడ్డు పక్కన ఉన్న ఒక టిఫిన్ షాపు నిర్వాహకురాలితో ఆప్యాయంగా పలకరించిన మంత్రి అనిత ఆ టిఫిన్ షాప్ వద్ద మంత్రి అనిత సహా ఆమె వెంట ఉన్న స్థానిక నాయకులుస్వల్పాహారంగా గారెలు తీసుకున్నారు. కార్యక్రమంలోజిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్,జనసేన పార్టీ నాయకులు తోట నగేష్,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్ల విలియం కేరి,పి చిక్కాల శ్రీను,పిఎల్ పురం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు,ఆ పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల రాంబాబు,మజ్జూరు నారాయణరావు, జూరెడ్డి ప్రసాద్,గూటూరు శ్రీనివాసరావు, మండల టిడిపి కార్యదర్శి కాశీ విశ్వనాథం,మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,ఎన్డి ఏ పార్టీల నాయకులు, కార్యకర్తలు,పలు ప్రభుత్వ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పింఛన్ భరోసా : అప్పలనాయుడు

గొలుగొండ, జులై 1, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం పింఛనుదారులకు ఒకటవ తారీఖునే భరోసా పింఛన్ అందజేస్తుందని టిడిపి అనకాపల్లి పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చిన్నయ్యపాలెంలో నూతనంగా మంజూరైన వితంతు పింఛన్ లబ్ధిదారులకు అందజేశారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల ఒకటో తారీఖునే పింఛన్ సొమ్మును లబ్ధిదారులకు అందజేస్తున్నారని అన్నారు. ప్రతినిలా వచ్చే పింఛన్లు కాకుండా జులై నెలకు 6 కొత్త పింఛన్లు మంజూరయ్యాయని అన్నారు. చిన్నయ్యపాలెంలో అగ్రహారపు లక్ష్మి, కానూరు సోములమ్మ లకు పింఛన్లు అందజేశారు. అనంతరం ఎంపీడీవో ఉలభాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో మొత్తం 8260 పింఛన్లుకు మూడు కోట్ల 48 లక్షల 90 వేల రూపాయలు నగదు మంజూర అయింది అన్నారు. ఉదయం 7 గంటల నుండి పింఛన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని సాయిత్రానికల్లా 90 శాతానికి పైగా కంపెనీ పూర్తవుతుంది అన్నారు. పింఛనుదారుడు ఇంటికే నేరుగా పింఛన్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు బొడ్డు వెంకటరమణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కేపీ అగ్రహారంలో భూలోకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

బుచ్చయ్యపేట, జులై 1 (ప్రభాత వార్త):




మండల పరిధిలోని కేపీ అగ్రహారంలో శ్రీ భూలోకమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం బుధవారం గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలకు పలువురు రాజకీయ, ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఆధ్యాత్మిక శోభ**

విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకుని మంగళవారం రాత్రి అమ్మవారి కలశాల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ హోమాలు, ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించడంతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.ఈ కార్యక్రమానికి కీర్తిశేషులు విశాఖ డైరీ మాజీ చైర్మన్ ఆడారి తులసీరావు కుమార్తె, ఎలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్, విశాఖ డైరీ డైరెక్టర్ పీల రమాకుమారి, చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మాజీ షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ గూడూరు మల్లునాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, అమ్మవారి కృపాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై, గ్రామస్థులపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, గేదెల సత్యనారాయణ చేతుల మీదుగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## కన్నూరు పాలెంలో నీటి సమస్యకు రాంకీ కృషి

కసింకోట, జూలై 1, ప్రభాతవార్త;



మండలంలోని కన్నూరు పాలెంలో నీటి సమస్యను పరిష్కరించడంలో అనకాపల్లి నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బీమర్శెట్టి రామ్‌కి కృషి చేసినందుకు కన్నూరు పాలెం ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు నీటి ఎద్దుల సమస్య రాంకీ దృష్టికి తీసుకు రావడంతో ఎమ్మెల్యే కొనతాలకు చర్చించి ప్రత్యేక దృష్టి సారించి నీటి సమస్యను పరిష్కరించారు. త్రీ ఫేసెస్, త్రీ హెచ్ పి వాటర్ మోటర్, 20వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు మంజూరు చేసి ఏర్పాటు చేశారని గ్రామస్తులు తెలిపారు. దీంతో ఇంటింటికి మంచినీరు సరఫరా అవుతుందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కె.వి సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు




(నక్కపల్లి రూరల్ ,ప్రభాతవార్త)

పట్నంలోని టిడిపి సీనియర్ నాయకులు కర్రీ వెంకట సత్యనారాయణ కేవీ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. బుధవారం నక్కపల్లిలో అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సీనియర్ టిడిపి నాయకులు దేవరపు కొండలరావు, మెగా ఉత్తరాంధ్ర ఫ్యాన్స్ నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కోసూరి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కోసూరి శ్రీనివాసరావు (బీసీ) ,పచ్చిపులుసు నాగేశ్వరరావు (పాము) తో పాటు మాజీ వార్డు సభ్యులు దేవవరపు వెంకట సత్తయ్య ఉన్నారు.

## ప్రభుత్వ దవాఖానాలలో కార్పొరేట్ ఆస్పత్రుల స్థాయి వైద్యసేవలు అందించాలి : హోంమంత్రి

పాయకరావుపేట, జూలై 1, ప్రభాతవార్త :



వైద్యం కోసం ప్రభుత్వ దవాఖానాలకు వస్తున్న రోగులకు వైద్య సిబ్బంది కార్పొరేట్ ఆస్పత్రుల స్థాయి వైద్య సేవలు అందించడం ద్వారా ప్రభుత్వానికి మంచి గుర్తింపును తీసుకురావాలనిరాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత విజ్ఞప్తి చేశారు.బుధవారం ఆమె ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రూ.50 లక్షల ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ ఎన్డిఏ ప్రభుత్వ పాలనలోవైద్య ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలియజేశారు.పేద బడుగు బలహీన వర్గాల వైద్య ఆరోగ్యశీ కోసం తమ ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నట్లు తెలిపారు.ప్రాథమిక వైద్య చికిత్సల కోసంప్రభుత్వాసుపత్రికి విచ్చేసే రోగులకు అన్నివేళలా వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది విధిగా కృషి చేయాలని హోంమంత్రి అనిత సూచించారు. కార్యక్రమంలోమండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్,జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్,జనసేన పార్టీ నాయకులు తోట నగేష్,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు,పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్ల విలియం కేరి, శ్రీరాంపురం పిఎసిఎస్ చైర్ పర్సన్ చిక్కాల శ్రీను,పిఎల్ పురం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు,ఆ పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల రాంబాబు,మజ్జూరు నారాయణరావు, జూరెడ్డి ప్రసాద్,గూటూరు శ్రీనివాసరావు,మండల టిడిపి కార్యదర్శి కాశీ విశ్వనాథం,మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,ఎన్డి ఏ పార్టీల నాయకులు, కార్యకర్తలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుభాష్,వైద్య సిబ్బంది సహ పలు ప్రభుత్వ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీ విజయ్ సన్మాన సభకు భారీగా తరలివెళ్లిన టిడిపి శ్రేణులు



గొలుగొండ, జులై 1, ప్రభాతవార్త:

రాజ్యసభ ఎంపీగా చింతకాయల విజయ్ ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేసి బుధవారం నర్సీపట్నం విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సన్మాన సభకు మండలం నుంచి టిడిపి శ్రేణులు భారీగా వెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు కిటికీల తారక వేణుగోపాల్,టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ఆధపురెడ్డి గోపాలకృష్ణ, టిడిపి అనకాపల్లి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, క్లస్టర్ టూ ఇంచార్జ్ కొల్లు రాంబాబు ఆధ్వర్యంలో 27 గ్రామపంచాయతీలు నుండి నాయకులు కార్యకర్తలు బైకులు ఇతర వాహనాలలో ర్యాలీగా సభకు తరలి వెళ్లారు యువత, మహిళా కార్యకర్తలు అభిమాన నాయకుడు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్పించిన ఉన్నత స్థానానికి తన అభిమానాన్ని తెలియజేశారు. బహిరంగ సభలో ఎంపీ విజయ్ సన్మాన కార్యక్రమం తిలకించేందుకు 27 గ్రామపంచాయతీలో తమ నాయకుల వెంట నడిచారు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానుల కోలాహలంతో రహదారి మొత్తం పసుపుమయంగా మారింది.

## వైద్యులను గౌరవించాలి : హోంమంత్రి అనిత

పాయకరావుపేట, జూలై 1, ప్రభాతవార్త :



వైద్య పరంగా ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి అడుగడుగునా రోగుల ప్రాణాలను కాపాడుతున్న ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని గౌరవించాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా బుధవారం ఇక్కడి పీహెచ్ సి వైద్య సిబ్బంది నిర్వహించిన డాక్టర్స్ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న హోం మంత్రి అనిత నేషనల్ డాక్టర్స్ డే వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుభాష్ సహ ఆస్పత్రిలో సేవలందిస్తున్న వైద్యులు, సిబ్బందిని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్యులు అంకితభావంతో సేవలందిశీచండం అభినందనీయమన్నారు.ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రాణాలను కాపాడే వైద్యుల సేవలు అమూల్యమైనవిగా అభివర్ణించారు. కార్యక్రమంలోమండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్,జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్,జనసేన పార్టీ నాయకులు తోట నగేష్,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు,పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్ల విలియం కేరి, శ్రీరాంపురం పిఎసిఎస్ చైర్ పర్సన్ చిక్కాల శ్రీను,పిఎల్ పురం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు,ఆ పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల రాంబాబు,మజ్జూరు నారాయణరావు, జూరెడ్డి ప్రసాద్,గూటూరు శ్రీనివాసరావు, మండల టిడిపి కార్యదర్శి కాశీ విశ్వనాథం,మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,ఎన్డి ఏ పార్టీల నాయకులు, కార్యకర్తలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుభాష్,వైద్య సిబ్బంది సహ పలు ప్రభుత్వ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కొప్పిశెట్టి జన్మదిన వేడుకల్లో హోంమంత్రి అనిత

### రక్తదాన శిబిరాన్ని సందర్శించి దాతలకు అభినందనలు



(నక్కపల్లి, ప్రభాతవార్త) :

పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ జన్మదిన వేడుకలు నక్కపల్లిలో అభిమానులు పార్టీ కార్యకర్తలు స్నేహితులు నడుమ స్థానిక సుబ్బరాపరెడ్డి కళ్యాణమండపం వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టిన రోజు వేడుకలకు హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొని వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రితో కలిసి కొప్పిశెట్టి వెంకటేష్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి సందర్శించారు. రక్తదానం చేస్తున్న మండల తెలుగు యువత అధ్యక్షులు శివరామకృష్ణ తోపాటు రక్తదానానికి ముందుకొచ్చిన దాతలను మంత్రి అనిత అభినందించారు. ఈ సందర్భంగా వెంకటేష్‌కు భగవంతుడు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని మంత్రి ఆకాంక్షించారు. నర్సీపట్నం డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్ తో పాటు పలు అధికారులు పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించిన పార్టీ నాయకులు యువకులు అభిమానులు తరలివచ్చి వెంకటేష్ కి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా వెంకటేష్ కు సర్వ మతాల ప్రార్థనలు చేసి ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలను ఘనంగా సత్కరించారు.




## రేపు విద్యుత్ సౌకర్యానికి అంతరాయం

(నక్కపల్లి, ప్రభాతవార్త):

మండలం లోని 33/11కేవీ ఉపమాక సబ్ స్టేషన్‌లో ఆర్ డి ఎస్ ఎస్ వర్క్‌లో భాగంగా కొత్త బ్రేకర్ మరమ్మత్తులు చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు ఉపమాక సబ్ స్టేషన్ పరిధిలోని నక్కపల్లి, కాగిత, న్యాయం పూడి, రాజయ్యపేట, జానకయ్యపేట, దొండవాక, పెదతీనార్ల, చిన్న తీనార్ల గ్రామాలకు శుక్రవారం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించవలసిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ .రామకృష్ణ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు.

## వరిలో విత్తన శుద్ధి తప్పనిసరి : వ్యవసాయ అధికారి



(నక్కపల్లి ,ప్రభాతవార్త):

మండలంలోని సుమారు 4400 ఎకరాలు సాధారణ సాగు కి అవసరమైన విత్తనాలు ఆయా ఆర్ ఎస్ కే లలో 795క్వింటాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ బుధవారం తెలిపారు . మండలంలోని వేంపాడు, గునిపూడి గ్రామాల్లో క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఆర్ ఎస్ కే సిబ్బంది కి సమీక్ష లో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వరి లో సుడోమోనాస్ 10గ్రాముల పొడికి ఒక కేజీ వరి విత్తనమునకు కలిపి విత్తన శుద్ధి చేయాలని, దీని వలన వేరు కుళ్ళు తెగులు,అగ్గి తెగులు, పొడ తెగులు అరికట్టవచ్చు అని ఆవశ్యకత వివరించారు. సిబ్బంది అందరూ రైతులకు వరి లో విత్తన శుద్ధి ఆచరించేలా చూడాలి అన్నారు. కార్యక్రమములో ఏ ఈ ఓ సత్యనారాయణ,శ్రీనివాస్ ,సాయి,ఆర్ ఎస్ కె సిబ్బంది గ్రామ సహాయకులు రజిత ,రైతులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ' కొప్పిశెట్టి ' జన్మదిన వేడుకలు

(నక్కపల్లి రూరల్ /అడ్డు రోడ్డు ప్రభాతవార్త) :




టిడిపి పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ జన్మదిన వేడుకలను పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ మేరకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో కోసూరు శ్రీనివాసరావు తో పాటు గిడుతూరి బాబ్జి , బాల తదితరులు ఉన్నారు.

## వడ్లపూడి సబ్‌స్టేషన్ పరిధిలో.. రేపు విద్యుత్ అంతరాయం

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త :

నిర్వహణ పనుల కారణంగా ఈ నెల మూడవ తేదీ ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు వడ్లపూడి 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె. నాయుడు తెలిపారు.ఈ సందర్భంగా వడ్లపూడి ఆర్‌హెచ్ కాలనీ, కనితి కళింగ స్ట్రీట్, తిరుమల నగర్, సిద్ధార్థనగర్, కనితి యాదవ స్ట్రీట్, కనితి సెట్టిబలిజ స్ట్రీట్, గణేష్ నగర్, ఈ–బ్లాక్ ఇండస్ట్రియల్ ఏరియా, అప్పారెల్ పార్క్ ఇండస్ట్రియల్ ఏరియా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



## వైద్యులు దైవంతో సమానం

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త :

భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ వారి ఆధ్వర్యంలో భారత్ వికాస్ పరిషత్తు వ్యవస్థాపకులు డాక్టర్ సూరజ్ ప్రకాష్ జి జయంతి ఉత్సవాలలో భాగంగా వెంకోజిపాలెం మేడికవర్ హాస్పిటల్లో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి చక్కని వైద్య సేవలు చేస్తున్న వైద్యులను సత్కరించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాపాహమ్ కోశాధికారి రమేష్ చంద్ జైన్ వైద్యులు ఫిజీషియన్ డాక్టర్ కె రామ్మూర్తి , కార్డియాలజిస్ట్ డాక్టర్ కె పి రంగనాయకులు , డెర్మటాలజీ డాక్టర్ కే దివ్య లను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు అనంతరం ఆయన ప్రసంగిస్తూ అవసరమైన వ్యక్తులకి సకాలంలో వైద్య సేవలు అందించి వారి ప్రాణాలకు రక్షణ కల్పించి బ్రతికించడంలో పునర్జన్మను కల్పిం చడంలో వైద్యులు దైవంతో సమానమని అన్నారు. ఈ భూవిలో వైద్యులు చేస్తున్న సేవలను కొనియాడారు . సత్కారాన్ని స్వీకరించిన వైద్యులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎమ్ వి రాజశేఖర్ బీవీపీ విశాఖపట్నం శాఖ అధ్యక్షులు సిహెచ్వి సత్యనారాయణ , కార్యదర్శి వంకాయల జవహర్ , కోశాధికారి..డి వెంకట్రావు, సభ్యులు పీజీ లక్ష్మీనారాయణ , ఉషా మనోరంజని పాల్గొన్నారు .

## పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త :



ముఖ్యమంత్రివర్యులు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతినెల ఒకటో తారీఖున పంపిణీ చేస్తున్న పెన్షన్లు, విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో 18 వ వార్డు సెక్టర్ 7 ఎంవిపి కాలనీలో విశాఖ టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్ పాల్గొని వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక పెన్షన్ ఇచ్చిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఆ ఘనత చంద్రబాబు నాయుడుకి కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు, కార్యక్రమంలో 18వ వార్డు మాజీ కార్పొరేటర్ గొలగాని మంగవేణి పోల రావు , వార్డు క్లస్టర్ ఇంచార్జ్ పూసపాటి రాజు, టిడిపి నాయకులు కళావతి పాల్గొన్నారు,

## శ్రీ వైకుంఠవాసునికి వైభవంగా వరద పాయసం

### సకాలంలో వర్షాలు కురిసి సస్యశ్యామలం కావాలని ప్రత్యేక పూజలు



సింహాచలం, ప్రభాత వార్త , జూలై 1 :

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం సింహాచలం కొండపై ఉత్తర దిశలోని పర్వత శిఖరంపై వెలసిన శ్రీ వైకుంఠవాసునికి దేశంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, చెరువులు, బావులు నిండి భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండి దేశం సస్యశ్యామలంగా వర్ధిల్లాలని కోరుతూ వరద పాయసం కార్యక్రమాన్ని బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనాదిగా కొనసాగుతున్న ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ స్థానాచార్యులు డా. టి.పి. రాజగోపాల్ వారి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు మరియు అర్చక స్వాములు ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, పంచకలశ స్నపన పూర్వక అభిషేకం, విరాటపర్వ పారాయణం, వరుణ మంత్రజపం నిర్వహించారు. అనంతరం స్వామివారికి పాయస నివేదన చేసి, శ్రీ వైకుంఠవాసుని వద్దనున్న పవిత్ర శిలపై సంప్రదాయబద్ధంగా వరద పాయసం సమర్పించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు మాట్లాడుతూ, ప్రకృతి సమతుల్యత, రైతుల సంక్షేమం, సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించడం ఆనవాయితీ అని తెలిపారు. వేల ఏళ్ల చారిత్రక వైభవాన్ని సంతరించుకున్న ఈ పుణ్యక్షేత్రంలో వేదమంత్రాల నడుమ జరిగిన వరద పాయసం కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండారు రాంబాబు, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, పంతం శ్రీనివాసరావు, డి.ఈ. రామరాజు, పర్యవేక్షణాధికారి రాజ్యలక్ష్మి, పిఆర్వో నాయుడు, ఆలయ అధికారులు, సిబ్బంది, వేదపండితులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైద్యులు సేవాభావానికి ప్రతీకలు కావాలి

### ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం

వేములవలస, జూలై 1, ప్రభాతవార్త:




వైద్యులు సేవాభావానికి ప్రతీకలు కావాలని గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి చెప్పారు. సంఘం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జంగం జోషి మాట్లాడుతూ భారత వైద్య రంగానికి విశేష సేవలందించిన ప్రముఖ వైద్యుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ (బి.సి. రాయ్) జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య రంగంలోనే కాకుండా ప్రజా సేవలోనూ ఆయన చూపిన ఆదర్శాలను నేటి వైద్యులు స్ఫూర్తిగా తీసుకుని సేవాభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్న గ్రామీణ వైద్యుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ఆర్‌ఎంపీ జోనల్ కార్యాలయంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి డాక్టర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు.సందర్భంగా ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లు షేక్ సబీన భాను, షేక్ సహనాజ్ సాదియాలను సత్కరించారు. కార్యక్రమంలో సంఘం సలహాదారు కోన ప్రకాశ్, ఆనందపురం మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కార్యదర్శి నాగేశ్వరరావు, నాయకులు నారాయణరావు, కోటేశ్వరరావు, వినోద్, రఘు, వాసు, గౌరీశంకర్, పద్మ, సరస్వతి , తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ల విభజనలో స్థానికతకు ప్రాధాన్యం ఇవ్వాలి

### మంత్రి లోకేష్‌కు ఏపీయూఎస్ వినతి

ఆనందపురం, జూలై 1, ప్రభాతవార్త:



రాష్ట్రపతి ఉత్తర్వులు(2025 ) మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఉద్యోగుల పునర్విభజనలో కేవలం సీనియార్టీకే కాకుండా స్థానికతకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపీయూఎస్) రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరుతూ ఏపీయూఎస్ ప్రతినిధులు మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఏపీయూఎస్ విశాఖ జిల్లా అధ్యక్షుడు అవనాపు అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జీ.టి.వి. సుదర్శన్ పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీలో సంఘం నాయకులు నూతన విశాఖపట్నం జిల్లాలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విశాఖపట్నం జిల్లా విభజన అనంతరం ఏర్పడిన నూతన జిల్లాలో జిల్లా పరిషత్ పాఠశాలల సంఖ్య తక్కువగా ఉండటం, కేవలం మూడు గ్రామీణ మండలాలు మాత్రమే ఉండటం, ఎక్కువగా జీవీఎంసీ పాఠశాలలు ఉండటం వంటి ప్రత్యేక పరిస్థితుల కారణంగా జిల్లా పరిషత్ యాజమాన్యంలోని ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్ తదితర పోస్టులు పరిమితంగా ఉన్నాయని వారు వివరించారు. ఈ నేపథ్యంలో కేవలం సీనియార్టీ ఆధారంగా ఉద్యోగుల విభజన చేపడితే స్థానిక ఉపాధ్యాయులు తమ కుటుంబాలకు దూరమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏపీయూఎస్ విశాఖ జిల్లా కోశాధికారి కనకాల సన్యాసినాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆల్తి శ్రీను, ఉపాధ్యాయులు వాడపల్లి గణేష్‌రావు, రెడ్డిపల్లి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

2skl13:2skl13.qxd 01-07-2026 22:39 Page 1



## పోస్టల్ సేవింగ్‌లపై అవగాహన కల్పించండి

సీతంపేట, జూలై 1, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాలలో పోస్టల్ సేవింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని పాలకొండ సబ్ డివిజనల్ పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ సంజయ్ కుమార్ పండా స్పష్టం చేశారు. బుధవారం సీతంపేట సబ్ పోస్ట్ కార్యాలయం ఆయన సందర్శించారు. సిబ్బందితో సమావేశం నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో పోస్టల్ శాఖ సేవింగ్ డిపాజిట్ వ్యాపార లావాదేవీల్లో మంచి లాభాలు వచ్చేవని ఆ దిశగా సిబ్బంది దృష్టి సారించాలన్నారు. పోస్టల్ సేవలు మరింత విస్తృతపరచడానికి దృష్టి సారించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీతంపేట పోస్ట్ మాస్టర్ రణస్థలం శ్రీనివాసరావు. వై వి అప్పలనాయుడు.

## ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి



కోటబొమ్మాళి, జూలై 1 ప్రభాతవార్త :

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బోయిన సత్యశ్రీనివాస్ అన్నారు. ఆయన బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో బూత్ కన్వీనర్లు, బూత్ ఇన్‌చార్జ్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటరు వెరిఫికేషన్ ఫారాలు తీసుకొని వాటిపై పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు అతికించి ఫారాలు పూర్తి చేసి బీఎల్వోలకు, బీఎలఎలకు అందించే వరకు బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన కోరారు. కోటబొమ్మాళి గ్రామంలో 9 మంది టిడిపి ప్రతినిధులు ఉన్నారని వారివారి పరిధిలో ఎలాంటి సమస్య లేకుండా సామరస్యంగా పని చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో దేశం నేతలు తంగుడు క్రిష్ణస్వామి, మక్క లక్ష్మణరావు, అచ్చయ్యరెడ్డి, అనపాన శ్రీనివాసరావు, కోరాడ గోవిందరావు, సకాలభక్తుల రాంకుమార్, కొత్తమ్మతల్లి ఆలయ పాలకమండలి చైర్మన్ కోరాడ గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ యాప్‌లో ' సర్' వివరాలు

ఇచ్ఛాపురం, జూలై 1, ప్రభాతవార్త:



ఇచ్ఛాపురం మండలంలోని 8, 9, 10, 11 పోలింగ్ స్టేషన్‌లలో టీడీపీ కార్యకర్తలు సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లు నుండి కలెక్ట్ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలు వారికి సంబంధించిన టీడీపీ యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారని తెలిసిందని నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి ఫిర్యాదు చేసారు. ఈ మేరకు తహశీల్దార్ వెంకటరావుకి ఫిర్యాదు చేసారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీ 15వ వార్డు పరిధిలో కూడా ఇటువంటి చర్యలు బి ఎల్ ఓల సహకారంతో టీడీపీ నాయకులు చేయడం గమనించడం జరిగిందని అన్నారు. ఇటువంటి చర్యలు నియోజకవర్గంలోని 299 పోలింగ్ స్టేషన్‌లలో జరుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. డేటా ఓటర్ల అనుమతి లేకుండా తీసుకొని యాప్‌లో అప్ లోడ్ చేయడం వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, బూత్ కన్వీనర్ సాలిన గాంధీ , తదితరులు పాల్గొన్నారు.

## వరి ఎదలో సరళీకృత విధానంతో ఉత్తమ ఫలితాలు



సంతబొమ్మాళి, జులై 1, ప్రభాతవార్త:

వరి సాగులో సరళీకృత శ్రీ విధానంలో వరుసల్లో వరి ఎద పద్ధతి సాగులో అధిక దిగుబడులు సాధించవచ్చునని సంతబొమ్మాళి మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు తెలిపారు. మండలంలోని మర్రిపాడు రైతుసేవా కేంద్రం పరిధిలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ద్వారా సీడ్ డ్రిల్ పరికరం ఉపయోగించి సరళికృత శ్రీ వరి విధానంలో వరి విత్తే విధానం ప్రదర్శించారు. సరళీకృత శ్రీ వరి విధానంలో ఖచ్చితమైన వరుసల వలన చీడపీడల తాకిడి తగ్గడం, ఎక్కువ పిలకలు రావడానికి అవకాశం ఉండడంతో పాటు మేలైన యాజమాన్య పద్ధతులతో సాధారణ దిగుబడులకంటే 30శాతం వరకు అదనపు దిగుబడులు సాధ్యమని తెలిపారు. మండలంలోని తేలిక నేలలన్నింటిలో ఈ విధానం ద్వారా వరి దిగుబడులు పెంచుకోవడానికి మంచి అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం సీడ్ డ్రిల్ మర్రిపాడు గ్రామంలో అభ్యుదయ రైతు అట్టాడ వెంకటరమణ వద్ద అందుబాటులో ఉందని, కావలసిన రైతులు వారిని సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో వి.ఏ.ఏ శివ ప్రధాన్, అభ్యుదయ రైతు అట్టాడ వెంకటరమణ, అట్టాడ మోహన్‌రావు, గౌనప వైకుంఠరావు, అట్టాడ గణేష్, త్రిపురాణ కిరణ్, తాళ్లూరి సూరిబాబు, అట్టాడ వెంకట కృష్ణం రాజు, అట్టాడ అనుదీప్ మరియు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధి అలిగి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కొళాయి నుంచి కలుషిత నీరు సరఫరా

రాజాం, జూలై 1, ప్రభాతవార్త:



రాజాం మున్సిపాలిటీ సరఫరా చేస్తున్న కుళాయిల నుంచి వస్తున్న నీరు బురదమయంగా వుండడంతో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజాంలో కుళాయిల నుంచి గత కొద్దిరోజులుగా బురద నీరు వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నీటిని ఎలా తాగాలంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ నీటిని తాగడం వల్ల అనారోగ్య సమస్యలకు లోనవుతున్నామంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజాంలో దాదాపుగా ప్రజలంతా తాగునీటి కోసం మున్సిపాలిటీ వ్యక్తిగత కుళాయిలపైనే ఆధారపడతారు. అయితే కుళాయిల నుంచి బురద నీరు వస్తుండడంతో తాగడానికి ఇబ్బందిగా వుంటుందని వాపోతున్నారు. దీంతో చాలామంది సమీపంలోని ఆర్వో ప్లాంట్‌లో విక్రయించే తాగునీటిని కొనుగోలు చేసుకుంటున్నారు. రోజుల తరబడి కుళాయిల నుంచి బురద నీరు వస్తున్నా మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది స్పందించకపోవడం దారుణమని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బురద నీరు రాకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



## యోగాలో ప్రతిభ కనబరిచిన రామకృష్ణకు ఘన సత్కారం

వీరఘట్టం, జూలై 1, ప్రభాతవార్త :

ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ యోగాలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన గంటా రామకృష్ణకి ఏపీడి జి.శ్రీహరి, ఏపీఓ జి.సత్యమునాయుడుల ఆధ్వర్యంలో బుధవారం వీరఘట్టం ఉపాధిహామీ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. వీరఘట్టం మండలం ఉపాధిహామీ పథకంలో గంటా రామకృష్ణ టెక్నికల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో వ్యాసరచన విభాగంలో ప్రథమ స్థానం, యోగా స్లోగన్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించి పార్వతీపురం మన్యంతో పాటు వీరఘట్టం మండలానికే రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారు. అలాగే దళితరత్న అవార్డును తెలంగాణ ప్రభుత్వం నుండి వచ్చినందుకు, కవిగా, రచయితగా, సైకాలజిస్టుగా, యోగా జడ్జిగా అనేక రంగాల్లో బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు పొంది జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి వెళ్ళాలని జాతీయ స్థాయిలో అనేక అవార్డులు అందుకోవాలని వారంతా మనస్ఫూర్తిగా కోరారు. తనను ఇంతగా ప్రోత్సహించిన ఎంపీడీఓ బి.వెంకటరమణ, ఏపీవో జి.సత్యమునాయుడులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఈసీ కృష్ణ ప్రసాద్, హరి ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, సీ వో లు,ఫీల్డ్ అసిస్టెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణిలో డాక్టర్స్ డే , జీఎస్టీ దినోత్సవం

కవిటి, జూలై 1, ప్రభాతవార్త:




కవిటి మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణి ఆంగ్ల పాఠశాల ఆవరణలో ఘనంగా డాక్టర్స్ డే మరియు జీఎస్టీ దినోత్సవాన్ని విద్యార్థులు నిర్వహించారు. డాక్టర్స్ డే సందర్భంగా హాస్పిటల్‌లో పేషెంట్ వెళ్ళిన తర్వాత డాక్టర్ చేసే పరీక్షలు అలాగే స్టాఫ్ నర్స్ తాలూకా పాత్ర కాంపౌండ్ యొక్క విధులు గూర్చి విద్యార్థులు చిన్న స్క్రిప్ట్ రూపంలో ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శనలో డాక్టర్ పాత్ర అందరిని ఆకట్టుకుంది. అలాగే జీఎస్టీ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు జిఎస్టి ఆకృతిలో లోగోను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏవో రాణి ఉపాధ్యాయులు సంతోష్ అంజన శ్రీదేవి విద్యార్థులకు డాక్టర్స్ డే, జీఎస్టీ డే గూర్చి తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమగ్ర గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా పాలన : మంత్రి



టెక్కలి, జూలై 1 ప్రభాతవార్త

ప్రజాసంక్షేమం, సమగ్ర గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పారదర్శక పాలన అందిస్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. నందిగాం మండలంలోని రాంపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.

## నాణ్యమైన కరెంటు అందించాలి

### ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన



ఆముదాలవలస, జూలై 1, (ప్రభాతవార్త) :

విద్యుత్ గృహ వినియోగదారులకు నాణ్యమైన కరెంటు అందించాలని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో హౌసింగ్, విద్యుత్ శాఖల పనితీరుపై ఎమ్మెల్యే రవికుమార్ సమీక్షించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. నూతనంగా నిర్మిస్తున్న ఎన్టీఆర్ స్వగృహాలకు సకాలంలో విద్యుత్ మీటర్లు అమర్చాలన్నారు. విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరచడం, గ్రామాల్లో సమస్యలు లేకుండా విద్యుత్ అధికారులు చూడాలన్నారు. లోవోల్టేజ్ సమస్య ఉన్నప్పుడు వెంటనే నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులు సూచించారు. అలాగే దెబ్బతిన్న విద్యుత్తు లైన్లు మరమ్మతులు వెంటనే చేపట్టి వినియోగదాలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎన్టీఆర్ స్వగృహ కింద ఎంతమంది లబ్ధిదారులు ఇళ్లు నిర్మించారని, ఇంకా ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారని హౌసింగ్ అధికారులు పూర్తి నివేదిక ఇవ్వాలన్నారు. గృహ నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. హౌసింగ్, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి నియోజవర్గాన్ని అభివృద్ధి బాటలో నిలబెట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, ఎంపీటీసీ అన్నెపు భాస్కరరావు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బుక్కూరులో మెడికల్ క్యాంప్‌నకు అనూహ్య స్పందన



వీరఘట్టం, జూలై 1 ప్రభాతవార్త :

పాలకొండ మండలంలోని బుక్కూరు గ్రామంలో బుధవారం అన్నవరం పి హెచ్ సి వైద్యాధికారి బి.అంకిత ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. ఇందుకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ఇందులో గ్రామంలోని రోగాల బారిన పడిన వారిని ప్రత్యేకంగా పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. అంతేకాకుండా దీర్ఘకాలిక రోగులకు ప్రథమ చికిత్సలు అందిస్తూ మెరుగైన వైద్యం కోసం సమీప ఆసుపత్రులకు రిఫర్ చేశారు. ఇక్కడకు వచ్చిన రోగులకు ప్రత్యేక శ్రద్ధతో చికిత్సలు అందజేస్తూ, రోగులను సంతృప్తి పరిచారు. అంతేకాకుండా వారందరికీ అవసరమయ్యే మందులను కూడా ఉచితంగానే అందజేశారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపును కలెక్టర్ కె.ప్రభాకర్ రెడ్డి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇటువంటి మెడికల్ క్యాంపులను నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలను అందించాలని ఆయన సూచించారు. సూపర్‌వైజర్ ఆర్.వరలక్ష్మి, ఎల్ హెచ్ పి కమల జోషి, ఏఎనఎం రాజేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ నర్సింగరావుతో పాటు ఆశా వర్కర్లు రామలక్ష్మి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

### ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు



సీతంపేట, జులై 1 ప్రభాతవార్త:

సీతంపేట ఐటీడీఏ పరిధిలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలు గురుకులాల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఏపీవో జి.చిన్నబాబు స్పష్టం చేశారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, హెచ్‌డబ్ల్యూఓలు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, పాఠశాలల్లో చేపట్టాల్సిన నివారణ చర్యలపై పలు కీలక సూచనలు చేశారు. పాఠశాలలు పున:ప్రారంభమైన నేపథ్యంలో హాస్టళ్లు, పాఠశాలలకు హాజరైన ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వైద్య పరీక్షలలో ఏ విద్యార్థి అనారోగ్యంతో బాధపడుతున్నట్లు గుర్తించినా వెంటనే అవసరమైన వైద్య సేవలు అందించి చికిత్స చేపట్టాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిడి అన్నదొర, డిప్యూటీ డిఈఓ నారాయుడు, జిసిడిఓ రాములమ్మ, సీఎంఓ చిరంజీవులు, సూపర్డెంట్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## మామిడిపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



సంతకవిటి, జూలై 1 ప్రభాతవార్త:

సంతకవిటి మండలం మామిడిపల్లి గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొల్ల అప్పలనాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నేరుగా చేరేలా కృషి చేస్తోందన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందించడం ప్రభుత్వ ప్రజాహిత పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. గతంలో వివిధ కారణాలతో పెన్షన్ తీసుకోలేకపోయిన లబ్ధిదారులకు ఇబ్బందులు ఎదురయ్యేవని, ప్రస్తుతం అలాంటి వారికి న్యాయం చేసే విధంగా ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరిస్తోందన్నారు. ప్రతి అర్హుడికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంక్షేమ పథకాలు అందించడం, పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల్లో విశ్వాసంతో కూడిన పాలన అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా డాక్టర్ హరగోపాల్

వీరఘట్టం, జూలై 1 ప్రభాతవార్త :



పార్వతీపురం మన్యం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈఓ)గా డాక్టర్ వేమూరి హరగోపాల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు డీఐఈఓగా విధులు నిర్వహించిన వై.నాగేశ్వరరావు పదవీ విరమణ చేయడంతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ ఇంటర్మీడియట్ విద్యా బోర్డు కార్యదర్శి పి.రంజిత్ భాషా ఉత్తర్వులు జారీ చేశారు. పాలకొండ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న డాక్టర్ వేమూరి హరిగోపాల్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో వై.నాగేశ్వరరావు నుంచి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లాలోని పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ నూతన డీఐఈఓను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ వేమూరి హరిగోపాల్ మాట్లాడుతూ ఇంటర్మీడి యట్ విద్యా బోర్డు కార్యదర్శి పి.రంజిత్ భాషా, కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి సూచనలకు అనుగుణంగా జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

## అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమం



కోటబొమ్మాళి, జూలై 1 ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమం అందుతుందని మండలం కిస్టుపురం గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త పాగోటి ముత్తు రాజు అన్నారు. బుధవారం ఉదయం గ్రామంలోని పలువురికి పింఛన్లు అందజేశారు. కూటమి ప్రభుత్వం రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోజనాలు లబ్ధిదారులకు అందుతాయని ఆయన వివరించారు. కూటమి ప్రభుత్వానికి, కేంద్ర రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడుకు, కింజరాపు అచ్చెన్నాయుడుకు అందరూ ఆదరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

కంచిలి, జూలై 1 ప్రభాతవార్త :



అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఒకటవ తేదీ వేకువ జామునే ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేస్తుందని ఐటీడీపీ అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం కంచిలి మండలం కొల్లూరు పంచాయతీ కర్తలి గ్రామంలో ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ల కోసం పెన్షన్ లబ్ధిదారులు చాలా ఇబ్బందులు పడ్డారని కోటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటికి పెద్ద కొడుకు వలె అందిస్తున్న పెన్షన్‌తో ప్రజలు అవసరాలు తీర్చుకుంటున్నారని అన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే

పలాస, జూలై 1, ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వినోద వాతావరణాన్ని కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నగరవనాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా, పలాస నియోజకవర్గంలోని “మయూరి వనం” వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలాస శాసనసభ్యులు గౌతు శిరీష పాల్గొన్నారు. జిల్లా అటవీశాఖ అధికారి వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ వర్చువల్ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి చేసిన 18 నగర వనాలను అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు వర్చువల్ ద్వారా అంకితం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సప్నికల్ దినకర్, ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు, గ్రంధాలయ చైర్మన్ పీరికట్ల విఠల్, ఏఎంసీ చైర్మన్ మల్ల శ్రీనివాస్, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి లోడగల కామేష్, మండల అధ్యక్ష కార్యదర్శులు ఇతర ముఖ్య నాయకులు, కూటమి నాయకులు, అటవీశాఖ అధికారులు, ఆర్టీవో వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## మహర్తాపురంలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పరిశీలన

కొత్తూరు, జూలై 1 ప్రభాతవార్త:



మహర్తాపురంలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఏజెంట్లు పార్టీ నాయకులతో మాట్లాడి ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియ సజావుగా కొనసాగుతోందా అనే అంశాలను తెలుసుకున్నారు. అనంతరం మై బూత్ మై ఓట్ యాప్‌లో నమోదవుతున్న వివరాలను పరిశీలించి, డేటా సంక్షిప్తీకరణ ప్రక్రియను నాయకులతో కలిసి సమీక్షించారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అంతకుముందు మహర్తాపురం గ్రామానికి చేరుకున్న రెడ్డి శాంతికి స్థానిక నాయకులు, గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. దుశ్శాలువాతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సవర సావిత్రమ్మ, మండల అధ్యక్షుడు గండివలస ఆనందరావు, ఎస్సీ సెల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గుడబండ పాలయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు అగతమూడి నాగేశ్వరరావు, ఎంపీపీ ప్రతినిధి సవర రమేష్, మాజీ సర్పంచులు నాస బాలకృష్ణ, పెద్దకోట సాదుబాబు, ఎంపీటీసీ సభ్యుడు వనము లక్ష్మీనారాయణ, యువజన విభాగ అధ్యక్షుడు సేమ్మాన పకీర్, పెద్దకోట యతిరాజు, దుప్పల వాసు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేదల ముంగిట్లోకి 'ఎన్టీఆర్ భరోసా'

### స్వయంగా పింఛన్లు పంపిణీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే

రణస్థలం, జూలై 1 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ఎన్టీఆర్ భరోసా” సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం మండలంలోని సంచాం గ్రామంలో పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. నెల మొదటి రోజే లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును అందజేయాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి పింఛన్ డబ్బులను చేతికి అందిస్తూ వారి ముఖాల్లో ఆనందాన్ని నింపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.

**లబ్ధిదారులతో ముఖాముఖి.. సమస్యల పరిష్కారం**

పింఛన్ల పంపిణీ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు లబ్ధిదారుల ఇళ్ల వద్ద కూర్చుని వారితో ఆత్మీయంగా మాట్లాడారు. వారి యోగక్షేమాలను, స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి ఇంకా ఎవరికైనా సాంకేతిక కారణాల వల్ల పింఛన్ అందకపోతే, వెంటనే సచివాలయ అధికారులతో మాట్లాడి సమస్యను అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తమకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, మొదటి తారీఖు ఉదయాన్నే ఇంటి వద్దకే వచ్చి పెరిగిన పింఛన్ మొత్తాన్ని అందజేస్తున్నందుకు లబ్ధిదారులు ప్రభుత్వంపై, ప్రజా ప్రతినిధులపై హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిడిఓ ఈశ్వరరావు, కూటమి నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు రౌతు శ్రీనివాసరావు, లంక శ్యామలరావు, కోరాడ వెంకటరమణ, గొర్లె శ్రీహరి, మీసాల గిరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

### ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన



ఆమదాలవలస, జూలై 1 (ప్రభాతవార్త) :

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. బుధవారం పొందూరు మండలం పెనుబర్తి గ్రామంలోఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇంటింటికి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని, అర్హులందరికీ న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు, విడో మహిళలకి అనేక వర్గాలకు ప్రభుత్వం చేయూతనిస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం అన్ని వేలలు అండగా ఉంటుందని, ఎవరు నిరాశ చెందవద్దని ఎమ్మెల్యే రవికుమార్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మరుసటి రోజు నుండే వృద్ధులకి నాలుగు వేలు, వికలాంగులకు రూ. 6 వేలు, శాశ్వత వికలాంగులకు రూ.15 వేలు రూపాయలు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. కూటమి ప్రభుత్వ సంక్షేమమే లక్ష్యంగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు ప్రయోజనాలు చేరేలా పని చేస్తుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, వికలాంగులకు,ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం



కంచిలి, జూలై 1, ప్రభాతవార్త:

కంచిలి మండలం నందు ఏపీటీఎఫ్ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సమాఖ్య అధ్వర్యంలో బూరగాం, మఠంసరియా పల్లి డోలగోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న విద్య ఉపాధ్యాయుల ప్రాథమిక హక్కులు కొత్త సిలబస్ తదితర విషయాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా మన మండలంలో అన్ని ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం జరుగుతున్నాయి. డిజి పురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ కాంతం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ ఏపీటీఎఫ్ మండల బాధ్యులు రె?ల కామరాజు, కోరాడ షణ్ముఖారావు బుడ్డెపు కామేష్ రెడ్డి ,బమ్మిడి శ్రీరామూర్తి, నయన్ కుమార్ పండా, త్రిపాఠి, ఈశ్వరరావు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎద జల్లితే రైతులకు అదనపు ఆదాయం

### - టెక్కలి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు జగన్మోహన్ రావు



కోటబొమ్మాళి, జూలై 1, ప్రభాతవార్త :

రైతులు ఎప్పుడు జల్లే వరి ఎద పద్దతితో కాకుండా సీడ్ కం ఫెరిలైజర్ డ్రిల్ పరికరంతో వరి విత్తనాలు వేయడం వల్ల రైతుకు తక్కువ ఖర్చుతో అధనపు ఆదాయ ం వస్తుందని టెక్కలి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కె. జగన్మోహన్ రావు అన్నారు. ఆయన బుధవారం మండలంలోగల నీలంపేట గ్రామంలో రైతులు రొక్కం కళ్యాణిసాగరు, రొక్కం నరసింహారావులకు చెందిన సుమారు ఐదు ఎకరాల పొలంలో ఎంటియు 12.24 వరి రకం విత్తనాలను సీడ్ కం ఫైరిలైజర్ పరికరంతో వరి విత్తనాలు వేశారు. మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు, వ్యవసాయ సహాయకులు అప్పన్న, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభివృద్ధికి మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ చేయూత

సంతబొమ్మాళి, జూలై 1 ప్రభాతవార్త :



విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, వారి విద్యాభివృద్ధికి అవసరమైన వనరులను సమకూర్చడమే మన బాధ్యత అని మనబడి అసోసియేషన్ వ్యవస్థాపకుడు సకలాభక్తుల కృష్ణంరాజు బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వల్లేవలసలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ప్రతి విద్యార్థికి విద్యాసామగ్రిని కొనుగోలుకు గాను 200 రూపాయల నగదును ఆయన అందించారు. ఆర్థిక ఇబ్బందితో ఏ విద్యార్థి యొక్క చదువు కూడా ఆగిపోకూడదని తెలిపారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాధ్యతగా తీసుకొని విద్యార్థులు పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటాలని సూచించారు. ప్రతి తరగతిలో మొదటి మరియు రెండవ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి సూరిబాబు మాస్టర్, ఆర్థిక కార్యదర్శి ఇప్పిలి అప్పన్న,సహాధ్యక్షులు జగదీష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు మాస్టర్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్‌లో 5 భారతీయ వంటలు!

భారతీయ వంటకాలు అంటే ప్రపంచ వ్యాప్తంగా గుర్తొచ్చేవి వాటి అద్భుతమైన రుచి, ఘుమఘుమలాడే సుగంధ ద్రవ్యాల మేళవింపు. అయితే, మన వంటకాలు కేవలం రుచిలోనే కాదు, వాటి భారీ పరిమాణంతోనూ చరిత్ర సృష్టించాయి. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో స్థానం సంపాదించి, భారతీయ పాకశాస్త్ర నైపుణ్యాన్ని, సామూహిక స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పాయి. అలా గిన్నిస్ బుక్‌కెక్కిన 5 భారతీయ వంటకాల ప్రత్యేకతలు ఏమిటో చూద్దాం. అలా గిన్నిస్ బుక్‌కెక్కిన 5 భారతీయ వంటకాలు:



**భారీ పరిమాణంలో బిర్యానీ తయారీతో రికార్డు:** బిర్యానీ ప్రియులకు ఇదొక పండగలాంటి వార్త. 2008లో న్యూఢిల్లీలో ఏకంగా 14.06 టన్నుల (14,060 కిలోలు) బిర్యానీని తయారు చేసి ప్రపంచ రికార్డు నెలకొల్పారు. వేల కిలోల బియ్యం, మాంసం, నెయ్యి, సుగంధ ద్రవ్యాలను ఉపయోగించి, ఎందరో చెఫ్‌లు కలిసి ఈ బృహత్కార్యాన్ని పూర్తిచేశారు. బిర్యానీకి ప్రత్యేకత ను తెచ్చిపెట్టే పొరల విధానాన్ని, అసలైన రుచిని ఇంత భారీ పరిమాణం లోనూ చెక్కుచెదరకుండా నిలబెట్టడం వారి నైపుణ్యానికి నిదర్శనంగా నిలిచింది.



**918 కిలోల కిచిడీ వడ్డన:** పౌష్టికాహారంగా, సులభంగా జీర్ణమయ్యే వంటకంగా కిచిడీకి మంచి పేరుంది. ఈ సాధారణ వంటకం కూడా గిన్నిస్ రికార్డుల్లో చోటు దక్కించుకుంది. 2017లో న్యూఢిల్లీలో జరిగిన 'వరల్డ్ ఫుడ్ ఇండియా' కార్యక్రమంలో ప్రముఖ చెఫ్ సంజీవ్ కపూర్ నేతృత్వంలో సుమారు 50 మంది చెఫ్‌ల బృందం 918 కిలోల కిచిడీని వండి వడ్డించారు. రికార్డు నెలకొల్పిన తర్వాత, ఈ కిచిడీని పలు స్వచ్ఛంద సంస్థలకు పంచిపెట్టడం విశేషం. ఇది ఆహారం యొక్క పోషక విలువలతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తుచేసింది.



**29 టన్నుల తాపేశ్వరం లడ్డూ:** తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలిచిన రికార్డు ఇది. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా, తాపేశ్వరం గ్రామానికి చెందిన మిఠాయి తయారీదారు పీవీవీఎస్ మల్లిఖార్జున రావు (మల్లిక్) ఈ అద్భుతాన్ని సృష్టించారు. 2016లో ఏకంగా 29,465 కిలోల బరువున్న భారీ బూందీ లడ్డూను తయారు చేసి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. శనగపిండి, పంచదార, నెయ్యి, జీడిపప్పు, యాలకుల వంటి సంప్రదాయ దినుసులతో ఈ మహా లడ్డూను రూపొందించారు. పండుగలకు ప్రత్యేకంగా నిలిచే లడ్డూ, ఈ రికార్డుతో ప్రపంచవ్యాప్తంగా వార్తల్లో నిలిచింది.



**54 అడుగుల పొడవైన దోశ:** హైదరాబాద్ నగరం కూడా ఈ జాబితాలో తనదైన ముద్ర వేసింది. 2014లో ఇక్కడి 29 మంది చెఫ్‌ల బృందం కలిసి 16.68 మీటర్ల (సుమారు 54 అడుగుల 8 అంగుళాలు) పొడవైన దోశను తయారు చేసి రికార్డు సృష్టించింది. ఇంత పొడవున్న దోశను తయారుచేయడంలో చెఫ్‌ల మధ్య సమన్వయం, కచ్చితమైన సమయపాలన కీలకంగా నిలిచాయి. ముఖ్యంగా, దోశకు ఉండాల్సిన కాగితంలాంటి పల్చదనం, కరకరలాడే స్వభావాన్ని చివరి వరకు కాపాడటం ఒక పెద్ద సవాలు. ఈ ఘనత సాధించి వారు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.



**145 కిలోల చపాతీ :** భారతీయుల దైనందిన ఆహారంలో భాగమైన చపాతీ కూడా గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించింది. 2012లో గుజరాత్‌లోని జామ్ నగర్‌లో దగడూ సేఠ్ గణపతి మహోత్సవం సందర్భంగా 145 కిలోల బరువున్న అతిపెద్ద చపాతీని తయారు చేశారు. దీనికోసం ప్రత్యేకంగా 33 మీటర్ల కొలతలతో ఒక లోహపు పెనాన్ని తయారుచేశారు. డజన్ల కొద్దీ వాలంటీర్లు కలిసి పిండిని రుద్దడం, చపాతీని తిప్పడం, కాల్చడం వంటి పనుల్లో పాలుపంచు కున్నారు. ఇది ఒక సాధారణ వంటకాన్ని సామూహిక ప్రయత్నంతో అద్భుతంగా ఎలా మార్చవచ్చో తెలియజేసింది. ◻

# వ్యథ మీ స్వభావమే కలలకు కారణం !



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న** :నేను నెలకు ఒకటి రెండు సార్లు నిద్రలో కలవరించడం జరుగుతోంది. ఎవరో నా గొంతు నొక్కడానికి ప్రయత్నిస్తున్నట్టు అనిపించి గట్టిగా అరుస్తున్నాను. మా వారు లేచి నన్ను నిద్ర లేపి మంచినీరు ఇచ్చి పడుకో పెడుతున్నారు. నాది మెతక స్వభావం. చిన్నప్పటి నుంచి కొంత భయపడే తత్వం ఉంది. శుచి, శుభ్రత పాటిస్తాను. నా వయస్సు 60 సంవత్సరాలు. పదేళ్లుగా మోస్తరు రక్తపోటు ఉంది. అది కూడా నియంత్రణలో ఉంది. ఇతర ఆరోగ్య సమస్యలు లేవు. నాకు మొబైల్ అలవాటు లేదు. టీవీలో పాత సినిమాలు చూస్తాను. ప్రశాంతమైన పాటలు వింటాను. రోజూ అరగంట వాకింగ్ చేస్తాను. నా సమస్యకు కారణాలు, పరిష్కార మార్గాలు సూచించండి. - ఒక సోదరి, నెల్లూరు



**జవాబు :** అమ్మా, మీరు వివరించిన లక్షణాలను బట్టి చూస్తే మీ సమస్యకు ప్రధాన కారణం శారీరక అనారోగ్యం కంటే మీ వ్యక్తిత్వ స్వభావం, అంతర్గత భయ స్పందనలు ఎక్కువగా కారణమై ఉండవచ్చని అనిపిస్తోంది. మీరు చెప్పినట్లు నిద్రలో ఎవరో గొంతు నొక్కుతున్నట్టు అనిపించడం, ఒక్కసారిగా భయంతో అరవడం, కుటుంబ సభ్యులు లేపిన తర్వాత మళ్లీ సాధారణ స్థితికి రావడం వంటి లక్షణాలు కొందరిలో కనిపించే నిద్ర సంబంధిత భయ ప్రతిచర్యలకు సంకేతాలు కావచ్చు. చిన్నప్పటి నుంచి భయపడే తత్వం, మెతక స్వభావం, శుచి శుభ్రత, క్రమశిక్షణకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం వంటి లక్షణాలు ఉన్న వ్యక్తుల్లో మనసు, మెదడు సాధారణంగా ఎక్కువ అప్రమత్తంగా పనిచేస్తుంటాయి. పగటిపూట బయటకు కనిపించని చిన్న ఆందోళనలు కూడా రాత్రి నిద్రలో భయకలల రూపంలో బయటపడవచ్చు. కొంతమంది ప్రతి విషయాన్ని చాలా బాధ్యతగా తీసుకుంటారు. బయటకు ప్రశాంతంగా కనిపించినా, లోపల చిన్న ఒత్తిడులను కూడా ఎక్కువగా మనసులో ఉంచుకుంటారు. అలాంటి ఒత్తిడులు నిద్ర సమయంలో కలల రూపంలో వ్యక్తమవుతుంటాయి. అలాగే 60 సంవత్సరాల తర్వాత సహజంగానే నిద్ర విధానంలో మార్పులు వస్తాయి. గాఢనిద్ర కొంత తగ్గుతుంది. చిన్న శబ్దం, చిన్న భావోద్వేగం కూడా మెదడును త్వరగా ఉత్తేజితం చేయవచ్చు. అందువల్ల భయంతో కూడిన కలలు మరింత స్పష్టంగా అనిపించే అవకాశం ఉంటుంది.మీరు చెప్పిన వివరాల ప్రకారం ఇది తీవ్రమైన మానసిక సమస్య లేదా పెద్ద న్యూరాలజికల్ సమస్యలా అనిపించడం లేదు. ముఖ్యంగా మీ రోజువారీ అలవాట్లు చాలా ఆరోగ్యకరంగా ఉన్నాయి.మీరు ప్రస్తుతం చేస్తున్న వాకింగ్ కొనసాగించండి. రాత్రి భోజనం తేలికగా తీసుకోండి. పడుకునే ముందు కనీసం అరగంట ముందే టీవీ చూడడం ఆపేయండి. గోరువెచ్చని నీటితో ముఖం, కాళ్లు కడుక్కోవడం మంచిది. మనసును ప్రశాంతంగా ఉంచేందుకు ప్రతిరోజూ 10 నిమిషాలు ప్రాణాయామం లేదా ధ్యానం చేయండి. అవసరమైతే ఒకసారి సైకాలజిస్ట్‌ను కలిసి భయం, ఆందోళన, ఒత్తిడి నియంత్రణపై సలహాలు తీసుకోవచ్చు. ఆత్మ విశ్వాసం, సానుకూల దృక్పథం పెంచుకోవడం మంచిది. ◻

# హెయిర్ స్పా ఇంట్లో సులువే !

**చెలి చిట్కా**



దుస్తులు ఖరీదుకన్నా వాటి వెరైటీ అవి సరిగా సరిపోయినట్లు వున్నాయో లేదో అనేదానిమీద మీ అందం ఆకర్షణ ఆధారపడు తుంది.

కారణాలేవైనా కానీ... కొన్నిసార్లు జుట్టు నిర్జీవంగా కనిపిస్తుంది. జిడ్డు కారడం, చిట్లడం, పొడారడం, చుండ్రు... ఇతరత్రా బోలెడు సమస్యలు కనిపిస్తున్నాయి. ఇలాంటప్పుడు హెయిర్ స్పా చక్కని పరిష్కారం. కానీ, అది ఖరీదైన వ్యవహారం కదా! ఏం పరవాలేదు ఇంట్లోనూ సులువుగా ఈ రొటీన్ పాటించొచ్చు. అదెలాగంటే... ◻ ముందుగా జుట్టుని గాఢత తక్కువగా, సల్ఫేట్ లేని షాంపూతో శుభ్రం చేయండి. ఆపై ఆరనిచ్చి గోరువెచ్చని నువ్వుల నూనె పట్టించి బాగా మర్దన చేయండి. కనీసం 15 నిమిషాలైనా ఇలా చేయండి. ◻ ఆ తర్వాత కనీసం అరగంటైనా అలానే వదిలేయాలి. తర్వాత ఇంట్లో హెయిర్ స్టీమర్ ఉంటే సరేసరి. లేదంటే వేడినీళ్లలో ముంచి తీసిన టవల్ చుట్టండి. ఆవిరి పడుతుంది. కుదుళ్లు శుభ్రపడ తాయి. ◻ అవకాడో తీసుకుని మెత్తగా చేయండి. దీనికి కాస్త పెరుగు, కోడిగుడ్డులోని తెల్ల సొన చేర్చి బాగా గిలకొట్టాలి. దాన్ని తలకు పూతలా వేయాలి. గంట తర్వాత మరోసారి తలస్నానం చేయండి చివరగా .◻. కండిషనర్ రాసుకోవడం మర్చిపోవద్దు. ఈ క్రమం జుట్టుని రాలకుండా చేయడమే కాదు... బలంగానూ మారుస్తుంది. కాంతిమంతంగా మెరిసేలా చేస్తుంది.

# సత్యనారాయణ స్వామి

వర్దే అనే భక్తుడు సత్యనారాయణ పూజను చేసుకుంటాను అనుమతి ఇవ్వమన సాయిని అర్థించాడు. సాయి సరే అన్నాడు. వర్దే చాలా గడుసు పిండం. వర్దే నా దగ్గర డబ్బు లేదు ఇవ్వమని సాయినే అడిగాడు. సాయి బాబా వద్ద ఆ సమయంలో డబ్బు లేదు. సాయిబాబా అప్పుడు శ్యామరావ్ జయకర్ ను చూపారు. అతడు ద్వారకామాయి సభామండపంలో కూర్చుని ఉన్నాడు. జయకర్ అనేకసార్లు సాయి సన్నిధిలో చూచాడు వర్దేను. అంతే గాని ఎట్టి పరిచయం లేదు ఆయనకు. వర్దే సరాసరి జయకర్ వద్దకు వచ్చి తాను సత్యనారాయణ పూజ చేసుకోవటానికి డబ్బును జయకర్ వద్ద నుండి తీసుకోమన్నారు సాయి అన్నాడు. డబ్బు ఎంతకావాలని అడిగాడు జయకర్ రెండు రూపాయల అయిదు అణాలు అవుతుందని వర్దే చెప్పాడు. జయకర్ జేబుల్లో ఉన్న డబ్బంతా తీసి లెక్కించాడు. సరిగ్గా రెండు రూపాయల అయిదు అణాలు మాత్రమే ఉన్నాయి. ఇది సాయినాథుని చమత్కార మని భావించాడు జయకర్. ఆ డబ్బును వర్దేకు ఇచ్చాడు. పూజలకు కావలసిన సరంజామా తెచ్చాడు వర్దే. వర్దే గడుసరి భక్తుడు. సాయిబాబానే సత్యనారాయణునిగా భావించి పూజ చేసుకుంటానన్నాడు వర్దే. ◻

# వీటితో అలర్జీనా?



ఆడ వాళ్లకు, నగలకు అవినా భావ సంబంధం ఉంటుంది. అయితే వీటిని ఎంత ఇష్టంగా ధరించినా.. వీటి తయారీలో వాడే కొన్ని లోహాలు కొన్ని చర్మతత్వాలకు సరిపడవు.

**ముఖ్యంగా ఆర్టిఫిషి ఆడవాళ్లకు నగలకు అవినాభావ సంబంధం ఉంటుంది.** అయితే వీటిని ఎంత ఇష్టంగా ధరించినా వీటి తయారీలో వాడే కొన్ని లోహాలు కొంతమంది చర్మతత్వా లకు సరిపడవు ముఖ్యంగా ఆర్టిఫిషియల్ నగల విషయంలో ఈ సమస్య ఎక్కువగా తలెత్తుతుంటుంది. ఫలితంగా చర్మం పై ఎర్రటి దద్దుర్లు, దురద, మంట.. వంటి సమస్య లొస్తాయి. మరి, వీటి మంచి విముక్తి పొందడమెలాగో తెలుసుకుందాం ..

- ఆర్టిఫిషియల్ నగల తయారీలో నికెల్ లోహాన్ని వాడుతుంటారు. చాలామందిలో అలర్జీ రావడానికి ఇదే ముఖ్య కారణమంటున్నారు నిపుణులు. ముఖ్యంగా సున్నితమైన చర్మతత్వం ఉన్న వారిలో దీని కారణంగా దురద, దద్దుర్లు, ఎరుపెక్కడం.. వంటి సమస్యలొస్తాయంటున్నారు. అలాంటి వారికే ఈ చిట్కాలు మేలు వస్తుంది.
- నగల అలర్జీ ఉన్న వారు వాటిని ధరించే ముందు మాయిశ్చరైజర్, పౌడర్, క్యాలమైన్ లోషన్స్, వంటివి రాసుకోవాలి. ఇవి చర్మానికి కవచంలా పనిచేసి ఆయా లోహాల ప్రభావం చర్మంపై పడకుండా చేస్తుంది.
- అవుటిఫిట్ ఏదైనా.. కొంతమంది మెడ దగ్గరగా ఉండే చోకర్.. వంటి బిగుతుగా ఉంటే జ్యుయలరీని ఎంచుకుంటారు. దీనివల్ల గాలి ఆడక కూడా అలర్జీ వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే చాలా వరకు వదులుగా ఉండే నెక్‌పీస్‌లు, లాంగ్ చెయిన్స్,. ఎంపిక ఎంచుకోవాలి.
- ధరించే ముందు ట్రాన్స్‌పరెంట్ నెయిల్ పాలిష్‌ను నగలపై ఓ కోటింగ్ వేసి.. ఆపై వేసుకోవడం మంచిది. ఇది నగల్లోని లోహాల ప్రభావం చర్మంపై పడకుండా కాపాడుతుంది.
- ఆర్టిఫిషియల్ నగలే కదా అని వీటి విష యంలో చాలామంది శ్రద్ధ తీసుకోరు. తడిసినా, చెమట పట్టినా.. అలాగే వాటిని బాక్సుల్లో భద్రపరు స్తుంటారు. ఆ తడిదనం వల్ల నగల నాణ్యత, దెబ్బతింటుంది.


# తెర

# 'హ్యాంగ్‌మెన్' .. ట్రైలర్ లాంచ్



అజయ్ మైసూర్ ప్రొడక్షన్స్, క్లోరో ఫిల్మ్ బ్యానర్ల మీద బ్రహ్మాజీ ప్రధాన పాత్రలో విహాన్ తెరకెక్కించిన చిత్రం 'హ్యాంగ్‌మెన్'. వి. శ్రీకాంత్, అజయ్ మైసూర్, వి. హెచ్. రావు నిర్మించిన ఈ మూవీకి కమ్రాన్ సంగీతాన్ని అందించారు.ఈ సినిమాకి ఉదయ్ గుర్రాల కెమెరామెన్‌గా, ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేశారు. ఈ మూవీ జూలై 3 నుంచి సన్ నెక్స్ట్‌లో స్ట్రీమింగ్ కాబోతోంది. బ్రహ్మానందం మాట్లాడుతూ .హ్యాంగ్‌మెన్ అనే టైటిల్ చూసి ఈ ఈవెంట్‌కు రావాలని నిర్ణయించుకున్నాను. దీన్ని ఎలాంటి ఉద్యోగం అనాలో కూడా నాకు తెలీడం లేదు. ఉరి తీసే వ్యక్తి జీవన విధానం ఎలా ఉంటుంది? అని అనుకుంటూ ఉంటాను. అతని మానసిక వ్యథ ఎలా ఉంటుంది? అనే దాన్ని విహాన్ చక్కగా పట్టుకున్నాడు. అద్దంకి దయాకర్ మాట్లాడుతూ .. హ్యాంగ్‌మెన్ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. నేను తీసిన ఇండియా ఫైల్స్ ఐదు భాషల్లో రాబోతోంది. నందినీ రెడ్డి మాట్లాడుతూ .. 'హ్యాంగ్‌మెన్'హ్యాంగ్‌మెన్' ట్రైలర్ నాకు చాలా నచ్చింది. అందుకే ఈ రోజు ఇక్కడకు ఇలా వచ్చాను. ఇలాంటి సబ్జెక్ట్‌ని ఒప్పుకున్న నిర్మాత అజయ్‌కి హ్యాట్సాఫ్. విహాన్ గొప్ప దర్శకుడిగా పేరు తెచ్చుకోబోతోన్నారు. బ్రహ్మాజీ మాట్లాడుతూ .. 'హ్యాంగ్‌మెన్' మా కోసం వచ్చిన బ్రహ్మానందం గారికి, నందినీ రెడ్డి గారికి థాంక్స్. ఇలాంటి కథకు నన్ను అనుకున్న విహాన్‌కి ఎప్పుడూ రుణ పడి ఉంటాను. మేం కష్టాలు పడుతున్న టైంలో అజయ్ మాకోసం వచ్చారు. సినిమా పట్ల ఆయనకున్న అభిరుచికి హ్యాట్సాఫ్. అజయ్ మైసూర్ మాట్లాడుతూ ..'హ్యాంగ్‌మెన్' కథ నాకు చాలా నచ్చింది. గంటగంటకి మన దేశంలో క్రైమ్ పెరుగుతూనే ఉంటోంది. విహాన్ మేకింగ్ చూసి అందరూ ఆశ్చర్యపోతారు. విహాన్ మాట్లాడుతూ .'హ్యాంగ్‌మెన్'లోని ఎలిమెంట్స్ చాలా హార్డ్ హిట్టింగ్‌గా ఉంటాయి. మనం చేసే ఉద్యోగాల్లా హ్యాంగ్‌మెన్ జాబ్ ఉండదు

# 'రావు బహదూర్' తో నా కల నెరవేరింది : సత్యదేవ్



**'రావు బహదూర్'పై మీ టీమ్ అందరూ చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు... కారణం?**
సినిమా చూసిన తర్వాత వచ్చిన నమ్మకం ఇది. మేము సినిమా మొదలుపెట్టినప్పుడు "మునుపెన్నడూ చూడని విధంగా తెలుగు సినిమా" అనే ట్యాగ్‌లైన్‌ను అనుకున్నాము. మహేష్ బాబు గారు ఈ సినిమా చూసిన తర్వాత కూడా అదే ట్యాగ్‌లైన్ చెప్పారు.

**రావు బహదూర్ జానర్ ఏమిటి?**
ఇది కంప్లీట్ సైకాలజికల్ డ్రామా. మ్యాజికల్ రియలిజం, డార్క్ కామెడీ సబ్‌జానర్స్‌గా ఉంటాయి. ఏదైనా మెటాఫర్‌ను విజువల్‌గా చేసి చూపించడం మ్యాజికల్ రియలిజం. కాకపోతే, కొన్నిసార్లు ఇది హారర్‌లా అనిపించవచ్చు.

**ఇది మీ కెరీర్‌లో మోస్ట్ ఛాలెంజింగ్ క్యారెక్టర్ కదా?**
అవును. మొన్నటి వరకు నా కెరీర్‌లో 'జ్యోతిలక్ష్మి ౖ'కి ముందు, తర్వాత అని చూసుకునేవాడిని. ఇప్పుడు 'రావు బహదూర్'కి ముందు, రావు బహదూర్‌కి తర్వాత అన్నట్టుగా చూస్తారని నమ్ముతున్నాను.

**రావు బహదూర్‌లో రామప్ప క్యారెక్టర్‌కు ఉన్న రిఫరెన్స్ ఏంటి?**
నిజానికి రావు బహదూర్‌లో రామప్ప క్యారెక్టర్‌కు ఎలాంటి రిఫరెన్స్ లేదు. రామప్ప వెరీ మ్యాడ్ క్యారెక్టర్. ఈ సినిమా చూసిన తర్వాత రామప్పలా చేయాలి అని ఒక రిఫరెన్స్ పాయింట్ ఏర్పడుతుంది.

**ఇది ఏ టైం పీరియడ్ సినిమా?**
1960-99 మధ్య జరిగే కథ. ఇందులో కథానాయకుడు దేశసంచారి. తను అలా సంచారం చేస్తూ మళ్లీ తన ప్యాలెస్ భువనాలయంకి వచ్చినప్పుడు ఎలాంటి సంఘటనలు చోటుచేసుకుంటాయనేది ఆసక్తికరం.

**ఇందులో యాక్షన్ సీక్వెన్స్ ఉన్నాయా?**
యాక్షన్ సీక్వెన్స్‌లు లేవు గానీ, యాక్టింగ్ సీక్వెన్స్‌లు ఉన్నాయి. ఒక పాట కంప్లీట్‌గా రోప్‌పై ఉంటుంది. ఇందులో రిలీజ్ అయిన వాటితో పాటు ఇంకా మూడు పాటలు ఉన్నాయి. అందులో రెండు డాన్స్ నంబర్స్. నా కెరీర్ లో ఫస్ట్ టైం ఇంతాలా డ్యాన్స్ చేసిన సినిమా ఇదే. ఈ సినిమా కోసం సాల్సా కూడా నేర్చుకున్నాను.

**మహేష్ బాబు సినిమా చూసి ఎలాంటి ఫీడ్‌బ్యాక్ ఇచ్చారు?**
మహేష్ బాబు , నమ్రత గారు కలిసి ఈ సినిమా చూశారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ సినిమా గురించి మాట్లాడారు.

**రావు బహదూర్ ప్రేక్షకులకు ఎలాంటి ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది?**
ఇది ఒక డిఫరెంట్ విజువల్ స్పెక్టాకిల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా. ప్రేక్షకుడు పెట్టే టికెట్‌కు పూర్తి విలువ ఇచ్చే సినిమా.

# 'సమ్మర్ హాలిడేస్' 'క్రష్..' సాంగ్ లాంచ్



కథా బలమున్న చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్‌గా, డిస్ట్రిబ్యూటర్‌గా పేరు తెచ్చుకున్నారు ధీరజ్ మొగిలి నేని. ఆయన తన ధీరజ్ మొగిలి నేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై 'సమ్మర్ హాలిడేస్' అనే చిల్డ్రన్ మూవీని త్వరలో ప్రేక్షకుల ముం దుకు తీసుకొస్తున్నారు. 'సమ్మర్ హాలిడేస్'. ఈ చిత్రంలో మాస్టర్ రోహన్, మాస్టర్ అరుణ్, బేబి ఖుషి కీలక పాత్రల్లో నటిస్తు న్నారు. త్వరలోనే 'సమ్మర్ హాలిడేస్' సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ చిత్రం నుంచి క్రష్ సాంగ్‌ను హీరో ఆనంద్ దేవరకొండ, డైరెక్టర్ ఆదిత్య హాసన్, ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ చేతుల మీదుగా హైదరాబాద్ లో లాంఛ్ చేశారు. రైటర్ కొండల్ రావు మాట్లాడుతూ 'సమ్మర్ హాలిడేస్' సినిమాకు ఆర్నెళ్లు వర్క్ చేశాం. ఆ ఆరు నెలలు ఎలా గడిచిపోయాయో తెలియదు. అంత హ్యాపీగా టీమ్ అంతా ఈ మూవీకి పనిచేశాం. రీసెంట్‌గా టీజర్ రిలీజై హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చు కుంది. లిరిసిస్ట్ కిట్టూ విస్సాప్రగడ మాట్లాడుతూ ఈ సినిమాకు మేమంతా ఎంజాయ్ చేస్తూ వర్క్ చేశాం. కొరియోగ్రాఫర్ లక్ష్మణ్ మాట్లాడుతూ 'సమ్మర్ హాలిడేస్' కథను డైరెక్టర్ శ్రీకర్ చెప్పినప్పుడు నాకు నా కథ గుర్తొచ్చింది. ప్రొడ్యూసరి గిరిబాబు వల్లభనేని మాట్లాడుతూ మా మూవీలో క్రష్ పాట చాలా బాగా వచ్చింది. సింగర్ అనురాగ్ కులకర్ణి మాట్లాడుతూ క్రష్ పాట పాడేప్పుడు పీచు మిఠాయి దగ్గర నుంచి నా బాల్యంలోని అనుభవాలు గుర్తొచ్చాయి. ఈ పాటలో దేవుడు కూడా కోరే వరం బాల్యం అనే లైన్ అద్భుతంగా రాశారు కిట్టు. మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి మాట్లా డుతూ మా మూవీ సాంగ్ లాంఛ్ చేసేందుకు వచ్చిన ఆనంద్, ఎస్ కేఎన్, ఆదిత్య హాసన్ కు థ్యాంక్స్. డైరెక్టర్ శ్రీకర్ మాట్లాడుతూ మా టీమ్ అంతా కలిసి ఈ పాటను అందంగా డిజైన్ చేశాం. ఒకప్పుడు ఇళయరాజా, మణిశర్మ లా ఇప్పుడు సింజిత్ ఎరా సాగుతోంది. లిటిల్ హార్ట్స్ మూవీతో బ్యూటిఫుల్ మెమొరీస్ ఇచ్చాడు. ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ శ్రీకర్ ఈ కథ చెప్పినప్పుడు చాలా హ్యాపీగా ఫీలయ్యా. ఒక మంచి మూవీ చేశామని మీ అందరితో అనిపించుకుం టాం. సింజిత్ మ్యూజిక్ చేయకుంటే ఈ పాటలు ఇంత బాగా వచ్చేవి కావేమో.మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి మాట్లాడుతూ మా మూవీ సాంగ్ లాంఛ్ చేసేందుకు వచ్చిన ఆనంద్, ఎస్ కేఎన్, ఆదిత్య హాసన్ కు థ్యాంక్స్. డైరెక్టర్ శ్రీకర్ మాట్లాడుతూ మా టీమ్ అంతా కలిసి ఈ పాటను అందంగా డిజైన్ చేశాం.

# ప్రారంభమైన 'నిమ్మకాయ.. నీకెందుకు భయం' చిత్రం



ఘనంగా ప్రారంభమైన 'నిమ్మకాయ.. నీకెందుకు భయం' చిత్రం ఆధునిక కాలంలోనూ మూఢనమ్మకాలను ఎండగట్టే ఉత్కంఠ రేపుతూ ఆసక్తికరంగా సాగే కథనంతో తెలుగు తెరపైకి ఓ సినిమా రాబోతుంది. రాజేష్ భూపతి, స్వప్నరాజ్, అబిత హీరో హీరోయిన్లుగా, ప్రముఖ నటుడు సుమన్, ఆమని ప్రధాన పాత్రల్లో, బి.వి.సి ఫిల్మ్స్ బ్యానర్‌పై, 'నిట్లు' సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న రోశిరెడ్డి పందిళ్లపల్లి దర్శకుడిగా . విభిన్న కథా చిత్రం 'నిమ్మకాయ.. నీకెందుకు భయం' ఘనంగా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి పీసీసీ జనరల్ సెక్రటరీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా క్లాప్ కొట్టారు. లయన్ వెంకట్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా, తొలి షాట్ కు టీఎఫ్‌సీసీ చైర్మన్ ప్రతాని రామకృష్ణ దర్శకత్వం వహించారు. పలువురు అతిథులు చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నటుడు సుమన్ మాట్లాడుతూ, "ఈ సినిమా కథలో హారర్, థ్రిల్లర్ అంశాలు ఎంతో ఆసక్తికరంగా ఉన్నాయి. కథ నాకు బాగా నచ్చింది. ఇందులో నటి ఆమనితో కలిసి నటించడం ఆనందంగా ఉంది. దర్శకుడు రోశిరెడ్డి పందిళ్లపల్లి మాట్లాడుతూ, "ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాం. 'నిమ్మకాయ' చుట్టూ ఉన్న అపోహలను కథాంశంగా తీసుకుని వినోదాత్మకంగా, ఆలోచింపజేసేలా సినిమాను తెరకెక్కిస్తున్నాం. హీరో రాజేష్ భూపతి మాట్లాడుతూ, "ఇది నాకు తొలి చిత్రం. నిమ్మకాయను ఇప్పటికీ చాలామంది మూఢనమ్మకాలతో అనుసంధానించి చూస్తుంటారు. అలాంటి అంశాలను కొత్త కోణంలో నిజాలను చూపించే ప్రయత్నం ఈ సినిమా. ప్రతి ఒక్కరికి నచ్చుతుంది. పీసీసీ జనరల్ సెక్రటరీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, "కలియుగ వెంకటేశ్వర స్వామి పాత్రతో ప్రేక్షకుల మన్ననలు పొందిన సుమన్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించడం విశేషం ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులతో పాటు సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని చిత్ర బృందాన్ని అభినందించారు.

# 'హైలెస్సో' శివాజీ పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్ రిలీజ్



సుడిగాలి సుధీర్‌గా అందరికీ సుపరిచితుడైన సుధీర్ ఆనంద్ హీరోగా ప్రసన్న కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న చిత్రం హైలెస్సో. వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఇది వారి బ్యానర్‌కు ప్రొడక్షన్ నంబర్ 1, సుధీర్ ఆనంద్‌కు హీరో గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో కోర్ట్ సినిమాలో తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకున్న శివాజీ లైలం బాబు అనే పవర్‌ఫుల్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. పోస్టర్‌లో నల్లటి దుస్తులు, పంచెకట్టుతో రాతి సింహాసనంపై కూర్చొని, చేతిలో సీసా పట్టుకుని శివాజీ కనిపించిన తీరు ఆయన పాత్రలోని పవర్ ని చూపిస్తోంది. ఈ సినిమాలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రముఖ కన్నడ నటి అక్షరగౌడ ఈ కీలక పాత్రలో కనిపించ నున్నారు. యంగ్ అండ్ టాలెంటెడ్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. అనుదీప్ దేవ్ సంగీతం అందించగా, సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. హై లెస్సో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది.

# ఏఐ ఫీచర్ ఫిల్మ్‌గా 'అంబ' S రివెంజ్'



తెలుగు సినీ పరిశ్రమలో తొలి పూర్తి స్థాయి AI మూవీ విడుదలకు సిద్ధమవుతూ ప్రచార పర్వం ప్రారంభం తెలుగు సినీ పరిశ్రమలో సాంకేతిక విప్లవానికి నాంది పలుకుతూ 'అంబ' S రివెంజ్ చిత్రం ముస్తాబవుతోంది. నక్క తోక ఫిలిమ్స్ బ్యానర్‌పై యోగేంద్ర పొట్లూరి, రాణి మాడిసన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, జయవర్ధన్ మడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి ఏఐ విజువల్ డిజైన్ డెవలప్‌మెంట్‌ను 'కాలై విజువల్ స్టూడియోస్' అందిస్తోంది. భారత ఇతిహాసమైన మహాభారతంలోని శక్తివంతమైన పాత్ర అంబ స్ఫూర్తితో ఈ చిత్రాన్ని రూపొంది స్తున్నారు. పురాణ గాథను ఆధునిక దృక్పథంతో, అత్యాధునిక ఏఐ సాంకేతికతను మేళవించి వినూత్నంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా నిర్మాత యోగేంద్ర పొట్లూరి, దర్శకుడు జయవర్ధన్ మడి మాట్లాడుతూ, తెలుగు సినిమాకు ఇది ఒక కొత్త ప్రయోగాత్మక అధ్యాయానికి నాంది అని తెలిపారు. టైటిల్ పోస్టర్ విడుదలతో చిత్రాన్ని ప్రేక్షకులకు పరిచయం చేసే తొలి అడుగు పడిందని, సినిమా విడుదలకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు.పురాణ ఇతివృత్తాన్ని అత్యాధునిక కృత్రిమ మేధ సాంకేతికతతో మేళవిస్తూ రూపొందుతున్న 'అంబ'S రివెంజ్' ఇప్పటికే సినీ అభిమానులు, పరిశ్రమ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

2vzm15:2vzm15.qxd 01-07-2026 23:44 Page 1



## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయ స్థలంపై వాస్తవాలు ప్రజలకు తెలియాలి : చిన్న శ్రీను

విజయనగరం, జూలై 1 ప్రభాతవార్త.:



విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)మాట్లాడుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నిర్మించబడిన ఈ స్థలం ప్రభుత్వ స్థలమేనని స్పష్టం చేశారు. ఈ స్థలాన్ని ప్రభుత్వం 33 సంవత్సరాల లీజు ప్రాతిపదికన పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం కేటాయించిందని, సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతులు, మున్సిపల్ కార్పొరేషన్ నుంచి నిర్మాణ అనుమతులు పొందిన అనంతరమే భవన నిర్మాణం చేపట్టి పూర్తి చేశామని వివరించారు.ఇటీవలి కాలంలో పార్టీ కార్యాలయ స్థలంపై కొన్ని వర్గాలు చేస్తున్న ప్రచారం ప్రజల్లో అనవసర అపోహలు కలిగించే ప్రయత్నమని అన్నారు. వాస్తవాలను ఇప్పటికే మీడియా ద్వారా వెల్లడించినప్పటికీ, మళ్లీ అదే అంశంపై అసత్య ప్రచారాలు చేయడం బాధ్యతాయుతమైన రాజకీయాలకు తగదని పేర్కొన్నారు.గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు పట్ల తమకు వ్యక్తిగతంగా ఎంతో గౌరవం ఉందని, అయితే ఆయన ప్రస్తావించిన అంశాలకు సంబంధించి వాస్తవాలను ప్రజలకు తెలియజేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. సర్వే నంబర్ 569లోని స్థలం ప్రభుత్వ రికార్డుల ప్రకారం ప్రభుత్వానిదేనని, ఆ స్థలంలోని హక్కులు పూర్తిగా ప్రభుత్వానికే చెందుతాయని స్పష్టం చేశారు.ఈ స్థలం కోసం పార్టీ దరఖాస్తు చేసిన అనంతరం, అప్పటి ప్రభుత్వం చట్టబద్ధమైన విధానంలో లీజుకు కేటాయించిందని, ఇందులో ఎలాంటి వ్యక్తిగత యాజమాన్యం లేదని వివరించారు. ఈ అంశంపై సందేహాలు ఉంటే సంబంధిత ప్రభుత్వ శాఖలు, అధికారిక రికార్డుల ఆధారంగా నిజానిజాలు తెలుసుకోవాలని సూచించారు.అలాగే రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు కూడా ప్రభుత్వం వద్ద ఉన్న పూర్తి వివరాలను ప్రజలకు పారదర్శకంగా తెలియజేయాలని కోరారు. మీడియా అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం ద్వారా ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ప్రశ్నించే హక్కు ఉందని, అదే సమయంలో చేసే ప్రతి ఆరోపణకు ఆధారాలు కూడా ఉండాలని చిన్న శ్రీను పేర్కొన్నారు. ప్రభుత్వ రికార్డులు, చట్టపరమైన పత్రాలు స్పష్టంగా ఉన్నప్పుడు ఆధారాలు లేకుండా తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రభుత్వం 33 సంవత్సరాల లీజుకు కేటాయించిన ప్రభుత్వస్థలంలోనే నిర్మించబడిందని, ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కె.వి సూర్యనారాయణ రాజుగా నెక్కల నాయుడు బాబు గారు, సిరిపురపు వెంకట జగన్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎల్ కోట ఎంపీపీ గేదెల శ్రీను పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుంచి జనసేన పునర్నిర్మాణం

### విజయనగరంలో భారీ సంఖ్యలో దరఖాస్తుల సమర్పణ

లిలివిజయనగరం: జూలై 1 ప్రభాతవార్త



జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అత్యంత పటిష్టమైన సంస్థాగత నిర్మాణంతో ముందుకు తీసుకెళ్లేందుకు పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన పునర్నిర్మాణ ప్రక్రియ విజయనగరంలో ఉత్సాహంగా సాగుతోంది. విజయనగరం పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని మెసానిక్ టెంపుల్‌లో నిర్వహించిన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ మూడో రోజు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పార్టీలో క్రియాశీలక బాధ్యతలు చేపట్టేందుకు విజయనగరం పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుండి జనసైనికులు, వీర మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ దరఖాస్తులను సమర్పించారు.ఈ సందర్భంగా పార్లమెంటరీ పరిశీలకులుగా నియమితులైన సుడా చైర్మన్ కోరికాన రవికుమార్, విజయనగరం సీనియర్ నాయకుడు గురాన అయ్యలు మీడియాతో మాట్లాడారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన సాధకులు, జనసైనికులు, వీర మహిళలను గుర్తించి వారికి తగిన శిక్షణ అందించి ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పనిచేసే నాయకత్వాన్ని తయారు చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వారు స్పష్టం చేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో బలమైన కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి కార్యకర్తకు శిక్షణ అందిస్తామని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో బంగారు పతకం

చీపురుపల్లి ,జూలై 1, ప్రభాతవార్త :



చీపురుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న వైగాల లావణ్య రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో ళి55 కేజీల విభాగం రిలో బంగారు పతకం పొందింది. ఈ మేరకు బుధవారం నాడు బంగారు పతకం సాధించిన విద్యార్థినిన కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ లలిత సిబ్బంది ప్రశంసించారు.. చిత్తూరులో జూన్ 27 ,28 ,29 తేదీల్లో జరిగిన ఏపీ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీ స్టేట్ అండర్ 23 మెన్ అండ్ ఉమెన్ కు సంబంధించి జాతీయస్థాయి ఎంపికలు జరిగాయి. లావణ్య కు బంగారు పతకం పొందడం పట్ల కళాశాల సిబ్బంది అభినందించారు. ఇదిలా ఉండగా ఢిల్లీలో జూలై 7, 8 తేదీలలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డా, సిహెచ్ లలిత ,వైస్ ప్రిన్సిపల్ ఎం రమేష్ కుమార్ , ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా, కే జ్వాలాముఖి, సీనియర్ అధ్యాపకులు పి మల్లేశ్వరరావు, అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది ,విద్యార్థిని, విద్యార్థులు అభినందించినట్లు కళాశాల అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ పి రామలక్ష్మి తదితరులు అభినందనలు తెలిపారు.

## అంగన్వాడీ సెంటర్లకు ఇండక్షన్ స్టవ్స్ అందజేసిన అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు రామ్మోహన్ రావు

బలిజిపేట, జూలై 1, ప్రభాతవార్త :



బలిజ పేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వెలుగు ఆఫీస్ లో బలిజిపేట మరియు సీతానగరం మండలం అంగన్వాడి వర్కర్స్ అందరికీ అరకు పార్లమెంటు ఉపాధ్యక్షులు మరియు మండల తెలుగుదేశం నాయకులు చేతుల మీదుగా ఇండక్షన్ స్టవ్స్, యూటోనెల్స్ పంట పాత్రలు మరియు బాలామృతం ప్లస్ పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ పి ఓ రాజ్యలక్ష్మి అంగన్వాడి సెంటర్ లో అందిస్తున్న సేవలు గురించి మరియు ఇండక్షన్ స్టవ్ ఏ విధంగా ఉపయోగించాలి అదేవిధంగా బాలామృతం ప్లస్ అనేది ఎవరైతే తక్కువ బరువుతో ఉంటారు ఎాూవీడమ్రూవీ పిల్లలకి ఒకరికి మూడు కేజీలు చొప్పున ఇవ్వటం జరిగింది. ఈ బాలామృతం ప్లస్ ని ఏ విధంగా ఉపయోగించాలి అనేది విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ టాటా ట్రస్ట్ ప్రోగ్రాం అసోసియేట్ పి జగన్మోహన్రావు వివరించారు. సూపర్వైజర్ సులేఖ పి ఎం ఎం వీ వై మరియు గర్భిణీలకు బాలింతలకు ఏడు నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు, మూడు నుంచి ఆరు సంవత్సరాలు పిల్లలకు ఇస్తున్నటువంటి రేషన్ గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి టిడిపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కెమిస్ట్రీలో భోదించుటకు మహిళా అభ్యర్థులు కావలెను

శృంగవరపుకోట,జూలై1,ప్రభాతవార్త :

మండలంలోని తాటిపూడి ఏపీ ఆర్జేసీ మహిళ జూనియర్ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపదికన (గెస్ట్ఫాకల్టీ)నియమించుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శారదాబాయి చౌదరి తెలిపారు.అభ్యర్థులు కెమిస్ట్రీ సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ కలిగి 50శాతం మార్కులు మించి కలిగి సాధించి ఉన్నవారు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.దరఖాస్తులను 06-07-26 సాయంత్రం నాలుగు గంటల్లోగా కళాశాల కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.ఇంకా వివరాలు కోసం 8712625071 మొబైల్ కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ శారదాబాయి తెలిపారు.

## గెలుపే లక్ష్యంగా జనసేన

### మండల జనసేన అధ్యక్షుడు గొర్రె జగదీష్

పాచిపెంట, ప్రభాత వార్త :

జనసేన పార్టీకి మంచి ఆదరణ ఉందని వచ్చే సంస్థగా ఎన్నికల్లో జనసేన గెలుపే ధ్యేయంగా జనసైనికులు పనిచేయాలని మండల జనసేన అధ్యక్షులు గొర్ల జగదీశ్వరరావు అన్నారు. మండలంలో మంగళవారం పెద్ద గడ్డ జలాశయం వద్ద ఆత్మీయ కలియక సమావేశ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు సమైక్యంగా స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా నడుం బిగించాలని జన సైనికులకు భరోసా ఇచ్చారు. కూటమిలో భాగంగా మన అధినేత అడుగుజాడల్లో జన సైని కులంతా నడుచుకోవాలని ప్రజల శ్రేయస్సు మన అధినేత పవన్ కళ్యాణ్ ధ్యేయమని దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయవలసిన బాధ్యత జన సైనికులపై ఉందని ఆయన అన్నారు. జనసైని కులు అంతా ఒకే తాటిపై నడుస్తుందని అన్నారు. ప్రతిఒక్క కార్యకర్త చిన్న చిన్న విభేదాలకు పోకుండా సమైక్యంగా పనిచేసే కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రతి ఒక్క జనసేన కార్యకర్త శక్తివంచన లేకుండా స్థానిక ఎన్నికలలో కూటమి తరుపున పోటీ చేసే వ్యక్తులనే గెలిపించేందుకు అహర్నిశల కృషి చేయాలని కార్యకర్తలు అభిప్రాయం తెలియజేశారు.

## పోరాటం గెలిచింది..రైతులకు న్యాయం జరిగింది

శృంగవరపుకోట,జూలై1,ప్రభాతవార్త :



గత18ఏళ్ల జిందాల్ రైతుల పోరాటానికి శుభం జరిగిందని వారు చేసిన పోరాటం గెలిచిందని రైతులకు న్యాయం జరిగిందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు.జిందాల్ రైతుల సమస్యల పరిష్కారం కోసం ఇటీవల ఎమ్మెల్సీ రఘురాజు సారధ్యంలో ప్రభుత్వ ప్రతినిధి వారదిగా అనుసరించిన రాష్ట్ర హోంమంత్రి అనిత అలాగే జిందాల్ యాజమాన్యంతో జరిగిన చర్చలు సఫలం కావడం విశేషమని ఎమ్మెల్సీ రఘురాజు తెలిపారు.బుధవారం బొడ్డవరలోని ఆయన నివాసంలో నిర్వహించిన జిందాల్ నిర్వాసితుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ జిందాల్ నిర్వాసితులకు ప్రభుత్వం న్యాయం చేసిందన్నారు.రైతులకు జరిగిన అన్యాయం వారి తరుపునుంచి విన్నవించుకున్న అన్ని డిమాండ్లలను పరిష్కారించేందుకు ప్రభుత్వం అలాగే జిందాల్ యాజమాన్యం సూచనప్రాయంగా అంగీకరించారని ఆయన తెలిపారు.భూములిచ్చిన రైతు కుటుంబాల అందరికీ మేలు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు.రైతులు గత ఏడాదికి పైగా సమస్యలను పరిష్కారించాలని కోరుతూ ధర్నా నిరసనలు వ్యక్తం చేసినా లోకల ప్రజా ప్రతినిధులు ఏఒక్కరూ స్పందించ లేదని రైతుల పోరాటంలో ప్రభుత్వం స్పందించి న్యాయం చేసిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు,ఐటి మంత్రి లోకేష్ బాబు,హెుంమంత్రి అనిత సారధ్యంలో జిందాల్ రైతుల సమస్యలకు పరిష్కారం జరిగిందిని వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సమావేశం అనంతరం ముందుగా రైతుల సమక్షంలో కేక్ కట్ చేశారు.బొడ్డవర ప్రాంత పురవీధుల్లో భారీగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.భారీ ఎత్తున బాణా సంచా కాల్చారు.కార్యక్రమంలో అరుకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శెట్టి గంగాధరస్వామి,పలువురు నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## మంజూరు కాని కొత్త పింఛన్లు

### వితంతువుల్లో చోటుచేసుకున్న దిగాలు

గరివిడి, జులై 1,ప్రభాత వార్త:

భర్తను కోల్పోయి,ఆర్థిక ఆసరా లేక సమాజంలో చిన్నచూపుకి గురై దయనీయ బతుకు వెళ్లదీసే వితతంతువుల్లో దిగాలు చోటు చేసుకుంది. కొత్త పింఛన్లు జులై నుండి మంజూరు అవుతాయని గంపెడాశలు పెట్టుకున్న వారి ముఖాల్లో నిరాశ చోటుచేసుకుంది.కొత్త పింఛన్లు జులై నుండి మంజూరు కాకపోవడంతో వారిలో మరింత ఆక్రోశం పెల్లుబికుతోంది. గత రెండేళ్లుగా భర్త ను కోల్పోయి ఆదాయం లేక పట్టెడు మెతుకులు కి నోచుకోని దయనీయ బతుకులు వెళ్లదీస్తున్న వితంతువులకు పింఛన్లు అందించి వారిలో కొత్త ఉత్సహాన్ని నింపాల్సిన ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయక పోవడంతో వారి బతుకులు మరింత దయనీయంగా మారాయి.ఆకలి పెనవేసుకున్న బతుకులు వెళ్లదీస్తున్న వితంతు మహిళల ఆకలి తీర్చే చర్యల్లో భాగంగా కొత్త పింఛన్లు మంజూరు కి తక్షణ చర్యలు గైకొనాల్సిన అవశ్యం ఎంతైనా ఉంది.టీడీపీ మహానాడు వేదికగా జూన్ లో కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు ప్రకటన వెలువడింది. అలాగే జూన్ 12 తో కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అయిన సందర్భంగా వితంతువులకు పింఛన్లు మంజూరు చేయనున్నట్లు కూటమి నేతలు ప్రకటన చేసినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. వితంతువుల పింఛన్లు మంజూరు కి రంగం సిద్ధమైంది, దరఖాస్తులు స్వీకరించడమే ఆలస్యం అంటూ కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు హడావిడి చేసి విడో ల్లో మరింత ఆశలు రేకెత్తించారు.చివరికి జులై వచ్చినా కొత్త పింఛన్లు మంజూరు కాలేదు. కొత్త వితంతు పింఛన్లు మంజూరు కి సంబంధించి సైట్ ఓపెన్ కాలేదని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంవిబి సుబ్రహ్మణ్యం ప్రభాత వార్త తో మాట్లాడుతూ స్పష్టం చేశారు. త్వరలో సైట్ ఓపెన్ అయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

## ఆసరా లేనివారికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ చేయూత

### 9మంది లబ్ధిదారులకు కొత్త పింఛన్లు అందజేసిన మంత్రి

సాలూరు, జూలై 1 ప్రభాతవార్త :



సాలూరు పట్టణ 16వ వార్డులో ఎన్టీఆర్ భరోసా ఫెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించగా మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. బుధవారం ఉదయం అక్కడకు చేరుకున్న మంత్రికి టీడీపీ శ్రేణులు ఇంకా స్థానిక ప్రజలు ఘణంగా ఆహ్వానం పలికారు.మొదట శ్రీ శ్యామలాంబ అమ్మవారి గుడిలో కొలువైన ఉన్న తల్లిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సంధ్యారాణి స్వయంగా అర్హులైన వృద్ధులు వితంతువులు ఇంకా దివ్యాంగులు అలాగే ఒంటరి మహిళలకు పింఛన్ లు అందజేసారు.అంతేకాకుండా 9మంది లబ్ధిదారులకు ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరు చేయగా వాటిని ఆమె చేతులు మీదుగా పంపిణీ చేసారు.అలాగే ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాల అందేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేసారు. మున్సిపల్ డీఈ ప్రసాద్, టిడీపీ టౌన్ ప్రెసిడెంట్ చిట్టి,గంగరాజు, నాగరాజు,భానుతదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి

కురుపాం, జూలై 1, ప్రభాతవార్త:



కూటమి ప్రభుత్వము ఏర్పడిన వెంటనే తమ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వాటిని వెంటనే పరిష్కరించాలంటే కురుపాం ఐసిడిఎస్ అంగన్వాడి కార్యకర్తలు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి రజినీదుర్గకు మెమొరాండం అందజేశారు. బుధవారం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు అందజేయాలని, పెన్షన్ పిఎఫ్ అంటే సామాజిక భద్రత సౌకర్యము ను కల్పించాలని, పెండింగ్ లో ఉన్న మినీ సెంటర్లను వెంటనే అప్ గ్రేడ్ చేయాలని, హెల్పర్లకు ప్రమోషన్ ఐదు సంవత్సరాలు సినీ యాక్టర్ రద్దు చేయాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని పని ఆహారం పెంచే నవభారత్ యాప్ ను రద్దు చేయాలని, పెండింగ్ లో ఉండే బిల్లులు వెంటనే చెల్లించాలని పలు సమస్యలతో కూడిన మెమారాండాన్ని ప్రాజెక్టు అధికారికి అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా నాయకులు పి సరోజ, ప్రాజెక్ట్ నాయకులు, కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

## శ్రీరాముడు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : మంత్రి


దత్తిరాజేరు. జూలై 1. ప్రభాత వార్త :



శ్రీరాముడు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రవాసాంధ్ర సాధికారత సంబంధాలు శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారుమండలంలోని పాచలవలస గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం ప్రతిష్ట కార్యక్రమంలో బుధవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు ఆలయ నిర్వాహకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు ఇందులో భాగంగా యాగశాలలో నిర్వహించిన ప్రత్యేక పూజలు మంత్రి పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆలయ నిర్మాణ పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొనడం చాలా సంతోషాన్ని ఇచ్చింది అన్నారు దంపతులు పీఠాలపై కూర్చొని ఎంతో వైభవపేతంగా శాస్త్రబద్ధంగా జరుగుతున్న కార్యక్రమాల్లో పాల్గొనటం గ్రామస్తులు భక్తి ప్రవర్తనను తెలియజేస్తుందన్నారు ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలతో ముందుకు సాగాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పోలీస్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి ఏఎంసీ చైర్మన్ పి వి వి గోపాల్ రాజు మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ ఆలయ నిర్వాహకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

దత్తిరాజేరు. జులై 1, ప్రభాత వార్త:



ముఖ్యమంత్రి సహాయనిది పేదల పాలిట వరం అని రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రవాస ఆంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు బుధవారం మండలంలోని పాచలవలస గ్రామంలోని ఒకరికి 60 మరొకరికి 42,746 ఎన్టీఆర్ వైద్య సేవ చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ భరోసాని కల్పిస్తుందని తెలిపారు ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని దీర్ఘకాలిక సమస్యలకు సైతం ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి మందులు చికిత్స అందజేస్తారని రోగులు ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి ఏఎంసీ చైర్మన్ పి వి వి గోపాలరాజు మండల పార్టీ అధ్యక్షులు చెప్ప చంద్రశేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## గిరిజన మనోభావాలను దెబ్బతీసే యూట్యూబ్ ఛానల్స్ పై కేసులు

### ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ న్యాయ సలహాదారు రేగు మహేష్

సాలూరు, జూలై1, ప్రభాతవార్త :



గిరిజనుల ఆత్మగౌరవం, సంస్కృతి, సాంప్రదాయాలను కించపరుస్తూ ప్రచారం చేసిన యూట్యూబ్ ఛానల్లపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జనసేన నాయకుడు, న్యాయవాది రేగు మహేశ్వరరావు డిమాండ్ చేశారు.ఈ మేరకు రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ విశాఖ) ఇంకా డీఐజీ అలాగే పీపీఎం మన్యం జిల్లా ఎస్పీకి వినతిపత్రం పంపినట్లు తెలిపారు.అలాగే బుధవారం టౌన్ సీఐ అప్పలనాయుడు ను మహేష్ కలసి దీనిపై కంప్లైంట్ చేశారు. అనంతరం మాట్లాడుతు జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు.అలాగే గిరిజన గ్రామాలకు రహదారులు,మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు,పీజీఆర్స్,గ్రామముస్తాబు పలు కార్యక్రమాల ద్వారా గిరిజన సంస్కృతి పరిరక్షణకు,అభివృద్ధికి కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. అంతేకాకుండా జిల్లా అధికారులను గ్రామాలకు వచ్చినప్పుడు దండలు వేసి,సంప్రదాయ నృత్యాలతో స్వాగతించడం వారి సంస్కృతిలో భాగమని తెలిపారు.అయితే ఈ ఆచారాలను వక్రీకరించి యూట్యూబ్ ఛానళ్లు ప్రసారం చేయడం వల్ల గిరిజనుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆరోపించారు. అందువలన ప్రభుత్వ అధికారిపై తప్పుడు ప్రచారంచేసి ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గిరిజనుల మనోభావాలను దెబ్బతీసిన ఘటనపై ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని రేగు మహేశ్ హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో గొల్జాం గ్రామ వ్యక్తి మృతి

లక్కవరపుకోట, జూలై 1 ప్రభాత వార్త :

మండలం లోని విశాఖ అరకు ప్రధాన రహదారి పై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదం లో గొల్జాం గ్రామం కి చెందిన తూర్పటి రామ కృష్ణ మృతి చెందడం జరిగింది ఎల్ కోట ఎస్ ఐ జె రామకృష్ణ అందించిన వివరాలు ప్రకారం తేదీ 01.07.2026 న మధ్యాహ్నం రెండు గంటల 45 నిమిషాల సమయంలో రంగారాయపురం గ్రామమునకు దగ్గరలో శృంగారపు కోట నుండి విశాఖపట్నం పోవు తారు రోడ్డు వద్ద గొల్జాం గ్రామానికి చెందిన తూర్పాటి రామకృష్ణ కంటికాపల్లి దగ్గర జెసిబి ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు అని తన యొక్క విధులు ముగించుకొని తన యొక్క సొంత గ్రామమైన గొ గొల్జాంనకు తన యొక్క పల్సర్ బైక్ అయినా ాూా 40 జ్జ 8214 వాహనము రంగా రాయపురం తెలిపిన సంఘటన స్థలం దగ్గరకు వచ్చేసరికి ఎస్.కోట నుండి విశాఖపట్నం వైపు వెళ్తున్న టాటా వ్యాను అయినా ూ 30 ూూ 3743 గల వాహనం స్పీడుగా అజాగ్రత్తగా వచ్చి తూర్పాటి రామకృష్ణను బలంగా ఢీకొట్టగా సదరు రామకృష్ణ సంఘటన స్థలంలోనే మరణించడం జరిగింది .అని తెలిపారు ఈ సంఘటన జరిగిన వెంటనే ప్రమాద స్థలమునకు వెళ్లడం జరిగిందిఅని మరియు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్ ఐ గారు ఎస్.కోట ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది అన్నారు మృతుని బంధువుల వద్ద రిపోర్ట్ తీసుకొని కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరం

పార్వతిపురం, జూలై 1, ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు గొప్ప వరమని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. మండలంలోని నర్సిపురం గ్రామంలో బుధవారం ఉదయం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన ఆయన, పెన్షన్‌దారుల కష్టసుఖాలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ మొత్తాన్ని స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా అత్యధిక మొత్తంలో సామాజిక భద్రతా పెన్షన్లు అందిస్తున్నదని తెలిపారు. ప్రతి నెలా ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందించడం ప్రజల సంక్షేమంపై ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఆర్థిక భరోసాను కల్పిస్తున్నాయని అన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు.

## ప్రతి జిల్లాలో నగరవనాలను అభివృద్ధి చేయాలి

### కొండవెలగాడ చంపవనంను వర్చువల్‌గా ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్

నెల్లిమర్ల, జూలై 1, ప్రభాతవార్త:



నెల్లిమర్ల మండలం కొండవెలగాడ అటవీ పరిధిలోని1.40 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేసిన చంపవనం పార్కును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం వర్చువల్ గా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అమరావతి నుంచి ఆయన మాట్లాడుతూ అటవీ విస్తీర్ణం పెంచడంతోపాటు అటవీ ప్రాంతాల్లో నగరవనాలు ఏర్పాటు ద్వారా ప్రజల మనోవికాసానికి తోడ్పడాలని సూచించారు. ఎకో టూరిజం ను అభివృద్ధి చేయాలన్నారు. ప్రతి జిల్లాలోనూ 50 హెక్టార్లలో నగరవనాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. నగరవణాల ద్వారా ఆహ్లాదకర వాతావరణ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి సోమ సుందర్, అటవీ రేంజ్ అధికారి బిర్లంగి రామ్ నరేష్ మాట్లాడుతూ అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పార్కులను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సారిపల్లి ఐడిఏ ప్రాంతంలో ఏర్పాటు చేసిన నగరవనం తరహాలోనే చంపవనం కూడా అన్ని హంగులతో ఏర్పాటు చేశామన్నారు. ఈ పార్కులో సంపంగి వనాలు, నక్షత్ర వనం రాసి వనం, పిల్లల అడ్వెంచర్ పార్కు, వాకింగ్, జాగింగ్ పాత్ లు, పక్కనే ఉన్న కొండపైకి వెళ్ళి వెళ్లేందుకు ట్రెక్కింగ్ మార్గం ఏర్పాటు చేశామన్నారు. 20 వేల మొక్కలతో నర్సరీ, జంతువుల నమూనా ప్రదర్శనలకు సంబంధించిన ఎంటర్ప్రిటేషన్ సెంటర్ అభివృద్ధి చేశామన్నారు.కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా పగోడాలు కూడా నిర్మించామని తెలిపారు. కార్యక్రమంలో సామాజిక వన విభాగం రేంజర్ అధికారులు ఎన్ వి ఎస్ ఎన్ రాజు, సింధు,అటవీ శాఖ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు కేవీఎన్ రాజు, కేశవ, గార్డ్ బి రాజేశ్వరి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్కి ఘన సన్మానం

మెరకముడిదాం, జులై 1, :ప్రభాత వార్త :



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన రేజేటి రామారావు ను బుధవారం సిబ్బంది ఘనంగా సన్మానించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కు వైద్యాధికారి అజిత్ బాబు శాలవాతో సన్మానించి మెమరాండం ఇచ్చారు . ఈ సందర్భంగా వైద్యాధికారి అజిత్ బాబు మాట్లాడుతూ ప్రజలకు సుదీర్ఘ కాలం పాటు అంకితభావంతో నిబద్ధతతో సేవలు అందించారని కొనియాడారు. ఎప్పటికీ ఆయన సేవలు చిరస్మరణీయమని అలాగే ఆయన శేష జీవితం నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కక్షపూరితంగానే ఫిర్యాదు

మక్కువ ,జులై 1, ప్రభాతవార్త:

మండలంలో కాశీపట్నం పంచాయతీ పరిధిలో కొండ రేజేరు లో గత ఆరు సంవత్సరాలుగా గ్రీన్ అంబాసిడర్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి మిరియాల అప్పారావు తనపై రాజకీయంగా కక్షపూరితంగానే తప్పుడు ఫిర్యాదు చేసినట్లు ఎంపీడీవో అర్జునరావుకు తెలిపారు. గ్రామంలో నాయకుడు ఉద్దేశపూర్వకంగా రాజకీయంగా తగాదాలు లేనప్పటికీ ఫిర్యాదు చేశారన్నారు. ఇటీవల విధులు సరిగా నిర్వహించినట్లు ఎంపీడీవో సోకాజ్ నోటీస్ ఇవ్వడంతో తను గత ఆరు సంవత్సరాలుగా గ్రీన్ అంబాసిడర్ గా విధులు నిర్వహిస్తున్నానని తను ఏ తప్పు చేయలేదని తనపై గ్రామంలో ఎంక్వయిరీ చేసి తనపై చర్యలు తీసుకోవాలని ఆయన వినతి పత్రంలో కోరారు. అప్పారావు గత పది నెలలుగా జీతం లేకపోయినప్పటికీ విధులు సక్రమంగా నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు కార్యాలయం కి వచ్చి కార్యాలయంలో ఎంపీడీవో లేకపోవడంతో ఏవో కు తెలిపారు.

02-07pg10.qxd:02-07pg10.qxd 1/1/02 7:00 AM Page 1



# స్వీడన్‌ను చిత్తుచేసిన ఫ్రాన్స్, ప్రిక్వార్టర్స్‌కు మెక్సికో



కలిసికట్టుగా ఫ్రాన్స్ అటాక్

**న్యూజెర్సీ, జూన్ 1 :** హాట్ ఫేవరెట్, రెండు సార్లు ఛాంపియన్ ఫ్రాన్స్... ముచ్చటగా మూడోసారి కప్ అందుకునే దిశగా సాకర్ ప్రపంచకప్‌లో దూసుకుపోతోంది. ఎంబాపె మ్యాజిక్ గోల్స్‌తో ఫ్రాన్స్ ప్రి క్వార్టర్‌ఫైనల్లో ప్రవేశించింది. నాకౌట్‌లో స్వీడన్‌ను 3-0 గోల్స్ తో చిత్తు చేసింది. కైలియన్ ఎంబాపె మరోసారి డబుల్ గోల్స్ (45, 74వ నిమిషం)తో మెరవగా, బ్రాడ్లీ బార్కోలా (53వ నిమిషం) మరో గోల్ సాధించాడు. ప్రి క్వార్టర్ ఫైనల్లో పరాగ్వేతో ఫ్రాన్స్ తలపడనుంది.

మ్యాచ్ ప్రారంభం నుంచి ఫ్రాన్స్ అటాకింగ్ గేమ్ మొదలు పెట్టింది. పలుసార్లు స్వీడన్ గోల్‌పోస్ట్‌పై దాడులు చేసింది. ఫ్రాన్స్ ఫార్వర్డ్‌ల స్పీడ్‌కు స్వీడన్ వద్ద సమాధానం లేకపోయింది. మ్యాచ్‌లో ఎక్కువసేపు బంతిని ఫ్రాన్స్ తమ ఆధీనంలోనే ఉంచుకుంది. తొలి అర్ధభాగం గోల్ లెస్‌గా ముగుస్తుందనుకుంటున్నదశలో ఎంబాపె అద్భుత గోల్‌తో ఫ్రాన్స్‌కు 1-0 ఆధిక్యం అందించాడు. ఉస్మానే డెంబెలే, మైఖేల్ ఒలిసేలు చాకచక్యంగా ఆడిన షార్ట్ కార్నర్ వ్యూహం స్వీడన్‌ను దెబ్బతీసింది. ఎడమ వైపు నుంచి బంతిని అందుకున్న ఎంబాపె.. మెరుపు వేగం తో స్వీడన్ స్ట్రైకర్ విక్టర్ గ్యోకెరెస్‌ను కింద పడేశాడు. ఆ వెంటనే కుడికాలి క్లినికల్ షాట్‌తో బంతిని గోల్ కీపర్ జాకబ్ విడెల్ జెటర్‌స్ట్రోమ్‌కు అందకుండా నెట్‌లోకి పంపాడు దీంతో ఫ్రాన్స్ మొదటి గోల్ సాధించింది.

రెండో అర్ధభాగంలో ఫ్రాన్స్ మరింత దూకుడుగా ఆడింది. 53వ నిమిషంలో మైఖేల్ ఒలిసే స్వీడన్ డిఫెన్స్‌ను దాటుకొని అందించిన బంతిని బ్రాడ్లీ బార్కోలా గోల్‌గా మలిచాడు. దీంతో ఫ్రాన్స్ రెండో గోల్ సాధించింది. ఇక 74వ నిమిషంలో ఫ్రాన్స్ విజయం అధికారికం గా ఖరారైంది. ఒలిసే మరోసారి స్వీడన్ డిఫెన్స్ ను చేధిస్తూ ఎంబాపెకు అద్భుతమైన పాస్ ఇచ్చాడు. బంతితో దూసుకెళ్లిన ఫ్రెంచ్ కెప్టెన్ బంతిని కర్ల్ చేస్తూ ఫార్ కార్నర్‌లోకి పంపాడు. స్కోరు 3-0గా మార్చాడు.



ఈక్వెడార్‌పై మెక్సికో ఆటగాళ్ల గెలుపు సంబరాలు

**40యేళ్ల తర్వాత మెక్సికో**

అమెరికా, కెనడాతో కలిసి అతిథ్యమిస్తున్న మెక్సికో అద్భుత ప్రదర్శనతో 40 ఏళ్ల తర్వాత నాకౌట్ మ్యాచ్‌లో విజయం సాధించింది. ఈక్వె డార్‌పై 2-0 గోల్స్ తేడాతో నెగ్గి ప్రి క్వార్టర్ ఫైనల్ చేరింది. వర్షం వల్ల గంట ఆలస్యంగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో హోమ్ క్రౌడ్ మద్దతు తో మొదటి నుంచే ఆధిపత్యం చూపింది. మ్యాచ్ తొలి అర్ధభాగంలో కేవలం 9 నిమిషాల వ్యవధిలోనే రెండు గోల్స్ చేసింది. జూలియన్ క్వినోనెస్ అద్భుత గోల్‌తో ఖాతా తెరవగా.. వెంటనే రౌల్ జిమెనెజ్ రెండో గోల్‌తో ఆధిక్యం పెంచాడు. గ్రూప్ దశలో జర్మనీపై సంచలన విజయం సాధించి అనూహ్యంగా అంచనాలు పెంచుకున్న ఈక్వెడార్... ఈ మ్యాచ్‌లో మాత్రం తేలిపోయింది. రెండో అర్ధభాగంలో పీరో హింకాపీ రెడ్ కార్డ్‌తో వైదొలగడంతో జట్టు 10 మందికే పరిమితమైంది.

మెక్సికో చివరిసారిగా 1986 ఎడిషన్‌లో బల్గేరియాపై నాకౌట్ విజయం సాధించింది. ఇప్పుడు అదే అజ్‌టెకా స్టేడియంలో, అదే స్కోర్ లైన్‌తో మరోసారి నాకౌట్ గెలుపొందింది. వరుసగా 7 నాకౌట్ పరాజయాల తర్వాత వచ్చి న ఈవిజయం మెక్సికోకు భారీ ఊరట ఇచ్చింది.



# కైలియన్ ఎంబాపె సరికొత్త రికార్డు

మెస్సీకి కూడా సాధ్యం కాని రికార్డును ఎంబాపె తన పేరిట లిఖించాడు. ఫిఫా ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌ల్లో అత్యధిక గోల్స్ కొట్టిన ఆటగాడిగా ఎంబాపె (10 గోల్స్) నిలిచాడు. అర్జెంటీనా స్టార్ లియోనల్ మెస్సీ 5 గోల్స్‌తో ఎంబాపెకు ఆమడ దూరంలో ఉన్నాడు. జస్ట్ ఫొంటైన్, వావా, ఒల్డ్‌రిచ్, పీలే చెరో ఏడు గోల్స్ సాధించారు. ఎంబాపె ఆడిన మూడు వరల్డ్‌కప్స్ 2018,2022, 2026 నాకౌట్ స్టేజ్‌లో మొత్తం 10 గోల్స్ కొట్టాడు. 2018ఫిఫా నాకౌట్ దశలో మూడు గోల్స్, 2022 ఫిఫా నాకౌట్ దశల్లో ఐదు గోల్స్, తాజాగా 2026 ఫిఫాలో నాకౌట్ దశలో ఇప్పటికే రెండు గోల్స్ సాధించాడు.

**మెస్సీ రికార్డుకు అడుగు దూరంలో..**

ఫ్రాన్స్ సంచలనం వెంబాపె రికార్డుల మీద రికార్డులు సాధిస్తున్నాడు. స్వీడన్‌పై రెండు గోల్స్ చేయడం ద్వారా ఎంబాపె (18 గోల్స్) ఫిఫాలో అత్యధిక గోల్స్ చేసిన ఆల్ టైమ్ ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో జర్మనీ దిగ్గజం మిరాస్లావ్ క్లోజ్ (16 గోల్స్) రికార్డును బద్దలుకొట్టాడు. ఇక అర్జెంటీనా స్టార్ మెస్సీ 19 గోల్స్‌తో తొలి స్థానంలో ఉన్నాడు. మెస్సీ రికార్డును సమం చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు.



ఆట

## ఓటమితో రీఎంట్రీ

**లండన్, జూలై 1:** నాలుగేళ్ల తర్వాత 44 ఏళ్ల వయస్సులో గ్రాండ్‌స్లామ్ బరిలోకి దిగిన టెన్నిస్ దిగ్గజం సెరెనా విలియమ్స్ రీఎంట్రీ ఓటమితో ప్రారంభమైంది. వైల్డ్ కార్డ్ ఎంట్రీతో వింబుల్డన్‌లో పునరాగమనం చేసిన ఈఅమెరికా స్టార్‌కు తొలి రౌండ్‌లోనే చుక్కెదురైంది. 23గ్రాండ్‌స్లామ్స్ విజేత సెరెనాపై 20ఏళ్ల ఆస్ట్రేలియా ప్లేయర్ మాయా జాయింట్ 6-3, 6-7, 6-3తో గెలుపొందింది. 44 ఏళ్ల వయస్సులోనూ తన ఆటలో పదును తగ్గలేదని సెరెనా ఈ మ్యాచ్‌లో రుజువుచేసుకుంది. తొలి సెట్‌ను 3-6తో కోల్పోయినా... రెండో సెట్‌లో సెరెనా అద్భుతంగా పుంజుకుని తన టెన్నిస్ కెరీర్ కంటే తక్కువ వయస్సు క్రీడాకారిణిపై పవర్ గేమ్ చాటింది. పోటా పోటీగా సర్వీసులు నిలబెట్టుకుంటూ సెట్‌ను ట్రైబ్రేకర్‌కు తీసుకెళ్లింది. ఇక్కడ మాయా సర్వీసును కొల్లగొడుతూ రెండో సెట్‌ను 7-6తో ముగించి సమవుజ్జీగా నిలిచింది. దీంతో నిర్ణయాత్మక మూడో రౌండ్ మరింత ఉత్కంఠగా సాగుతుందని అభిమానులు భావించారు. కానీ, మాయా దూకుడు ముందు సెరెనా నిలవలేకపోయింది. ఈ మ్యాచ్‌ను సెరెనా కుమార్తె ఒలంపియా ప్రత్యక్షంగా వీక్షి ంచింది.

వింబుల్డన్‌లో సింగిల్స్, డబుల్స్‌లో వైల్డ్‌కార్డ్ పొందిన సెరెనా.. మహిళల డబుల్స్‌లో సోదరి వీనస్ విలియమ్స్‌తో కలిసి బరిలోకి దిగనుంది. ఈ క్రమంలో సెరెనా పేరుతో.. వింబుల్డన్ నిర్వాహకులు ఓ ప్రకటన విడుదల చేశారు. వింబుల్డన్‌లోకి తిరిగిరావడం చాలా ఆనందంగా ఉంది. దీన్ని చాలా మిస్ అయ్యా.మళ్లీ వస్తానని ఎప్పుడూ ఊహించలేదు. ఇక్కడి వాతావరణం అద్భుతంగా ఉంది. బాగా ఆస్వాదించాను. ప్రతిక్షణాన్ని ఎంజాయ్ చేశా అని సెరెనా వెల్లడించింది.

# మెరుపు హాఫ్ సెంచరీలతో చెలరేగిన అభిషేక్, శ్రేయాస్





**చెస్టర్-లీ-స్ట్రీట్, జూన్ 1:** ఇంగ్లాండ్‌తో తొలి టీ20 మ్యాచ్‌లో ఓపెనర్ అభిషేక్ శర్మ ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. మరో వైపు శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మెరిశాడు. తానెదుర్కొన్న రెండో బంతినే కవర్స్ మీదుగా బౌండరీతో ఖాతా తెరిచిన అభిషేక్... ఇంగ్లాండ్ బౌలర్లను ఊచకోత కోశాడు. ఇక డాసన్ బంతికి సిక్స్ బాదాడు. ఇక మహమూద్‌నైతే ఆడుకున్నాడు. వరుసగా 4,6,6తో రెచ్చిపోయాడు. వుడ్ బౌలింగ్‌లోనూ వరుసగా మూడు ఫోర్లు కొట్టాడు. కేవలం 20 బంతుల్లోనే ఆరు ఫోర్లు, మూడు సిక్స్‌లతో మెరుపు హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. కెప్టెన్ శ్రేయాస్ బాధ్యతగా ఆడుతూ 38బంతుల్లోనే 4 ఫోర్లతో అర్థసెంచరీ సాధించాడు.

**సంజూ, ఇషాన్ ఫ్లాప్ షో**

టీ20 ప్రపంచకప్ హీరో సంజూ శాంసన్ వరుసగా మూడో మ్యాచ్‌లోనూ విఫలమయ్యాడు. సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. ఏడు బంతులు ఎదుర్కొని ఒక పరుగు చేసిన సంజూ.. మహ్మద్ బౌలింగ్‌లో బాంటన్‌కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. ఐర్లాండ్ తో రెండు మ్యాచ్‌ల్లో 5, డకౌట్ అయిన సంజూ.. మూడు మ్యాచ్‌ల్లో మొత్తం 6 పరుగులే చేశాడు. ఇక వన్‌డౌన్ బ్యాట్స్‌మెన్ ఇషాన్ కిషన్ కూడా ఫ్లాప్ షో కొనసాగుతోంది. ఈ మ్యాచ్‌లో ఏకంగా డకౌట్ అయ్యాడు. రెండు బంతికి రన్ తీసే ప్రయత్నంలో రనౌట్‌గా వెనుదిరిగాడు. ఇషాన్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ రనౌటైయ్యాడు. ఇర్లాండ్‌పై 1, 12 పరుగులు చేసిన ఇషాన్.. మొత్తంగా మూడుమ్యాచ్‌ల్లో13రన్స్ చేయగలిగాడు. టాప్‌ఆర్డర్‌లో వీరి ఫెయిల్యూర్ .. టీమిండియాపై ప్రభావం చూపుతోంది.

**వైభవ్‌కు నో ఛాన్స్**

టీమిండియాలోకి దూసుకొచ్చిన 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ఈమ్యాచ్‌లోనూ తుది జట్టులో చోటు దక్కలేదు. సంజూ, ఇషాన్ కిషన్‌లలో ఒకరిని తప్పించి వైభవ్‌కు చోటు ఇస్తారని ఆశించిన ఫ్యాన్స్‌ను టీమ్ మేనేజ్‌మెంట్ నిరాశపరిచింది. సీనియర్ల వైపే మొగ్గు చూపింది. కాగా ఇంగ్లాండ్‌తో తొలి టీ20 కోసం ఏకంగా ముగ్గురు స్పిన్నర్లతో టీమిండియా బరిలోకి దిగింది.స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్ పటేల్‌తో పాటు వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్‌లకు చోటు కల్పించింది.



## వింబుల్డన్‌లో ఒసాకా ఫ్యాషన్స్

**లండన్:** జపాన్ క్రీడాకారిణి నయోమి ఒసాకా.. వింబుల్డన్‌లో ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఆటతోనే కాకుండా రోజుకో ఫ్యాషన్ డ్రెస్‌తో తళతళమెరుస్తూ హోరెత్తిస్తోంది. తొలిరోజు జపాన్ డాల్‌గా కనిపించిన ఒసాకా...రెండో రోజు మరింత భిన్నంగా డ్రెస్‌తో కోర్టులోకి అడుగుపెట్టింది. ఇక ఆటపరంగా చూస్తే నయోమి ఒసాకా...అలవోకగా మూడో రౌండ్‌లోకి ప్రవేశించింది. రెండో రౌండ్‌లో క్వాలిఫయర్ అనస్టాసియా గుసనోవాపై ఒసాకా 6-3, 6-2తో వరుస సెట్లలో అలవోకగా గెలుపొంది మూడో రౌండ్‌కు చేరుకుంది.

# రెండురోజుల నష్టాలకు బ్రేక్ — లాభాల్లో ర్యాలీ తీసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, జూలై 1:**రెండురోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఆటో, ఎఫ్‌ఎంసీజీ, ఫైనాన్షియల్ షేర్లలో కొనుగోళ్లు పెరగడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు బలంగా ముగిశాయి.ఐటీ షేర్లపై ఒత్తిడి కొనసాగినా నిఫ్టీ మళ్లీ 24 వేల మార్క్‌ను దాటింది. గ్లోబల్ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలు, పెద్దకంపెనీల షేర్లలో విలువ ఆధారిత కొనుగోళ్లు మార్కెట్‌కు మద్దతుగా నిలిచాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 443పాయింట్లు లాభపడి 76 వేల 922 వద్ద ముగిసింది. నిఫ్టీ 140 పాయింట్లు పెరిగి 24 వేల 5 వద్ద స్థిరపడింది. నిఫ్టీ ర్యాలీకి ఎటర్నల్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రధానంగా మద్దతు అందించాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా స్వల్ప లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా యూరప్ మార్కెట్లు స్వల్పనష్టాల్లో ట్రేడ్ కాగా ఆసియామార్కెట్లు మిశ్రమంగా ముగిశాయి.





అమెరికాఇరాన్ చర్చలు, యూఎస్ ట్రెజరీ రాబడుల పెరుగుదల, అమెరికా ఉద్యోగ గణాంకాలపై పెట్టుబడిదారులు దృష్టి సారించారు.వాహన విక్రయాల గణాంకాలు విడుదల చేసిన కంపెనీల్లో ఆశోక్ లేలాండ్ దాదాపు 3 శాతం, ఓలా ఎలక్ట్రిక్ 2.6 శాతం, వీఎస్‌టీ టిల్లర్స్,ఎస్కార్ట్స్ కుబోటా షేర్లు కూడా లాభాల్లో ముగిశాయి. స్టీల్ స్ట్రిప్స్ వీల్స్ షేర్ ఏకంగా 7 శాతానికి పైగా ఎగిసింది. అయితే కేపీఐటీ టెక్నాలజీస్ షేర్ భారీగా 16 శాతానికి పైగా పతనమైంది. తొలి త్రైమాసికం మాదిరిగానే రెండో త్రైమాసికంలోనూ ఆదాయం బలహీనంగానే ఉండొచ్చని కంపెనీ అంచనా వేయడంతో పెట్టుబడిదారులు అమ్మకాల బాట పట్టారు. ఫైసాలో డిజిటల్ షేర్ 19 శాతం ఎగసిపడగా రైట్స్ 12 శాతం, జీఎన్‌జీ ఎలక్ట్రానిక్స్, వీఏ టెక్ వాబాగ్, ట్రాన్స్‌ఫార్మర్స్ అండ్ రెక్టిఫైయర్స్ షేర్లు కూడా లాభాలతో ముగిశాయి. నాక్ ప్యాకేజింగ్ ఐపీఓకు రెండున్నర రెట్లకు పైగా సబ్‌స్క్రిప్షన్ లభించింది.

ఆస్త్రా స్పింటెక్స్ ఐపీఓకు 4.6 రెట్లకు పైగా స్పందన వచ్చింది. రెండు ఇష్యూలకూ పెట్టుబడిదారుల నుంచి మంచి ఆదరణ లభించింది. రెండు రోజుల నష్టాల తర్వాత మార్కెట్లు బలంగా పుంజుకోవడం పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని నింపింది.

# స్టాక్ మార్కెట్‌లో భారీ కుంభకోణం 221 మందిపై సెబీ నిషేధం


## రూ.144 కోట్లను వడ్డీతో చెల్లించాలని హుకుం



**ముంబయి, జూలై 1:** భారతీయ స్టాక్ మార్కెట్‌లో సెబీ భారీ మోసాన్ని బయటపెట్టింది. ఐదు లిస్టెడ్ కంపెనీల షేర్లలో ధరలను కృత్రిమంగా పెంచి, అమాయక పెట్టుబడిదారులను మోసం చేసిన భారీ పంప్ అండ్ డంప్ కుంభకోణంపై కఠిన చర్యలు తీసుకుంది.మొత్తం 221 మందిపై మార్కెట్ నిషేధం విధించడంతో పాటు, అక్రమంగా సంపాదించిన రూ.143.79 కోట్లను వసూలు చేయాలని ఆదేశించింది. 2017 నుంచి 2020 వరకు కొనసాగిన ఈ భారీ షేర్ మార్కెట్ మోసానికి హనీఫ్ షేక్ సూత్రధారిగా వ్యవహరించినట్లు సెబీ తన విచారణలో వెల్లడించింది.

మోరియా ఉద్యోగ్, 7ఎన్ఆర్ రిటైల్, డార్జిలింగ్ రోప్‌వే కంపెనీ, జీబీఎల్ ఇండస్ట్రీస్, విశాల్ ఫ్యాబ్రిక్స్ అనే ఐదు లిస్టెడ్ కంపెనీల షేర్లలో కృత్రిమంగా ధరలు,ట్రేడింగ్ పరిమాణాన్ని పెంచినట్లు గుర్తించింది.ఈ మోసంలో 200 మందికి పైగా వివిధ బాధ్యతలు నిర్వహించినట్లు సెబీ గుర్తించింది. ముందుగా కొందరు సమన్వయంతో కొనుగోలు,అమ్మకాల ద్వారా షేర్ ధరలను పెంచి తర్వాత వేలాది మంది రిటైల్ పెట్టుబడిదారులకు భారీ ఎత్తున ఈ షేర్లు కొనండి అంటూ ఎస్ఎంఎస్‌లు పంపించారు.ఇలా అక్రమంగా వచ్చిన నిధులను షెల్ కంపెనీలు, ఫైనాన్షియర్లు, విదేశీ మారక సంస్థల ద్వారా బదిలీ చేసి, చివరకు హనీఫ్ షేక్‌కు చెందిన సంస్థలు లేదా ఆయా కంపెనీల ప్రమోటర్లకు చేరేలా వ్యవస్థ రూపొందించినట్లు దర్యాప్తులో తేలింది.ఈ వ్యవహారంలో మొత్తం రూ.143.79 కోట్ల అక్రమ లాభాలు ఆర్జించినట్లు అంచనా వేసిన సెబీ, ఆ మొత్తాన్ని 2020 అక్టోబర్ నుంచి సంవత్సరానికి 12 శాతం వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని ఆదేశించింది. ప్రధాన నిందితుడు హనీఫ్ షేక్‌పై ఏడేళ్ల పాటు సెక్యూరిటీస్ మార్కెట్‌లో నిషేధం విధించడంతో పాటు రూ.10 కోట్ల జరిమానా కూడా విధించింది.ఆతని మరో 5సంస్థలకు ఆరేళ్ల నిషేధం, ఒక్కో సంస్థకు 2కోట్ల జరిమానా విధించింది. మిగిలిన నిందితులపై ఐదేళ్ల వరకు మార్కెట్ నిషేధం విధించడంతో పాటు రూ.5లక్షల నుంచి రూ.1 కోటి వరకు జరిమానాలు విధించింది.

# జీఎస్టీ వసూళ్లు రూ.1.94 లక్షల కోట్లు





**న్యూఢిల్లీ, జూలై 1:**దేశంలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు మరోసారి భారీగా నమోదయ్యాయి. ఈ ఏడాది జూన్ నెలలో స్థూల జీఎస్టీ ఆదాయం రూ.1.94 లక్షల కోట్లు దాటింది. నేడు విడుదలైన అధికారిక గణాంకాల ప్రకారం గతేడాది ఇదే నెలతో పోలిస్తే వసూళ్లు 13.9 శాతం పెరిగాయి. ముఖ్యంగా దిగుమతులపై వచ్చే పన్ను రాబడి గణనీయంగా పెరగడం ఈ వృద్ధికి ప్రధాన కారణంగా నిలిచింది. జూన్ నెలలో స్థూల జీఎస్టీ ఆదాయం రూ.1,94,812 కోట్లుగా నమోదైంది.గత సంవత్సరం జూన్‌లో ఈ మొత్తం రూ.1,71,105 కోట్లుగా ఉంది.ఈపెరుగుదలలో దిగుమతులపై వచ్చే జీఎస్టీ వాటానే అధికం. దిగుమతులపై పన్ను రాబడి ఏకంగా 34.6 శాతం పెరిగి రూ.60,038 కోట్లకు చేరుకుంది. దేశీయ లావాదేవీల ద్వారా సమకూరిన జీఎస్టీ ఆదాయం మాత్రం 6.5 శాతం వృద్ధితో రూ.1,34,774 కోట్లుగా నమోదైంది. దేశీయ వసూళ్ల వృద్ధి రేటు కంటే దిగుమతులపై వసూళ్ల వృద్ధి రేటు ఎక్కువగా ఉండటం గమనార్హం.

రీఫండ్‌ల తర్వాత ప్రభుత్వానికి అందిన నికర జీఎస్టీ ఆదాయం జూన్‌లో 11.2 శాతం వృద్ధితో రూ.1,62,377 కోట్లకు చేరింది. గతేడాది ఇదే నెలలో నికర వసూళ్లు రూ.1,45,984కోట్లుగా ఉన్నాయి.ఈసారి మొత్తం రిఫండ్‌లు కూడా దాదాపు 30 శాతం పెరిగి రూ.32,436 కోట్లుగా నమోదయ్యాయి. ఇందులో దేశీయ రిఫండ్‌లు 42.9 శాతం పెరిగి రూ.17,767 కోట్లకు చేరగా, ఎగుమతులపై ఐస్‌గేట్ ద్వారా ఇచ్చిన రిఫండ్‌లు 15.6 శాతం పెరిగి రూ.14,669 కోట్లుగా ఉన్నాయి. ఇక, నికర ఆదాయాన్ని విశ్లేషిస్తే దేశీయ లావాదేవీలపై వచ్చిన నికర జీఎస్టీ రాబడి కేవలం 2.6 శాతం మాత్రమే పెరిగి రూ.1,17,007 కోట్లుగా ఉంది. అదే సమయంలో దిగుమతులపై వచ్చిన నికర కస్టమ్స్ జీఎస్టీ ఆదాయం ఏకంగా 42.2 శాతం పెరిగి రూ.45,370 కోట్లకు చేరింది.

ఇది దిగుమతులపై ఆధారపడి పన్ను వసూళ్లు ఎంతగా పెరిగాయో స్పష్టం చేస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం గణాంకాలను పరిశీలిస్తే స్థూల జీఎస్టీ వసూళ్లు 8.4 శాతం వృద్ధితో రూ.6,31,699 కోట్లకు చేరాయి. గతేడాది ఇదే సమయంలో ఈ వసూళ్లు రూ.5,82,542 కోట్లుగా ఉన్నాయి.ఇదే కాలంలో నికర జీఎస్టీ రాబడి7.1శాతం పెరిగి 5,40,218 కోట్లుగా నమోదైంది. మే నెలలో కూడా జీఎస్టీ వసూళ్లు రూ.1.94 లక్షల కోట్లుగా నమోదవగా, జూన్‌లోనూ అదే స్థాయి వసూళ్లు కొనసాగడం ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతకు సూచికగా నిపుణులు భావిస్తున్నారు.

## పెట్రోడీజిల్ ధరలు తగ్గించిన నయారా





**ముంబయి,జూలై 1:** దేశవ్యాప్తంగా వాహనదారులకు నయారా ఎనర్జీ భారీ ఊరటనిచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది.పెట్రోల్‌పై లీటర్‌కు రూ. 5, డీజిల్‌పై లీటర్‌కు రూ. 3 చొప్పున కోత విధించింది. దేశవ్యాప్తంగా ఉన్న 7వేలకు పైగా నయారా రిటైల్ ఔట్‌లెట్లలో తగ్గిన ధరలు తక్షణమే అమల్లోకి వచ్చాయి.పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారడం,కీలకమైన సముద్రమార్గాలు తిరిగి తెరుచుకోవడంతో అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టాయి.ఈ నేపథ్యంలోనే నయారా ఎనర్జీ ఈ నిర్ణయం తీసుకుంది.రాష్ట్రాల వారీగా ఉండే వ్యాట్ వంటి స్థానిక పన్నుల కారణంగా తుది రిటైల్ ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. నయారా ధరలను తగ్గించినప్పటికీ, ప్రభుత్వ రంగ చమురు సంస్థలు మాత్రం పాత ధరలనే కొనసాగిస్తున్నాయి.దేశంలోని 90 శాతానికి పైగా ఇంధన మార్కెట్‌ను నియంత్రించే ఐఓసీ, బీపీసీఎల్,హెచ్‌పీసీఎల్ తమ ధరలలో ఎటువంటి మార్పు చేయలేదు.





## ఇండిగో లైట్ పేరుతో కొత్త టికెట్ ఛార్జీలు

**ముంబయి, జూలై 1:** దేశీయ పౌర విమాన యాన సంస్థ ఇండిగో లోబడ్జెట్‌లో ప్రయాణించాలనుకునే సాధారణ ప్రజల కోసం కొత్త ఛార్జీలతెచ్చింది. హ్యాండ్ బ్యాగ్ లేదా క్యాబిన్ లగేజ్‌తో మాత్రమే ప్రయాణించే వారి కోసం "ఇండిగో లైట్" పేరుతో ఓఎకానమీ క్లాస్ ఛార్జీల కేటగిరీని ప్రవేశపెట్టింది.లగేజీ రహిత ప్రయాణికులకు విమాన టికెట్ ఛార్జీలపై మరింత రాయితీ కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం.ఈ ప్రత్యేక సదుపాయం ద్వారా లభించే విమాన టికెట్ల బుకింగ్స్ నేటి నుంచే ప్రారంభం అయ్యాయి కూడా. ప్రయాణికులు ఈ టికెట్లతో జూలై 15వ తేదీ నుండి ప్రయాణాలు సాగించవచ్చని ఇండిగో యాజమాన్యం అధికారికంగా ప్రకటించింది. ఇండిగోకు చెందిన అధికారిక వెబ్‌సైట్, మొబైల్ అప్లికేషన్,నేరుగా కాల్‌సెంటర్ వంటి అధికారిక యాక్సెస్ మార్గాల ద్వారా టికెట్ బుక్ చేసుకునే వారికి మాత్రమే ఇండిగో లైట్ ప్రయోజనాలు దక్కుతాయి. డొమెస్టిక్ తో పాటు అంతర్జాతీయ నాన్ స్టాప్ విమాన ప్రయాణాలన్నింటికీ ఈ విధానం వర్తిస్తుంది. ఈ సదుపాయాన్ని వన్ వే, రౌండ్ ట్రిప్,మల్టీసిటీ బుకింగ్‌లకు కూడా సమానంగా వర్తింపజేసుకోవడం ఇండిగో లైట్ ఛార్జీల ప్రత్యేకత. పెద్దలతో పాటు పిల్లల టికెట్లకు కూడా ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందని సంస్థ తెలిపింది.

## వాట్సాప్‌లో నంబర్‌లేకుండా యూజర్‌నేమ్ సెట్టింగ్ ప్రమాదకరం అని హెచ్చరిస్తున్న కేంద్రం





**న్యూఢిల్లీ, జూలై 1:** వాట్సాప్‌లో త్వరలో యూజర్ నేమ్ పేరుతో కొత్త ఫీచర్ రాబోతోంది.ఇకపై యూజర్లు తమ నెంబర్ కనిపించకుండా యూజర్ నేమ్ సెట్ చేసుకోవచ్చు. ఫోన్ నెంబర్ షేర్ చేయకుండా యూజర్ నేమ్ ద్వారా ఇతరులతో చాట్ చేయవచ్చు. ప్రస్తుతం ప్రయోగాత్మక దశలో ఉన్న ఈ ఫీచర్‌పై కేంద్రం దృష్టి సారించింది. ఈ ఫీచర్ ఎంత వరకు ప్రమాదకరమో పరిశీలిస్తోంది.

కొత్త ఫీచర్ ద్వారా ఏమైనా ఆన్‌లైన్ మోసాలకు అవకాశం ఉందా, యూజర్ నేమ్‌ల ద్వారా ఇతర యూజర్లకు ఎలాంటి సేఫ్టీ ఉంటుంది, తప్పుడు సమాచారం చేరవేసేందుకు ఉన్న అవకాశాలు వంటి అంశాల్ని పరిశీలించనుంది.ఈ ఫీచర్‌పై కేంద్ర ప్రభుత్వం సమీక్షించిన తర్వాతే దీనికి అనుమతి లభిస్తుంది. ఈ కొత్త ఫీచర్ ఈ ఏడాది చివరి నుంచి అందుబాటులోకి రానుంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ఇతర సోషల మీడియా యాప్‌లలో ఉండే యూజర్ నేమ్‌లలాగే పని చేస్తుంది. ఇందుకోసం యూజర్లు తమ యూజర్ ఐడీని రిజర్వ్ చేసుకునే అవకాశం కూడా ఉంది. దీనిపై యూజర్లకు వాట్సాప్ సమాచారం కూడా ఇస్తోంది. ఈ కొత్త ఫీచర్ వల్ల ప్రయోజనాలతోపాటు ఇబ్బందులు కూడా ఉంటాయి. ఎవరితో నైనా తాత్కాలికంగా చాట్ చేయాల్సి వచ్చినప్పుడు ఫోన్ నెంబర్‌తో పని లేకుండా యూజర్ నేమ్ ద్వారానే చాట్ చేయవచ్చు. ఇతరులు కూడా అలాగే, చాట్ చేస్తే వారి ఒరిజినల్ నెంబర్ గుర్తించడం కష్టం. కొత్త ఫీచర్ అందుబాటులోకి వచ్చినప్పటికీ, ఇప్పటికే ఉన్న బ్లాక్, అన్‌నోన్ కాలర్స్ సైలెన్సింగ్ వంటి ఫీచర్లు కొనసాగుతాయి. యూజర్ నేమ్ 3 నుంచి 35 అక్షరాల వరకు ఉండొచ్చు. ఇంగ్లీష్‌లో ఏ టు జడ్ 09 వరకు అంకెలు, డాట్, అండర్‌స్కోర్ మాత్రమే వాడుకోవచ్చు. యూజర్ నేమ్ ఇతరులు యాక్సెస్ చేయాలంటే నాలుగు అంకెలతో ఒక కీ కూడా సెట్ చేసుకోవాలి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.